ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

2-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 30, పేజీలు : 10+6 వెల : 6.50

దేశంలో నిరుద్యోగం 7.45%కి పెరుగుదల

గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం, 36 మంది సజీవ దహనం

13లో

# జిల్లా కేంద్రాల్లో హెల్త్ హబ్‌లు

● ఆస్పత్రులు ఏర్పాటుచేస్తే ఐదెకరాల స్థలం ● ప్రత్యేక వైద్యులకు స్థిర నివాసం

● ఆస్పత్రుల నిర్వహణకు ప్రత్యేకాధికారులు ● అందరికి అందుబాటులో వైద్యం: సిఎం జగన్



**విజయవాడ, మార్చి1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అత్యాధునిక వైద్య, ఆరోగ్యసేవలు అందుబాటులోకి తీసుకుని రావడానికి ప్రతి జిల్లా కేంద్రంలోను, నగరాల్లో కచ్చితంగా ఒక హెల్త్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. హబ్‌ల పరిధిలో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మించడానికి ముందుకువచ్చే వారికి ప్రభుత్వం అయిదు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తుంది. సామాన్యులు, మధ్యతర గతి వర్గాలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది.
పొరుగు రాష్ట్రాల్లో ఉన్న ఆధ్యానిక ఆస్పత్రులన్నింటిని స్థానికంగా అందుబాటులోకి తీసుకుని వస్తామని సీఎం జగన్ స్పష్టం చేసారు. సూపర్ స్పెషాలిటీలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు. గ్రామ వార్డుల నుంచి నగరాల వరకు ప్రతి కుటుంబానికి అత్యంత సమీపంలోవైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు చెపట్టారు. రాష్ట్రంలో హెల్త్ హబ్స్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు వీలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు అధికారులకు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. హెల్త్ హబ్‌లో ఆధునిక వైద్యశాలలు ఏర్పాటు చేసేవారికి స్థల వసతి కల్పించే విషయం లోను ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని అధికారులకు సూచనలు జారీ చేస్తున్నారు.
ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వైద్యసేవలను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుంచి బోధనాస్పత్రి వరకు అనేక ఆధునికసేవలను అందుబాటులోకి తీసుకుని వస్తోందన్నారు. ప్రైవేటు, కార్పోరేట్ ఆస్పత్రుల్లోలేని ఆధునిక వైద్య సదుపాయాలు, సాంకేతికంశాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఆస్పత్రుల నిర్వాహణ కోసం ప్రత్యేక అధికారులను నియమించామన్నారు, ఆస్పత్రుల కార్యనిర్వాహణ విషయంలో లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకున్నందు వలన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. ఏ విషయంలోను అవినీతి, అవకతవకలకు తావులేకుండా ప్రయోజనకరమైన రీతిలో రోగులకు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రత్యేక అధికారులు బిల్డింగ్ సర్వీసులు, ఫెసిలిటి మేనేజ్‌మెంటు సర్వీసులు, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సేవలను నిర్వహించాల్సి వుంటుందన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల నుంచి బోధనాస్పత్రుల వరకు ఆస్పత్రుల నిర్వాహణ కోసం అధికారులను నియమించేందుకు అనుమతినిచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఉత్తమ నిర్వాహణ పద్దతులకు అనుగుణంగా కొత్తగా నిర్మిస్తోన్న ఆస్పత్రులు, బోధనాస్పత్రుల నిర్మాణాలు ఉండాలని అధికారులను ఆదేశించారు, ఆస్పత్రుల్లో బెడ్ల నిర్వహణ, బాత్రూమ్‌ల నిర్వహణ, పరిశుభ్రత విషయంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. రోగులకు అందించే ఆహారంలో నాణ్యతతో పాటుగా, పోషక విలువలుండాలన్నారు. ఈ విషయంలో ఏ మాత్రం పారదర్శకత లోపించినా బాధ్యులపై కఠిన చర్యలుంటాయని తెలిపారు. అలాగే రోగుల విషయంలోగాని, ఇతరుల విషయంలోగాని ఆస్పత్రుల్లో రిసెప్షన్ విధానం ఉండాలన్నారు. అత్యుత్తమ నిర్వాహణ పద్దతులను ప్రభుత్వాస్పత్రుల్లో పెట్టాలన్నారు. హెల్త్ కార్డుల్లో సంబంధిత వ్యక్తి ఆరోగ్య వివరాలన్ని కుడా క్యూఆర్‌కోడ్ చేయాలని సూచించారు. పరీక్షలు, వాటి ఫలితాలు చేయించుకుంటున్న చికిత్సలు వినియోగిస్తున్న మందులు, ఇలా ప్రతి వివరాలను ఆ వ్యక్తి డేటాలో భద్రపర్చాలన్నారు, రాష్ట్రంలో కరోనా థర్డ్‌వేవ్ వచ్చినా తట్టుకునే దిశలో అన్ని చర్యలను చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం ≫2

## పెళ్లి కాదందని పొడిచి చంపాడు

కాకినాడ యువతిపై బెంగళూరులో కత్తితో దాడి

16 సార్లు పొడిచిన 'సహోద్యోగి'

ఆసుపత్రికి తరలిస్తుండగా యువతి మృతి



హత్యకు గురైన లీలా పవిత్ర (ఫైల్)

**బెంగళూరు, మార్చి 1:** కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువతి లీలా పవిత్ర (28) దారుణ హత్యకు గురయింది. తనను దూరం పెట్టి వేరే వ్యక్తితో పెళ్లికి సిద్ధం అయిందన్న కోపంతో ఆమె ప్రియుడు అత్యంత కిరాతకంగా ఆమెను పొడిచి చంపేశాడు. బెంగళూరు నగరంలోని జీవనబీమా నగర పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి 7.45 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. లీలాపవిత్ర స్వస్థలం కాకినాడ. ఉద్యోగ నిమిత్తం బెంగళూరు వెళ్లి దొమ్లూర్‌లోని ఒక ప్రైవేటు ల్యాబ్‌లో పనిచేస్తోంది. అదే లేబ్‌లోపనిచేస్తున్న శ్రీకాకుళం జిల్లాకుచెందిన దివాకర్ అనే వ్యక్తితోఏర్పడిన పరిచయం ప్రేమకు దారితీసింది. ఐదేళ్లుగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నారు. వీరి బంధం గురించి లీలా తన ఇంట్లో వారికి చెపితే పెళ్లికి అంగీకరించలేదు. ≫2



దివాకర్ (ఫైల్)

## మళ్లీ భగ్గుమన్న గ్యాస్

ఇళ్లకు రూ. 50, వాణిజ్యావసరాలకు రూ. 350.50 పెంపు



**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశంలోని చమురు కంపెనీలు సామాన్యుల నెత్తిన గ్యాస్ భారాన్ని మరోసారి పెంచాయి. మార్చి నెల మొదటి తారీఖున చమురు కంపెనీలు గృహ వినియోగదారులు వాడే ఎల్‌పిజి సిలిండర్‌పై రూ.50ని పెంచాయి. దీనికి తోడు వ్యాపారులు వినియోగించే కమర్షియల్ సిలిండర్ ధరలను కూడా రూ.350.50ను పెంచుతున్నట్లు చమురు కంపెనీలు ప్రకటించాయి. 2023 ప్రారంభంలో జనవరి నెలలో కమర్షియల్ సిలిండర్ల ధరను రూ.25 పెంచిన విషయం విదితమే. తాజా పెంపు తర్వాత గృహ వినియోగదారులు ఉపయో గించే 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ల ధరలు ఢిల్లీలో రూ.1,103, ముంబైలో రూ.1,102.5, కోల్‌కతాలో రూ.1,129, చెన్నైలో రూ.1,118.5, హైదరాబాద్‌లో రూ.1,105కి చేరుకు న్నాయి. ఇక వాణిజ్య సిలిండర్ల ధరలు పెరిగిన తర్వాత ఢిల్లీలో ≫2

## ఈ సమ్మర్ మరింత వేడి!

రాష్ట్రాలను అలర్ట్ చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ, మార్చి 1:** ఫిబ్రవరిలోనే దేశంలోని కొన్ని ప్రాంతాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ వేసవిచాలా హాట్‌గా ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరించింది. గతవారం రోజులుగా కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 11 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా నమోదయ్యాయి. దేశంలో 1877 తర్వాత ఈ ఫిబ్రవరిలోనే గరిష్ట సగటు ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఐఎండి వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఈ యేడాది సగటు ఉష్ణోగ్రత 29.54 డిగ్రీలుగా నమోదయిందని గ్లోబల్ వార్మింగ్ కారణంగానే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. వడగాల్పుల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలపై మార్చి 1 నుంచి రోజువారిగా నిఘా ఉంచాలని ఆదే ≫2

## రూ.2,2929 కోట్ల రుణానికి కేంద్రం అనుమతి

**విజయవాడ, మార్చి1, పభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ సంస్కరణల అమలుకు అనుగుణంగా రాష్ట్రానికి కేంద్రం కొత్తగా రుణం తీసుకునేందుకు అనుమతి నిచ్చింది. రాష్ట్రంలో ప్రభుత్వం వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును ఉచితంగానే అందిస్తుంది. విద్యుత్తు వినియోగానికి సంబంధించి రైతుల వ్యవసాయ భూములకు మోటార్లు బిగిస్తుంది. తదనుగుణంగా బిల్లు వచ్చినా ప్రభుత్వమే చెల్లిస్తోంది. ఈ మొత్తాలను రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. ఈ విధానాన్ని మొదట పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసింది. రైతుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా రా ష్ట్రమంతటా అమలు చేయాలని నిర్ణయించింది. ఇలా విద్యుత్తు సంస్కరణలు అమలు చేసిన రాష్ట్రాలు తమ జీఎస్‌డీపీలో 0.5శాతం మేర అదనపు రుణం తీసుకునేందుకు కేంద్రం అనుమతినిచ్చింది. విద్యుత్తు సంస్కరణలు అమలుచేస్తున్న క్రమంలో వ్యవసాయ మోటార్లకు ప్రభుత్వం మీటర్లు పెడుతుంది. ఇందుకు అవసరమైన డబ్బును రుణంగా పొందెందుకు కేంద్రం రాష్ట్రానికి రుణం తీసుకునే అవకాశం కల్పించింది. గత నెల్లో రెండవ విడుత 2,929 కోట్లును రుణంగా తీసుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ మొత్తంతో కలిపితే నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో రూ.55,718 కోట్లు బహిరంగ మార్కెట్ ద్వారా రుణాలు పొందేందుకు రాష్ట్రానికి కేంద్రం అనుమతిని ఇచ్చింది. ఇందులో ఫిబ్రవరిలోనే రూ.5,858 కోట్ల మేర రుణం తీసుకునేందుకు వీలు కల్పించింది. విద్యుత్తు సంస్కరణల అమలు నేపథ్యంలోనే కొత్త రుణంతీసుకునేందుకు కేంద్రం అనుమతించింది. ఇంధనశాఖ సిఫార్సు మేరకే రుణంతీసుకునేందుకు వీలు కల్పించింది. విద్యుత్తు మోటార్లకు మీటర్లను అమలు చేసే కార్యక్రమాన్ని క్రమంగా అమలు చేసింది.

జిఎస్టీ ఫిబ్రవరి రాబడులు 1.49 లక్షల కోట్లు

13లో

## గంజాయి కేపిటల్‌గా మారిన ఎపి

వెళ్లిపోతున్న కంపెనీలను వెనక్కి తెస్తాం

చితూరు కేంద్రంగా క్రీడల వర్సిటీ: విద్యార్థులతో నారాలోకేష్



**పాకాల/చంద్రగిరి, మార్చి 1 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రిగా నాడు నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ జాబ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా వుండేదనీ, నేడు గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మారిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తిరుపతి జిల్లా, పాకాల మండలం, గాదంకి టోల్‌ప్లాజా నుండి బుధవారం 31వ రోజు యువగళం పాదయాత్ర ప్రారంభించారు. పాకాల మండలం, ఇర్రంగారి పల్లిలో విద్యార్థులు, యువతతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారం చేపట్టాక ఏటా జాబ్ నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు వంద రోజుల్లో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకువస్తామన్నారు.
ప్రతి నియోజకవర్గంలో బిసి, ఎస్సీ, ఎస్టీ యువతకు ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఏర్పాటు చేయనున్నట్లు వెళ్ళడించారు. విద్యార్ధులకు కేజి నుండి పిజి వరకు పాఠ్యాంశాల ప్రక్షాళన గావించనున్నట్లు తెలిపారు. ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులకు మహిళల కష్టాలను వివరించి, వారిని గౌరవించే విధానం అలవరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలో అనీషా బి.టెక్ విద్యార్థిని రాష్ట్రం నుండి కంపెనీలు వెళ్ళిపోతున్నాయనీ, ఎటువంటి చర్యలతో తిరిగి కంపెనీలను తీసుకువస్తారని ప్రశ్నించింది. దీనిపై ఆయన స్పందిస్తూ చంద్రబాబు అంటేనే ఒక బ్రాండ్, ఆయనకు ఒక ప్రత్యేకమైన ట్రాక్ వుందన్నారు. లక్ష కోట్లు ప్రజాధనం దోచుకుని జైలుకు వెళ్లిన జగన్ పాలనలో పెట్టుబడులు ఎవరు పెట్టగలరని ఎద్దేవా చేశారు. విద్యార్థుల కష్టాలను తీర్చేందుకై ఆర్టీసి బస్సు చార్జీలు తగ్గించడంతో ఉన్నత విద్య చదివే వారికి ఉచితంగా బస్‌పాస్‌లు ఇస్తామన్నారు. అదేవిధంగా పాత ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం తీసుకువస్తామన్నారు. విదేశీ విద్య పథకం అమలు చేస్తామన్నారు.
"శ్రీధర్" ప్రశ్నకు సమాధానమిస్తూ అమరరాజా తెలంగాణకు తరలిపోవడంతో దాదాపు 20 వేల మంది యువత ఉపాధి కోల్పోయినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల సౌకర్యాలపై 'పవిత్ర' ప్రశ్నించడంతో ప్రస్తుతం మంగళగిరిలో ఎన్టీఆర్ సంజీవని అమలు చేస్తున్నామనీ, ఇందులో ప్రతి ఒక్కరి ఆరోగ్య స్థితిపై (హెల్త్ ప్రొఫైల్ స్టడీ) అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయ ≫2

## వివేకా హత్యకేసు

వైఎస్ భాస్కర్ రెడ్డికి మళ్లీ సిబిఐ నోటీసులు

**కడప క్రైం, మార్చి 1, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు శరవేగంగా సాగుతోంది. ఈ కేసులో సిబిఐ అన్ని కోణాల్లో విచారణ ముమ్మరం చేసింది. తాజాగా వివేకా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్.భాస్కర్‌రెడ్డికి సైతం సిబిఐ మరో మారు నోటీసులు ఇచ్చింది. ఈ నెల 12న కడపలో విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. పులివెందులలోని ఆయన ఇంటికి వెళ్లిన సిబిఐ అధికారులు భాస్కర్‌రెడ్డికి నోటీసులు అందజేశారు. 12వ తేదీ ఉదయం 10 గంటలకు కేంద్ర కారాగార అతిథి గృహానికి విచారణకు రావాలని పేర్కొన్నారు. ఇప్పటికే వివేకా హత్య కేసులో భాస్కర్‌రెడ్డి, ఆయన కుమారుడు కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డిలను హైదరాబాదులోని సిబిఐ కార్యాలయంలో 2 సార్లు ప్రశ్నించారు. తాజాగా వైఎస్‌భాస్కర్‌రెడ్డిని ప్రశ్నించడానికి నోటీసులు అందజేశారు. వివేకా హత్య జరిగిన రోజు ఘటనా స్థలంలో సాక్షాధారాలు చెరిపివేయడంతో పాటు కేసులో బాంరీ కుట్ర కోణం దాగి ఉన్న అనుమానాలు నివృత్తి చేసుకోవడానికి భాస్కర్‌రెడ్డిని సిబిఐ విచారణకు పిలిచినట్లు సమాచారం. వివేకా హత్య జరగడానికి కొన్ని గంటల ముందు నిందితుడు సునీల్‌యాదవ్ భాస్కర్‌రెడ్డి ఇంట్లో ఉన్నట్లు సీబీఐ అధికారులు గూగుల్ టేక్ ఔట్ ద్వారా నిర్ధారణ చేసుకున్నారు. ఈ మేరకు భాస్కర్‌రెడ్డిని ప్రశ్నించడానికి ఈనెల 12న హాజరు కావాలన్నారు. గత నెల ఫిబ్రవరి 23న నోటీసులు జారీ చేయగా అప్పట్లో భాస్కర్‌రెడ్డి రాలేనని సమాధానం ఇచ్చారు. అయితే 2వ సారి విచారణకు రావాలనడం ఈ కేసులో ప్రాధాన్యత సంతరించుకుంది.

## హైదరాబాద్‌లో రాలిన మరో విద్యార్థి

క్లాస్ రూమ్‌లోనే ఉరివేసుకుని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



నార్సింగి శ్రీచైతన్య కాలేజీలో ఘటన


న్యాయం చేయాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ఆందోళన

"అమ్మా నాన్న అన్న నేను ఈపనిచేస్తున్నందుకు నన్ను క్షమించండి. మిమ్మల్ని బాధపెట్టాలనే ఉద్దేశ్యం నాకు లేదు. మీరు బాధపడితే నా ఆత్మ శాంతించదు..అన్నా అమ్మానాన్నలను నువ్వే బాగా చూసుకోవాలి. అన్నా నేనులేని లోటు అమ్మానాన్నలకు రానీయకు. ప్రిన్సిపల్ ఇంచార్జ్, లెక్చరర్ల వల్లే చనిపోతున్నా .కృష్ణారెడ్డి, ఆచార్య శోభన్, నరేష్ వేధింపులలు తట్టుకోలేక పోతున్నా ...ఈముగ్గురూ హాస్టల్‌లో విద్యార్థులకు నరకం చూపిస్తున్నారు. నన్ను వేధించిన ఈముగ్గురిపై చర్యలు తీసుకోండి .అమ్మా నాన్న లవ్ యూ, మిస్ యూ ఫ్రెండ్స్ "అంటూ ఇంటర్ విద్యార్థి సాత్విక్ రాసినసూసైడ్ నోట్.

**హైదరాబాద్ (నార్సింగి) మార్చి 1 ప్రభాతవార్త :** కార్పోరేట్ కళాశాల యాజమాన్యం ఒత్తిడికి ఎంతో భవిష్యత్తు ఉన్న మరో విద్యా కుసుమం రాలిపోయింది. తను నిత్యం చదువుకుంటున్న తరగతి గదిలోనే ఫ్యాన్‌కు ఉరేసుకొని ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి తనువు చాలించాడు. తోటి విద్యార్థులు వాచ్‌మెన్‌ను అప్రమత్తం చేసినా నిర్లక్ష్యం చేయడంతో నిండుప్రాణం గాలిలో కలిసిపోయింది. స్నేహితులంతా కలిసి తలుపులు బద్దలు కొట్టి ఉరేసుకున్న విద్యార్థిని బయటకు తీసుకువచ్చినా యాజమాన్యం మానవత్వం చూపలేదు. ఆసుపత్రికి వెళ్లేందుకు వాహనాన్ని సమకూర్చలేదు. చేతులపై ≫2

## రాష్ట్రంలో పాలన ఉందా?

కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి



**విజయవాడ, మార్చి 1, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి పరిపాలన అనేది ఎక్కడ ఉందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి ఆరోపించారు. అమరావతి రైతులు ఎంతో క్రమశిక్షణగా ఎన్నో రోజుల నుంచి నిరసన తెలుపుతున్నప్పటికి, కనికరించలేని కఠిన మనస్సు సిఎం జగన్‌కు ఉందన్నారు. విజయవాడలో ఆమె కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో బుదవారం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రగతి అనేదే కనిపించని పరిస్థితి ఇవాళ ప్రజలను వేధిస్తూ, పేదలను వెక్కిరించేలా రోజుకో పథకం అంటున్నారు తప్ప, అభివృద్ధి మాత్రం ఒక్కటి లేదన్నారు. బంగారం లాంటి రాష్ట్రాన్ని జగన్ మోహన్‌రెడ్డి దివాళా తీసే పరిస్థితికి తీసుకుని వచ్చారన్నారు. అమరావతినే రాజధానిగా కొనసాగించాలని మహిళలు, రైతులు శాంతియుతంగా, క్రమశిక్షణతో నిరసన తెలియజేసినా వారికి న్యాయం చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని దుయ్యబట్టారు. ఏమైనా అంటే కులాలను అడ్డం పెట్టుకుని మాట్లాడుతున్నారన్నారు. సీఎం జగన్ పాలన చూసి ప్రజలు అసహ్యించుకుంటు న్నారన్నారు. ఎపిలో శాంతి భద్రతల పరిస్థితులు దారుణంగా వున్నాయన్నారు. స్త్రీల, మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంతటి దుర్మార్గపు పాలనను ఉహించలేదన్నారు. కాంగ్రెస్ ఎపిలో బలీయంగా ఉందన్నారు. కచ్చితంగా వచ్చే శాసన సభ ఎన్నికల్లో ఓటర్లుపై గట్టి ప్రభావం చూపుతుందన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో కాంగ్రెస్ క్యాడరులోనే కాక ప్రజల్లో మనకు ఒక భరోసా ఉందనే నమ్మకాన్ని కలిగించిందన్నారు. తెలంగాణలోను తమ పార్టీ ఈ పర్యాయం అధికారంలోకి వస్తుందన్నారు. నాయకులంతా సంఘటితంగానే పనిచేస్తామన్నారు.

02-03Pg2exHMNWJQE:Layout 1 3/2/23 12:35 AM Page 1





బుధవారం బెంగళూరులోని దొడ్డగణపతి ఆలయంలో
ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# గిరిజనుల రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు కేంద్ర కుట్ర

## కార్పోరేట్ల చేతుల్లోనే దేశ సంపద: ఎంపి బృందాకరత్

**మిర్యాలగూడ క్రైం,మార్చి 1 ప్రభాతవార్త:** కార్మికులు, కర్షకులు శ్రమించిన వచ్చిన అదాయంతో అదాని, మోడీ ధ్వయం దేశ సంపదను కొల్లగొట్టి కార్పోరేట్లకు దారాదత్తం చేస్తుందని, అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సంక్షేమరంగానికి గాలికి వదిలేసిందని మాజీ ఎంపి, అదివాసి అధికార్ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్ అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో నిర్వహిస్తున్న గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అమె మాట్లాడుతూ మోడి బుల్డోజర్ రాజకీయాన్ని అడ్డుకుంటామని, మోడి పతనం మిర్యాలగూడ సభ నుండి ప్రారంభమైందన్నారు. గిరిజన సంక్షేమంలో కోత విధించి గిరిజనుల సంక్షేమం కొరకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తుందన్నారు. దేశ జనాభాలో 8.6 శాతం ఉన్న గిరిజనులకు కేవలం 2.7శాతం నిధులు మాత్రమే బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం, గిరిజన ఉపప్రణాళికను తొలగించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. పేదలకు పనులు కల్పించేందుకు ఉద్దేశించిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్ర కుట్ర చేస్తుందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ఎత్తివేసేందుకు కుట్రచేస్తుందని, అందులో భాగంగానే ఇన్సూరెన్స్ కంపెనీల్లో అదాని కంపెనీల షేర్లతో అర్థిక వ్యవస్థ నీరుగారిపోయిందన్నారు. దేశంలో ధరలు అకాశాన్నంటాయని, వాటిని తగ్గించకపోవడంతో కనీసం నిత్యావసర సరుకులు, గ్యాస్‌ను కూడా వినియోగించుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. మహాసభల అహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ పేదలకు రాయితీపై అహార పదార్థాలు అందించే రేషన్‌షాపులను ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజనులకు ఇచ్చిన హామీల అమలులో విఫలయ్యారని, అటవీ హక్కుల్లో భాగంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూమిని అర్హులైన రైతులకు అందిసాతమన్న ప్రకటన వాస్తవవిరుద్ధంగా ఉందని, అందుకు అసెంబ్లీ సాక్షిగా 11.5లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇస్తామనడం శోచనీయమన్నారు. గిరిజన యూనివర్సిటీని సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, గిరిజనుల రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలోనిది కానప్పటికీ వారిని మభ్యపెట్టేందుకు జిఓల నాటకం అడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో గిరిజనులు పార్టీకి అండగా ఉండాలని, ప్రజా సమస్యలపై పార్టీ చేపడుతున్న సమరశీల ఉద్యమాలకు బాటసగా నిలువాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాటాల్డుతూ గిరిజనులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్‌గా చూస్తున్నాయని, గిరిజనుల అభ్యున్నతికి అయా ప్రభుత్వాలు ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదన్నారు.

# జిల్లా కేంద్రాల్లో హెల్త్ హబ్‌లు

≫చేసారు. ఇందుకు అవసరమైన పూర్తి స్థాయిలో అధికార యంత్రాంగం సంసిద్ధమై ఉండాలన్నారు. ఈ వేవ్‌లో కరోనా పిల్లలపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశాలున్నట్లుగా వైద్యాధికారులు, శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్న నేపథ్యంలో ఆ దిశలో అన్ని సహాయక చర్యలు చేపట్టాలన్నారు. పిల్లలకు కోవిడ్ వైద్య చికిత్స కోసం మూడు కోవిడ్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడ అత్యుత్తమ సేవలు అందించే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రాంతంలో ఒకటి, తిరుపతిలో ఒకటి, విశాఖలో ఒకటి ఉండే విధంగా పీడియాట్రిక్(పిల్లల)కోవిడ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో సెంటరుకు రూ.180కోట్లు వ్యయంతో నిర్మాణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఇవి అన్ని సమయాల్లోను ఇతర పిల్లల వైద్య సేవలు అందించే దిశలో చర్యలుండాలన్నారు. బోధనాస్పత్రుల్లోను నాడు, నేడు పనులు మరింత వేగవంతంగా నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలన్నారు. మహిళలు, బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్వేచ్ఛ కార్యక్రమం ద్వారా బాలికల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. బాలికల ఆరోగ్య సంరక్షణకు నెలకు ఒక్కసారి కార్యక్రమం పెడుతున్నామన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యుల నియామకాల్లో మహిళడాక్టర్ ప్రాధాన్యతనివ్వా గ్రామీణ స్థాయి నుంచి ఇంటి ముంగిటనే వైద్యసదుపాయాలను ఏర్పాటు చేసే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టిందని ఎపి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. వైద్యం కోసం నగరాలకు వెళ్లే పరిస్థితులు లేకుండా ప్రతి గ్రామంలో విలేజీ హెల్త్ క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఇవి రిఫరల్ కేంద్రాలుగాను ఉంటాయన్నారు. ఆరోగ్యశ్రీపై గ్రామ, వార్డు సచివాలయాల్లో హోర్డింగ్‌లు పెట్టాలన్నారు. ఇందులో ఎమ్‌ప్యానెల్ ఆస్పత్రులు, ఆరోగ్యమిత్రల ఫోన్‌నెంటర్లు ఉండాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటుచేస్తున్న 16వైద్యకళాశాల నిర్మాణంలో కొన్నింటి పురోగతి, స్థలాల సేకరణ, ఇతర సాంకేతికంశాలపై ఆయన అధికారులనుంచి తాజా సమాచార నివేదికలు తీసుకున్నారు, కొత్త మెడికల్ కాలేజీల విషయంలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు జారీ చేసారు. రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన వ్యవస్థను ఏర్పాటుచేసే దిశలో వైద్యరంగంలో ఖర్చులకు వెనుకంజవేయకుండా పలు కీలక మార్పులను తీసుకుని వస్తోన్నట్లు స్పష్టం చేసారు. వైద్యం అందక ఇబ్బంది పడ్డామనే పేదవారు లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందుకు అనుగుణంగా వైద్య, ఆరోగ్యరంగంలో అనేక సంస్కరణలను చేపట్టామన్నారు. క్షేత్ర స్థాయిలో మౌలిక వైద్య సదుపాయాలను కల్పించడంతో పాటుగా ప్రతి జిల్లా కేంద్రంలో హెల్త్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటితో పాటుగా రాష్ట్రంలోని నగరపాలక సంస్థల పరిధిలో హెల్త్‌హబ్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. 258 మండలాల్లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు. క్రమంగా రాష్ట్రమంతా పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. ప్రతి గ్రామ సచివాలయంలో కనీసం నెలకు రెండు సార్లు 104 ద్వారా సంచార వైద్యసేవలు ఉండే విధంగా విధి విధానాలు రూపొందించుకోవాలన్నారు. వీటిలో నిర్దేశిత వైద్య సిబ్బందితో పాటుగా రోగుల అవసరతలకు అనుగుణంగా అన్ని మందులు అందుబాటులో ఉండాలన్నారు. జనభాను దృష్టిలో ఉంచుకుని, తదనుగుణంగా 104 వైద్య సర్వీసుల వినియోగం జరగాలన్నారు. నూతన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల నిర్మాణాలు కుడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. విలేజీ క్లినిక్కుల విధి విధానాలను ఖరారు చేస్తూ ఎస్‌వోపీలు సిద్ధం చేయాలన్నారు. ఆరోగ్య బీమా కంపెనీలు చెల్లిస్తున్న చార్జీలతో పోలిస్తే ఆరోగ్యశ్రీ కింద చెల్లిస్తున్న చార్జీలు చాలా మెరుగ్గానే ఉన్నారు. ఎవరు ఎక్కువ బెడ్లను ఆరోగ్యశ్రీకి కేటాయిస్తే వారికి హెల్త్ హబ్‌లో ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలన్నారు. ప్రత్యేక నిపుణతలు గల మన రాష్ట్రానికి చెందిన డాక్టర్లు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే స్థిరపడి మంచి వైద్యసేవలను అందించే అవకాశం హెల్త్ హబ్స్ ద్వారా నేరవేరుతుందన్నారు. అవయవ మార్పిడి చికిత్సలు చేసే ఆస్పత్రుల ఏర్పాటుపై హెల్త్ హబ్స్‌లో ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. హెల్త్ హబ్ ద్వారా ఏర్పాటయ్యే ఆస్పత్రుల్లో కనీసం యాభైశాతం బెడ్లను ఆరోగ్యశ్రీ రోగులకు కేటాయించాలన్నారు. వైద్యం కోసం ప్రజలు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవసరం లేకుండా హబ్స్‌లో ఆస్పత్రులు ఉండాలన్నారు.

# పొడిచి చంపాడు

≫ దీనితో గడచిన రెండునెలలనుంచి లీలా దివాకర్‌ను దూరంపెడుతూ వస్తోంది. ఇటీవలే ఆమెకు మరో వ్యక్తితో వివాహం నిశ్చమైందని తెలుసుకున్న ప్రియుడు ఆమెపై పగపెంచుకున్నాడు. రాత్రి విధులు ముగించుకుని బయటకు వచ్చిన లీలాపై ఆఫీసు బయటే కత్తితో దాడి చేసాడు. సహోద్యోగులు చూస్తుండగానే పలుమార్లు విచక్షణారహితంగా పొడిచాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని దివాకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. తీవ్రంగా గాయపడిన లీలాను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె ఒంటిపై 16 చోట్ల కత్తితో పొడిచిన గాయాలున్నట్లు తెలిపారు. ఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తుచేపట్టినట్లు బెంగళూరు పోలీసులు తెలిపారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:01/03/23

DAY - SINGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 972418
2nd Prize Rs.7000/- 32599
3rd Prize Rs.3500/-
13906 20162 34172 49546 50863
61901 64136 68549 86076 95757
4th Prize Rs.200/-
0675 1028 1101 1361 1908 2648 3200
6197 7160 7898
5th Prize Rs.100/-
0011 1204 2222 3841 4776 5929 6777
7520 7942 8598
6th Prize Rs.50/-
0202 1756 3307 4612 6194 7382 9131
0360 1841 3349 4657 6268 7423 9147
0399 1888 3510 4887 6294 7464 9268
0408 2094 3550 4915 6355 7812 9304
0612 2328 3941 4957 6377 7833 9342
0660 2430 3972 5054 6383 7903 9354
0668 2604 3988 5211 6409 8070 9361
0802 2661 3994 5232 6521 8176 9592
1068 2672 4263 5243 6542 8229 9627
1077 2691 4285 5541 6556 8434 9889
1431 2810 4344 5808 6645 8481
1550 2850 4430 5845 6720 8726
1645 2883 4442 6088 7073 8789
1671 3098 4448 6098 7131 8991
1755 3250 4583 6119 7326 9105

DAY - KUIL SERIES Dr No:176
1st Prize Rs.100000/- 386257
2nd Prize Rs.7000/- 72473
3rd Prize Rs.3500/-
15847 18460 23503 46262 59336
67625 72147 72346 83727 85918
4th Prize Rs.200/-
0646 1307 2453 3363 3499 3737 4957
5042 5895 8727
5th Prize Rs.100/-
0224 3631 3819 4483 4853 5306 6857
6913 8240 9568
6th Prize Rs.50/-
0247 2516 3404 4818 5971 7863 8942
0432 2557 3411 4879 6254 7917 8973
0450 2604 3465 4961 6264 7939 8988
0726 2653 3483 5030 6377 8086 9207
0758 2686 3638 5043 6522 8266 9316
0909 2713 3644 5199 6603 8292 9338
0971 2994 3693 5573 6799 8330 9452
1369 3028 3778 5585 7015 8343 9686
1523 3062 3876 5586 7024 8430 9722
1778 3182 3997 5624 7114 8482 9853
1887 3253 4265 5665 7232 8556
2041 3254 4463 5796 7289 8619
2390 3255 4468 5802 7532 8636
2421 3317 4607 5815 7781 8693
2475 3323 4816 5880 7822 8885

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:01/03/23

DAY - ROSA SERIES Dr No:176
1st Prize Rs.100000/- 457539
2nd Prize Rs.7000/- 93850
3rd Prize Rs.3500/-
00167 16934 26939 29073 29986
37317 43162 51071 70581 71546
4th Prize Rs.200/-
3647 5569 5760 6497 6722 7098 8696
8812 8850 9383
5th Prize Rs.100/-
0496 0905 3349 4104 4180 5734 5841
6260 6324 7937
6th Prize Rs.50/-
0103 1751 3504 5385 6854 7781 8785
0166 1953 3699 5480 6861 7787 8790
0336 2245 3771 5536 6864 7828 8997
0393 2328 3796 5591 6913 7957 9101
0414 2405 3864 5715 6957 8083 9171
0718 2440 3892 5801 7017 8245 9398
0765 2455 3927 5837 7120 8262 9406
0859 2531 4084 5922 7168 8289 9622
1146 2549 4528 5928 7233 8527 9698
1345 2955 4869 5939 7359 8600 9964
1385 2997 4874 5941 7400 8602
1551 3169 4907 6006 7685 8662
1616 3212 5080 6205 7713 8663
1618 3220 5227 6568 7751 8697
1647 3261 5240 6622 7776 8752

DAY - DEAR SERIES Dr No:176
1st Prize Rs.100000/- 236186
2nd Prize Rs.7000/- 97232
3rd Prize Rs.3500/-
27001 27078 42108 42681 53245
62792 76200 79171 81016 97346
4th Prize Rs.200/-
0332 1117 1706 2713 4468 5540 5745
6621 8897 9119
5th Prize Rs.100/-
1240 2399 2591 3115 3432 4770 5226
6320 9199 9758
6th Prize Rs.50/-
0137 1472 2857 4192 6303 7359 9087
0165 1510 3032 4363 6523 7467 9254
0270 1635 3043 4423 6538 7470 9314
0521 1729 3063 4494 6670 7526 9497
0558 1861 3084 4512 6723 7720 9646
0605 1870 3098 4522 6877 7843 9651
0621 1902 3116 4769 6999 7978 9819
0632 2341 3174 4906 7058 8021 9931
0732 2412 3184 5043 7061 8234 9932
0902 2424 3235 5594 7146 8256 9936
0973 2507 3321 5721 7163 8409
1040 2538 3648 5850 7183 8539
1167 2583 3683 5876 7197 8821
1192 2620 3708 5877 7219 8915
1469 2780 3776 5959 7288 8981

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:01/03/23

DAY - THANGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 718162
2nd Prize Rs.7000/- 30253
3rd Prize Rs.3500/-
12032 12316 22216 31213 40624
62202 79183 80879 90362 99190
4th Prize Rs.200/-
0977 1102 1135 3761 4089 5869 6374
8288 9070 9205
5th Prize Rs.100/-
0273 0642 2172 2758 3045 3141 6197
7779 7946 9482
6th Prize Rs.50/-
0139 1656 3030 5101 6916 7753 9021
0255 1686 3142 5417 7017 7799 9089
0338 1697 3168 5502 7052 7978 9303
0347 1745 3408 5533 7085 8092 9398
0369 2001 3523 5587 7168 8199 9435
0508 2105 3589 5753 7209 8422 9451
0583 2144 3647 5762 7237 8530 9611
0680 2322 3724 5969 7241 8642 9877
0712 2343 3756 6218 7325 8645 9912
0753 2411 3840 6308 7424 8652 9955
1105 2455 3846 6359 7482 8677
1207 2571 3921 6383 7490 8688
1395 2750 4026 6461 7506 8707
1458 2763 4113 6776 7644 8933
1471 3000 4543 6865 7716 8939

DAY - VAIRAM SERIES Dr No:35
1st Prize Rs.50000/- 612345
2nd Prize Rs.7000/- 61106
3rd Prize Rs.3500/-
01244 28862 33606 41529 41775
43110 50755 52401 68405 75602
4th Prize Rs.200/-
0993 2222 3232 3247 4729 4972 6841
7359 7776 8886
5th Prize Rs.100/-
0133 0918 1327 1461 2655 2813 2896
8131 8168 9747
6th Prize Rs.50/-
0114 1069 2502 4155 5736 7362 8699
0147 1070 2641 4350 6013 7435 8742
0153 1151 2642 4405 6047 7446 9058
0156 1199 2699 4494 6403 7472 9168
0423 1249 2772 4602 6793 7516 9170
0498 1296 2778 4738 6844 7549 9235
0528 1422 2789 4921 6863 7787 9340
0560 1571 2925 5015 6904 7793 9529
0619 1614 3087 5117 6989 7878 9584
0811 1789 3163 5222 7000 7896 9727
0829 1843 3219 5278 7083 7965
0844 1858 3299 5312 7097 8309
0864 2200 3367 5324 7124 8358
0898 2332 3564 5429 7147 8498
1057 2438 3904 5513 7336 8538

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:01/03/23

DAY - NALLANERAM SERIES Dr No:176
1st Prize Rs.50000/- 398426
2nd Prize Rs.7000/- 95687
3rd Prize Rs.3500/-
11198 15372 19266 35875 37245
53489 64635 84249 95354 99284
4th Prize Rs.200/-
0853 2889 3490 3992 4589 4813 6222
7116 7178 8548
5th Prize Rs.100/-
1297 3383 3737 3764 3835 3838 6546
6737 6766 7367
6th Prize Rs.50/-
0009 2312 3354 4232 5651 6867 8787
0041 2324 3421 4321 5654 7273 8828
0100 2437 3423 4354 5656 7376 8898
0291 2526 3432 4534 5657 7388 8925
0351 2792 3537 4654 5769 7585 8951
0381 2827 3546 4659 5799 7828 8976
0531 2829 3547 4825 5846 7980 8978
0927 3028 3735 5107 5912 7989 9202
1322 3106 3738 5341 5989 8079 9625
1434 3213 3792 5432 6345 8182 9798
1759 3230 3831 5434 6547 8202
1817 3231 3836 5464 6576 8292
1963 3232 3837 5465 6747 8363
1982 3238 3938 5467 6756 8388
2190 3242 3939 5634 6778 8721

DAY - MANI SERIES Dr No:35
1st Prize Rs.50000/- 439633
2nd Prize Rs.7000/- 94611
3rd Prize Rs.3500/-
01633 04906 11413 16401 16771
35883 62406 77054 88559 91000
4th Prize Rs.200/-
0473 1508 2567 4108 4421 5821 6331
6575 7557 8238
5th Prize Rs.100/-
1717 2352 2615 3847 5572 8158 8848
9275 9383 9952
6th Prize Rs.50/-
0068 1431 3296 4776 6088 7809 9212
0076 1604 3370 4833 6135 7937 9257
0166 1780 3424 4841 6397 8212 9413
0587 1905 3429 4890 6403 8246 9438
0630 2111 3704 4896 6455 8271 9485
0669 2126 3759 4929 6471 8332 9570
0724 2341 3884 4933 6678 8394 9640
0728 2392 3996 5071 6683 8534 9751
0737 2500 4055 5288 6916 8603 9855
0865 2549 4211 5570 6958 8774 9858
0895 2593 4336 5586 6959 8946
1034 2721 4357 5631 7230 8984
1119 2865 4368 5647 7338 9053
1135 3261 4495 5804 7395 9127
1331 3262 4712 5941 7522 9164

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:01/03/23

DAY - KUMARAN SERIES Dr No:176
1st Prize Rs.50000/- 126314
2nd Prize Rs.7000/- 45445
3rd Prize Rs.3500/-
00046 19424 37071 40118 41057
46761 59824 89170 90724 92557
4th Prize Rs.200/-
3139 4464 5176 5938 6382 7080 7854
8369 9026 9886
5th Prize Rs.100/-
0064 1879 3666 4542 5032 5283 7232
7399 7714 8632
6th Prize Rs.50/-
0070 1130 2907 4214 5883 7122 8669
0111 1206 2928 4307 5967 7407 8722
0182 1262 2941 4440 5971 7428 9082
0208 1445 2944 4565 6010 7479 9275
0225 1583 2945 4621 6043 7589 9304
0296 1652 2955 5051 6082 7628 9648
0401 1866 2985 5073 6088 7633 9685
0426 1992 2990 5085 6240 7674 9754
0450 2168 2991 5086 6482 7703 9806
0610 2424 3012 5169 6540 7811 9847
0623 2466 3114 5401 6764 7998
0692 2611 3159 5553 6792 8144
0737 2682 3164 5602 6805 8220
0796 2773 3551 5650 6851 8278
0933 2836 4119 5658 7095 8382

DAY - VISHNU SERIES Dr No:176
1st Prize Rs.50000/- 838413
2nd Prize Rs.7000/- 62529
3rd Prize Rs.3500/-
02359 06013 14997 18178 39819
64475 68824 73598 89211 92862
4th Prize Rs.200/-
0339 0572 1392 2790 6235 7164 7447
7622 8682 9305
5th Prize Rs.100/-
1279 1760 2670 3548 4382 4477 5673
6066 6448 9134
6th Prize Rs.50/-
0041 1519 3168 4177 5579 7403 9230
0087 1566 3432 4266 5677 7497 9262
0291 1681 3443 4317 5759 7952 9346
0386 1708 3500 4376 5897 8044 9517
0513 1803 3519 4588 6003 8125 9647
0599 1939 3558 4636 6182 8381 9706
0636 2028 3559 4732 6323 8498 9724
0772 2160 3656 4797 6432 8528 9727
0829 2396 3738 4839 6638 8569 9816
1017 2526 3761 4888 6808 8894 9881
1069 2587 3850 4941 6862 8902
1082 2843 3963 4949 7005 8961
1134 2973 3975 5093 7114 8988
1297 2993 4029 5150 7197 9180
1473 3159 4053 5168 7287 9184

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:01/03/23

SWARNALAXMI SERIES Dr No:176
1st Prize Rs.50000/- 546842
2nd Prize Rs.7000/- 79800
3rd Prize Rs.3500/-
13809 24702 35716 46508 57281
57723 68335 79210 81967 92531
4th Prize Rs.200/-
0576 1953 2205 2375 2581 5624 7767
8447 8779 9694
5th Prize Rs.100/-
0086 1038 1186 2078 4284 5691 5868
7586 8003 9982
6th Prize Rs.50/-
0003 1962 3413 4694 6197 7720 8533
0089 2070 3431 5056 6239 7841 8555
0226 2114 3503 5192 6299 7874 9081
0695 2309 3525 5342 6354 7890 9175
0815 2320 3600 5439 6504 7969 9273
0824 2405 3607 5523 6566 8023 9534
0885 2454 3921 5590 6668 8060 9666
0956 2731 4059 5696 6871 8073 9671
1024 2788 4089 5784 6881 8098 9796
1082 2812 4185 5898 7184 8114 9898
1113 2907 4218 5999 7212 8247
1230 3183 4275 6009 7298 8267
1277 3347 4369 6045 7315 8336
1619 3375 4522 6052 7478 8445
1841 3408 4672 6102 7704 8459

DAY - LION SERIES Dr No:35
1st Prize Rs.50000/- 612103
2nd Prize Rs.7000/- 45784
3rd Prize Rs.3500/-
12576 23667 34604 45210 56703
67537 78183 78521 89442 91522
4th Prize Rs.200/-
0364 0808 1357 2551 4610 4734 6223
9307 9445 9548
5th Prize Rs.100/-
0327 0545 0772 1519 2160 2648 3793
7504 7818 8243
6th Prize Rs.50/-
0106 1727 2994 4359 6000 7527 8442
0220 1728 3200 4369 6019 7747 8499
0330 1812 3257 4582 6031 7790 8573
0500 1987 3550 4608 6209 7801 8669
0507 2134 3575 4609 6346 7809 8795
0867 2302 3675 4643 6447 7887 8951
0991 2407 3839 4804 6551 7899 9263
1095 2417 3855 4878 6559 7914 9313
1226 2418 3860 5002 6589 8026 9574
1294 2619 3947 5126 6768 8063 9588
1409 2688 4013 5214 7000 8079
1424 2727 4143 5269 7037 8122
1612 2819 4181 5375 7128 8155
1614 2827 4294 5462 7225 8266
1644 2964 4322 5733 7245 8272



బుధవారం న్యూఢిల్లీలో 'జన్‌ఔషధి రథ్'ను జెండా ఊపి ప్రారంభిస్తున్న కుటుంబ సంక్షేమ మంత్రి మన్సుఖ్ మాండవీయ

# జి20కూటమిలో తొలిసారిగా విదేశాంగమంత్రుల సదస్సు

**న్యూఢిల్లీ,మార్చి 1:** జి20 దేశాల కూటమి చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా భారీ ఎత్తున విదేశాంగ మంత్రులతో సమావేశం నిర్వహిస్తోంది. జి20 కూటమికి అధ్యక్ష స్థానంలో ఉన్న భారత్ గురువారం ఈసమావేశాన్ని రాష్ట్రపతిభవన్ సాసంస్కృతిక కేంద్రంలోనిర్వహిస్తోంది. సుమారు 40 ప్రతినిధిబృందాలు ఈ సమావేశంలో పాల్గొంటున్నాయి. అలాగే 30కిపైగా అంతర్జాతీయ సంస్థలు కూడా ఈ సమావేశంలో పాల్గొంటున్నట్లు విదేశాంగశాఖ కార్యదర్శి వినయ్‌క్వాత్రా తెలిపారు. జపాన్ విదేశాంగమంత్రి మోషిమాసా హయాషి కూడా ఈసమావేశానికిరావడంలేదన్నారు. భారత్ జపాన్ రెండుదేశాలమధ్య దౌత్యబంధాలు, ద్వైపాక్షిక వాణిజ్య బంధాలు పటిష్టంగా ఉన్నాయన్నారు. అలాగే భారత విదేశాంగమంత్రి డా.జైశంకర్ తన చైనా విదేశాంగ మంత్రి క్విన్ గాంగ్‌తో భేటీ అవుతారు. ఇప్పటికే విదేశాంగమంత్రి వివిధ దేశాల తన శాఖల మంత్రులతో సంప్రదింపులు చర్చలుప్రారంభించారు. రెండోరోజుకూడా జైశంకర్ మరికొందరు మంత్రులను కలుసుకుంటారు. ఉక్రెయిన్‌రష్యా మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ఖచ్చితంగా జి20 విదేశాంగమంత్రుల సమావేశంలో ఇదొక అంశంగా చర్చకు వస్తుందన్నారు. అలాగే యుద్ధం వల్ల ఆర్థిక ప్రభావం, అభివృద్ధిపై ప్రభావం వంటి వాటిపైనా చర్చలుజరుపుతారు. ఈ చర్చల్లో బ్రెజిల్;తుర్కియే, ఆస్ట్రేలియా, నైజీరియా, మెక్సికో వంటి దేశాలకు చెందిన మంత్రులు ఇప్పటికే హాజరయ్యారు. ఇక విదేశాంగ మంత్రుల సమావేశంపరంగా భారత మంత్రి రెండు సెషన్లకు అధ్యక్షత వహిస్తారు. మొదటి సెషన్‌లో ఆహారభద్రత, ఇంధన సంరక్షణ, భద్రత అంశాలుంటాయి.

# గంజాయి కేపిటల్‌గా మారిన ఎపి

≫నున్నట్లు తెలిపారు. 'గోపి' ప్రశ్నకు చిత్తూరు కేంద్రంగా స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన ఆయన యువత జీవితాలు బాగుపడాలంటే బాబు సిఎం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అనిత, మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని, పులివర్తి సుధా రెడ్డి, యువజన నాయకుడు పులివర్తి వినీల్, టిడిపి నాగరాజు నాయుడు, ప్రధాన కార్యదర్శి ఫల్గుణ, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సావిత్రమ్మ, మాజీ జడ్పీటిసిలు సురేష్ చౌదరి, విజయలక్ష్మి, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు డేవిడ్ సురేష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ భగ్గుమన్న గ్యాస్

≫రూ.2,119.5, కోల్‌కతాలో రూ.2,221.5, ముంబైలో రూ.2,071.5, చెన్నైలో రూ.2,268, హైదరాబాద్‌లో రూ.2,234గా ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాన్యులకు గ్యాస్ సిలిండర్ ప్రస్తుతం ఉన్న ధరలో దాదాపు సగం ధరకే లభించేది. ప్రస్తుతం రెండు సిలిండర్ల ధరకు ఒక సిలిండర్ లభించటే స్థాయికి ధరలు పెరగడంపై సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో వస్తువులు, ఉత్పత్తుల ధరలు పెరిగనంత వేగంగా తమ ఆదాయాలు పెరగడం లేదని వారు వాపోతున్నారు. ఆదాయం పెరగకున్నా ఇంటి ఖర్చులు పెరిగిపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

# ఈ సమ్మర్ మరింత వేడి!

≫ శించింది. ఈ మేరకు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాశారు. నేషనల్ ప్రోగ్రాం ఆన్ క్లైమేట్ ఛేంజ్ అండ్ హ్యూమన్ హెల్‌నత కింద అన్ని జిల్లాల్లోనూ సమీకృత ఆరోగ్య సమాచార వేదిక ఏర్పాటు చేయాలి. వడగాల్పులకు గురైన వారి వివరాలు, మరణాలకు నిబంధనల ప్రకారం రూపొందించాలి. నేషనల్ ప్రోగ్రాం ఆన్ క్లైమేట్ ఛేంజ్ అండ్ హ్యూమన్ హెల్త్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ జారీ చేసే వడగాల్పుల తీవ్ర వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా స్థాయి ఆసుపత్రులకు అందజేయాలి. అనారోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు రాష్ట్ర, జిల్లా, నగరస్థాయి వైద్య ఆరోగ్య విభాగాలు ప్రణాళికలు రూపొందించాలి. వైద్యాధికారులు, వైద్యసిబ్బంది, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి వడగాల్పుల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యల తీవ్రత గురించి అవగాహన కల్పించాలి.

# రాలిన మరో విద్యార్థి

≫ రోడ్డుపైకి తీసుకువచ్చి 'లిఫ్ట్' అడిగి ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు ధృవీకరించారు. దీంతో విద్యార్థులంతా నిర్ఘాంతపోయారు. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలోని నార్సింగి శ్రీచైతన్య కళాశాలలో సోమవారం రాత్రి జరిగింది. విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు, పోలీసులు తెలపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన సాత్విక్(16) ఈ విద్యా సంవత్సరమే నార్సింగిలోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరాడు. రెండు నెలల క్రితం కూడా తనను ప్రిన్సిపాల్, అడ్మిన్, వార్డెన్, క్లాస్ టీచర్ తీవ్రంగా అవమానిస్తున్నారని, కడుపులో తన్నారని, ఇష్టం వచ్చినట్లు కొట్టారని సాత్విక్ తల్లిదండ్రులకు తన బాధను వెళ్లబుచ్చుకున్నాడు. దీంతో నీ భవిష్యత్తు కోసమే, నీవు చదువాలని ఉపాధ్యాయులు కొట్టి ఉంటారని తమ బిడ్డకు సర్ది చెప్పుకొని తిరిగి కళాశాలలో చేర్పిచామని తల్లిదండ్రులు తెలిపారు. మంగళవారం రాత్రి పదిగంటల ప్రాంతంలో సాత్విక్ సూసైడ్ నోట్ రాసిపెట్టి తోటి స్నేహితులతో చెప్పకుండా ముభావంగా తరగతి గది వైపుకు వెళ్లాడు. అతడిని గమనిస్తుండాలని తోటి విద్యార్థులు వాచ్‌మెన్‌ను అప్రమత్తం చేసినా ఆయన పట్టించుకోలేదు. పది నిమిషాలైనా సాత్విక్ తిరిగి రాకపోవడంతో తోటి విద్యార్థులంతా తరగతికి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. తలుపులు బద్దలు కొట్టుకొని వెళ్లి కిందకు దించారు. విషయాన్ని అక్కడున్న వాచ్‌మెన్, వార్డెన్‌లకు తెలిపారు. వాహనాన్ని రప్పించాలని ఆసుపత్రికి తీసుకెళ్తామని ఎంత అడిగినా స్పందించలేదని, తామే చేతులపై బయటకు తీసుకువచ్చి ఇతరుల వాహనాన్ని "లిఫ్ట్" అడిగి అసుపత్రికి తీసుకెళ్లామని, అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు స్పష్టం చేశారని వివరించారు. ఇంత జరిగినా ఈ విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లకుండా కళాశాలకు సెలువులు ఇచ్చామని, అందరూ ఉదయం లేవగానే మీ ఊర్లకు వెళ్లాలని ఆదేశించారని విద్యార్థులు తెలిపారు. తామే సాత్విక్ తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామని విద్యార్థులు తెలిపారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకొని, విద్యార్థి మృతదేహంను ఉస్మానియా మార్చురీకి తరలించారు.

బుధవారం ఉదయం కళాశాలకు వచ్చిన తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థులు అందరూ కలిసి న్యాయం చేయాలని, కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలిన డిమాండ్ చేస్తూ నార్సింగిలోని ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి అతి కష్టంగా ధర్నాను విరమింపచేశారు. నా బిడ్డను నాకు ఇవ్వాలని, సదువుల కోసం పంపిస్తే... సంపేస్తారా... అంటూ సాత్విక్ తల్లి గుండెలవిసేలా రోధించిన తీరు అక్కడి వారందరిని కంట తడి పెట్టించింది. మేమిచ్చే పైసలపై ఉన్న ప్రేమ, మా బిడ్డల ప్రాణాలపై ఉండదా? అంటూ ప్రశ్నించారు. మార్కులు తగ్గితే కులం పేరుతో దూషించడం, వాచ్‌మెన్లకు కూడా పనికి రారని, ఇష్టం వచ్చినట్లు తన్నడం, గుద్దడం దారుణమని, అల్లారు ముద్దుగా పెంచుకున్న మా బిడ్డలను పశువుల కన్నా హీనంగా కొట్టడం జరిగిందన్నారు. సార్లు కొడుతున్నారని కళాశాలకు వెళ్లనని మా బిడ్డ చెప్పినా నీ భవిష్యత్తు కోసమేనని, వచ్చే సంవత్సరం కళాశాల మారుస్తామని సర్ది చెప్పి పంపామని, ఇప్పుడు నా బిడ్డ ప్రాణాలే తీసుకున్నారని ఆ తల్లిదండ్రులు చేసిన ఆర్తనాదాలు అరణ్య రోదనలయ్యాయి.

**రూ.50.లక్షల నష్ట పరిహారం ఇవ్వాలి :**

మృతుడి కుటుంబానికి కళాశాల యాజమాన్యం రూ.50.లక్షల నష్టపరిమారం ఇవ్వాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఎన్ని డబ్బులిచ్చినా ఆ తల్లిదండ్రులకు సాత్విక్‌ను తిరిగి తెచ్చి ఇవ్వలేమని పేర్కొన్నారు. కార్పోరేట్ కళాశాలలకు కేవలం ర్యాంకులు, మార్కులే కావాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని విద్యా సంఘాల ప్రతినిధులు సాత్విక్ దుర్మరణంపై కళాశాల యాజమాన్యం తీరుపై మండి పడుతున్నాయి. ఉజ్వలమైన భవిషత్తు ఉన్న విద్యార్థులు మధ్యలోనే ఉసురు తీసుకోవడానికి కార్పోరేట్ కళాశాలల ర్యాంకులు, మార్కుల దాహమే కారణమని మండి పడ్డారు. కళాశాల యాజమాన్యం ఇప్పటి వరకు సాత్విక్ మృతిపై స్పందించకపోవడం దారుణమని పేర్కొన్నారు.

**ఐపిసి 305 సెక్షన్ కింద కేసు నమోదు చేశాము : ఎసిపి**

నార్సింగిలోని శ్రీచైతన్య కళాశాలలో ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి సాత్విక్ మృతికి ఒత్తిడే కారణమని తెలుస్తుందని ఎసిపి రమణాగౌడ్ తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కళాశాల యాజమాన్యంతో పాటు మరో ముగ్గురు ఉద్యోగులపై 305.సెక్షన్ కింద కేసులు నమోదు చేశామని వివరించారు. మంగళవారం రాత్రి మాకు ఈ సమాచారం అందగానే ఇక్కడికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూశామన్నారు. ఈ కళాశాలకు చెందిన ముగ్గురు ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నామని ఎసిపి రమణాగౌడ్ స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

**2-3-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తె శతభిషం
దశమి ఉ.07-50; ఆరుద్ర మ.01-53
వర్జ్యం 03-05 ల 04-50
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. కుటుంబంలో సమస్యలు.

**వృషభం:** ఆకస్మిక ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో మనస్పర్థలుంటాయి.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. ప్రారంభించిన పనుల్లో విజయం.

**కర్కాటకం:** బంధువుల రాక సంతోషం కలిగిస్తుంది. సంతానాభివృద్ధి బాగుంటుంది.

**సింహం:** విలువైన వస్తువులు కొనుగోలు. విదేశీ ప్రయాణ సూచన.

**కన్య:** రుణాలు తీరుస్తారు. వస్తువుల కొనుగోలు-అమ్మకాలు సామాన్యం.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**ధనుస్సు:** క్రయ-విక్రయాలు సామాన్యం. పనుల్లో ఆటంకాలు.

**మకరం:** ముఖ్యమైన పనుల్లో విజయం. స్వల్ప ధన లాభసూచనలున్నాయి.

**కుంభం:** మానసిక చింతనకు లోనవుతారు. కుటుంబంలో కలతలు.

**మీనం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అంచనాకు తగ్గని వెంకన్న హుండీ ఆదాయం!

## ఫిబ్రవరి నెల కానుకలు రూ.114.19కోట్లు



**ప్రభాతవార్త ప్రతినిధి-తిరుమల:** నూతన ఆంగ్ల సంవత్సరం(2023) ఆరంభంలోనూ కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి హుండీ కానుకల రాబడి వందకోట్లరూపాయలకు తగ్గలేదు. 2023 జనవరినెలకు సంబంధించి 20.78లక్షల మంది భక్తులు ఇష్టదైవాన్ని దర్శించుకోగా, మొక్కుల ద్వారా కానుకల రూపంలో హుండీకి 123.07కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. తాజాగా ఫిబ్రవరినెలలో 28రోజులే అయినప్పటికీ వెంకన్నకు కానుకల రూపంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం ఏమాత్రం తగ్గలేదు. టిటిడి రికార్డుల అంచనాకు తగ్గకుండా ఫిబ్రవరినెలకు 114.19కోట్ల రూపాయలు హుండీ ఆదాయం లభించింది.

నెలరోజులు 17,50,467 మంది భక్తులు తిరుమలేశుని దర్శనం చేసుకున్నారు. 2023 నూతన ఆంగ్ల సంవత్సరంలోనూ టిటిడి ఆదాయం భారీగానే రావచ్చని అంచనా వేస్తున్నారు. ఆపదమొక్కుల వాడు, అనాధరక్షకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని కోట్లాదిమంది హిందు భక్తులు దేశ విదేశాల్లో స్థిరపడి వున్నవాళ్లంతా తిరుమలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని దర్శించుకోవడానికి ఉవ్విళ్లూరుతుంటారు. ఇక గత ఏడాది మార్చిలో వెంకన్న హుండీకి 128కోట్లు రూపాయలు ఆదాయం లభించగా, ఏప్రిల్‌లో 127.50కోట్లు, మేనెలలో 130.5కోట్లు, జూన్‌నెలలో 123.76కోట్లు రూపాయలు, జులైనెలలో 139.45కోట్లు రూపాయలు,గత ఆగస్టునెలలోనూ హుండీకి 140.14కోట్లు ఆదాయం లభించింది.ప్రస్తుతం ఫిబ్రవరి నెల 28రోజుల హుండీ ఆదాయమే 114.19కోట్లరూపాయలు చేరుకోవడం రికార్డుగా టిటిడి వర్గాలు పేర్కొంటున్నాయి. ఫిబ్రవరి నెలకు సంబంధించి హుండీ ఆదాయం గణాంకాలు పరిశీలిస్తే ఫిబ్రవరి 27వతేదీ హుండీ ఆదాయం 5.71కోట్లు రూపాయలు, ఫిబ్రవరి 6వతేదీ హుండీ ద్వారా 5.33కోట్లు రూపాయలు, 8వతేదీ 5.07కోట్లు రూపాయలు, 4న 4.74కోట్లు, 19న 4.44కోట్లు వరకు ఆదాయం లభించింది.ఇక మిగిలిన రోజుల్లో వరుసగా సరాసరి 3.50కోట్ల రూపాయల నుంచి 4.20కోట్ల రూపాయలపైగానే ఆదాయం చేకూరింది.

ఫిబ్రవరినెలలో తిరుమలకు చేరుకున్న భక్తుల సంఖ్య సరాసరి 17.50లక్షలమంది వరకు ఉన్నారు. ఫిబ్రవరి 26వతేదీ ఆదివారం 81,170మంది భక్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. 25న 76,736మందిభక్తులు, 19న 79,555మంది భక్తులు, 12వతేదీ 80,969మంది భక్తులకు, 13న,18న రెండు రోజులు 71వేల మందిపైగా భక్తులు, ఫిబ్రవరి 5వతేదీ 78,340 మంది భక్తులకు దర్శనం కల్పించారు. పెరిగిన భక్తులతో బాటు శ్రీవారికి సమర్పించుకున్న మొక్కుల ద్వారా వడ్డీకాసులవాడి ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది.



శ్రీసిటీలో శ్రీలంక అధికారులతో రవీంద్ర సన్నారెడ్డి

# శ్రీలంకలో శ్రీసిటీ తరహా పారిశ్రామికవాడ ఏర్పాటు చేయండి

## ఆహ్వానించిన శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్

**తడ, మార్చి 1 ప్రభాతవార్త:** శ్రీలంకలో శ్రీసిటీ తరహా పారిశ్రామికవాడ ఏర్పాటు చేయాలని అక్కడి ఉన్నతాధికారులు బుధవారం కోరారు. తడకు సమీపంలోని శ్రీసిటీ సెజ్‌ను శ్రీలంక డిప్యూటి హైకమిషనర్ డాక్టర్ డి.వెంకటేశ్వరన్ సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డితో ఆయన ముఖాముఖి చర్చలు జరిపారు. చెన్నైలోని శ్రీలంక డిప్యూటి హైకమిషనర్‌తో పాటు వచ్చిన బృందం శ్రీసిటీ మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణాన్ని నేరుగా పరిశీలించి ప్రశంసించారు. శ్రీలంకకు చెందిన ఎవర్టెన్ టి పరిశ్రమను సందర్శించారు. అక్కడి టీ ఉత్పత్తులు కార్మికుల పని తీరును స్వయంగా తెలుసుకున్నారు. మేకిన్ ఇండియా తరహాలో మేకిన్ శ్రీలంక అభివృద్ధికి తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని వెంకటేశ్వరన్ ఈ సందర్భంగా చెప్పారు. శ్రీలంకలో పెట్టుబడి అవకాశాలు, ఇతర ప్రయోజనాల గురించి వివరించారు. ఏళ్ల తరబడి భారత్‌తో తమకున్న బలమైన అనుబంధాన్ని ప్రస్తావిస్తూ ఇరు దేశాల వ్యాపార బంధం మరింత పటిష్టం చేసుకోవడానికి పరస్పర సహకారం ఎంతైనా అవసరమన్నారు. శ్రీలంకలో శ్రీసిటీ మోడల్ ఇండస్ట్రియల్ సిటీని ఏర్పాటు చేయాలంటూ శ్రీసిటీ ఎండీకి ఆయన ఆహ్వానం పలికారు. శ్రీసిటీ సందర్శనకు వచ్చినందుకు శ్రీలంక అధికారులకు రవీంద్ర సన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపి దీనిని తామెంతో గౌరవప్రదంగా భావిస్తున్నామన్నారు. ఈ పర్యటన ఫలితంగా ఇరు దేశాల వ్యాపార సంబంధాలు మరింత పటిష్టమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. డిప్యూటి హైకమిషనర్‌కు శ్రీసిటీ తరపున జ్ఞాపికను అందజేశారు.

# రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'



**తిరుమల, మార్చి 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలిపేందుకు 3వతేదీ(రేపు) శుక్రవారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

# యుద్ధప్రాతిపదికన అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్‌పనులు

## రూ.15కోట్లతో మొదటిదశ ప్రారంభం



**శ్రీకాళహస్తి,మార్చి1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం అభివృద్ధే అజెండా పరిపాలన అందిస్తున్న శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఒప్పించి పథకాలకు నిధులు సాధిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎన్నో సంవత్సరాలుగా శ్రీకాళహస్తిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రథోత్సవం సందర్భంగా విద్యుత్ శాఖ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాంతో ఇక్కడ భూగర్భ విద్యుత్ కేబుల్‌ను ఏర్పాటు చేయాలని 2 సంవత్సరాల క్రితం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలసందర్భంగా జరిగిన సమావేశంలో విద్యుత్ అధికారులతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చర్చించారు. అప్పటిలో మొదట రూ.4కోట్లతో తరువాత సంవత్సరం రూ.7కోట్లతో అంటూ అంచనాలు వేసుకున్నారు. అయితే ప్రస్తుతం రూ.15కోట్లతో పనులు చేపట్టారు. ముఖ్యంగా మొదటిదశలో నాలుగుమాడవీధుల్లో పనులు ప్రయోగాత్మకంగా చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు గతానుభవం ఉన్న కంపెనీకి టెండర్ ఇచ్చారు.

**యుద్ధ ప్రాతిపదికపై పనులు:**

మహాశివరాత్రికి 50రోజుల ముందు పనులు చేపట్టారు. మహాశివరాత్రికి పనులు పూర్తి చేయాలని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి పనులు చేపట్టిన కంపెనీని కోరారు. ఈ మేరకు వారు పనులుచేపట్టారు. అయితే నాలుగు మాడావీధుల్లో ఒక్క నగరి వీధిలో మాత్రం రెండువైపులా పనులు పూర్తి చేయగల్గినారు. నెహ్రూవీధిలో ఒక వైపు తేరువీధిలో ఒక వైపు మాత్రం పూర్తి చేయగల్గినారు. అయితే పనుల నిర్వహణలో ప్రత్యేకంగా పర్యవేక్షణకు నియమించిన ఎఇఇ పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఎక్కడ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలన్నా అభ్యంతరాలు ఎదురయ్యాయి. ఇక శాఖా పరంగా కూడా వివిధ శాఖల సహకారం లభించలేదు. మున్సిపల్, పోలీసులు సహకరించటం లేదు. పోలీసులు పగలు పనులు చేయటానికి వీలులేదని పేచీపెట్టారు. ప్రస్తుతం తేరు వీధిలో పనులు వేగంగా చేపట్టారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి విద్యుత్ అధికారులకు ఉత్సవాలు పూర్తి అయిన వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కోరారు.ఈ మేరకు పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తి అయితే ఇక నాలుగుమాడావీధుల్లో బయటకు విద్యుత్ లైన్లే కనబడవు.

**ఓం నమఃశివాయ: విద్యుత్‌లైట్లు:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఓంకార నాదం వినిపించటమే కాకుండా రాత్ర వేళల్లో విద్యుత్ దీపాలు కూడా పంచాక్షరిని తలపించే విధంగా ఉండాలని ఎంఎల్‌ఏ సూచించారు.ఈ మేరకు విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. దాంతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చర్యలు తీసుకుంటున్నారు.నాలుగుమాడావీధుల్లో మొదటి దశలో కొత్త వీధి లైట్లు ఏర్పాటు చేయాలని పరిశీలిస్తున్నారు.

# గణనాధుని దర్శించిన ట్రావెన్‌కోర్ రాజమాత



రాజమాతకు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బాబు,చైర్మన్, ఇఒలు. చిత్రంలో గజల్ శ్రీనివాస్

**కాణిపాకం, మార్చి 1 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రం తిరువనంతపురం ట్రావెన్‌కోర్ రాజమాత అశ్వతి తిరుణళ్ శ్రీరాణీ గౌరీ లక్ష్మీబాయి బుధవారం రాత్రి సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవర సిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయాల జీర్ణోద్ధరణ, సనాతన ధర్మం విషయంపై విశేష కృషి చేసిన ట్రావెన్‌కోర్ రాజమాతను గురువారం తిరుపతిలో సేవ్ టెంపుల్స్ భారత్ సంస్థ ఆధ్వర్యంలో సనాతన ధర్మ భారతి పురస్కారంతో సత్కరించనున్నారు. ఈసందర్భంగా తిరుపతి విచ్చేసిన రాజమాత బుధవారం రాత్రి కాణిపాకం చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రాజమాతకు పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్. బాబు ఆధ్వర్యంలో ఆలయ పాలకమండలి చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి దర్శనఏర్పాట్లుచేశారు. అనంతరం రాజమాత ఆలయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా రాజమాత గౌరీ లక్ష్మీబాయి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆమెకు వేద మండపంలో వేదాశీర్వచనం చేయగా ఎమ్మెల్యే బాబు, ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి, సేవ్ టెంపుల్ సభ్యులు, ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్, ఆలయ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీనివాస్, కోదండపాణి, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులురెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**ఆలయానికి గజరాజుని అందించేందుకు కృషిచేస్తా: రాజమాత**

కాణిపాకం దేవస్థానంకు గజరాజుని అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తిరువనంతపురం ట్రావెన్‌కోర్ రాజమాత అశ్వతి తిరుణళ్ శ్రీరాణీ గౌరీ లక్ష్మీబాయి హామీఇచ్చారు. ఆలయానికి గజరాజును అందించాలని ఆలయ దర్శనార్థం విచ్చేసిన రాజమాతకు ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఇఒ వెంకటేశులు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్‌బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరువనంతపురం పద్మనాభ స్వామి ఆలయానికి కూడా అస్సాం రాష్ట్రం నుండి గజరాజును తెప్పించినట్లు తెలిపారు. అలాగే కాణిపాకం ఆలయానికి కూడా గజరాజును అందించేందుకు అస్సాం ప్రభుత్వంకు లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. అలాగే కాణిపాకం ఆలయాన్ని దర్శించుకుకోవడం తనకు ఎంతో సంతోషంగా, కరుణాత్మకంగా వుందన్నారు. ఈపురాతన ఆలయం ఎంతో శక్తిమంతంగా వుందన్నారు. తిరువనంతపురం పద్మనాభస్వామి ఆలయంలో వున్న భక్తి భావం ఇక్కడ కలుగుతోందన్నారు. ఆలయంలో చతుర్వేద పారాయణం నిర్వహిస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# సద్దుమణిగిన జిఒ 22ఎ

## పరిష్కారదిశగా ప్రభుత్వం చొరవ

**తిరుపతి,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతిలోని కొన్ని ప్రాంతాల్లో భూముల రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా విడుదలపై ఎట్టకేలకు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి చొరవ తీసుకుని వివాదాన్ని పరిష్కరించారు. దీంతో తిరుపతి నగరంలోని తాళ్ళపాక అన్నమాచార్యుల వారి, టిటిడికి సంబంధించిన 75ఎకరాల భూముల రిజిస్ట్రేషన్‌లు యధావిధిగా చేసుకునేలా ఐజి రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్‌కు లేఖరాశారు. అంతేగాక టిటిడి ఇచ్చిన నిషేధిత జాబితాను నిలుపుదలచేయాలని లేఖలో పేర్కొన్నారు. ఏళ్లతరబడి తిరుపతిలో పలు ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలకు జిఒ 22ఎ ఉపసంహరణతో ఊరటలభించింది.

# తొలిరోజే దాదాపు 92శాతం మందికి పెన్షన్ కానుక పంపిణీ

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో డాక్టర్ వైఎస్‌రాజశేఖరరెడ్డి పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం వేకువ జామునే ప్రారంభించారు.సాయంత్రానికి సుమారు 92శాతం మంది లబ్దిదారులకు పెన్షన్ అందిస్తున్నారు. ఏపీ ప్రభుత్వం జనవరి నుంచి వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు ఇతరులకు రూ.2500 పెన్షన్ మొత్తాన్ని 2750కి పెంచి అందిస్తున్నది.బుధవారం ఈ ఏడాది ఆరంభం నుంచి పెన్షన్లు పంపిణీకి సంబంధించి ఆరంభించిన ఆనవాయితీ ప్రకారం రోజు ప్రారంభం తొలిగంటల్లోనే పెన్షన్లు పంపిణీని ఆరంభించారు.

ఇలా చేయడం వలన అందుబాటులో వున్న పెన్షన్‌దారులకు తెల్లవారే సరికే పెన్షన్ కానుక చేతిలో ఉంటుంది.. రాష్ట్ర వ్యాప్తంగా 63,87,275(వీరిలో రెండు లక్షలకుపైగా కొత్తవారు) మంది లబ్దిదారులకు వీరిలో దివ్యాంగులు,దీర్ఘ కాలిక, వ్యాధిగ్రస్తులు,వివిధ రకాల వృత్తిదారులు ఉన్నారు. మొత్తం లబ్దిదారులకు రూ.1,759,99 కోట్లు పంపిణీ చేయతలపెట్టారు.వివిధ రకాల లబ్దిదారులకు పెన్షన్ అందించారు.

అవ్వతాతలు, వితంతు, ఒంటరి మహిళ, చేనేత,కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల ఇళ్ళలో సంతోషం వెల్లి విరిసింది.లభించిన సమాచారాన్ని అనుసరించి బుధవారం ఉదయం ఆరుగంటల సమయానికి 50శాతం మందికిపైగా లబ్దిదారులకు పెన్షన్ అందింది. సాయంత్రానికి 90శాతం మంది పెన్షన్ అందజేసారు.వివిధ కారాణాల వలన అందుబాటులో లేని లబ్దిదారులకు వరుస అయిదు రోజుల్లో పెన్షన్ అందిస్తారు.తగిన కారణాలుంటే ఆ తరువాత ఒకటి,రెండు దినాల్లోను పెన్షన్‌ను అందజేస్తారు.

# మురుగునీటి శద్ధి, వినియోగంలో ఏపి ముందంజ

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** మురుగునీటి శుద్ధి, వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు కారణంగా రాష్ట్రం జాతీయ స్ధాయిలో ముందంజన నిలిచింది. నేషనల్ హైడ్రాలాజీ ప్రాజెక్టు వెలువరించిన తాజా నివేదికలో వివరించిందిమురుగునీటిని వృదా చేయకుండా శుద్ధి చేసి,పరిశ్రమల వినియోగానికి ఇతరత్రా వినియోగించే దిశలో ఏపి ప్రభుత్వం క్రియాశీలకంగా వ్యవహరిస్తోంది.14 పట్టణాలు,కొన్ని నగరాల్లో మురుగునీటి శుద్ధి ప్లాంట్లును ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగించడాన్ని ఏపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.ఇలా శుద్ధి చేసిన నీటిని ఆక్వాకల్చర్‌కు అంటే చేపలు. రొయ్యల చేరువుల, పశుగ్రాసంసాగుకు. భూగర్భజలాల రీచార్చికి వినియోగిస్తున్నట్లు హైడ్రాలాజీ ప్రాజెక్టు తెలిపింది.ఏపీలో 15శాతం మేర మురుగునీటి శుద్ధి చేస్తున్నారు. అందులో 22శాతాన్ని తిరిగి ఉపయోగిస్తున్నారని హైడ్రాలాజీ ప్రాజెక్టు వెల్లడించింది.దేశవ్యాప్తంగా మురుగునీటి శుద్ధి 21శాతంగా ఉంది,అందులో 9శాతం మాత్రమే తిరిగి వినియోగిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో శుద్ధిచేసిన మురుగునీటిలో 22శాతం వినియోగిస్తున్నారు.15పట్టణాలు,నగరాల్లో రోజుకు 535.45 మిలియన్ లీటర్ల శుద్ధి సామర్ధ్యం ఉంది.ఇందులో రోజుకు 119.96 మిలియన్ లీటర్లుగా ఉందని హైడ్రాలాజీ ప్రాజెక్టు తెలిపింది.ఏపీలో మురుగునీటి సమస్యను పరిష్కరించే దిశలో మురుగునీటి శుద్ధి కేంద్రాలను విరివిగా వినియోగించాలని సిఎం జగన్ ఆదేశించారు. విజయవాడతో పలు నగరాల్లో పంటకాల్వపై నిర్దేశిత ప్రదేశాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.భవిష్యత్తు అవసరాల్లో శుద్ధిచేసిన మురుగునీటి పరిశ్రమల్లోను వినియోగించాలని ఆదేశించారు.ఈ నీటిని స్టీల్‌ప్లాంట్‌తో సహా పలు భారీ పరిశ్రమలకు నీటి అవసరాలకు వినియోగించే అవకాశం ఉంది.



# రేపటి నుంచి తిరుమల దేవుని తెప్పోత్సవాలు

## పలు ఆర్జితసేవలు రద్దు

**తిరుమల, మార్చి 1ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 3వతేదీ నుండి 7వతేదీ వరకు ఐదురోజుల పాటు వేడుకగా నిర్వహించనున్నారు. ఇందుకోసం వెంకన్న ఆలయానికి పక్కనే ఉన్న పవిత్ర స్వామి వారి పుష్కరిణిలో ఏర్పాట్లుచేశారు. ప్రతిరోజు రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఈ తెప్పోత్సవాలు జరుగుతాయి.ఐదురోజులు జరిగే తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 3వతేదీ సాయంత్రం శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయసమేత శ్రీరామచంద్రమూర్తి అవతారంలో స్వామివారు తెప్పలపై మూడుచుట్లు విహరిస్తారు. రెండవరోజు 4వతేదీ రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి అవతారంలో మూడుచుట్లు, మూడవ రోజు 5వతేదీ శ్రీదేవి భూదేవిసమేతంగా మలయప్ప స్వామి మూడుచుట్లు పుష్కరిణిలోచుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. నాల్గవ రోజు ఉభయ దేవేరులతో కలిసి ఐదుచుట్లు, ఐదవరోజు ఏడుచుట్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు. ఈ సందర్భంగా ఐదురోజులు ఆలయంలో జరిగే ఆర్జితసేవల్లో 3,4 తేదీల్లో తోమాలసేవ, అర్చన, సహస్రదీపాలంకారసేవ, 5,6తేదీల్లో తోమాలసేవ, అర్చన,ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవ, 7వతేదీ ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకారసేవలు రద్దుచేసింది.

# వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

## పర్యవేక్షించిన చైర్మన్



ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో వెలసిన గరుత్మంతుని విగ్రహాన్ని తొలగిస్తున్న పరిశీలిస్తున్న ఆలయ చైర్మన్, అధికారులు


**శ్రీకాళహస్తి,మార్చి 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న పురాతన మైన ఆలయం ప్రసన్న వరదరాజస్వామి ఆలయం జీర్ణోద్ధారణ పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఇక్కడి ఆలయ జీర్ణోద్ధారణకు సంబంధించి సుమారు పది నెలల క్రితం టెండర్లు పిలిచారు.కానీ పనులు ప్రారంభించలేదు. దాంతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులను నిలదీసారు. అధికారుల ఉదాసీనత, నిర్లక్ష్యం వల్ల పాలకులు మాట పడాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.సుమారు రూ.4 కోట్లతో ప్రసన్న వరదరాజస్వామి ఆలయాన్ని కొత్తది నిర్మించుటకు నిర్ణయిం చారు. వేల సంవత్సరాల క్రితం నిర్మించిన రాతి కట్టడ ఆలయం రోజు రోజుకు శిధిలావస్థకు చేరుకుంది. ఈ ఆలయాన్ని గుర్తించిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి వెంటనే పునర్నిర్మాణానికి ఆదేశించారు. ఈనేపధ్యంలో ధర్మ కర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దేవాదాయశాఖ ఉన్నతాధి కారులకు చర్చించిన మీదట దేవాదాయశాఖ స్థపతి ఇక్కడ ఆలయ స్థితి గతులను పరిశీలించి ఆలయాన్ని పూర్తిగా పడగొట్టి కొత్త ఆలయాన్ని నిర్మించా లని సూచించారు.ఈ మేరకు సుమారు ఏడాది క్రితం ఆలయాన్ని పడగొట్టడానికి సుమూహూర్తంగా నిర్ణయించారు. రూ.4కోట్లతో కొత్త ఆలయ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. అయితే ఏ కారణాల చేతనో పనులు ముందుకు సాగలేదు.

**ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలనలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ జీర్ణోధ్ధారణ పనుల్లో జాప్యం జరుగుతుంది. శివరాత్రి బ్రహ్మోత్సవాల పనుల్లో రెండు నెలల పాటు బిజీగా ఉన్న పాలకమండలి నాయకులు బుధవారం ఇంజనీరింగ్ అదికారులతో వరదరాజస్వామి ఆలయాన్ని పరిశీలించారు. వెంటనే ఆలయాన్ని పడగొట్టే పనులను చేపట్టారు. మొదట ధ్వజస్థంభం వద్ద తొలగింపునకు శ్రీకారంచుట్టారు. నవంబర్‌లో జరిగేబ్రహ్మోత్సవాలను కొత్త ఆలయంలో నిర్వహించేలా పనులు జరగాలని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. నిధులుండి కూడా ఇలా జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. అధి కారుల ఉదాసీనతా? కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? అని ప్రశ్నించారు. పనులు వెంటనే చేపట్టి యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలని దిశ దేశ నిర్దేశం చేసారు. బుధవారం ఆలయంలోని మూలవిరాట్టు మినహాయించి జయ విజయులు, గరుత్మంతుడు, హనుమంతు విగ్రహాలతోపాటు ధ్వజస్థంభం తొలగింపుకు పంచనామా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రెవెన్యూ,పోలీస్ అధికారులు హాజరయ్యారు. ఆలయాధికారులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమక్షంతో విగ్రహాల తొలగింపు ప్రారంభించారు. కాగా అంతర్గత పనులు పూర్తి అయిన తరువాత మూలవిరాట్టు పనులు చేసేలా చైర్మెన్ సూచించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ ఎఇఓలు సతీష్‌మాలిక్, ప్రసాద్, లోకేష్‌రెడ్డి ఆలయ ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులు రెడ్డి, ఎఇఓ కిషోర్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, ప్రసాద్, స్థపతి కుమార్, ఆలయాధికారఉలు హరి అర్చకులు శ్రీనివాస శర్మ, కాంట్రాక్టర్ ఇంజనీరింగ్ సిబ్బంది హాజరయ్యారు.

# ఎస్సీ హాస్టల్ ఉద్యోగుల వేతన సమస్య పరిష్కారం

## మంత్రి మేరుగు నాగార్జున



**సచివాలయం, మార్చి1, ప్రభాతవార్త:** పోస్ట్ మెట్రిక్ ఎస్సీ హాస్టళ్లలో ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న వేతన సమస్యను పరిష్కరించినట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. ఇకపై వారి వేతనాలు సకాలంలో అందు కొనేలా ఔట్ సోర్సింగ్ కార్పోరేషన్(ఆప్కాస్)కు వారి సేవలను అనుసంధానం చేశామన్నారు. గతంలో ప్రైవేటు సంస్థల ద్వారా చెల్లించడం వల్ల ఆలస్య మైందన్నారు. సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి ఆమోద ముద్ర వేశారన్నారు.

ప్రస్తుతం ఆప్కాస్‌కు అనుసంధానం చేసిన 411 మంది పోస్ట్ మెట్రిక్ ఎస్సీ హాస్టల్ ఉద్యోగులలో 37 మంది శ్రీకాకుళం, 52 మంది విజయనగరం, 17 మంది విశాఖపట్నం, 120 మంది తూర్పు గోదావరి, 82 మంది కృష్ణా, 62 మందిని ప్రకాశం, 41 మందిని అనంతపురం జిల్లాకు చెందిన హాస్టళ్లలకు కేటాయిస్తూ సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

**తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్**
TSSDC
5-10-193, 2వ అంతస్తు, "HACA భవన్", పబ్లిక్ గార్డెన్స్ ఎదుట, హైదరాబాద్- 500 004.
CIN:UO1407TG2015SGC097542
నెం.SSDC/QC05/ డిస్పోజల్ ఆఫ్ నాన్-సీడ్/2022-23 **సంక్షిప్త టెండరు ప్రకటన** తేదీ:01.03.2023
TSSDCL, హైదరాబాద్ వారు బెంగాల్‌గ్రామ్ నాన్-సీడ్ స్టాకుల విక్రయానికి ఇ-టెండర్లు ఆహ్వానించుచున్నారు. సవివరమైన నియమ నిబంధనలతో కూడిన షెడ్యూల్ వెబ్‌సైటు https://tender.telangana.gov.in పై లభ్యంగా గలదు. ఇ-పోర్టల్ యొక్క సాంకేతిక హెల్ప్‌డెస్క్: 7337445545/6309339690, 7337445546/ 9912756216. సపోర్ట్ ఇ-మెయిల్ ఐడి: tseprocsupport@ vupadhi.com. విచారణ కోసం సంప్రదించండి TSSDCL:040-23236088/tssdcqualitycontrol@gmail.com.
DIPR.No.12933-PP/CL/Advt/1/2022-23 తేదీ: 01.03.2023 సం/-మేనేజింగ్ డైరెక్టర్, (డా.కే.కేశవులు)

వార్త

అర్హత లేనివారే పొగడ్తలంటే
అత్యాశ పడతారు.

-ప్లూటార్క్

# కల్తీకి 'కాపలా'దారులెవరు?

ధర్మాధర్మాలు తెలియవని కాదు, మొదటిది ఒంటబట్టడం లేదు, రెండోది విడిచిపెట్టడం లేదన్నట్లుగా ఉంది కల్తీ విషయంలో పాలకపెద్దలు అనుసరిస్తున్న తీరు. ప్రజా సంక్షేమమని పదేపదే చెప్పుకునే పెద్దలకు కల్తీవల్ల జరుగుతున్న అరిష్టాలు, అనర్థాలు, నష్టాలు గూర్చి తెలియంది కాదు. దేశవ్యాప్తంగా కల్తీ కారణంగానే కోట్లాది మంది రోగపీడితులవుతున్నారు. లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. మరికొందరు యేళ్లతరబడి మంచానికే పరిమితమై కృంగికృశించి ప్రాణాలు వీడుస్తున్నారు. ఈ కల్తీ పొగమంచులా విస్తరించిపోతున్నది. తినే పప్పులో కల్తీ, నూనెలో కల్తీ, కారంలో కల్తీ, చివరకు ప్రాణాపాయ స్థితినుండి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. అంతే కాదు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసి పిల్లల నుంచి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీ అదీ అనకుండా అంతా కల్తీమయంగా మారిపోతున్నది. రానురాను ఈ కల్తీ మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ నగర శివారులో పిల్లలు తినేచాక్లెట్లు, బిస్కెట్లేకాక కాలం చెల్లిన మందులు, సబ్బులు, షాంపోలు వంటివాటిని రీప్యాకింగ్ చేసి ఎక్స్‌పయిరీ డేట్‌లు మార్చి అమ్ముకుంటున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. సాధారణంగా ఎక్స్‌పైరీ అయిన వస్తువులను ధ్వంసంచేయడానికి కంపెనీలకు ఒక ప్రక్రియ ఉంటుంది. కొన్ని సంస్థలు వాటిని చెత్తగా మార్చివేయడమో లేక దగ్ధం చేయడమో చేస్తాయి. ఇంకొన్ని పేరుమోసిన కంపెనీలు కాలంచెల్లిన వస్తువులను ధ్వంసం చేయడానికి ప్రత్యేకంగా ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను ఏర్పాటు చేసుకుంటాయి. ఇలా కాలంచెల్లిన వస్తువులను కొందరు దళారులు ధ్వంసం చేయకుండా దారిమళ్లించి ఈ నకిలీ వ్యాపారు లకు ఒక వ్యూహం ప్రకారం అందచేస్తున్నారు. నగర శివారులోని బోడుప్పల్‌లో ఒక భవనాన్ని అద్దెకు తీసుకొని రహస్యంగా ఈ నకిలీదందా గత రెండేళ్లుగా సాగిస్తున్నట్లు తెలిసింది. ఎక్స్‌పయిరీ అయిన వస్తువులను అవి ఏ దశలో ఉన్నా కొత్తగా రీప్యాకింగ్ చేసి తాజాగా ఎక్స్‌పయిరీ తేదీలతో లేబుల్స్ అంటించి మార్కెట్లోకి విడుదల చేస్తున్నారు. ఇలావీరు దాదాపు రెండువందలకు పైగా వస్తువులను ఈ నకిలీ వ్యాపారం ద్వారా మార్కెట్లో కి పంపినట్లు ప్రాథమిక దర్యాప్తును బట్టి తెలుస్తున్నది. ఈ కల్తీ,కాలం చెల్లిన తినుబండారాలు, మందుల ద్వారా ఎన్ని లక్షల మంది వ్యాధులబారిన పడ్డారో చెప్పలేం. పోలీసులకు సమాచారం అందడంతో మంగళవారం ఆకస్మికంగా దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అయితే ఈ కల్తీని అరికట్టేందుకు నెలనెలా వేలాది రూపాయలు జీతభత్యాల రూపేణా ప్రజాధనాన్ని తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారో అర్థంకాదు. కల్తీ,నాసిరకం వస్తువులు ఇంత ప్రమాదకరంగా మారుతున్నా అంతటా వ్యాపిస్తున్నా అడిగేవారు, అడ్డగించే వారు కరవైపోయారేమోననిపిస్తున్నది. ఒక రకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటి విడిచి మరొకటి ఉండదు. అందుకే పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ జరుగుతున్నది. మరొకపక్క దీన్ని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలే చేశారు. కల్తీ, నాసిరకాన్ని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి దేశవ్యాప్తంగా వేలసంఖ్యలో అధికారులను నియమించారు. సదరు చట్టాలు కానీ, ఆ అధికారులు కానీ ఈ కల్తీని నిరోధించలేకపోతున్నారు. అప్పుడప్పుడు జనం కన్నీళ్లు తుడవడానికి తమ ఉనికిని గుర్తు చేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారేతప్ప ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న కల్తీని నిరోధించేందుకు నిర్మాణాత్మక, పటిష్టమైన చర్యలు చేపట్టి పునరావృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదంటే అదేమీ లేదు. ఇందులో రహస్యమేమీలేదు. పరిశోధించి, పరిశీలించి రాత్రింబవళ్లు శ్రమించి మాటువేసి పట్టుకోవాల్సిన పని అంతకంటే లేదు. కల్తీ తయారీ రహస్యమేమోకానీ అమ్మకాలు మాత్రం బహిరంగంగానే జరుగుతున్నాయి. ఇదెక్కడో మారుమూల గ్రామాల్లో జరగడం లేదు. పబ్లిక్‌గా ప్రదర్శించి అమ్ముకుంటున్నారు. ఇక్కడా, అక్కడా అని తేడా లేకుండా దేశంలోని అన్ని పట్టణాల్లో చివరకు కేంద్ర మంత్రులు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, సీనియర్ అధికారులు కొలువై ఉండే రాజధాని నగరాల్లో సైతం ఈ కల్తీ వ్యాపారం నిరాటంకంగా జరుగుతున్నది. అమాయక ప్రజలు నిలువుదోపిడీకి గురవుతున్నారు. ప్రస్తుతం దొరికిన ముఠా కూడా హైదరాబాద్ నగర శివారులో బోడుప్పల్‌లో పట్టుబడడం గమనార్హం. ఇక నూనెల్లో జరుగుతున్న కల్తీ కోట్లాది మంది ఆరోగ్యాన్ని కాటువేస్తున్నది. పాలల్లో కల్తీ మానవ జీవనాన్నే ప్రశ్నార్థకం చేస్తున్నది. యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి పాలను తయారు చేసి అమ్ముతున్నారంటే పరిస్థితి ఏస్థాయి వరకు వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు. చివరకు ప్రాణభిక్షపెట్టే మందులు అటూ ఇటూ అయినా ప్రాణాలను కబళిస్తాయని తెలిసి కూడా కాలం చెల్లిన వాటిని మార్కెట్లోకి పంపుతున్నారంటే ఏమనుకోవాలి? ఇవన్నీ పాలకులకు తెలియందికావు. కొందరు అవినీతి అధికారులే ఈకల్తీ సామ్రాజ్యానికి కాపలాదారులుగా వ్యవహరించడం దురదృష్టకరం.ఇప్పటికైనా పాలకులు కల్తీవిషయంలో పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే మనిషి మనుగడకే ప్రమాదకరంగా మారే అవకాశాలున్నాయి.

# గ్రామీణ నిరుద్యోగాన్ని నివారించలేరా?

**గ్రామీణ నిరుద్యోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. భవిష్యత్తులో ఆర్థిక సంక్షోభం, ఆహార భద్రతకు పెద్ద విఘాతం కలిగించే ప్రమాదం లేకపోలేదు. ఒక్కసారి భారతదేశానికి పక్కనే శ్రీలంకను గమనిస్తే అక్కడ జరి గిన పరిణామాలు వ్యవసాయరంగం,పారిశ్రామికవిధానం, ప్రభుత్వ రంగసంస్థలు వాటి అమలుతీరు విధానాన్ని తెలుసుకుంటే అక్కడ జరిగిన పరిణామాలు భవిష్యత్తులో భారతదేశంలో జరగవు అని నమ్మకంలేదు. ఎందుకంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా పూర్తిగా దెబ్బతింది. గ్రామీణ వ్యవసాయరంగం దెబ్బతినడంతో సాంప్రదా యక గ్రామీణ జీవన విధానం రోడ్డున పడ్డది. పెట్టుబడిదారీ విధా నంతో గ్రామీణ జీవనం నుండి పట్టణానికి వలసవచ్చి బతుకు దెరువు కోసం ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వాలు ఒక ప్రణాళికాబద్ధ మైన వ్యవసాయ విధానాన్ని, గ్రామీణ ఆర్థికవ్యవస్థ పెంపొందించే దిశగా తగిన చర్యలు చేపట్టాల్సి న అవసరం ఉంది.**


**డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి**

భారతదేశంలో గ్రామీణ జీవన విధానం, సంస్కృతి సంప్రదాయాలు ఆచారా వ్యవహారాలు పూర్వకాలం నుండి ఆనవాయితీగా వస్తున్న విధానమే! భారతీయ గ్రామీణ జీవన విధానం స్వయం పోషక ఆర్థిక వ్యవస్థతో కూడుకున్న జీవన విధానంగా పేర్కొనబడిన విషయాన్ని ఒకసారి చరిత్ర పుటలు తిరగేస్తే బట్టబయలు అవుతుంది. గ్రామీణ ప్రాంతాలలోని కుటుంబాలకు యేడాదికి వంద రోజుల పని కల్పించడం ద్వారా సామాజిక ఆహార భద్రతను పెంపొందించడం వంటి సమున్నత లక్ష్యాలతో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమైంది. దీన్ని క్రమంగా నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఉపాధి హామీ పథకం కింద దేశంలో గత ఆరేళ్లుగా కూలీలకు యేటా సగటున 50 రోజుల కంటే తక్కువగా పని దక్కుతుంది. ఈ సమాచారాన్ని ఇటీవల పార్లమెంటు సమావేశంలో ప్రభుత్వమే వెల్లడించింది. దీన్ని బట్టి దేశంలో ఈపథకం అమలు ఎలాఉందో అర్థం అవుతుంది.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అత్యంత ప్రభావిత పథకాల్లో ఒకటిగా ఉపాధి హామీకి లభించింది. క్రితం అమల్లోకి వచ్చిన ఈ పథకం ద్వారా యేటా దాదాపు 16 కోట్ల మందికిపైగా ఉపాధి పొందుతున్నారు. పథకం పరిధి, విస్తరించడం వల్ల బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్లు ప్రతి సంవత్సరం వినిపిస్తున్నాయి. ఈ పథకం అమలు తర్వాత గ్రామీణ భారతంలో గణనీయమైన మార్పువచ్చింది. లబ్ధిదారుల్లో 90 శాతానికిపైగా షెడ్యూలు కులాలు,షెడ్యూల్ తెగలు, వెనుకబడిన వర్గాల వారున్నారు. అయితే గ్రామీణ పేదలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల గ్రామీణ ప్రాంత వాసులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తే ప్రమాదం లేకపోలేదు. కేంద్ర ప్రభుత్వం 2022-23 వార్షిక బడ్జెట్లో పథకానికి రూ.73వేల కోట్లను కేటాయించింది. సవరించిన అంచనాల్లో అది 89 కోట్లకు దాటింది. అంతకుముందు బడ్జెట్లో రూ.73వేల కోట్లు ప్రకటించారు. ఈ సంవత్సరం వార్షిక బడ్జెట్లో నెరటితో పోలిస్తే నిధులను బారుగా తగ్గించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో రైతుల సౌలభ్యం కోసం రూ.151 కోట్లతో ధాన్యం ఆరబోతకు కల్లాలను నిర్మించింది. దానికి కేంద్రం అనుమతించలేదు. ఈ నిధులను తెలంగాణ నుంచి రికవరీ చేయాలని నోటీసులు కూడా ఇచ్చింది. దానిపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మొదలయ్యాయి. వాస్తవానికి ఉపాధి హామీ పథకం కింద తీర ప్రాంతాల్లో చేపలను ఆరబెట్టేందుకు కల్లాలు నిర్మాణాలు జరుగుతాయి. కేంద్రం వాటిని వ్యతిరేకించడం విమర్శలకు దారితీసింది. ఎన్డీయే ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత యూపిఏ సర్కారు అమలు పరిచిన పథకాల ప్రాధాన్యతను తగ్గిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో తనదైన ముద్రను చాటేందుకు మార్పులు, చేర్పులు చేపట్టే కొత్త కొత్త నిబంధనలు తెస్తున్నట్లు నిపుణులు విమర్శిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఈ పథకం 100 రోజుల పనులను కల్పించాల్సి న బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నప్పటికీ 2021-22లో సగటున 50 రోజులు, 2021లో 52 రోజులు మాత్రమే పని దక్కింది. దీన్ని బట్టి చూస్తే భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు. గ్రామీణ నిరుద్యోగం రేటు 9.6 శాతం కాగా పట్టణ ప్రాంత నిరుద్యోగం రేటు 7.7 శాతం, భారతదేశంలో నిరుద్యోగం రేటు ఎనిమిది శాతానికి చేరుకుంది. యేడేళ్ల కాలంలో యువత సగటు నిరుద్యోగం 42.6 శాతం. ప్రస్తుతం యువతలో నిరుద్యోగం రేటు 34 శాతం ఉన్నట్లు



సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ధృవీకరించింది. తను కూర్చున్న చోటనే తిండి దొరకాలని ఆలోచనతో ఆధునిక సమాజం ఉంది.అయితే కూర్చుని తింటే కొండలైనా కరిగిపోతాయి అన్నది సామెత కాదు అక్షరాల నిజం. ఎందుకంటే ఒకసారి భారతీయ జీవన విధానాన్ని ముఖ్యంగా గ్రామీణ ఆర్థికవ్యవస్థ కుప్పకూ పోవడానికి కారణం వెతుక్కోవాల్సి న పరిస్థితులు ఉన్నాయి. సాంప్రదాయక జీవన వ్యవస్థ, స్వయం పోషణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నుండి పారిశ్రామిక, ఆధునిక పనిముట్లు గ్రామీణ ప్రాంతాలకు చేరడం గ్రామీణ ప్రాంతాలలో తరతరాలుగా నమ్ముకొని జీవనం సాగిస్తున్న కులవృత్తులు కనుమరుగైపోతున్నాయి. కాబట్టి గ్రామీణ యువత సాంప్రదాయక విధానాలను వీడి ఆధునిక జీవన విధానానికి అలవాటుపడడంతో ఉద్యోగఅవకాశాల కోసం వెతుకులాట మొదలయింది. భారతీయ జనభా 135 కోట్లకు చేరిందని ప్రభుత్వ లెక్కలు ధ్రువీకరిస్తున్నాయి. ఇందుకు అనుగుణంగా ప్రతి సంవత్సరం సాంప్రదాయక, సాంకేతిక, వైద్యవిద్యను అభ్యసించి డిగ్రీలు చేతో పట్టుకొని బయటకి వస్తున్న లక్షలాది నిరుద్యోగ యువతను ఉద్యోగాలవైపు మళ్లించడానికి ప్రభుత్వం వద్ద మంత్రదండం లేదని చెప్తుంది. నిరుద్యోగులకు కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ప్రభుత్వరంగ సంస్థలు,ప్రైవేటరంగ సంస్థలు, కార్పొరేట్ సెక్టార్లో ఉద్యోగ అవకాశాల కోసం నిరుద్యోగ యువత ఎగబాకడం గమనించదగ్గ విషయం. చరిత్ర నుండి పాఠాలు నేర్చుకోవాల్సి న ప్రభుత్వాలు ఇందుకు అనుగుణంగా అడుగులు వేయకపోవడం గ్రామీణ నిరుద్యోగం, ఆర్థిక కష్టాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. స్వయం పోషణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థనువిచ్ఛిన్నం చేసే విధంగా పెట్టుబడిదారీ పారిశ్రామిక విధానం ముందుకు వచ్చిన తర్వాత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతినిందనే చెప్పాలి.ఒక్కమాటల్లో చెప్పాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా వ్యవసాయం రంగంతో ముడిపడి ఉంటుంది. వ్యవసాయంతో కుటీర పరిశ్రమలు, కులవృత్తులు, వారి జీవనాధారం ముడిపడి ఉంటుంది. అయితే గ్రామాలలో వ్యవసాయరంగం పూర్తిగా విచ్ఛిన్న మైపోయిందని చెప్పాలి. ఇందుకు ప్రధానమైన కారణం ఏమిటంటే పట్టణాలకు ఇరువైపుల ఉన్న భూములలో స్థిరాస్థి పెట్టుబడిదారులు వ్యవసాయ భూములను స్థిరాస్తి భూములుగా మార్చడం వల్ల లక్షలాది గ్రామీణ యువత ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్లాడుతున్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిరుద్యోగ యువతకు ఉపాధికల్పించే విధంగా తగుచర్యలు చేపట్టాల్సి న అవసరం ఉన్నప్పటికీ ప్రభుత్వాలు ఇందుకు అనుగుణంగా తగు ప్రణాళికలు రూపొందించడం లేదు.పెరుగుతున్న నిరుద్యోగం పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా ఆలోచించకపోవడం దురదృష్టకరం.ఇప్పటికే చాలామంది యువకులు పట్టణాలలో రోజూ కూలికోసం అడ్డాల మీదకిపోయి పనికోసం ఎదురుచూస్తున్న విషయాన్ని ఒకసారి గమనించాలి. వీరందరూ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన నిరుద్యోగులని స్పష్టమవుతుంది. 2019లో సంభవించిన కొవిడ్‌కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైంది.పెట్టుబడిదారీ వ్యవస్థ ఒక్కసారిగా తమ పరిశ్రమలను, వాణిజ్య కార్యక్రమాలను మూసివేయడంతో కోట్లాది జనం నిరుద్యోగంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి న పరిస్థితి ఏర్పడింది. ఈ సమయంలో ఆదుకున్నరంగం ఏదైనా ఉన్నదంటే అది ఒక వ్యవసాయ రంగం మాత్రమేనని చెప్పడానికి అవకాశం ఉంది. కానీ వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యంచేసే దిశగా ప్రభుత్వాలు ల్యాండ్ పూలింగ్ పేరిట వేలాదిఎకరాలను స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) భూములుగా మార్చడానికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తుంది. అసలే దేశవ్యాప్తంగా వ్యవసాయరంగం కుంటుపడుతుంది. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేదు. గ్రామీణ నిరుద్యోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. భవిష్యత్తులో ఆర్థిక సంక్షోభం, ఆహార భద్రతకు పెద్ద విఘాతం కలిగించే ప్రమాదం లేకపోలేదు. ఒక్కసారి భారతదేశానికి పక్కనే శ్రీలంకను గమనిస్తే అక్కడ జరిగిన పరిణామాలు వ్యవసాయరంగం,పారిశ్రామికవిధానం, ప్రభుత్వ రంగసంస్థలు వాటి అమలుతీరు విధానాన్ని తెలుసుకుంటే అక్కడ జరిగిన పరిణామాలు భవిష్యత్తులో భారతదేశంలో జరగవు అని నమ్మకంలేదు. ఎందుకంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా పూర్తిగా దెబ్బతింది. గ్రామీణ వ్యవసాయరంగం దెబ్బతినడంతో సాంప్రదాయక గ్రామీణ జీవన విధానం రోడ్డున పడ్డది. పెట్టుబడిదారీ విధానంతో గ్రామీణ జీవనం నుండి పట్టణానికి వలసవచ్చి బతుకు దెరువు కోసం ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వాలు ఒక ప్రణాళికాబద్ధమైన వ్యవసాయ విధానాన్ని, గ్రామీణ ఆర్థికవ్యవస్థ పెంపొందించే దిశగా తగిన చర్యలు చేపట్టాల్సి న అవసరం ఉంది. ●

> పేరుపోతే తిరిగి సంపాదించడం కష్టం
> జీవితానికి అత్యంత విలువైన
> ఆభరణాలలో ఒకటైన ప్రవర్తనను
> కోల్పోవడం అంటే సర్వస్వాన్ని
> కోల్పోవడమే.



జె.హావెస్

> మనకు నచ్చినవాళ్లు అన్నిట్లో
> మంచివాళ్లు అని, నచ్చనివాళ్లు
> దేనిలోనూ మంచివారు కాదని
> అనుకోవడమే సాధారణంగా
> అందరం చేసే పొరపాటు.



హాలిఫాక్స్

# ప్రజావాక్కు



## రైతులు సంతోషంగా లేరు!

రాష్ట్రంలోగతనాలుగేళ్లుగా కరవుమాట లేదంటూ ముఖ్యమంత్రి అదేదో తన గొప్పతనంగా చెప్పుకోవడం సిగ్గుచేటు. విస్తారంగా వర్షాలు కురిసినమాట యదార్థం.ఒక్క మనరాష్ట్రంలోనే కాదు, వర్షాలు దేశమంతా సమృద్ధిగా కురిశాయి. అయినా రాష్ట్రంలో రైతుల రుణభారం పెరిగింది. రైతుల ఆత్మహత్యలు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. గిట్టుబాటు ధరలు లేక రైతులు భూములు బీడు పెడుతున్నారు. పండించిన ధాన్యం కొనే నాథుడు లేక కల్లాల్లోనే ఉండిపోయింది. ఉల్లి రైతులకు కన్నీరు మిగిలింది. పత్తి, మిర్చి వంటి పంటలు అధిక వర్షాలకు పూర్తిగాదెబ్బతిని దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయి. సాగునీటి వనరులు సరైన నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకున్నాయి.రాయలసీమ రైతులపరిస్థితి మరింత దయనీయంగా ఉంది. వ్యవసాయ పంప్‌సెట్లకు విద్యుత్ సరఫరా సరిగా లేక పంటలు ఎండిపోతున్న వార్తలు వస్తున్నాయి. అయినా ముఖ్యమంత్రి బడాయి కబుర్లు చెప్పడం సిగ్గుచేటు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## నిర్లక్ష్య ధోరణి

**మెడికో** విద్యార్థి మరణం లక్షలాది గిరిజన కుటుంబాల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉంది. మా పట్ల ఇంత వివక్ష ఎందుకు అని అశేష గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఆవేదన చెందుతున్న దురదృష్టకర పరిణామాలు ఇప్పుడు మనదేశంలో తలెత్తడం బాధాకరం. మన 21వ శతాబ్దంలో పయనిస్తూ అశేష శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోభివృద్ధి సాధిస్తున్నా, దళితులు, మైనార్టీలు, గిరిజనుల పట్ల వివక్షతా భావం నుండి బయటపడలేకపోవడం నిజంగా సిగ్గుచేటు. సీనియర్ వైద్య విద్యార్థి వేధింపులుభరించలేక మెడికోవిద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డ పరిస్థితులు, కన్నవారి మానసిక వేదన గురించి తెలుసుకొంటే హృదయం ద్రవిస్తోంది. తమబిడ్డను వేధిస్తున్నారని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన వెంటనే కాలేజీ యాజమాన్యం సరైనరీతిలో స్పందించి ఉంటే ఇటువంటి దురదృష్టకర పరిస్థితి వచ్చేది కాదన్నది విస్పష్టం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## వికలాంగుల కాలనీలు

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు గృహ వసతి కోసం ప్రభుత్వ స్థలాలలో ప్రభుత్వ ఆర్థిక సహాయంతో వికలాంగుల కోసం కాలనీలు ఏర్పాటు చేయాలి. వారికి ఆ కాలనీలలో తగిన వసతిసౌకర్యాలుకల్పించాలి. వికలాంగుల గృహవసతి కోసం తెలంగాణ ప్రభుత్వంకృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## ఆరిపోతున్న విద్యా దీపాలు

**ఉజ్వల** భవితకు బాటలు వేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాల్సి న విద్యాదీపాలు అర్థాంతరంగా ఆరిపోతున్నాయి. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాల్సి న భావిపౌరుల బలవన్మరణాలకు పాల్పడుతూ కన్నవారి కలలను చిదిమేస్తుండడం ఆందోళన కలిగిస్తుంది. మానసికఒత్తిళ్లు,అభద్రతాభావం ఆత్మనూన్యత, వ్యసనాలు, తోటివిద్యార్థుల హేళనలతో కుంగిపోతూ క్షణికావేశానికి గురై విలువైన జీవితాలను తృణప్రాయంగా పోగొట్టుకుంటున్నారు. తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే ఒత్తిడిని తట్టుకునేలా తమ పిల్లలను తీర్చిదిద్దాలి. మార్కులు, ర్యాంకుల లక్ష్యాలను నిర్దేశించకూడదు. పాఠ్యప్రణాళికలో క్రీడలు, యోగ, సాంస్కృతిక కార్యక్రమాలు తప్పనిసరి చేయాలి. వీటి ద్వారా విద్యార్థులకు చదువులఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది. విద్యాలయాలలో కౌన్సిలింగ్ కేంద్రాల ఏర్పాటుతో బలవన్మరణాలు నివారించవచ్చు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## విషసంస్కృతి

**మానవ** సమాజంలో అతిజుగుప్సాకరమైన,హేయమైన తెగులు ఒకటి ప్రవేశించింది. అది విషపూరితమైన కలుపు మొక్కలా మొలకెత్తింది.దానినుండి ఉత్పత్తి అయ్యే విషవాయువులు గగన తలం నుండి భూమిపైకి దూసుకురావడం దిగ్భ్రాంతికి కలుగచేస్తుంది. సభ్యసమాజాన్ని తలవంచుకునేలా చేస్తోంది. తోటి స్త్రీ ప్రయాణికురాలిపై మదమెక్కినమగజాతికి చెందిన దుష్టులు, దుర్మార్గులు నీచాతినీచంగా మూత్రవిసర్జన చేయడం నైతికంగా సమాజం ఎంత భ్రష్టుపట్టిపోయిందో సూచించింది. ఆ నీచున్ని నేరగాళ్లను తక్షణం కఠినంగా శిక్షించకుడా ప్రభుత్వాలు తమ అసమర్థతను కప్పిపుచ్చుకుంటూ అలసత్వాన్ని ప్రదర్శిస్తూ ఆ నేరాలు మద్యం మత్తులో జరిగినవేనంటూ చెప్పడం అత్యంత దురదృష్టకరం. ఇలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. లేకుంటే చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లే అవుతుంది.

-బి.ఎన్. సత్యనారాయణ, హైదరాబాద్

## మనోహర్ వ్యాఖ్యలు సరికాదు!

**ముఖ్యమంత్రి** తాడేపల్లి నుంచి తెనాలికి హెలికాప్టర్‌లో ప్రయాణించడాన్ని జనసేననేత నాదెండ్ల మనోహర్ తప్పు పట్టడం సరికాదు. ఎందుకంటే రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. ముఖ్యమంత్రికి నడుం నొప్పివంటి ఆరోగ్య సమస్యలుఉండి ఉండవచ్చు.ఆపైన కాన్వాయికి కిరాయి వాహనాల సమస్య కూడా ఉంది. భద్రతా కారణాలు మరో సమస్య. దారి పొడవునా చెట్లన్నీ నరకాలన్నా పెద్దపని. ఈ కారణాలతో వారు హెలికాప్టర్‌లో ప్రయాణం చేయడమే ఉత్తమం.

-జి.ఆర్. కృష్ణ, ఏలూరు

# విద్యుత్ కోతలతో రైతులకు కష్టాలు!

**ఆళవందార్ వేణు మాధవ్**

రానున్న నెలల్లో యూనిట్‌కు 50 రూపాయలకు విద్యుత్ అమ్ముకునే స్వతంత్రం కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఇచ్చింది. దిగుమతి చేసుకున్న బొగ్గు, సహజవాయువు లేదా నాఫ్తా ఉపయోగించి విద్యుత్‌ఉత్పత్తి చేసే కంపెనీలు యూనిట్‌కు 50 రూపాయల వరకు విద్యుత్‌ను విక్రయించడానికి అనుమతించబడ్డాయి. గతేడాది మాదిరిగానే ఈ యేడాది కూడా వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో కరెంటు కష్టాలు తప్పడం లేదు. పంజాబ్‌లోని రైతులు తమ పొలాలకు నీరందచడానికి తమకు కావలసిన కరెంటు రావడం లేదని ఇప్పటికే ఫిర్యాదు చేస్తున్నారు.ఏప్రిల్ 2023 నాటికి విద్యుత్ అవసరాలు దాదాపు 200,000 మెగావాట్ల నుండి 230000 మెగావాట్లకు 15పెరుగుతాయని ప్రభుత్వ సొంత అంచనాలుచూపిస్తున్నాయి. వేసవిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోటు లేకుండా చూసేందుకు మార్చి 16 నుంచి జూన్ 15వరకు పూర్తి సామర్థ్యంతో నడపాలని విద్యుత్ మంత్రిత్వశాఖ ఇప్పటికే 15దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత ప్లాంట్లను కోరింది. ఈ ప్లాంట్లు చాలా తక్కువ సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. దిగుమతి చేసుకున్న బొగ్గు అధిక ధరకారణంగా ఉత్పత్తికి అధిక వ్యయం కారణమవుతుంది. ప్రభుత్వ యాజమాన్యంలోని పంపిణీ సంస్థలతో దీర్ఘకాలిక స్థిరధరల సరఫరా ఒప్పందాలను కుదుర్చుకున్నందున వారు పూర్తిసామర్థ్యంతో అమలు చేయడానికి నిరాకరించారు. గత యేడాది కరెంటు కొరత ఏర్పడినప్పుడు విద్యుత్‌ను ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్‌లో యూనిట్‌కు రూ.20 కొనుగోలు చేశారు.ఐఇఎక్స్ అనేది ప్రతిరోజూ శక్తిని విక్రయించే, కొనుగోలు చేసే వేదిక. సరఫరా, డిమాండ్ ఆధారంగా ధరలు నిర్ణయించబడతాయి. విద్యుత్ సంస్థల లాభదాయకతకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఇఐఎక్స్‌లో విక్రయించే గరిష్టధర విద్యుత్‌ను రూ.12గా నిర్ణయించవలసి వచ్చింది. ఇప్పుడు ధరల పరిమితిని రూ.50కి పెంచడం ద్వారా విద్యుత్ కొరతను పూర్తిగా ఉపయోగించుకోవడానికి, వినియోగదారునికి లాభదాయకుడిని దోపిడీ చేయడానికి ఈ విద్యుత్ కంపెనీలకు ప్రభుత్వం స్వేచ్ఛనిచ్చినట్లయింది. అలాగే విద్యుత్ మంత్రిత్వశాఖ కూడా ప్రభుత్వ యాజమాన్యంలోని అలాగే ప్రైవేట్ థర్మల్‌పవర్ ప్లాంట్‌లకు బొగ్గు కొరతను తీర్చడానికి దేశీయ బొగ్గుతో ఆరుశాతం చొప్పున కలపడానికి బొగ్గును దిగుమతి చేసుకోవాలని ఆదేశించింది.ఇది ఇతర దేశాల్లో బొగ్గు గనులను కలిగి ఉన్న కార్పొరేట్ గ్రూపులకు మళ్లీ ప్రయోజనం చేకూరుస్తుంది. ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద బొగ్గు నిల్వలు భారత్‌లో ఉన్నప్పుడు విద్యుత్ ఉత్పత్తికి యేటా బొగ్గు కొరత ఎందుకు ఏర్పడాలి? దేశంలో అత్యధికంగా బొగ్గును రెండు ప్రభుత్వరంగ సంస్థలు కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ ఉత్పత్తి చేస్తున్నాయి. కొత్త బొగ్గు గనులను ఉత్పత్తి చేయడం, బొగ్గు ఉత్పత్తి చేయడంలో ఈ రెండు కంపెనీలకు గొప్ప అనుభవం ఉంది. వారిని ప్రోత్సహించి, వారి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి వనరులను అందించడానికి బదులుగా ప్రభుత్వాలు ప్రైవేట్ బొగ్గు గనుల అభివృద్ధి, ఉత్పత్తిపై దృష్టి సారించాయి. కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ రెండూ తమ బొగ్గు బ్లాకులను ప్రైవేట్ మైనింగ్ కోసం అప్పగించాలని, కొత్త బొగ్గు గనులను అభివృద్ధి చేయడం, దాని బొగ్గు ఉత్పత్తిని వేగంగా పెంపొందించడంలో పెట్టుబడి పెట్టడానికి బదులుగా ఎరువుల ఉత్పత్తి, పునరుత్పాదక ఇంధన అభివృద్ధిలో పెట్టుబడి పెట్టాలని కోల్ ఇండియాను కోరింది. గనుల నుంచి విద్యుత్ ప్లాంట్లకు బొగ్గు రవాణా చేసే సామర్థ్యాన్ని కూడా రైల్వేలు పెంచుకోవాలి. రైల్వేల విషయంలో కూడా సరుకు రవాణాతోసహా వివిధ కార్యకలాపాలను ప్రైవేటీకరించే మార్గాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తోంది. పెరిగిన విద్యుత్ రేట్ల ద్వారా ప్రైవేటీకరణ విధానం వల్ల దేశ ప్రజలు ఇప్పటికే మూల్యం చెల్లించుకుంటున్నారు. ప్రైవేటీకరణ విధానాన్ని ప్రజలు వ్యతిరేకించకపోతే రాబోయే సంవత్సరాల్లో ఈ భారం మరింత పెరుగుతుంది. ●

# ఆంధ్రకు పెట్టుబడుల 'మార్గాలు' పుష్కలం

**కైలసాని శివప్రసాద్**

ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో మార్చి నెలలో ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తూ ఉండడం గొప్ప పరిణామం. పర్యాటక రంగం, విద్య, వైద్య, పారిశ్రామిక, పెట్రోలియం, వ్యవసాయ, ఆహార తయారీ పునరుత్పాదక శక్తి, రక్షణ, అంతరిక్ష, లాజిస్టిక్, ఆటోమొబైల్ లాంటి పదమూడు రంగాలలో పెట్టుబడులు ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా కోల్‌కత్తా, అహ్మదాబాద్, ముంబాయి, బెంగళూరు, త్రివేంద్రం, చెన్నై, హైదరాబాద్ నగరాలలో స్థానిక పెట్టుబడిదారులతో సదస్సులు నిర్వహించి రాష్ట్రంలో ఉన్న వనరులు, పెట్టుబడులు పెట్టిన వారికి కలిగే ప్రయోజనాలు వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. రాష్ట్రంలో 974 కిలోమీటర్ల సువిశాల తీరప్రాంతం ఉండడం ఆంధ్రప్రదేశ్ పాలిట కల్పతరువుగా భావింపవచ్చు. దేశంలో ఉన్న మొత్తం తీర ప్రాంతంలో 12 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉంది. పర్యాటక, పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తీరప్రాంతం అక్షయపాత్రగా పేర్కొనవచ్చు. విశాఖపట్నం లాంటి ప్రధాన ఓడరేవుతోపాటు రాష్ట్రంలో 10 ఓడరేవులు ఉండడం ఆంధ్రప్రదేశ్‌కు అదనపు బలం. అందులో అయిదు ఓడరేవులలో కార్యకలాపాలు జరుగుతుండగా అయిదు ఓడరేవులు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్మాణ ప్రక్రియ కొనసాగుతుండడం గమనార్హం. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి విమానాశ్రయాలు ఇప్పటికే అంతర్జాతీయ విమానాశ్రయాలుగా గుర్తింపు పొందాయి. చెన్నై, హైదరాబాద్ విమానాశ్రయాలకు దీటుగా వీటిని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం విశేషం. 26 జిల్లాలోని ప్రతి జిల్లా కేంద్రంలో విమానాశ్రయం నిర్మిస్తామని ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించారు. పలు జిల్లాల్లో ఇప్పటికే విమానాశ్రయాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి ప్రకటన ప్రకారం ఇతర జిల్లాల్లో కూడా విమానాశ్రయాలు నిర్మించే అవకాశం అధికంగా ఉంది. రాష్ట్రంలో 650 రైల్వేస్టేషన్లు ఉన్నాయి. దేశవ్యాప్తంగా రైళ్లలో ప్రయాణించే వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అయిదవ స్థానంలో ఉంది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ,కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలను కలుపుతూ రాష్ట్రంలో సుమారు 6600 కిలోమీటర్లతో 38 జాతీయ రహదారులు నిర్మించి ఉండడం గొప్ప పరిణామం. ప్రపంచ ప్రసిద్ధి చెందిన బెరైటీస్, ఆజబెస్టాస్, గ్రానైట్ లాంటి అనేక రకాల భూగర్భ ఖనిజ నిక్షేపాలకు,అనేక రకాల వ్యవసాయ, ఉద్యానవన పంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రసిద్ధి చెందింది. ఇవన్నీ అనేక దశాబ్దాలుగా దేశీయంగా,అంతర్జాతీయంగా ఎగుమతి



చేయబడుతున్నాయి. అదేవిధంగా ఆధ్యాత్మిక, పర్యాటక రంగాలకు పుట్టినిల్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటువంటి అనేక సానుకూల అంశాలతోపాటు సమర్థవంతమైన, యువ ముఖ్యమంత్రి స్నేహపూర్వక నాయకత్వం కూడా పెట్టుబడిదారులకు అందివచ్చే అవకాశంగా పేర్కొనవచ్చు. ఈ విషయాన్ని అసోసియేట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సుమంత్ సిన్హా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జిడిపి 50 బిలియన్ డాలర్లకుపైగా దేశంలో 8వ స్థానంలోఉంది. గత మూడుసంవత్సరాలుగా ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో రాష్ట్రం మొదటిస్థానం ఆక్రమించడం విశేషం. లైఫ్‌సైన్స్, ఎన్నోబుల్ ఎనర్జీ రంగాలలో కూడా రాష్ట్రం ముందంజలో ఉంది. కరోనా కల్లోలపు కష్టాలను అధిగమించి రాష్ట్రం పారిశ్రామిక రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు సంబంధిత అధికారుల గణాంకాలు సుస్పష్టం చేస్తున్నాయి. సంబంధిత అధికారుల గణాంకాల ప్రకారం కేవలం ఈ తొమ్మిది నెలల కాలంలోనే 47,491 కోట్ల రూపాయలతో 96 మెగా పరిశ్రమలు, 29వేల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించగా వాటి ద్వారా రెండు లక్షల యాభైవేల మంది ఉపాధి పొందారు. అదేవిధంగా లక్షాడెబ్బై ఒక్కవేల కోట్ల పెట్టుబడులతో 61 మెగా పరిశ్రమలు నిర్మాణదశలో ఉన్నాయి. అవి పూర్తి అయితే సుమారు లక్షా అరవైవేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. 1300 కోట్ల రూపాయల పెట్టుబడులతో అయిదు పరిశ్రమలు నిర్మాణాలు పూర్తి అయి ఉత్పత్తి దశలో ఉన్నాయి. దేశంలో ఉక్కు పరిశ్రమలలో ఖ్యాతి గడించిన జిందాల్ గ్రూపు 8800 కోట్ల రూపాయల పెట్టుబడితో రెండు విడతలలో నిర్మించనున్న ఉక్కుపరిశ్రమతో 25వేల మందికిపైగా ఉపాధి లభించే అవకాశంఉంది. వీటితోపాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని అనేకఅంశాలు రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించే అవకాశం అధికంగా ఉంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటు విశాఖపట్నం నుంచి చెన్నై వరకు సుమారు 800 కిలోమీటర్లలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలని విభజనచట్టంలోని సెక్షన్ 93ప్రకారం 13వ షెడ్యూల్‌లో సుస్పష్టంగా పొందుపరిచారు. అందులోనే స్టీల్ ఆథారిటీ ఇండియా లిమిటెడ్ ద్వారా కడపలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని పేర్కొనబడింది. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరాన్ని తామే నిర్మిస్తామని, ప్రత్యేక హోదా స్థానంలో ప్యాకేజీ ఇవ్వండని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇదే ఆంధ్రప్రదేశ్ పాలిట శాపమై కూర్చొంది. చంద్రబాబు నాయుడు ఇచ్చిన చనువుతో విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సి న అంశాలను కేంద్రప్రభుత్వం అటకెక్కించడం దురదృష్టకరం. పాలకులు తీసుకునే తప్పుడు, స్వార్థపూరిత నిర్ణయాలకు ప్రజలను బలిపశువులను చేయడం కేంద్రప్రభుత్వానికి భావ్యంకాదు. కనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరుప తలపెట్టిన ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు 2023 సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తన సంపూర్ణ సహకారం అందించి విభజన చట్టం ప్రకారం రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పరచాల్సి న బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై అధికంగా ఉంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

గురువారం 2 మార్చి 2023





## ఔన్నత్యం చాటుకున్న డిప్యూటీ సీఎం బూడి తనయ అనురాధ



విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

గత నెల చౌడువాడలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చిన్ని వరాహాలమ్మ, సన్నమ్మ తల్లి కూతురులు సరైన జీవనాధారం లేకపోవడంతో తమ కుటుంబ పరిస్థితిని మంత్రికి వివరించారు. వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒకే రేషన్ కార్డుపై ఇంకోక పింఛనుకు అనర్హులు కావడంతో వారి పరిస్థితిని చూసి మంత్రి చలించి బాధ్యతగా ప్రతినెలా మొదటి మిగతా 7లో

### స్నేహసంధ్య ఏజ్‌కేర్ ఫౌండేషన్‌కు
## మావూరి వెంకటరమణ విరాళం



7లో


## వైవి సుబ్బారెడ్డికి ఘన స్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు



విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

గ్లోబల్ సమ్మిట్ మార్చి 3, 4 తారీఖులలో నిర్వహించనున్న నేపద్యంలో వాటి ఏర్పాట్లును, వివరాలను పరిశీలించేందుకు విశాఖ విమానాశ్రయానికి బుధవారం చేరుకున్న మూడు జిల్లా ఇన్‌చార్జి, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి నగర ప్రముఖులు, వైఎస్సార్సీఈ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే ఆదీప్‌రాజు, మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, తూర్పు నియోజకవర్గం సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా
## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్



**ఎంపీ విజయసాయిరెడ్డి**

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

విశాఖలో ఈనెల 3, 4 తేదీలలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 లో అడుగడుగునా రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా రాష్ట్ర ప్రభుత్వ చర్యలు చేపడుతున్నట్లు రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా బుధవారం పలు అంశాలను ఆయన వెల్లడించారు బ్యాడ్జీలు దగ్గర నుంచి కిట్లు వరకు రాష్ట్ర సంస్కృతి దర్శనమిచ్చేలా డిజైన్ చేయడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరిచిందని అన్నారు. అతిధులకు ఇచ్చే గిఫ్ట్ బాక్స్ మిగతా7లో

### నేటి నుంచి మూడు రోజుల పాటు
## సీఎం జగన్మోహన్‌రెడ్డి విశాఖ పర్యటన

**మార్చి 3, 4 తేదీలల్లో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పాల్గొననున్న సీఎం -సాయంత్రం 4గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి సా.5.15 నిమిషాలకు విశాఖ చేరుకుంటారు. -రాత్రికి అక్కడే బస**



విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌కు చేరుకుని గ్లోబల ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పాల్గొంటారని, రాత్రి 8 నుంచి 9గంటల వరకు ఎంజీఎం పార్క్ హోటల్‌లో జీఐఎస్ డెలిగేట్స్‌కు ఏర్పాటు చేసిన ప్రత్యేక విందు కార్యక్రమంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి పాల్గొంటారు అనంతరం రాత్రి బస చేస్తారని వైసీపీ నాయకులు తెలిపారు. మార్చి 4వ తారీఖున షెడ్యూల్ ఉదయం 9.10 గంటలకు ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌కు చేరుకుని రెండో రోజు గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి 3.40 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

### పారిశ్రామిక రంగంలో ఏపీని అగ్రగామిగా తీర్చిదిద్దడమే
## మన ముఖ్యమంత్రి లక్ష్యం



**నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు**

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ 2023 విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్లో ఈనెల 3, 4, తేదీలలో జరగనుందని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ లో భారతదేశంలోని అగ్రశేణి 35 కంపెనీల చైర్మన్లతో పాటు 24 దేశాలలోని రాయబారులు హాజరవుతారనీ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ అవతరించబోతున్న విశాఖ నగరంలో జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్‌లో భారతదేశంలోని అగ్రశేణి 35కంపెనీల చైర్మన్లతో పాటు 24 దేశాలలోని రాయబారులు హాజరవుతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎగ్జిక్యూటివ్ అవతరించబోతున్న విశాఖ నగరంలో జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్‌కు విచ్చేస్తున్న వ్యాపారవేత్తలకు ఆతిధ్యం ఇవ్వడానికి ఏర్పాట్లు మిగతా7లో

## కోనేటిరాయుడి కళ్యాణం చూతము రారండి...



6లో

**నేటినుంచి ఉపమాక శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణోత్సవాలు -ఉత్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం భారీ ఏర్పాట్లు**



### గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు కోసం సర్వాంగ సుందరంగా
## ముస్తాబైన విశాఖ





### విశాఖ ఉత్తర నియోజకవర్గంలో
## జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**పట్టబధ్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధి సీతంరాజుకు మద్దతుగా ప్రచారం : నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు**



7లో

### వైసీపీ ప్రభుత్వం వచ్చాకా
## ఎన్ని సెల్ కంపెనీలు, ఎనర్జీ సంస్థలు వచ్చాయి

**టీడీపీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి బండారు అప్పలనాయుడు**



విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

విశాఖ టీడీపీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈనేపధ్యంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి బండారు అప ్పలనాయుడు పాల్గొని మాట్లాడుతూ సాక్షి, భారతిసిమెంట్ ప్రధాన కార్యాలయం విశాఖలో పెట్టి అప్పుడు మిగతా కంపెనీలు పెట్టమని అడగాలి అని అన్నారు. జగన్ ప్రభుత్వ వచ్చాకకా ఎన్ని సెల్ కంపెనీలు ఎనర్జీలు సంస్థలు వచ్చాయి అని అన్నారు. రాష్ట్రంలో సెకనుకో ఒకసెల్ ఫోన్ తయారూ అవతోందని మంత్రి అమర్నాధ్ చెప్తున్నారు. ఆ సెల్‌ఫోన్ కంపెనీలు పెట్టించింది మా చంద్రబాబు కదా అని ప్రశ్నించారు. రెన్యూబుల్ ఎనర్జీ అభివృద్ధి చేసింది చంద్రబాబే అని అన్నారు. యూరోప్ ఎకానమీ పడిపోతుంది. అంటే అక్కడ నుంచి ప్రతినిధులు వస్తారుట, విదేశీ ప్రముఖులు కోసం తెలుగు ఫ్లెక్సీ లు పెడితే ఏం అర్థం అవుతుందన్నారు. విశాఖను మిగతా7లో

### కొత్త ఎర్రవరం గ్రామంలో
## అనధికారికంగా గ్రావెల్ తవ్వకాలు



7లో

## పట్టబధ్రుల ఎన్నికల ప్రచారంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు

**భీమిలి, మధురవాడ జోన్, భీమిలి జోన్**



7లో

### గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు
## 10వేల మంది ప్రతినిధులు

**2500 మంది పోలీసులతో నిరంతర నిఘా -కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు -స్నిఫర్ డాగ్ స్క్వాడ్స్ -బాంబు స్క్వాడ్స్‌తో తనిఖీలు -ముఖ్య ప్రాంతాల్లో పీకెట్స్, గార్డులు ఏర్పాటు -సదస్సు జరుగు రెండు రోజులు ట్రాఫిక్ ఆంక్షలు -విశాఖ నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్**



7లో

## గోకుల్ పార్కు బీచ్‌లో విషాదం

**కెరటాల్లో చిక్కుకున్న ఇద్దరు యువకులు -ఒకరు మృతి... మరొకరిని కాపాడిన ఈతగాళ్లు**



7లో

## గిరి ప్రజలకు ప్రాణవాయువుగా మారిన ప్రభుత్వ పాడేరు జిల్లా ఆస్పత్రి

**- పాడేరు పెద్దాసుపత్రిలో రోగులకు అందుబాటులో అత్యవసర అత్యాధునిక వైద్య సేవలు - అత్యవసరసేవలకు అందుబాటులో ఆక్సిజన్ ప్లాంట్లు - ఎటువంటి శస్త్ర చికిత్సలైనా పాడేరులోనే - పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి ఎక్కువైన రోగులతాకిడి - ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కోనేలా పాడేరు జిల్లా ఆస్పత్రి : జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.కృష్ణారావు**

పాడేరు, మార్చి 1,(ప్రభాతవార్త)



పాడేరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి జిల్లా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ స్థాయికి వచ్చిన తర్వాత ఈ ఆస్పత్రికి వివిధ వ్యాధుల దీర్ఘకాలిక వ్యాధులతో వచ్చిన రోగులకు అత్యాధునిక వైద్య సేవలు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. దీంతో ప్రతీ రోజూ పాడేరు జిల్లా ఆస్పత్రికి అల్లూరిసీతారామరాజు జిల్లా పరిధిలో ఉన్న వివిధ ప్రాంతాల నుంచి రోగులు బారులు తీరుతున్నారు.ఎంత ఎమర్జెన్సీ చికిత్సలు అయినా ఈ ఆస్పత్రిలో అందుబాటులో ఉండటంతో రోగులకు అత్యాధునిక చికిత్సలు సైతం ఇక్కడ వైద్యులు సేవలు అందించడంతో పాడేరు ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు అత్యాధునిక వైద్య సేవలు అందుతున్నాయి.పాడేరు జిల్లా ఆస్పత్రిలో గతంలో అయితే చిన్న యాక్సిడెంట్ జరిగినా లేదా వివిధ ప్రమాదాల్లో కాళ్లు చేతులు విరిగిపోయినా లేదా కొన ఊపిరితో ఉంటూ మృత్యువుతో పోరాడుతున్నా పాడేరు ఏరియా ఆస్పత్రిలో ప్రథమ చికిత్సలు చేసి విశాఖ కెజిహెచ్‌కు అంబులెన్స్‌లో తరలిస్తూ ఉండేవారు. విశాఖ వరకు చికిత్స నిమిత్తం కెజిహెచ్‌కు తరలిస్తున్న సమయంలో కొంత మంది వ్యక్తులు మృత్యువాతకు గురైన సంఘటనలు అనేకం ఉన్నాయి. కోవిడ్-19 భారతదేశం వ్యాప్తంగా విజృంభిస్తూ అనేకమంది ప్రాణాలు కేవలం ఆక్సిజన్ అందుబాటులో లేక ప్రాణాలు గాలిలో కలిసి పోయిన సంఘటనలు మనం చూసారు.అలాగే కోవిడ్ సమయంలో ఏజెన్సీ డివిజన్ కేంద్రమైన పాడేరు ప్రభుత్వ ఆస్పత్రిలో సైతం ఆక్సిజన్ అందక కోవిడ్ రోగులు మృత్యువాత పడిన సంఘటనలు అనేక చూశాం. పాడేరు జిల్లా ఆస్పత్రిలో కోవిడ్ రోగుల కోసం అత్యవసర వార్డులు ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాడేరు ఆస్పత్రి అధిక సంఖ్యలో కోవిడ్ రోగులు అత్యవసర చికిత్సల కోసం చేరడం ఆక్సిజన్ అందుబాటులో ఉండటంతో ఆక్సిజన్ అందక మృతిచెందిన రోగుల సంఖ్య కూడా అధికంగా ఉండేది. అత్యవసర పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్, పి.ఒ.పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తరుపు ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను బతికించుకోవడానికి పాడేరు ఆస్పత్రికి ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అలాగే మత్తు ఇన్‌జక్షన్ ఇచ్చే వైద్యులు, ఆక్సిజన్ ప్లాంట్ ఆపరేటర్‌ను నియమించాలని పలుమార్లు విజ్ఞప్తులు చేయడంతో రూ/- కోటి వ్యయంతో ఆక్సిజన్ ప్లాంట్‌తో పాటు కరోనా రోగుల కోసం 10 బెడ్స్‌తో ఐసియూ కూడా ఏర్పాటు చేసి రోగుల వార్డుల్లో ఎటువంటి కరోనానైనా ఎదుర్కోవడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. నేరుగా రోగుల బెడ్ వద్దకే వెంటిలేటర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటూ సెకండ్ వేవ్‌ను ఈ జిల్లా ఆస్పత్రిలో పకడ్బందీగా వైద్య సేవలు అందించి రోగులు మన్ననలు పొందారు. అంతేకాకుండా పాడేరు జిల్లా ఆస్పత్రిలో అత్యాధునికంగా సిటీ స్కాన్ అందుబాటులోకి తీసుకువచ్చి ఎటువంటి చికిత్సలు అయినా నిర్వహించేలా సిటీ స్కాన్ ఏర్పాటు చేశారు. పాడేరు ఆస్పత్రిలో అత్యవసర చికిత్సలకు ఆక్సిజన్ అందుబాటులో ఉంచారు.ఆస్పత్రిలో ఉన్న ప్రతీ వార్డులో ఆక్సిజన్ అందుబాటులో ఉండేలా పైపులను ఏర్పాటు చేసి రోగి బెడ్ వద్దకే ఆక్సిజన్ కూడిన వెంటిలేటర్ అందుబాటులో ఉంది. పాడేరు పెద్దాస్పత్రికి వచ్చే ఎటువంటి రోగికైనా అత్యవసర వైద్యం అందుబాటులో ఉంది. గతంలో ఎవరికైనా ఏదైనా చిన్న ప్రమాదం జరిగినా కాళ్లు చేతులు, నడుములు, ముడుకుల వద్ద చిన్న ఎముక విరిగినా పాడేరులో ప్రథమ చికిత్స చేసి విశాఖ కెజిహెచ్‌కు తరలించేవారు. లేదంటే రోగులు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తూ లక్షలాది రూపాయలు ఆపరేషన్ నిమిత్తం ఖర్చు చేస్తూ ఆర్థికంగా మధ్యతరగతి,పేదవారు ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని వైసిపి ప్రభుత్వం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, డాక్టర్ తమర్బ నరసింగరావు,జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ విజ్ఞప్తుల మేరకు పాడేరు జిల్లా ఆస్పత్రికి ఆర్థో ఎముకల శస్త్ర చికిత్సలు ఆపరేషన్ సెంటర్ ను కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఎముకల శస్త్ర చికిత్సలు పాడేరు జిల్లా ఆస్పత్రిలో ప్రారంభం కావడంతో ఇప్పటికే రికార్డు స్థాయిలో శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గర్భిణీ స్త్రీల కోసం ప్రసూతి కేంద్రాన్ని,డెలివరీలకు సంబంధించిన సిజేరియన్ ఆపరేషన్లు సైతం ఇక్కడ జరుగుతున్నాయి. కంటి ఆపరేషన్లు సైతం పాడేరు జిల్లా ఆస్పత్రిలోనే నిర్వహిస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు జిల్లా ఆస్పత్రి పెద్ద ఆస్పత్రిగా గిరిజనులకు ప్రాణవాయువుగా మారింది.పాడేరు జిల్లా ఆస్పత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్ అత్యవసర రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ ఆస్పత్రికి వచ్చే రోగులకు అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్, ఈఎన్‌టి వైద్య నిపుణులు డాక్టర్ కె.కృష్ణారావు ప్రభాతవార్త ప్రతినిధికి తెలియజేశారు.ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కోవడానికి పాడేరు ఆస్పత్రి సిద్ధంగా ఉందన్నారు. పాడేరు జిల్లా ఆస్పత్రిలో జనరల్ మెడిసిన్, జనరల్‌సర్జరీ, ఆర్థోపెడిక్,ఈఎన్‌టి,కంటి ఆపరేషన్, గైనకాలజీ, పిల్లలవైద్యం, మానసిక రోగనిర్ధారణ, మైక్రో బయాలజీ, డెంటల్ సర్జరీ,మత్తు విభాగాలకు సంబంధించిన వైద్య విభాగాలతో పాటు అందుకు సంబంధించిన వైద్యనిపుణులు జిల్లా ఆస్పత్రిలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారని ఆస్పత్రి ఇన్‌ఛార్జ్ డాక్టర్ కె.కృష్ణారావు పేర్కొన్నారు.





## లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న వంగలపూడి అనిత



నక్కపల్లి, మార్చి 1 (ప్రభాతవార్త)

చంద్రగిరి నియోజకవర్గంలో గత 30రోజులుగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్రలో టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, సాలూరు టిడిపి ఇంచార్జి గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి పిడిఎఫ్ శాసనమండలి సభ్యులు పనిచేస్తున్నారు

నక్కపల్లి, మార్చి 1 (ప్రభాతవార్త)



పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్లరమాప్రభను గెలిపించాలని కోరుతూ బుధవారం నక్కపల్లి మండలంలోని వివిధగ్రామాల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ శాసనమండలిలో పట్టభద్రులు నిరుద్యోగుల ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపైన రాష్ట్రాభివృద్ధికోసం నిరంతరం నిజాయితీగా పోరాడుతున్న శాసనమండలి సభ్యులుగా పిడిఎఫ్ శాసనమండలి సభ్యులు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు శాసనసభ్యులకు శాసనమండలి సభ్యులకు ఇచ్చిన కోట్లాదిరూపాయలు ... పిడిఎఫ్ శాసనమండలి సభ్యులు తీసుకోరని ఈ రాష్ట్రంలో ... పేదలకు ఇవ్వాలని డిమాండ్‌చేసామని తెలిపారు. ఈ విధంగా విలువలకు నిబద్ధతకు కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపారు. మేధావులుగా ఉన్న పట్టభద్రులు అందరూ ఆలోచించి పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభకు ఓటువేసి న్యాయాన్ని ధర్మాన్ని నిలిపేందుకు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ... కార్యదర్శి ఎంఅప్పలరాజు, ప్రజానాట్యమండలి జిల్లాఅధ్యక్షులు ఎంరాజేష్, నాయకులు ఎం మహేష్‌బాబు, బిఅప్పలరాజు, జెకాశీ, ఎంరాజ్, ఎంరాజుబాబు, అంజి, అప్పలరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి మద్దతుగా టిడిపి ప్రచారం



మాకవరపాలెం మార్చి 1 (ప్రభాతవార్త)

పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి మద్దతు కోరుతూ మాకవరపాలెం మండలంలో టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేపట్టారు. దీనిలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే పట్టభద్రులైన యువతీ యువకులను కలిసి చిరంజీవి వంటి విద్యావంతుడ్ని గెలిపించాలని కోరుతున్నారు. ఈసందర్భంగా కెబిపాలెం సర్పంచ్ మండల టిడిపి సీనియర్ నాయకులు రామునాయుడు మాట్లాడుతూ పట్టభద్రులు ఎమ్మెల్సీ స్థానానికి విద్యావేత్త ఎందరో విద్యార్థులకు ఉన్నత విద్యను అందించారన్నారు. వందలాది మంది ప్రభుత్వ కొలువులో చేరేందుకు ఉన్నత తర్ఫీదు అందించిన వేపాడ చిరంజీవి వంటి వ్యక్తికి ఓటు వేయడం ద్వారా విద్యావంతులు వారిసేవ ... వ్యక్తిగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా తూటిపాల బూరుగుపాలెం పలు ప్రాంతాలలో మండల టిడిపి నాయకులు పల్లలరెడ్డి గోవింద కేతిరెడ్డి ... ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు యర్రంరెడ్డి వెంకటరమణ పలువురు యువకులు పాల్గొన్నారు.

## పశువులు సీజనల్ వ్యాధులు బారినపడకుండా వ్యాక్సిన్ కార్యక్రమం : డా.తరుణ్

రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల తెల్ల, నల్లజాతి పశువులు సీజనల్ వ్యాధులు బారిన పడకుండా ఫుట్ అండ్ మౌత్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని బుధవారం మండల పశువైద్యాధికారి డా.తరుణ్ ప్రారంభించారు. మండలంలో 11 వేల పశువులకు వ్యాక్సిన్ వచ్చిందన్నారు. నోరు, కాళ్లు ప్రాంతంలో పుళ్ళుగా (గాళ్ళు) ఏర్పడకుండా ముందస్తుగా వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. ఈనెల 31 తేదీ లోపు లక్ష్యం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. సచివాలయ పశువైద్య సహాయకులు వ్యాక్సిన్ వేసే సందర్భంగా పాటించాల్సిన జాగ్రత్తలను డా.తరుణ్ వివరించారు. కింద్ర, లాగరాయి,బడదనాంపల్లి పంచాయితీలో జరుగుతున్న వాక్సిన్ కార్యక్రమాన్ని డా.తరుణ్, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ అనసూరి లక్ష్మణరావు పరిశీలించారు. చిలకలమామిడి, బడదనాంపల్లిలో 156 పశువులకు సచివాలయ సహాయకులు వ్యాక్సిన్ వేసారన్నారు. కార్యక్రమంలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్ అనసూరి లక్ష్మణరావు, సచివాలయ పశువైద్య సహాయకులు సోమాల కిషోర్, నిమ్మల ఏసుబాబు, పాయం వెంకన్నబాబు, దప్పి వీరబాబు, కాక ప్రవీణ్‌కుమార్, పాయం వెంకటేష్, గొంది రమణ, చిచ్చడి రాజు, కలుముల చిన్నయ్య, చిచ్చడి వెంకటేష్, పుల్లి సుబ్బారావు, తమరాల రవి పాల్గొన్నారు.

## కోనేటిరాయుడి కళ్యాణం చూతము రారండి...

*ఏకేన శంఖమపరేణ కరేణ చక్రం అన్యేన ఖడ్గ మితరేణ ధనుస్సు బాణం। వామేశ్రియం పరిధరం తురగాధి రూఢం పాయాత్సమాం ఖగనగ స్థిత వేంకటేశ॥ అర్థం: ఒక చేతిన శంఖం, దక్షిణ హస్తమున చక్రం, మరొక చేతిలో ఖడ్గం, ఇతర హస్తమున ధనుర్బాణాలు, వామ భాగమున లక్ష్మీదేవిని ధరించి అశ్వారూఢుడై గరుడ పర్వతమున నివసించే శ్రీ వేంకటేశ్వరా మమ్మల్ని కాపాడుదువుగాక... అంటూ భక్తులు ఉపమాక వేంకటేశ్వరస్వామిని వేనోళ్ల కీర్తిస్తుంటారు.*

నక్కపల్లి, మార్చి 1 (ప్రభాతవార్త)



అనకాపల్లి జిల్లా, నక్కపల్లి, మండలం, ఉపమాక గరుడాద్రి పర్వతంపై స్వయంవ్యక్తమైన శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవాలు ఫాల్గుణ శుద్ద దశమి గురువారం అంకురార్పణతో ప్రారంభమవుతున్నాయి. తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి టీటీడీ ఏర్పాట్లు చేసింది. స్వామి వారికి నిత్యఆరాధనతో పాటు కళ్యాణోత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 3వ తేదీ శుక్రవారం రాత్రి 7.40 గంటల నుంచి తెల్లవారుజామున 3 గంటల వరకు స్వామి వారి కళ్యాణోత్సవ కార్యక్రమాలు జరిపించడానికి ఏర్పాట్లు చేశారు. ఎదురు సన్నాహమహోత్సవం (కన్యావరుణ సంవాదం)లో భాగంగా శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఉత్సవమూర్తులను ఇత్తడి గరుడ వాహనంపైన శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల ఉత్సవమూర్తులను శేషతల్ప వాహనంపైన వేంచేపు చేసి వేరు వేరుగా గ్రామ తిరువీధి సేవ నిర్వహిస్తారు. ఈ రెండు వాహనాలను ఉపమాక సింహాద్రాచార్యులు ఇంటి వద్ద ఎదురెదురుగా ఉండగా తెలుగు పండితురాలు గొట్టుముక్కల గాయత్రీదేవి ద్రావిడ వేద ప్రబంధపారాయణం (నాలాయిర సేవాకాలం)ఎదురు సన్నాహమహోత్సవం నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 11.30ల నుంచి 12.30ల వరకు ఉపమాక మాడ వీధుల్లో స్వామివారి రథోత్సవం జరుగుతుంది. రథోత్సవం అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవమూర్తులకు ఆలయం గాలిగోపురం ప్రక్కన ఉత్తరం వైపున ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కళ్యాణ వేదిక వద్ద శ్రీ స్వామివారి కళ్యాణమహోత్సవం కన్నులపండువగా జరగనుంది. 4వ తేదీ శనివారం రాత్రి హంసవాహనంపై గ్రామ తిరువీధి సేవ, 5వతేదీన పండిత సభ రాత్రి పుణ్యకోటి వాహనంపై తిరువీధి సేవ, 6న స్వామివారికి సీహెచ్‌ఎల్‌పురం గ్రామం సమీపంలో ఉన్న తోటలో తోటోత్సవం నిర్వహిస్తారు. అనంతరం గ్రామంలో రాజాధిరాజ వాహనం, గజవాహనంపై తిరువీధి సేవ నిర్వహిస్తారు. 7న శ్రీవారి చక్రవారీ స్నానం రాజయ్యపేట సముద్రతీరంలో జరుగుతుంది. రాత్రి రథోత్సవం జరుగుతుంది. రాత్రి చోరసంవాదం, లక్ష్మీసంవాద కార్యక్రమాలను నిర్వహిస్తారు. 10వతేదీతో స్వామివారి కళ్యాణోత్సవాలు ముగుస్తాయి.





### స్వామివారి కల్యాణోత్సవాలకు టీటీడీ ఏర్పాట్లు...

ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా రాష్ట్రం నలుమూలల నుంచి స్వామివారి కళ్యాణ మహోత్సవాలకు వచ్చే భక్తులకోసం టీటీడీ భారీ ఏర్పాట్లు చేసింది. ఆలయంలో పచ్చని తోరణాలు, పూల అలంకరణలు, విద్యుత్ దీపాలు భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తుతున్నాయి. గరుడాద్రి పర్వతంపై స్వయంవ్యక్తమైన స్వామిని, కొండ దిగువన వజ్రవైఢూర్యాలుపొదిగిన నగలతో అలంకృతులైన భూదేవి, శ్రీదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామివారిని భక్తులు కనులారా వీక్షించడానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఆలయంలో భక్తులకు స్వామి వారి దర్శనభాగ్యం కలిగేలా సేవకులను నియమించారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ టీటీడీతో పాటు స్థానిక సేవా సంస్థలు, పలువురు భక్తుల విరాళాలతో ఏర్పాటు చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చే కళాకారులతో ఆలయం ఆధ్యాత్మికతను సంతరించుకుంటుంది. చిడతలు, తాడిపెద్ద సంబరాలు కళ్యాణోత్సవాల్లో భక్తులను అలరించనున్నాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్‌పి ఆద్వర్యంలో ప్రత్యేక పోలీసులను నియమించారు. బంధుర సరస్సులో స్నానమాచరించేందుకు ప్రత్యేక కొళాయిలతో పాటు పెద్దచెరువు వద్ద ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది స్వామివారి కళ్యాణ మహోత్సవాలకు 3లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని ఆలయ అధికారులు భావిస్తున్నారు.

### మా వెంకన్న మహిమాన్వితుడు...గొట్టుముక్కల ప్రసాద్, ఆలయ ప్రధానార్చకులు..



ఉపమాక పుణ్యక్షేత్రంలో గరుడాద్రి పర్వతంపై శ్రీవేంకటేశ్వరస్వామివారు అశ్వారూఢుడై కొలువై ఉంటారు. ఏకశిలపై స్వయంవ్యక్తమైన శ్రీవేంకటేశ్వరస్వామి మహిమలు అనంతం. పగలు తిరుపతి పుణ్యక్షేత్రంలో భక్తుల నీరాజనాలందుకుంటున్న స్వామి రాత్రి పూట గరుడాద్రి పర్వతంపై సేద తీరుతారు. సంతాన వేణుగోపాలస్వామిగా, కోరిన కోర్కెలు తీర్చేస్వామిగా భక్తులచే కీర్తింపబడుతున్నారు. ఎటువంటి కష్టంవచ్చిన స్వామిని తలచుకుంటే కష్టాలు పటాపంచలవుతుని భక్తుల ప్రగాఢ విశ్వాసం. సంతాన ప్రాప్తి, నూతన గ్రుహాలు, విదేశీ విద్య చదవడానికి స్వామివారి ఆశీస్సులు పొందుతుంటారు. ఈ ఏడాది కళ్యాణోత్సవానికి తిరుపతి తిరుపతి దేవస్థానం నుంచి ప్రత్యేక సిబ్బంది సేవలు అందిస్తున్నారు.

## కొత్త పిఆర్సీ విధానం వల్ల ఉపాధ్యాయులు ఉపయోగం శూన్యం

**- సకాలంలో పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా భోదన లక్ష్యం పూర్తి ఎలా.**

**అల్లూరి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు వై.విల్సన్‌బాబు**

రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త



ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న పిఆర్సీ వలన ఉపాధ్యాయులకు ఉపయోగం శూన్యమని అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు వై.విల్సన్‌బాబు అన్నారు. బుధవారం సాయంత్రం రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద యుటిఎఫ్ మండల నూతన కౌన్సిల్ ఎన్నికలు జరిగాయి. అనంతరం జరిగిన సమావేశంలో విల్సన్‌బాబు మాట్లాడుతూ ఇటీవల పాఠశాలల ప్రిన్సిపాల్ సెక్రటరీ వారు విద్యాప్రమాణాలు, సౌకర్యాలు, నెలవారీ సిలబస్‌పై తనిఖీల్లో ప్రధానంగా చూస్తున్నారని, ఈవిషయాన్ని యుటిఎఫ్ స్వాగతిస్తుందన్నారు. కాని సెప్టెంబరు వరకూ పాఠ్యపుస్తకాలు సరఫరా చేస్తూ, బోధనేతర పనులను ఉపాధ్యాయులు చేయడం వలన బోధన లక్ష్యం ఎలా పూర్తి అవుతుందన్నారు. ప్రతీ పనిని ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంతోనే సమయం సరిపోతుందన్నారు. విద్యార్థులకు ఇచ్చిన బ్యాగ్‌లు కూడా నాణ్యత లేవన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సొర్లం రాజబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లక్షా 45 వేల మంది సభ్యులుతో ఉన్న అతిపెద్ద సంఘం యుటిఎఫ్ అని అన్నారు. జిల్లా కార్యదర్శి ఉదయ్ మాట్లాడుతూ ఉద్యమాలు పోరాటాలతోనే విద్యారంగాన్ని కాపాడుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. మండల యుటిఎఫ్ అధ్యక్షులుగా దాసరి పైడిమల్లు, ఉపాధ్యక్షులుగా పి.వి.సుబ్బారావు, తాడే లక్ష్మీప్రసన్న, జిల్లా కౌన్సిలర్లు, మండల సెక్రటరీలు ఎన్నికలు జరిగాయి. ఈకార్యక్రమంలో దాసరి పైడిమల్లు, పివి సుబ్బారావు, కె.కృష్ణ, పొట్టబోయిన రమణ, కానెం శ్రీను, మిరియాల రమేష్‌బాబు, పొట్టబోయిన మంగరాజు, చోడి సుబ్బయ్యమ్మ, బూడి శ్రీనుబాబు, రెడ్డి లక్ష్మి, గోము అప్పారావు, కోడూరి లోవరాజు, సత్యనారాయణమ్మ, బి.వెంకటలక్ష్మి, కె.శాంతిపాప, మండలంలో అందరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సింహాద్రినాథుని దర్శించుకున్న ప్రముఖులు





సింహాచలం, ప్రభాతవార్త

సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని బాలకృష్ణ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ మరియు కోటేశ్వరమ్మ ఇన్కమ్ టాక్స్ జయింట్ కమిషనర్ ప్రఖ్యాత అణుశాస్త్రవేత్త బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం అనుబంధ హోమిబాబా చైర్ ప్రొఫెసర్, భారత ప్రభుత్వ మాజీ శాస్త్ర సలహాదారు పద్మవిభూషణ్ డాక్టర్ ఆర్.చిదంబరం సతీసమేతంగా తదితరులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఇన్స్పెక్టర్ కనకరాజు, పిఆర్‌ఓ నాయుడు పర్యవేక్షకులు పూలమాలలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభముతో ఆహ్వానించారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ ఇన్స్పెక్టర్ కనకరాజు స్వామివారి శేషవ స్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సింహాచలం నిత్య అన్నదానము పథకమునకు డాక్టర్ ఆర్. చిదంబరం రూ.1.5 లక్షల రూపాయలు విరాళంగా మేఐ హెల్ప్ యు కౌంటర్ నందు గల డోనేషన్ కౌంటర్ నందు పిఆర్‌ఓ నాయుడుకు చెక్కురూపంలో అందజేశారు.

## ఆంధ్రా మత్స్యకార జేఏసీ ఉపాధ్యక్షులుగా డాక్టర్ రామారావు

నక్కపల్లి, మార్చి 1 ప్రభాతవార్త



ఆంధ్రా మత్స్యకార (జేఏసి) ఉపాధ్యక్షులుగా విజయనగరం జిల్లాకు చెందిన డాక్టర్ రామారావును ఆంధ్రా మత్స్యకార జేఏసీ ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక ప్రక్రియలో రాష్ట్రఅధ్యక్షులు కంబాల అమ్మోరియ్య అలాగే రాష్ట్రప్రధాన కార్యదర్శి కోదండరాం, కార్యదర్శి నూకరాజు భాద్యత పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా స్టేట్ ప్రెసిడెంట్ కంబాల అమ్మోరియ్య మాట్లాడుతూ రానున్న రోజులలో మత్స్యకారులు అందరినీ కలుపుకుని 2024 ఎన్నికల్లో మత్సకారప్రజలను ఓట్లకే పరిమితం కాకుండా కేంద్రరాష్ట్రప్రభుత్వాలను అలాగే ప్రతిపక్షాలను ఎండగట్టి న్యాయం జరిగేవరకూ పోరాడాలని పిలుపుఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వాసుపల్లి రామారావు మాట్లాడుతూ జాతిఔన్నత్యాన్ని కాపాడుతానని మత్సకారజాతి కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్దంగా ఉన్నానని ఈ సందర్భంగా డాక్టర్ రామారావు మత్సకారుల అభ్యున్నతికోసం మత్సకారుల హక్కులకోసం పాటుపడతానని తెలిపారు. ఆంధ్రా మత్స్యకార జాయింట్‌కమిటీ సభ్యులు రాష్ట్రవిద్యార్థి ప్రధానకార్యదర్శి చెల్లూరు మల్లిఖార్జున్, అనకాపల్లి జిల్లా అద్యక్షులు అర్జిల్లి అప్పలరాజు, జిల్లాప్రధానకార్యదర్శి చింతకాయల శ్రీనివాస్ పలువురు జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## హ్యూటగాజి విద్యార్థులు జాతీయసైన్సు దినోత్సవం

పాయకరావుపేట, మార్చి 1 ప్రభాతవార్త



ప్రపంచశ్రేయస్సుకోసం ప్రపంచ విజ్ఞానం అనేఅంశంతోకూడిన ఎగ్జిబిషన్‌ను పాయకరావుపేట కెపెహెచ్‌వాడ పాఠశాల ఉపాధ్యాయురాలు విజయభాను ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసైన్సు ఎగ్జిబిషన్ కార్యక్రమంలో విజయభానుకోటె అనే ఉపాధ్యాయురాలు దగ్గర 5వతరగతి చదువుతున్న హ్యూటగాజి విద్యార్థులు జాతీయసైన్సు దినోత్సవం నిర్వహించి అందరిమన్ననలను పొందారు. సైన్సుకిడ్సుతో చేసిన ప్రయోగశాల వంటిల్లే మావైద్యశాల వాన నీటిసేకరణ వినియోగం కార్బన్‌డైయాక్సైడ్ తయారీ అలాగే ఒక విద్యార్థి సియం జగన్మోహన్‌రెడ్డి మాదిరిగా అనుకరిస్తూ విద్యార్థులకు గోరుముద్దలో ఉండే పోషక ప్రయోజనాలను గురించి వివరించారు. మరొక విద్యార్థి తానే భూమినంటూ కళాశాల అంతా కలియతిరుగుతూ గ్లోబల్ వార్మింగ్‌పట్ల అందరికీ చెప్పారు. ఈ జాతీయసైన్సుప్రదర్శనలకు న్యాయ నిర్ణేతలుగా పాఠశాల ఉపాధ్యాయులైన గురునాథం, కుమార్‌లు వ్యవహరించి మొదటిబహుమతిగా గ్లోబల్ వార్మింగ్‌ను ఎంపికచేసారు. అదేవిధంగా ద్వితీయబహుమతిగా సివిరామన్ ఎఫెక్టుప్రయోగాన్ని, తృతీయబహుమతిగా వాననీటి నిల్వ వినియోగం ఎంపికచేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుందరరావు, పిఈటిప్రసాద్, ఉపాధ్యాయురాలు విజయభానుకోటె, గురునాధం, కుమార్‌లు పాల్గొన్నారు.

## సంఘం నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవ్

**భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మజ్జూరి నారాయణ**



పాయకరావుపేట, మార్చి 1 ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికులు సంఘం నిర్ణయించిన కూలిరేట్లు కంటే ఎక్కువ ఆశిస్తే అటువంటివారిపై

సంఘం నిభందనల ప్రకారం చర్యలు తప్పవని భవననిర్మాణకార్మికసంక్షేమసంఘం రాష్టనాయకులు మజ్జూరి నారాయణ వెల్లడించారు. అలాగే గతంలో కంటే 15శాతం అదనంగా పెంచిన కూలిరేట్లు వివరిస్తూ ఈ కొత్తరేట్లు ఈనెల 9వతేదీనుండి అమలుఅవుతాయని అన్నారు. శ్రీసాయిశ్యామలా పాయకరావుపేట, తుని మేషనరీపనివారల సమావేశం బుధవారం భవననిర్మాణకార్మికసంక్షేమసంఘం భవనంలో రాష్టనాయకులు మజ్జూరినారాయణ ఆధ్వర్యంలో 2వేలమందికి పైగాఉన్న ఉన్న సంఘంకార్మికుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో గతంలో కంటే 15శాతంగా పెంచిన కూలిరేట్ల కరపత్రాలను మజ్జూరినారాయణ విడుదలచేసారు. గతంలో రూ750గా ఉండే మేస్త్రికి ప్రస్తుతం రూ800గా కూలిరేట్లు పెంచడం జరిగిందన్నారు. అలాగే గతంలో రూ600గా ఉండే మగకూలికి ప్రస్తుతం రూ600, గతంలో రూ470గా ఉండే ఆడకూలికి రూ500గా కొత్తరేట్లను సంఘం సలహాలు సూచనలమేరకు నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే ముఖ్యంగా సంఘం సభ్యులు తప్పకుండా ఇన్సూరెన్సు రెన్యువల్ చేయించుకోవాలన్నారు. ఇన్సూరెన్సు చేయించుకోని మేస్త్రినికానీ కూలీలను కానీ పనిలో పెట్టుకోరాదన్నారు. ప్రతి మేస్త్రి పెద్దమేస్త్రి అయినా చిన్న మేస్త్రి అయినా 8గంటలకు చేసే పని దగ్గరకు వెళ్ళాలని అవిధంగా వెళ్ళని మేస్త్రిని పనిలోనికి పెట్టుకోకూడదన్నారు. నిభందనలను అతిక్రమిస్తే రూ1000 జరిమానా విధించడం జరుగుతుందన్నారు. సంఘంసభ్యత్వంలేని మేస్త్రిలను పనిలో పెట్టుకున్నా జరిమానా విధించడం ఉంటుందన్నారు. భవననిర్మాణ కార్మికులకు పెరిగిన కూలిరేట్లు విషయంపై ప్రత్యేకంగా ఏర్పాటుచేయనున్న బోర్డులద్వారా తెలియచేయడం జరుగుతుందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు అధికంగా పెరిగిపోవడంవల్లే భవననిర్మాణకార్మికులకు కూలిరేట్లు పెంపుదల చేసామని బిల్డింగ్ నిర్మాణయాజమాన్యం సహృదయంతో సహకరించాల్సిందిగా రాష్టనాయకులు మజ్జూరి నారాయణ తెలియచేసారు. కార్యక్రమంలో సంఘంనాయకులు కూంద్రపుచిన్నారావు, చందాశ్రీనివాసరావు, మేకలసత్తిబాబు, కూంద్రపుచంటి, పంపనబోయినచంటి పాల్గొన్నారు.

## యువకుడి హత్యపై పేట పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించిన దళితులు

**హత్యకు కారకులుగా అనుమానిస్తున్న మేడిశెట్టిదివాణం- కుటుంబసభ్యులను తక్షణం అరెస్టుచేయాలని డిమాండ్ - నిందుతుల్ని అరెస్టుచేసేవరకూ పోస్టుమార్టం అడ్డుకుంటాం పోలీస్‌స్టేషన్ వద్ద దళితసంఘాలు బైటాయింపు**






పాయకరావుపేట, మార్చి 1 ప్రభాతవార్త


అనకాపల్లిజిల్లా పాయకరావుపేట మండలం పిఎల్‌పురంగ్రామంలో దళితయువకుడ్ని హత్యచేసిన మేడిశెట్టిసూర్యనారాయణ అలియాస్ దివాణం వారి కుటుంభసభ్యులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్‌చేస్తూ వివిధ దళితసంఘాల ఆధ్వర్యంలో పిఎల్‌పురం గ్రామానికి చెందిన దళితులు బుధవారం పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించి బైటాయించారు. పోలీసులు అగ్రవర్ణాలకు తొత్తులుగా మారి కేసు తారుమారుచేసి నిందితులను రక్షించేప్రయత్నం చేస్తున్నారని సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్‌తో పాటుగా దళితసంఘాలనేతలు డిమాండ్‌చేస్తున్నారు. మండలంలోని పిఎల్‌పురం గ్రామంలో మేడిశెట్టిసూర్యనారాయణ

అలియాస్ దివాణం దగ్గర పాలికాపుగా పనిచేస్తున్న వడ్లమూరినాగేంద్ర అనేయువకుడు మంగళవారం హత్యకు గురైన సంగతి తెలిసిందే. అత్యంతదారుణంగా కాళ్ళూచేతులూ కట్టేసి నాగేంద్రశరీరానికి రాయికట్టి పొలంలో ఉన్న నూతిలోపడేసి హత్యచేసారు. దీనిపై డీఎస్పీప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో క్లూస్‌టీమ్‌లు రప్పించి సీఐ అప్పలరాజు, ఎస్‌ఐ రమేష్‌లు విచారణ నిర్వహిస్తున్న విషయం కూడా విదితమే. అదేగ్రామానికి చెందిన భూస్వామి కుటుంభంలో నాగేంద్ర ప్రేమవ్యవహారం సాగిస్తున్నట్లు అలాగే వివాహేతరసంభందం పెట్టుకున్నట్లు అదేవిధంగా దొంగతనంగా గడ్డికోస్తున్న వ్యక్తులతో గొడవపడినట్లు ఈవిధంగా రకరకాల ఆరోపణలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. అయితే బాదితకుటుంభసభ్యులు మాత్రం పిఎల్‌పురం గ్రామానికి చె ందిన మేడిశెట్టిసూర్యనారాయణ అలియాస్ దివాణం అలాగే వారికుటుంభసభ్యులు మేడిశెట్టిరాజేష్, మేడిశెట్టిరమేష్, మేడిశెట్టిఅప్పన్న, మేడిశెట్టికోటి ఒపధకం ప్రకారం నాగేంద్రను హత్యచేసారని హత్యచేసినరోజు రాత్రి 12.30 సమయంలో నాగేంద్ర ఎక్కడెక్కడ తిరిగాడో సీసీకెమేరాలలో ఉందని ఆసమయంలో ఫోన్‌చేసిన వ్యక్తి కాల్‌డీటెయిల్సు అన్నీ ఉన్నాయని ఇవన్నీ పరిగణలోనికి తీసుకోకుండా పోలీసులు హత్యచేసిన నిందితుల్ని తప్పించేప్రయత్నం చేస్తున్నారని దళిత సంఘాలు ఆరోపణలు చేస్తున్నాయి. నిన్న వార్త దినపత్రికలో మేడిశెట్టిదివాణంనకు బదులుగా పడాలదివాణం అని తప్పుగా ప్రచురింపబడింది. వాస్తవానికి మేడిశెట్టిదివాణం దగ్గర వడ్లమూరినాగేంద్ర పాలికాపుగా పనిచేస్తున్నాడు. తక్షణమే కుటుంబసభ్యులుగా అనుమానిస్తున్న మేడిశెట్టి సూర్యనారాయణ అలియాస్ దివాణం మరోనలుగురు వ్యక్తులను ఇంకా అనుమానంగా ఉన్న మరికొంతమంది వ్యక్తులను తక్షణమే అరెస్టుచేసి అరెస్టుచేసిన వారినుంచి నిజాలు నిజాలు రాబట్టాలని మృతుడు కుటుంబ సభ్యులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేసు తప్పుత్రోవ పట్టించి నిందుతులను రక్షించే ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌ముందు బైటాయించారు. నిందితుల అరెస్టు చేసే వరకూ పోలీస్‌స్టేషన్‌నుంచి కదిలేప్రసక్తేలేదని అరెస్టుచేసిన తరువాత నాగేంద్రకు పోస్టుమార్టం నిర్వహించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. కుటుంభసభ్యుల పిర్యాదుపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. దళితప్రగతి ఐక్య జిల్లాసంఘం అధ్యక్షులు కొండ్రుమరిడయ్య, మాలమహా నాడు జిల్లా అధ్యక్షులు బోడపాటిశ్రీను, తంతటికిరణ్, అంబేధ్కర్ ఇండియామిషన్ కోఆర్డినేటర్ బత్తులదిలీప్, దళితజేఏసి విలియంకేరి, మేఘరంజన్, చిరుకూరిపేర్రాజు, డిహెచ్‌పిఎస్‌నాయకులు జేసీప్రభాకర్, శివప్రకాష్ పాల్గొన్నారు.

## మాదగ్గరకు వస్తే మద్యం మాన్పిస్తాం

**తాపీమేస్త్రి సంఘం సమావేశంలో ఆల్కాహాలిక్సు ఎనానిమస్ ప్రతినిదులు**





పాయకరావుపేట, మార్చి 1 ప్రభాతవార్త

ఎలాంటి వీర తాగుబోతు అయినా మాదగ్గరకు వస్తే మద్యం జోలికి వెళ్ళే ప్రసక్తేలేకుండా చేస్తామని కొంతమంది ఆల్కహాలిక్సుఎనానిమస్ ప్రతినిదులు పేర్కొన్నారు. బుధవారం జరిగిన తాపీమేస్త్రిసంఘ సమావేశంలో ఎనానిమస్ ప్రతినిదులు మాట్లాడుతూ ఒకప్పుడు ఉదయం మధ్యాహ్నం రాత్రి అనే తేడా లేకుండా వీరతాగుబోతులుగా పేరు పొందిన పాయకరావుపేటకు చెందిన కొంతమంది వ్యక్తులు విశాఖపట్నం వెళ్ళి కొంతమంది మద్యం సూచనలతో ఎలాంటి వైద్యం చేయకుండా కేవలం మాటలతో దశలవారీగా మార్పుతీసుకువచ్చారు. దీంతో సంఘంలో పేరుప్రఖ్యాతలు ఉన్నవారుసైతం మద్యం మానేసి ఈరోజు హుందాగా జీవనం సాగిస్తున్నారు. అటువంటి వారంతా ఏకమై ప్రతిఆదివారం మద్యానికి బానిసైన వారితో మద్యం మాన్పించే విధంగా ఒక సైక్రియాటిస్టుమాదిరిగా ఎటువంటి టాబ్లెట్లు లేకుండా మాటలతో మద్యం మాన్పిస్తున్నారు. ఈ విధానం చూస్తే పలువురిని ఆశ్చర్యపరుస్తుంది. బుధవారం శ్రీశాయిశ్యామలా తాపీమేస్త్రి సంఘం సమావేశం అధ్యక్షులు మజ్జూరినారాయణరావు ఆధ్వర్యంలో జరిగింది. వందలాదిమంది తాపీమేస్త్రిలతో ఈ మద్యం ఆల్కహాలిక్సుఎనానిమస్ పాయకరావుపేట గ్రూపు ప్రతినిదులు మాట్లాడుతూ మద్యం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ మద్యం మానేయాలనుకుంటున్న వారు తమదగ్గరకు వస్తేతాము చెప్పే కొన్ని సూచనలద్వారా పూర్తిగా మద్యం సేవించడం మానేయవచ్చని చెప్పారు. అలా తాగుబోతులుగా పేరు పొందిన కొంతమంది వ్యక్తులతో మద్యం మాన్పించిన విషయం సంఘసభ్యులకు తెలిపి వారిని పరిచయంచేసి వారితో ఏవిధంగా మద్యం సేవించి వాళ్ళు ఏవిధంగా మద్యం ఈరోజు మానేసామో వివరించారు. ఎలాంటి ఫీజు లేకుండా మందులు లేకుండా కేవలం మాటలతో మందు మాన్పించేందుకు కృషిచేస్తున్న తమవద్దకు ఎవరైనా మందుబాబులు వస్తే వారిలో మార్పు తీసుకువచ్చి మందు పూర్తిగా మానేవిధంగా చేస్తామని హామీ ఇచ్చారు.

## భారతి స్కూల్‌లో నేషనల్ సైన్స్ దినోత్సవం

ఆరిలోవ, మార్చి 1, ప్రభాతవార్త

ఆరిలోవ టీఐసీ పాయింట్ దగ్గర ఉన్న భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో బుధవారం స్కూల్ కరస్పాడెంట్ ఎంవీ రావు పర్యవేక్షణలో నేషనల్ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్ చిత్రపటానికి స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేశారు. ఈ వేడుకల్లో స్కూల్ విద్యార్థులు వివిధ రకాల సైన్స్‌కు సంబంధించిన నమూనాలనుతయారు చేసి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకు సైన్స్‌లో అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఎంవీ రావు తెలిపారు.

# సంఘసేవకులు డి.ఎస్.అగర్వాల్‌కు వివేకానంద సంస్థ ఘననివాళి

జగదాంబ, మార్చి 1, ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ సభ్యులు, ప్రముఖసంఘ సేవకులు డి.ఎస్.అగర్వాల్ అనారోగ్యంతో ఎఎన్ బీచ్ హాస్పిటల్‌లో గత కొద్దిరోజులుగా చికిత్సపొందుతూ బుధవారం స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులాయనకుసంతాప సభను నిర్వహించి వారిచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావుమాట్లాడుతూ సంస్థ కోసం అహర్నిశలు పాటుపడుతూ, అండగా ఉంటు, తాను చేయగలిగిన సహాయం చేస్తూ అందరికి ప్రేమానురాగాలు పంచే మంచి వ్యక్తి డిఎస్ అగర్వాల్ అని కొనియాడారు. సంస్థకు పెద్ద దిక్కుగా ఉండే అగర్వాల్ మరణం సంస్థకుతీరని లోటని భాధను వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో దానయ్య, తాతబ్బాయి, ఈవ్వరరావు మహిళా సభ్యులునాగమణి, సుజాత, రత్న, ఉమాదేవి పాల్గొన్నారు.

# ప్రీతి మరణానికి కారకులైన డాక్టర్‌పై కఠినచర్యలు తీసుకోవాలి

## -రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు



జగదాంబ, మార్చి1, ప్రభాతవార్త

వరంగల్‌లో కాకతీయ మెడికల్ కాలెజి జూనియర్ విద్యార్థినిపై సీనియర్ డాక్టర్ సైఫ్ వేధింపులతో బలైపోయిన ఎస్టీకులానికి చెందిన మెడికల్ విద్యార్థిని ప్రీతి కుటుంబానికి న్యాయంచేసి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రీతి మరణానికికారకుడైన డాక్టర్ సైఫ్‌పై కఠినచర్యలు తీసుకోవాలని కోరుతు స్థానిక దళిత సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీతిపై ర్యాగింగ్‌కి పాల్పడి చిత్రహింసలకు గురిచేయడంతో మృతిచెందిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. దళిత మహిళలకు దేశంలో రక్షణ లేకుండా పోయిందని, అసలు ప్రీతిని హత్య చేశారా లేదా ఆత్మహత్య చేసుకునేలా హింసించి ప్రేరేపించారా? అనే కోణంలో ముమ్మర దర్యాప్తు చేపట్టాని కోరారు. ఒక సీనియర్ డాక్టర్ అయి ఉండి తోటి జూనియర్ డాక్టర్‌పై పైశాచికత్వం ప్రదర్శించడం అన్యాయమని, తక్షణమే ప్రభుత్వం వివక్షత చూపకుండా ఆ కుటుంబానికి న్యాయం చేయడంతోపాటు నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ కార్య క్రమంలో సిటి వైస్ ప్రెసిడెంట్ తాటిపూడి సీతారాం, సిటి జనరల్‌సెక్రటరీ మల్లిఖార్జునరావు సిటీ కన్వీనర్ గొల్లమాల మీనా, సిటీ సెక్రటరీ పట్నాల ఝాన్సీ దళిత సేన సభ్యులు పాల్గొన్నారు.

# డిఎల్‌బి కాల్‌స్టాండ్ వద్ద కార్మికులకు, ఉద్యోగులకు ఆరోగ్యంపై అవగాహన

జగదాంబ, మార్చి 1, ప్రభాతవార్త



పోర్టు డిఎల్‌బి కాల్‌స్టాండ్ వద్ద బుధవారం ఉదయం ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని కార్మికులు, ఉద్యోగులకోసం రాజుష్ చేంజింగ్ వ పీపుల్స్‌లైఫ్ సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ వెల్‌నెస్ కోచ్ రాజ్‌కుమార్ కార్మికులకు, ఉద్యోగులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలన్నారు. ఊబకాయం, అధిక బరువు, లావు, పొట్ట రాకముందే శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనారోగ్యం వస్తే దానికోసం ఖర్చు చేసే బదులు ఉన్న ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, కార్మికుల కొలతలు, వారి ఆరోగ్య విషయాలను చర్చించి తగిన సూచనలు చేసారు. ఈ కార్యక్రానికి డిఎల్‌బి సూపర్‌వైజర్‌లు జి.వెంకట్, జి.వి.నరసింగరావు, సీనియర్ ఇన్‌స్పెక్టర్ బి.బి.పడాల్, కార్మికులు, ఉద్యోగులు హాజరయ్యారు.

# టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్దిని గెలిపించండి:బొండా జగన్

గాజువాక, మార్చి1, ప్రభాతవార్త.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్ది వేపాడ చిరంజీవిరావుకి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ కోరారు. జీవీఎంసీ 87వ వార్డు పరిధి నిర్వాశిత కాలనీ పాత వడ్లపూడి, గణేష్‌నగర్, 90ప్లాట్స్ అపార్టుమెంట్లు వద్ద నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లా అభివృద్ధి జరగాలంటే టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుని మనం గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని ప్రస్తుత రాజకీయాలు కక్ష సాధింపులుకి తప్ప అభివృద్ధి కోసం పాటుపడటం లేదన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ, నిరుద్యోగులకి ఉపాధి కల్పన కోసం కృషి చేయగల సమర్ధుడు అని తప్పకుండా వేపాడ చిరంజీవిరావుకి ఓటు వేయాలని అభ్యర్దించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్‌రాజు, విజయరామరాజు, అశోక్‌వర్మ, సత్తిబాబు, మూర్తి, పైడిరాజు, సూరిబాబు, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డులో వైసీపీ ఎన్నికల ప్రచారం

గాజువాక, మార్చి1, ప్రభాతవార్త.

ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల ప్రచారం బుధవారం 87వ వార్డులో జోరుగా సాగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు తమ మొదటి ఓటు ప్రాధాన్యతను కల్పించి గెలిపించాలని కోరారు. వాడపల్లి రామచంద్రరాజు, ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, దాసరి అప్పుడు, జాజుల శ్రీను, బొండా గోవిందరాజులు, ప్రగడ శ్రీను, స్థానికులు పాల్గొన్నారు.

# సుధాకర్ గెలుపు తథ్యం : వైవీ సుబ్బారెడ్డి





గాజువాక, మార్చి1, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పనితీరు, సంక్షేమ పథకాలే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపుకు తోడ్పడతాయని ఆయన గెలుపు తథ్యమని ఉత్తరాంధ్ర ప్రాంతీయ కో-ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం గాజువాక టీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సుధాకర్ గెలుపుకు కృషి చేస్తున్న వారందరికి ధన్యవాదాలు తెలిపారు. సుధాకర్ విద్యావంతుడు, సౌమ్యుడు అని పట్టభద్రులు మంచి నిర్ణయంతో ఆయన గెలుపుకు తోడ్పడాలని అన్నారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పంచకర్ల రమేష్‌బాబు, తిప్పల గురుమూర్తిరెడ్డి, తిప్పల దేవన్‌రెడ్డి, తిప్పల వంశీరెడ్డి, పల్లా చినతల్లి పాల్గొన్నారు.

# మా గ్రామానికి న్యాయం చేయండి: దుర్గాంబ సంక్షేమ సంఘం

గాజువాక, మార్చి1, ప్రభాతవార్త



మా గ్రామానికి కేటాయించాల్సిన సౌకర్యాలు మాకు కేటాయించి న్యాయం చేయండంటూ జీవీఎంసీ 71వ వార్డు శ్రీదుర్గమాంబ సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు కోరారు. సేవా సంఘం ఆధ్వర్యంలో దుర్గానగర్‌లో స్త్రీ పోషక ఆరోగ్య బాధ్యతను నిర్వహించే అంగన్వాడీ సెంటర్ నందు వర్కర్ నియామకం జీవీఎంసీ ప్రాజెక్టు పెందుర్తి అంగన్వాడీ కేంద్రం ఖాళీ పోస్టులను భర్తీ చేయుటకు నోటిఫికేషన్ జారీ చేశారు. దుర్గానగర్‌లో స్థిరనివాసి అయి ఉండి అంగన్వాడీలో పని చేసే అర్హత ఉన్న అభ్యర్థులు ఉన్నప్పటికీ నోటిఫికేషన్ విరుద్ధంగా పక్క గ్రామమైన డిబ్బపాలెం ఎస్.నాగలక్ష్మి అనే అభ్యర్థిని నియామకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గానగర్ పోస్ట్‌ని డిబ్బపాలెంలో ఉన్న అభ్యర్థిని నియామకం చేసి ఇప్పుడు ఆ కాలనీకి అంగన్వాడీ కేంద్రం తరలించారని ఇది ఎంత వరకు న్యాయమని ప్రశ్నిస్తున్నారు. తమ గ్రామానికి అందవల్సిన సౌకర్యాలు పక్క గ్రామానికి చేరవేయాల్సిన అవసరం ఏముందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే తమకు న్యాయం జరిగే వరకు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆకుల అప్పలనాయుడు, కరకవలస ప్రసాద్, రాయుడు వెంకటేశ్వరరావు, పిట్టా వాసుదేవ్, బద్దేటి అప్పలకొండ, అల్లు తిరుపతిరావు, బద్దేటి గోవింద్, కరియజ్ఞి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తొలుత తండ్రి..తొమ్మిది నెలల తరువాత తల్లి

## తల్లిదండ్రుల వరుసమరణాలతో అనాథలైన ఇద్దరు కుమార్తెలు

కొయ్యూరు, మార్చి1, ప్రభాతవార్త



అంతవరకూ సజావుగా ఎటువంటి లోటులేకుండా హాయిగా సాగిపోతున్న ఆకుటుంబంలో ఒక్కసారిగా విధివక్రించింది విషాదం చోటుచేసుకుంది. తల్లిదండ్రులు, ఇద్దరు కుమార్తెలున్న ఆ కుటుంబంలో తొలుత తండ్రి అనారోగ్యంతో మృతిచెందగా, తొమ్మిదినెలల అనంతరం తల్లి అదే అనారోగ్యంతో మరణించగా, ఇద్దరు కుమార్తెలు అనాథలుగా మారిపోయారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన రాయినిత్యనారాయణ, భానురేఖ దంపతులకు ఇద్దరు కుమార్తెలు సంతానంగా ఉన్నారు. వీరు కుటుంబపోషణ నిమిత్తం కొన్నాళ్ళ మైదానప్రాంతాలకు తరలివెళ్లారు. హాయిగా సాగిపోతున్న వీరికుటుంబంలో అనారోగ్యం చిచ్చుపెట్టింది. తొలుత కుటుంబపెద్ద రాయినిత్యనారాయణ మృతిచెందగా, తొమ్మిదినెలల అనంతరం భార్య భానురేఖ కూడా అదే అనారోగ్యంతో బుధవారం మృతిచెందింది. తల్లిదండ్రుల వరుసమరణాలతో కుమార్తెలు దుర్గాప్రసన్న, సత్యశ్రీ అనాథలుగా మారిపోయారు. కుమార్తెలు యుక్తవయస్కులు కావడంతో వారికి దిక్కుతోచనిస్థితిలో తల్లిదండ్రులు ఇరువురూ ఒకరితరువాత ఒకరు మృతిచెందడం స్థానికుల్లో తీవ్రవిషాదానికి దారితీసింది.

# ఔన్నత్యం చాటుకున్న డిప్యూటీ సీఎం బూడి తనయ అనురాధ

5వపేజీ తరువాయి...

తారీఖునే పింఛన్లు అందించాలని తనయ ఈర్లె అనురాధకు చెప్పడం జరిగింది. ఈ నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారమే అనురాధ మొదటి తారీఖున సదరు మహిళకు రూ.2750 ఆర్థిక మొత్తాన్ని అందజేశారు. ఇదేవిధంగా ప్రతి నెల అందజేస్తామని అనురాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీ వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ వేటుకూరి రాజేష్, ఆకుల సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా ....

5వపేజీ తరువాయి...

లపై పెడన కలంకారీ డిజైన్ ముఖ్య అతిధులకు సిల్వర్ ఫలిగ్రీతో చేసిన జీఐఎస్ లోగోతో ఉన్న బహుమతులు అందించనున్నారని అన్నారు. రానున్నవి పేదలకు పెత్తందార్లకు మధ్య జరిగే ఎన్నికలు రానున్నవి పేదలకు పెత్తందార్లకు మధ్య జరగనున్న ఎన్నికలని విజయసాయిరెడ్డి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు వివరించి ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని ఆయన అన్నారు. రాష్ట ంలో 175స్థానాలల్లో ఒంటరిగా పోటీ చేసే ధైర్యముందా అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విసిరిన ఛాలెంజ్ ప్రతిపక్షాలు స్వీకరించగలవా అని ప్రశ్నించారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో రైతు అంతర్భాగం

వైఎస్సార్ యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ పేరులోనే రైతు ఉందని తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని విజయసాయిరెడ్డి అన్నారు. రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏడాదికి 13500రూపాయలు ఆర్థిక సహకారం అందిస్తోందని అన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల్లో రాష్ట్రంలో రైతులకు 27,062కోట్లు అందించిందని ఈ లెక్కన ప్రతి రైతు కుటుంబానికి 54000 ఆర్థిక సహకారం అందిందని అన్నారు. కేంద్ర రైతులకు 6000రూపాయలు ఆర్థిక సహకారం అందిస్తుండగా దానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 7500కలిపి రైతులకు అందిస్తోందని ఆయన అన్నారు

## నేషనల్ డిజిటల్ లైబ్రరీ ప్రతిపాదన అభినందనీయం

దేశవ్యాప ంగా పిల్లలు, యువకులకు ఉపయోగపడేలా నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన అభినందనీయమని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. డిజిటల్ లైబ్రరీ ఏరా ్పటుచేయడం ద్వారా దేశ వ్యాప్తంగా విద్యా రంగంలో విప్లవాత్మక మార్పు రానుందని అన్నారు. అన్ని సబ్జెక్టులకు చెందిన ముఖ్యమైన పుస్తకాలు అన్ని ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు.

# పారిశ్రామిక రంగంలో ఏపీని అగ్రగామిగా తీర్చిదిద్దడమే...

5వపేజీ తరువాయి...

శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కె కె రాజు కోరారు. ఈ ప్రభుత్వ హయాంలో 38 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సంబందించి వివిధ కంపెనీలు ప్రారంభానికి పనులు జరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడులు రావడం లేదు. కంపెనీలు వెళ్లిపోతున్నాయనీ ప్రతిపక్షాలు అంటున్నవాటిలో నిజం లేదన్నారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ...

విశాఖపట్నం, మార్చి 1,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం 25వ వార్డు గణేష్‌నగర్‌లో 46వ వార్డు శాంతినగర్, లక్ష్మీనారాయణంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్‌తో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్రనెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ప్రచారం నిర్వహించారు. మార్చి 13న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కి మీమొదటి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు డైరెక్టర్లు నూకరాజు, బోగవల్లి గోవింద్ బి గోవింద్ కె చిన్న సారిపిల్లి సంతోష్, సానబోయిన సురేష్, నాగరాజు, పోతిబంతి హరి రామారావు యన్ క్రిష్ణ, యన్ ఈశ్వరరావు, కె ఈశ్వరరావు, లావణ్య, ఎంవి రమణ, బి శ్రీను, తారకేష్, శ్రీను, శ్రీను వానపల్లి బాబు, జయ, గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం వచ్చాకా ...

నాశనం చేసారు. టీడిపి సమ్మిట్ పెడితే డ్రామా కంపెనీ అని విమర్శించారు. ఇప్పుడు వైసీపీ డ్రామా ఆడుతోందన్నారు. రాష్ట్రంలో ఉండే పరిశ్రమ వెళ్లి పోతుంటే ఈ మంత్రి ఎందుకు అడగలేదు అని ప్రశ్నించారు. విశాఖ డైరీ నుంచి 2వేల లీటర్లు అమూల్ కి ఎందుకు ఇస్తున్నారు అని మండిపడ్డారు.

# పట్టబద్రుల ఎన్నికల ప్రచారంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్ధి సీతంరాజు సుధాకర్ గెలుపుకోసం బుధవారం భీమిలీ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు గెలుపు కోసం మధురవాడ, భీమిలి పలు ప్రాంతాలలో ఉన్న విద్యాసంస్థలులో పర్యటించి గ్రాడ్యుయేట్ లతో సమావేశం ఏర్పాటు చేసి గెలుపు కోసం ప్రచారం చేయడం జరిగింది. ఎంఎల్‌సి అభ్యర్ధి సుధాకర్ గెలుపు కోసం సహకరించాలని అలాగే ఉత్తరాంధ్ర అబివృద్ధికి నాంధి పలకాలని పట్టబద్రులను కోరడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నాలుగేళ్లలో కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా అనినీతి లేకుండా ప్రతిఒక ్క పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుంది. వైసీపీ అభ్యర్ధి సీతంరాజు సుధాకర్ విద్యావంతుడు తన సొంత నిధులుతో ఎన్నో సమాజ సేవలు అందించారని సౌమ్యుడు నిరంతరం ప్రజలు కి సేవలు అందించడంలో ముందుండే నాయకులు ఆయనకు ఓటేసి గెలిస్తే మన ఉత్తరాంధ్ర కి మరిన్ని సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి, మధురవాడ జోన వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలంటూ విస్తృత ప్రచారం

గాజువాక, మార్చి1, ప్రభాతవార్త.

గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సారధ్యంలో 75వ వార్డు వైసీపీ అధ్యక్షుడు గొందేశి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మద్దతుగా ప్రచారం చేశారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీతానగరం, బీసీ కాలనీలో బుధవారం ప్రచారం సాగింది. వైసీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు తమ మొదటి ఓటు ప్రాధాన్యత వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు నక్క వెంకటరమణ, ములకలపల్లి వెంకటేశ్, పిట్టారెడ్డి, మార్టుపూడి ప్రదీప్‌చంద్, చంద్రయ్య, వానపల్లి ప్రసాద్, జెర్రిపోతుల సురేష్, ఏకుల సూరిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

అనకాపల్లి, మార్చి1, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టనంలోని స్థానిక కోర్టుకాంప్లెక్స్‌లో బుధవారం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అనకాల్లి బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయవాదులతో జరిగిన ఎన్కిల ప్రచారకార్యక్రమంలో పాల్గొన్నపార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ టిడిపిఎమ్మెల్సీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావు మాష్టారుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్బంగా అనకాపల్లి బార్ అసోసియేషన్‌అధ్యక్షుడు వి.రాజశేఖర్, సెక్రటరీ ఎస్.దివాకర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షులు మాదం శెట్టి నీలబాబు, రాష్ట్ర బిసి సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, అర్బన్ జిల్లా కార్యదర్శి పోలారపు త్రినాధ్, తలారి లక్ష్మీప్రసాద్, ఎస్ఎఫ్ఐ సత్యనారాయణ, చదరం కాశీమాష్టారు , ఆళ్ళజగన్ తదితరులు పాల్గొన్నారు..

# ఎట్టకేలకు బస్టాప్ షెల్టర్‌కు అనుమతులు

గాజువాక, మార్చి1, ప్రభాతవార్త

జీవీఎంసీ 86వ వార్డు గౌరీ నగర్ కూడలికి బస్‌షెల్టర్, ఏపీఎస్ఆర్టీసీ బస్‌స్టాప్‌కు అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ ఎట్టకేలకు అనుమతులు మంజూరు చేశారు. అటు కూర్మన్నపాలెంకు రెండు కిలోమీటర్లు ఇటు అగనంపూడికి రెండు కిలో మీటర్లు మధ్యలో ఉన్నటువంటి గౌరీనగర్ కూడలికు బస్‌షెల్టర్ అనకాపల్లి బస్సులన్నీ ఆగుటకు గతంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, వార్డు వైసీపీ ఇంచార్జి దామా సుబ్బారావు, వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు పరిశీలించి ఈ కాలనీకి బస్టాప్ ఎంతో అవసరమని మావంతు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు గౌరీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చదరం తులసీరామ్, పీఎస్ఎన్ మూర్తి, నరసింహమూర్తి, కిషోర్, సోమనాథం, సచితానంద తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాలనీ 7కాలనీలను కలుపుకుంటూ వెళ్తుందని అందులో 5వేల మంది ప్రజలు నివసిస్తున్నారని ఎంపీ సత్యవతి తమ విన్నపాన్ని మన్నించి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపుతున్నామన్నారు.

# ముగ్గురమ్మవార్ల ఆలయాలకు ద్వారబంధ పూజ

గాజువాక, మార్చి 1, ప్రభాతవార్త.



జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామంలో నూతనంగా నిర్మితమవుతున్న ముగ్గురమ్మవార్ల ఆలయాలకు ద్వార బంధం పెట్టడం జరిగింది. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి దంపతులతో పాటూ 11జంటలు పాల్గొన్నాయి. ఈ సందర్బంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ గ్రామస్థుల సహకారంతో శరవేగంగా ఆలయ నిర్మాణం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైద్యారోగ్యపరిరక్షణకే జగనన్న సర్కార్ ప్రాధాన్యత



కొయ్యూరు, మార్చి1, ప్రభాతవార్త

వైద్యారోగ్యపరిరక్షణకే జగనన్న సర్కార్ తొలిప్రాధాన్యత నిస్తోందని రాష్ట్రఎస్టీకమిషన్ సభ్యుడు విశ్వేశ్వరరాజు, ఎంపిపి బడుగు రమేష్‌బాబు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని రాజేంద్రపాలెం ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో వైఎస్సార్ తల్లిబిడ్డఎక్స్‌ప్రెస్‌ను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఏఒక్క హామీనికూడా వదలకుండా ఆర్థికిబ్బందులు ఎదురైనాసరే అమలుచేస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ముఖ్యంగా వైద్యరంగానికి అధికప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణీలు తిరిగి తమ పసిపిల్లలతో చక్కగా స్వగ్రామంచేరేందుకే వైఎస్ఆర్ తల్లిబిడ్డఎక్స్‌ప్రెస్‌లను ముందుకుతీసుకువచ్చినట్టు వివరించారు. కార్యక్రమంలో ఎంపిపివైర్మన్ రాజులమ్మ, డైరెక్టర్ అచ్యుత్, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, చీడిపాలెంసర్పంచ్ నత్తూరుసోమన్నదొర, వైసిపిఎస్టీసెల్ మండలఅధ్యక్షుడు గంగాధర్, నేతలు బల్లాప్రసాద్, పాటిశేఖర్, పలువురు వైద్యసిబ్బంది, వైసిపినేతలు, అభిమానులు పాల్గొన్నారు.

# స్నేహసంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్‌కు మావూరి వెంకట రమణ విరాళం

విశాఖపట్నం, మార్చి 1 ప్రభాతవార్త

గంభీరంలోని స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ 4వ స్లాబ్‌కు పూజలు నిర్వహించగా మావూరి వెంకట రమణ బుధవారం కాంక్రీట్ పోసి ప్రారంభించారు. వయో వృద్ధుల సంరక్షణ సౌకర్యాల నిర్మాణానికి ఆయన 50 లక్షలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజ్ కేర్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు జి.సాంబశివరావు డా.ఎన్.ఎస్.రాజు, ఓ.నరేష్ కుమార్‌లు పాల్గొన్నారు.

# కొత్త ఎర్రవరం గ్రామంలో అనధికారికంగా గ్రావెల్ తవ్వకాలు

యలమంచిలి, మార్చి 1 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొత్త ఎర్రవరం గ్రామంలో అనధికారికంగా గ్రావెల్ తవ్వుతున్నా అధికారులకు పట్టడంలేదు. కొత్త ఎర్రవరం గ్రామంలో గత రెండు రోజుల నుండి కొండకు అనుకుని ఉన్న భూమిలో అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా గ్రావెల్ తవ్వుతున్నా అటుగా అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో గ్రావెల్ ఇష్టారాజ్యంగా తరలించేస్తున్నారు. అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు లేకపోలేదు. ప్రధానంగా యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా ఇసుక తరలించిన గ్రావెల్ తరలించిన అధికారులు అటుగా చూడటం లేదు. కనీసం ఒక్క కేసు కూడా నమోదు చేయడం లేదు. అప్పుడప్పుడు మాత్రమే తూతూ మంత్రంగా కేసులు నమోదు చేస్తున్నారు. ముఖ్యంగా యలమంచిలి పట్టణంలో గ్రావెల్ దందాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. గ్రావెల్ పోలవరం కాలవ ప్రక్కనే పోలవరం కాలువ కోసం తవ్విన గ్రావెల్ని అక్రమంగా తరలించేవారు. ఒక్క అధికారి కూడా కనీసం తనిఖీలు కూడా నిర్వహించడం లేదు. ఇప్పుడు ఈ గ్రావెల్ తవ్వకాలు భూములు మీద పడ్డారు. యలమంచిలి పట్టణంలో కొత్త ఎర్రవరం గ్రామంలో కొండ శివారు భూమిని గ్రావెల్ ను రాత్రిపూట తవ్వకాలను ప్రారంభిస్తున్నారు. ఇప్పటికీ కూడా అధికారులు అక్కడికి వెళ్లి కనీసం తవ్విన వారు ఎవరు అన్నది కూడా పట్టించుకోకపోవడం దారుణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. భూమి గల యజమాని భూమి సమానంగా చేసుకోవడానికి తవ్వుతున్నానని చెబుతున్నప్పటికీ అక్కడ సుమారు పది అడుగులు లోతు వరకు గ్రావెల్ తవ్వి అక్రమంగా తరలించేశారన్న పుకార్లు వినిపిస్తున్నాయి. మరి ఇప్పుడు కూడా అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదో వారికే తెలియాల్సి ఉంది. పట్టణంలోని గ్రావెల్‌తో కాకుండా ఇసుక మాఫియా గట్టిగా దందా నిర్వహిస్తున్నారన్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

# గోకుల్ పార్క్ బీచ్‌లో విషాదం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఆహ్లాదకరంగా కనిపించే సముద్ర కెరటాల మధ్య రాక్షస అలలెన్నో.. సరదాకు సముద్రంలోకి స్నానానికి దిగిన ఎందరినో పొట్టన పెట్టుకొంటాయి. తాజాగా విశాఖ గోకుల్ పార్క్ బీచ్‌లో ఈతకు దిగిన ఇద్దరిలో ఒకరిని అలలు కబళించాయి. వివరాల్లోకి వెళ్తే బుధవారం వగరానికి చెందిన ఇద్దరు యువకులు సరదాగా గోకుల్ పార్క్ బీచ్‌లోకి ఈతకు దిగారు. ఆ సమయంలో ఉన్నటుండి ఇద్దరు యువకులు కెరటాల్లో చిక్కుకున్నారు. దీంతో ఆర్తనాదాలు విన్న గజ ఈతగాళ్లు సముద్రంలోకి యువకులను రక్షించడానికి దిగారు. వారిలో ఒకరు మరణించగా, మరొకరిని ప్రాణాలతో రక్షించి ఒడ్డుకు చేర్చారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్త కెజిహెచ్‌కు తరలించారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.

# గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు 10 వేల మంది ప్రతినిధులు

విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త

విశాఖ నగరంలో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ నేప థ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, దేశంలోని వ్యాపార ప్రముఖులు సుమారు 6500 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. నగరానికి విచ్చేయనున్న దేశ విదేశాల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, ప్రముఖుల కోసం ఇప్పటికే 2500 మంది సిబ్బందితో నిరంతర నిఘాతో, నగర ప్రజల భద్రతతో పాటుగా నగరానికి వచ్చు విదేశీ ప్రతినిధులకు, వి.ఐ.పిలకు, సదస్సులకు పూర్తి భద్రతా చర్యలు చేపట్టారు. నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని హొటల్స్‌లో, లాడ్జీలలో, రిసార్టులలో, గెస్ట్ హౌస్‌లలో నగర పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం, ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్ వద్ద గల సదస్సు ప్రాంగణం, హెలిపాడ్‌ల వద్ద, సదస్సుకు హాజరగు ప్రతినిధులకు వసతి కల్పించే హొటళ్ల వద్ద స్నిఫర్ డాగ్ స్క్వాడ్లతో, బాంబు స్క్వాడ్లతో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. సదస్సుకు వచ్చే ప్రతినిధులు, వి.ఐ.పిలు ప్రయాణించు రహదారులు, సదస్సు వద్ద పూర్తి నిఘాతో ఏ.ఎస్.సి, ఆర్.ఓ.పిలను నిర్వహిస్తున్నారు. నగరంలో ముఖ్య ప్రాంతాలలో పికెట్స్, గార్డులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను తనిఖీ చేస్తున్నారు. నగర కమిషనర్ శ్రీకాంత్ పలు శాఖల నగర అధికారులతో పాటూ, రాష్ట్ర అధికారులతో సమావేశాలు నిర్వహించి భద్రతా, ఇతర ఏర్పాట్లను చర్చించారు. ఈ సందర్భంగా మంగళవారం నగరంలోని బీచ్ రోడ్, ఏయు కన్వెకేషన్ అడిటోరియం నందు బందో బస్తు విధులకు వచ్చిన వివిధ జిల్లాల అధికారులు, సిబ్బందికి నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ నగర ఉన్నతాధికారులతో కలిసి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సుకు హాజరయ్యే వారికి ట్రాఫిక్ నందు అసౌకర్యం, అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయడమైనదన్నారు. సదస్సు జరుగు రెండు రోజులు ఆంధ్ర యూనివర్సిటీ పరిసర రోడ్లు, జంక్షన్లు రద్దీగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు, వాహన దారుల సౌకర్యార్థం నగర పోలీసులకు సహకరిస్తూ రద్దీగా ఉండే ప్రాంతాలలో ప్రయాణం చేయకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ ఆంక్షల దృష్ట్యా శుక్ర, శనివారాలలో బీచ్‌కు వచ్చే వారు తమ వాహనాలను ఏపిఐఐసి గ్రౌండ్స్‌లో పార్కింగ్ చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అదే విధంగా పోలీసులు సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణించాలని, నిర్దేశించిన పార్కింగ్ ప్రాంతాలలో పార్కింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. పార్కింగ్ ప్రదేశాలలో నిర్దేశించబడిన వాహనాలు మినహా ఇతర వాహనాలు ఎస్పీ బంగ్లా నుండి లోపలకి అనుమతించబడవు.

## నేడు ముఖ్యమంత్రి పర్యటన .. ట్రాఫిక్ ఆంక్షలు

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ నేపథ్యంలో నేడు ముఖ్య మంత్రి నగర పర్యటన సందర్భంగా ఎయిర్‌పోర్ట్ నుండి తాటిచెట్లపాలెం, వేమన మందిరం, సిరిపురం, సిఆర్ రెడ్డి, పార్క్ హొటల్, కురుపాం జంక్షన్, రాడిసన్ హొటల్ వరకూ ప్రజలు, వాహనదారుల గమనించి నగర పోలీసులకు సహకరిస్తూ రద్దీగా ఉండే ప్రాంతాలలో ప్రయాణం చేయకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి : ప్రభాకర్

## అట్టహాసంగా ఆర్వో ప్లాంట్ ప్రారంభం - సేవా కార్యక్రమాలను చేపట్టడమే హెటిరో లక్ష్యం





నక్కపల్లి, మార్చి 1 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సంపూర్ణమైన ఆరోగ్యాన్ని కల్పించడమే ప్రధాన లక్ష్యంతో హెటిరో పలు సేవా కార్యక్రమాల ద్వారా ముందడుగు వేస్తుందని, అందుకోసం సిఎస్ఆర్ ద్వారా చైర్మన్, రాజ్యసభ సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు డా.బండి పార్థసారధి రెడ్డి ఒక లక్ష్యంతో ప్రణాళికలు ప్రకారం కార్యక్రమాలు చేపట్టామని హెటిరో హెచ్ఆర్ వైస్ చైర్మన్ ఎం.ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని ఉపమాక శివారు అయ్యన్నపాలెంలో 13 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ఆయన చేతుల మీదుగా సేఫ్టీ విభాగపు వైస్ చైర్మన్ ఎం.కుల్లయ్యరెడ్డి, ఫైనాన్స్ విభాగపు డైరెక్టర్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా గ్రామస్తుల సమక్షంలో ఈ ప్లాంట్‌ను ప్రారంభించారు. హెటిరో లక్ష్యం ఒక్కటే పరిశ్రమ చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలకు విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, పేదవారిని ఆదుకునే విధంగా అధిక ప్రాధాన్యత కల్పించడమే ధ్యేయంగా ఇప్పటికే చైర్మన్ డా.బండిపార్థసారధి ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి సేవా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఇప్పటికే 15 చోట్ల ప్రజలకు, విద్యార్థులకు స్వచ్ఛమైన తాగు నీరును అందించేందుకు ఆర్వోప్లాంట్స్ ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో మరికొన్ని చోట్ల ఏర్పాట్లు చేస్తామని వైస్ చైర్మన్ ప్రభాకర్ తెలిపారు. నక్కపల్లి మండలంతో పాటు పలు చోట్ల హెటిరో సేవలు ఉపయోగిస్తున్నామని ప్రధానంగా ఈ ప్రాంతపు ప్రజలు మా కుటుంబ సభ్యుల్లాంటివారని వారందరూ ఎల్లవేళలా బాగుండాలని అన్నారు. పెదతీనార్ల ప్రాంతంతో పాటు మత్స్యకార గ్రామాల్లో సిమెంటు రోడ్లు వేయడం జరిగిందన్నారు. ఇటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు అటు కార్మికులు, ఉద్యోగుల శ్రేయస్సు కోసం సంస్థ పని చేస్తుందన్నారు. భవిష్యత్తులో చైర్మన్ డా.బండి పార్థసారధి రెడ్డి ఈ ప్రాంతపు ప్రజల జీవనస్థితి గతులను బట్టి ఉపాధి అవకాశాల కోసం ఊహించని ప్రణాళికలను రూపొందించనున్నారని, ప్రతీ ఒక్క పేదవాడికి పని దొరికే విధంగా ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, విద్యకు పెద్ద పీఠ వేశామని, అందులో భాగంగా గ్రామాల్లో పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేసిన హెటిరో చైర్మన్ డా.బండి పార్థసారధి రెడ్డికి అయ్యన్నపాలెం గ్రామస్తులు రుణపడి ఉంటారని మాజీ జెడ్పీటీసీ కురందాసు నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ మూర్తి, హెటిరో ప్రతినిధి, సిహెచ్ శ్రీనివాసరావు, అయ్యన్నపాలెం గ్రామస్తులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.



విశాఖపట్నం నారాయణ విద్యా సంస్థల్లో భాగమైన ఎన్ఎడి నారాయణ విద్యాసంస్థల్లో జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సైంటిఫిక్ ఆఫీసర్ పికె మిశ్రా అధ్యక్షత వహించారు. (మాధవధార-ప్రభాతవార్త)

## మొక్కజొన్న పంటలో పొలంబడి కార్యక్రమం



భీమునిపట్నం, మార్చి1, ప్రభాతవార్త

భీమిలి మండలం, దాకమర్రి గ్రామంలో మొక్కజొన్న పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎటిటిసి విశాఖపట్నం సీనియర్ శాస్త్రవేత్త డా.బి.భవాని, భీమునిపట్నం సహాయ వ్యవసాయ సంచాలకులు బి.విజయ్ ప్రసాద్, డి.ఆర్.సి. ఎడిఎ సుబ్రహ్మణ్యం, భీమిలి మండల వ్యవసాయ అధికారిని బి.శివ కోమలి పొలంబడి రైతులతో సమావేశం నిర్వహించి మొక్కజొన్న పంటలో చేపట్టవలసిన సస్య రక్షణ కోసం, పంట యాజమాన్యం కోసం తెలియచేశారు. అనంతరం మొక్క జొన్న క్షేత్ర పరిశీలనలో భాగంగా మొక్కజొన్నలో ఆకు ఎండు తెగులు (లీఫ్ బ్లైట్) ఎక్కువగా సోకినట్టు గమినించి దీని నివారణ కొరకు హెక్సాకొనజాల్ 2ఎమ్. ఎల్./ఒక లీటరు (1ఎకరాకి 400ఎమ్. ఎల్ మందు అవసరం) లేదా ప్రోపికొనజాల్ ఎమ్.ఎల్./ఒక లీటర్ నీటికి (1 ఎకరాకి 200ఎమ్. ఎల్.మను అవసరం) చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని శాస్త్రవేత్త డా.భవాని తెలిపారు. అలాగే కత్తెర పురుగు కూడా ఎక్కువగా ఆశించి ఉన్నందున దీని నివారణకు గాను క్లోరాన్ త్రనిలిప్రోల్ 4 కేజీని 8 కేజీ ఇసుకతో కలిపి ఆకు సుడులలో వేయాలని తెలిపారు. బాగా ఎదిగిన మొక్క జొన్నలో స్పైనోట్రాన్ 0.5 ఎమ్.ఎల్./ఒక లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. తరువాత మిరప పంటలో పై ముడత, కొమ్మ ఎండు తెగులు (డ్రై బ్యాక్) సోకిన మొక్కలను రైతులు తీసుకుని రాగా వాటికి తాకత్ (కాప్టాన్ం హెక్సా కొనజాల్) 2 (గ్రాములు ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి(1ఎకరాకి 400 గ్రాములు మందు అవసరం) అని తెలిపారు. అనంతరం ఎడిఎ భీమిలి బి.విజయ్ ప్రసాద్ 2023 సంవత్సరం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంలో భాగంగా ఈ రబీ మొక్కజొన్న కోత అనంతరం, రాబోయే ఖరీఫ్ వరి పంట కన్న ముందుగా రాగి పంటను వేసుకొని రైతులు ఆర్థికంగా ఎదగాలని అధిక ఆదాయం పొందాలని తెలిపారు. డి.ఆర్.సి. ఎ.డి ఎ. సుబ్రహ్మణ్యం చౌడు భూముల్లో ఉన్న పొలాలలో రబీ మొక్క జొన్న కోత అనంతరం మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్ష చేయించుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారిణి బి.శివకోమలి, దాకమర్రి వి.హెచ్.ఎ.భాగ్యరేఖ, ఆర్.బి.కె వాలంటీర్ చెల్లురి యోన, స్థానిక రైతులు కాళ్ళ పద్మనాభం, అప్పలరాజు, అప్పలరాము పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌ని గెలిపించుకుందాం

జి.మాడుగుల, మార్చి 1 ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం భీరం పంచాయితీలో అనర్భ భీరం కొడపల్లి అగంపాడు నూర్మతి పంచాయితీలో ఎన్.కొత్తూరు నూర్మతి నక్కమెట్ట వాకపల్లి జిరుగులగొయ్యి బోయితీలి పంచాయితీలో పులుసుమామిడి మద్దిగారువు బోయితీలి పూతికిమెట్ట రాసవీధి కిల్లంకోట పంచాయితీలో సుబ్బులు గ్రామాలకు విస్తృత ప్రసారం చేశారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్ఆర్సిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని జి.మాడుగుల మండల వైసీపీ నాయకులు గ్రాడ్యుయేట్ ఓటర్లను పిలుపునిచ్చారు జి.మాడుగుల మండల వైసీపీ మండల అధ్యక్షులు ఎన్.మత్యకొండంనాయుడు మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ నాగూర్‌బాబు లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర బోయితీలి సర్పంచ్ లాసంగి మాలన్న ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతి గ్రాడ్యుయేట్ ఓటర్‌ను కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు చేసిన మేలును వివరించాలని ఎన్నికల్లో వైఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధికి చేకూరబోయే లబ్ధిని అందరికీ వివరించాలని సంక్షేమ సారథి జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. విద్యావంతుడు, మేధావి సీతంరాజు సుధాకర్ గెలుపు చాలా కీలకమని చెప్పారు. సుధాకర్‌ని గెలిపిస్తే జగన్మోహన్ రెడ్డిని గెలిపించినట్టు అవుతుందని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి భవిష్యత్తులో మరింత ఉత్తమ సంక్షేమ పాలన అందించాలని అంటే ఈ ఎన్నికల్లో విజయం చాలా అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో భీరం సచివాలయం కన్వీనర్లు వి.రమణ కె.పోతురాజు నూర్మతి ఉపసర్పంచ్ జి.వరలక్ష్మి నూర్మతి సచివాలయం కన్వీనర్ కె.సోంబాబు బోయితీలి మాజీ ఎంపీటీసీ టి.బ్రమ్మలింగం కిల్లకోట మాజీ సర్పంచ్ ఎం.ప్రసాద్ రాజు వైసీపీ సీనియర్ నాయకులు జి.రావణబాబు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## 3న కాఫీ బహిరంగ వేలం: జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మార్చి 1,ప్రభాతవార్త

ది విశాఖ చింతపల్లి ట్రైబల్ కాఫీ ప్రొడ్యూసర్స్ మాక్స్ ఆధ్వర్యంలో మార్చి 3న కాఫీ బహిరంగ వేలం వేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు కలక్టరేట్ ఆవరణలో జరుగు ఈ వేలంలో ఆసక్తిదారులు పాల్గొని కాఫీని కొనుగోలు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. మాక్స్ అధీనంలో 135.25 మెట్రిక్ టన్నుల కాఫీ పార్చ్మెంట్, 17.60 మెట్రిక్ టన్నుల కాఫీ ఫ్లోట్ చెర్రీ స్టాక్ ఉన్నందున వాటిని కొనుగోలు చేయు ఆసక్తి కల వర్తకులు తిరిగి వాపసు చేయబడని ఎంట్రెన్స్ ఫీజు క్రింద ఐదు వేల రూపాయలు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని, వేలంలో పాల్గొనదలచినవారు చింతపల్లి పల్పింగ్ యూనిట్ వద్ద ఉన్న స్టాకును పరిశీలించుకోవచ్చన్నారు. అదే విధంగా నియమ నిబంధనలు, సెక్యూరిటి డిపాజిట్ మొదలగు ఇతర వివరాలకు 7569118491, 9440803572 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు. వేలంలో పాల్గొనదలచిన కాఫీ కొనుగులు దారులు వేలం స్థలం, తేదీ, సమయం గుర్తించి హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.

## మెడికో విద్యార్థి ప్రీతి మృతికి గిరిజన విద్యార్థి సంఘం సంతాపం

పాడేరు, మార్చి1,ప్రభాతవార్త

హైదరాబాదులో జరిగిన మెడికో విద్యార్థి ప్రీతి మృతిపై గిరిజన విద్యార్థి సంఘం ప్రగడ సానుభూతి సంతాపం తెలిపారు. హైదరాబాద్ మెడికో విద్యార్థి ప్రీతి మరణం వెనకాల కాలేజ్ నిర్లక్ష్యంగా భావిస్తున్నామని ఎందుకంటే కాలేజీలో మధ్యతరగతి వాళ్ళపై వేధింపులు, హత్యలు, అత్యాచారాలు ఎక్కువ జరుగుతున్నాయి. వీళ్ళ పట్ల రాష్ట్రప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వలకు గానీ చిన్న చూపు చూస్తుందని అదే స్థానంలో పెద్ద కులస్తుడు ఉంటే ప్రపంచం మొత్తం తెలిసేలా చేసేవాళ్ళు కనుక ఎవరైతే ప్రీతిపై వేధింపులకు గురి కాబడ్డాడో అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని అలాగే ప్రీతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని, ఇటువంటి వేధింపులు పునరావృత్తం కాకుండా చూడాలని గిరిజన విద్యార్థి సంఘం, నాయకులు బి.మాధవరావు (సెక్రటరీ) కె.కామరాజు, కె.సూరిబాబు, కె.రామక్రిష్ణ, వి.నాని, వి.వెంకట్, ఎస్.దానియల్, టి.దేవదాస్, జి.ప్రసాద్ ఎస్.శేఖర్ డిమాండ్ చేశారు.

## గ్యాస్ ధరల పెంపు ఉపసంహరించుకోవాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స

పాడేరు, మార్చి1,ప్రభాతవార్త

కేంద్ర బిజెపి ప్రభుత్వం గృహ వినియోగానికి ఉపయోగించే ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధర రూ.50, వాణిజ్య సిలెండర్ రూ.350 పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ కార్యదర్శి పి.అప్పలనర్స పేర్కొన్నారు. తక్షణమే ధర పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు ఎక్కడికక్కడ నిరసనలు వ్యక్తం చేయాలని పిలుపునిస్తున్నామని ఆయన అన్నారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటి సామాన్య ప్రజలు దుర్భరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఈ నేపథ్యంలో గ్యాస్ ధరలు రెండు నెలల వ్యవధిలో రెండు సార్లు పెంచడం దారుణమన్నారు. కార్పొరేట్లకు రాయితీలిచ్చి దేశాన్ని దోచిపెడుతున్నారని, వంట గ్యాస్ ధరల పెంపును ఉపసంహరించి, సబ్సిడీని పునరుద్ధరించాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. పెంచిన ధర ఉపసంహరించేవరకు ఎక్కడికక్కడ నిరసనలు చేయాలని ప్రజలకు పిలుపునిస్తున్నామని అప్పలనర్స అన్నారు.

## ఉచిత బియ్యం సరఫరాలో డబ్బులు వసూలు చేస్తే చర్యలు :జెసి శివ శ్రీనివాసు

పాడేరు, మార్చి 1 ప్రభాతవార్త

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అర్హులకు ఉచితంగా సరఫరా చేస్తున్న బియ్యానికి కొన్ని ప్రాంతాల్లో ఒక రూపాయి వసూలు చేస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్‌కు ఫిర్యాదులు అందుతున్నాయని సంయుక్త కలెక్టర్ జె.శివ శ్రీనివాసు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని తహశీల్దార్లు, ఎఎస్ఓలు, సిఎస్ డిటిలు అప్రమత్తంగా ఉండి అటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని జెసి హెచ్చరించారు. ప్రభుత్వం ఐవిఆర్ఎస్ సర్వే నిర్వహిస్తోందని, సర్వేలో డబ్బులు వసూలు చేసినట్లు ప్రజలు ఆరోపిస్తే తీవ్రంగా పరిగణించటంతో పాటు చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ఉచితంగానే బియ్యం సరఫరా చేస్తున్నందున ఒక రూపాయి వసూలు చేయరాదని, లబ్ధిదారులు ఈ విషయం గమనించి డబ్బులు ఇవ్వరాదని జెసి సూచించారు.

## జీపు ప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ సొసైటీ సంతాపం

పాడేరు, మార్చి1,ప్రభాతవార్త

పెదబయలు నుండి పాడేరు వస్తున్న ఆకస్మిక జీపు అదుపుతప్పి చింతలవీధి వద్ద బోల్తా పడిన జీపు ప్రమాదంలో పెదబయలు మండలం మసిడిపుట్టు పాఠశాల ఉపాధ్యాయురాలు వాలంగి జయలక్ష్మీ మృతి చెందడం పట్ల అల్లూరి జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారు సంతాపం తెలియజేస్తూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ సొనాయి గంగరాజు, పాలక వర్గ సభ్యులు వెంగడ లోహితాసు, రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్ బొర్ర నాగరాజు పేర్కొన్నారు. జీపు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రిలో పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పి బాధితులకు పండ్లను అందజేసి మనోధైర్యం నిం పామని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ సొనాయి గంగరాజు, పాలక వర్గ సభ్యులు వెంగడ లోహితాసు, రెడ్‌క్రాస్ లైఫ్ మెంబర్ బొర్ర నాగరాజు పేర్కొన్నారు. అవసరానికి రక్తం అందజేస్తామని వారు తెలిపారు.

## వాలంగి జయలక్ష్మీ మృతి కుటుంబానికి తీరనిలోటు : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, మార్చి1,ప్రభాతవార్త



పెదబయలు మండలం అరడకోట గ్రామానికి చెందిన వాలంగి జయ కుమారి నిన్న జరిగిన జీపు ఏక్సిడెంట్‌లో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి అయ్యామని దురదృష్టకరమైన ఘటన అని మాజీమంత్రి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. టీచర్ జయకుమారి భర్తను పరామర్శించిన వారిలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట సర్పంచులు పాండురంగ స్వామి బకురు వెంకట రమణరాజు సత్యనారాయణ స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు మాజీ సర్పంచ్ త్రినాధ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి భూషణరావు టిఎన్‌టియుసి కార్యదర్శి రామారావు సళ్ళంగి రవికుమార్ ఉన్నారు.

## నేడు మండల ప్రజా పరిషత్ సమావేశం

యలమంచిలి, మార్చి 1 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సమావేశం ఎంపీపీ బోదుపు గోవింద్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు తప్పకుండా ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

## మలేరియాతో బాధపడుతున్న వాలంటరీ త్వరగా కోలుకోవాలి

### వాలంటీర్ల సంఘం మండల అధ్యక్షుడు పరమేశ్వరరావు

చింతపల్లి మార్చి1 ప్రభాతవార్త



మలేరియా వ్యాధి బారినపడిన పశువుల బంధ వాలంటీర్ రీమల విమల త్వరగా కోలుకుని ఆరోగ్య వంతురాలిగా వీలైనంత త్వరగా విధుల్లో చేరాలని వాలంటీర్ల సంఘం మండల అధ్యక్షుడు వేములపూడి పరమేశ్వర రావు అన్నారు. గడిచిన రెండు వారాలుగా మలేరియాతో బాధపడుతున్న రీమల విమలను తన స్వగ్రామం పశువుల బంధలో బుధవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన రెండు వారాలుగా అనారోగ్యంతో బాధపడుతూ చింతపల్లి ప్రభుత్వ ఆసు పత్రిలో చికిత్స పొంది మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొంది స్వగ్రామం చేరుకున్న ఆమెను పరామర్శించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆమె ఆరోగ్య పరిస్థితి మెరు గుపడిందని, త్వరగా కోలుకుని తోటి వాలంటీర్లతో విధులు నిర్వహించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## వంద రోజుల పనిదినాలు పూర్తి చేయాలి: ఎపిడి రామారావు



చింతపల్లి మార్చి 1 ప్రభాతవార్త

ఉపాధిహామీ పథకంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం వంద రోజుల పనిదినాలు పూర్తి చేయాలని ఏపీడీ రామరావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ సీతయ్యతో కలసి ఉపాధిహామీ పథకం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో రూ.257లు కూలీ అందుకునేలా పని కల్పించాలని, ప్రతి జాబ్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్లు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కొండబాబు, ఎఫ్ఎలు, టీఏలు పాల్గొన్నారు.

## కాబోయే ఎమ్మెల్సీ కుంభా రవిబాబుకి శుభాభినందనలు

### తెలిపిన పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ, ఇతర ప్రజాప్రతినిధులు

ముంచంగిపుట్టు, మార్చి 1 ప్రభాతవార్త



గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యులు కానున్న ఆంధ్ర ప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.కుంభా రవిబాబుని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, అరకు నియోజక వర్గ ప్రజాప్రతినిధులు బుధవారం శుభాభినందనలు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం కుంభా రవి బాబుని ఎమ్మెల్సీగా ప్రకటించిన తర్వాత తొలిసారిగా ముంచంగిపుట్టు మండలం వచ్చిన ఆయనను పాడేరు శాసనసభ్యులు, అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ, జీసిసి చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్భ నర్సింగ రావు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయనను కలిసి శుభాభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి గిరిజనులందరి తరఫున ధన్యవాదాలు తెలిపారు.

## పద్మనాభం మండల బిజెపి ఉపాధ్యక్షులు వాడపల్లి వెంకట్రావు మృతి

పద్మనాభం మార్చి 1 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిజెపి మండల ఉపాధ్యక్షులు వాడపల్లి వెంకట్రావు(56) బుధవారం స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఇతని మృతి పద్మనాభ మండల బిజెపి పార్టీకి తీరని లోటని పార్టీకి ఎల్లప్పుడూ అండగా ఉండి పార్టీని పటిష్టం చేయుటలో ముందంజలో ఉండే వారిని ఇతని మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియపరుస్తున్నామని రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మహంతి అప్పల రమణ ఇసుకల పాలెం బిజెపి సీనియర్ కార్యకర్త హెచ్ మహేష్ తెలిపారు పార్టీ ఎప్పుడూ కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని వాడపల్లి వెంకట్రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## మూత్ర జననేంద్రియ సంబంధిత వ్యాధుల కోసం గిరిజన విద్యార్థులకు స్క్రీనింగ్ శిబిరాలు



పాడేరు, మార్చి1,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, పాడేరు ఐటీడిఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాలు మేరకు పాడేరు మండలం మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిగల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలురు) తలారిసింగి, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలికలు) శ్రీకృష్ణ పురంలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థినులకు కే.జి. హెచ్ విశాఖపట్నం చిన్నపిల్లల వైద్య నిపుణులచే పిల్లలలో వచ్చే మూత్ర జననేంద్రియ సంబందిత వ్యాధుల కోసం స్క్రీనింగ్ నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సి.జమాల్ భాషా తెలిపారు. విశాఖ కే.జి.హెచ్ నుండి వచ్చిన చిన్నపిల్లల వైద్య నిపుణులు, జిల్లా ఆసుపత్రి పాడేరు వైద్యాధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మినుములూరు సిబ్బందితో నిర్వహించిన వైద్య శిభిరంలో మొత్తం 620 మంది విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది వీరిలో 50 మంది మూత్ర జననేంద్రియ సంబందిత వ్యాధులు గల విద్యార్థిని విద్యార్థులను గుర్తించి కే.జి.హెచ్ విశాఖపట్నంలో తరలించి శస్త్ర చికిత్సలు జరపనున్నట్లు తెలిపారు. పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె లీలాప్రసాద్, డా.జి.రాజేంద్ర ప్రసాద్ ఎం.ఎస్, ఎం.సి.హెచ్. ప్రొఫెసర్, ముఖ్య వైద్యులు కే.జి.హెచ్. చిన్నపిల్లల వైద్య విభాగం, డా.జె భాస్కర్ రెడ్డి ఎం.ఎస్, ఎం.సి.హెచ్ అసోసియేట్ ప్రొఫెసర్, డా.జి.హసంతి, ఎం,ఎస్, ఎం.సి.హెచ్ అసోసియేట్ ప్రొఫెసర్, డా.నివేత ఎం.ఎస్, చిన్నపిల్లల శస్త్ర చికిత్సల విభాగం, ఆంధ్ర మెడికల్ కాలేజి విశాఖపట్నం వారు, జిల్లా ఆసుపత్రి పాడేరు వైద్యాధికారి డా.ఎల్.గౌతమీ, కే.జి.హెచ్ ట్రైబల్ సెల్ కో-ఆర్డినేటర్ కృష్ణ, పర్యవేక్షక సిబ్బంది సంజీవమ్మ, పాడేరు జిల్లా ఆసుపత్రి ఆర్.బి.ఎస్.కె మేనేజర్ కిషోర్, పాడేరు ఎపిడమిక్ సెల్ ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, పాడేరు పి.ఓ డి.టి.టి కార్యాలయ ఆరోగ్య విస్తరణ అధికారి బి.లక్ష్మణ్, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలురు) తలారిసింగి, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలికలు) శ్రీకృష్ణ పురం ఉపాధ్యాయులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



భీమునిపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బుధవారం భీమిలి మండలం అన్నవరం, పెదనాగమయ్యపాలెం, చిప్పాడ, గ్రామ పంచాయితీలో ఉన్న అన్ని హైస్కూల్లో ఎలిమెంటరీ స్కూల్లో ఉన్న ఉపాధ్యాయులను అలాగే సచివాలయం సిబ్బందిని కలిసి మన శాసనసభ్యులు అవంతి మాటగా సీతంరాజు సుధాకర్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ దాట్ల పెదబాబు, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, ఎంపీపీ వాసురాజు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సూర్యనారాయణ, భీమిలి మండల పార్టీ ప్రెసిడెంట్ గాడు శ్రీను, వైస్ ఎంపీపీ బంగారు నాయుడు, సర్పంచులు, ఎల్లాజీరావు, సూరిబాబు, శేఖర్, సమ్మిడి శ్రీను, వెంకటనారాయణ, ఎంపీటీసీ సభ్యులు అప్పలరాజు, ఎల్లారావు, నగేష్ బాబు, కె.పి. సత్యనారాయణ, తాతినాయుడు, ఎల్లయ్య పాల్గొన్నారు.

## రామాలయానికి పదివేలు రామానాయుడు విరాళం


మాడుగుల మార్చి 1 ప్రభాతవార్త



మాడుగుల గవరవీధిలో వేంచేసియున్న శ్రీ సీతారామాంజనేయుల ఆలయంలో బుధవారం నూతనంగా ఏకశిలా ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభానికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పదివేల రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు రామానాయుడుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు వేపాడకే వెయ్యండి

మాడుగుల మార్చి 1 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న వేపాడ చిరంజీవి రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాడుగుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాడుగుల ఆర్‌సిఎం పాఠశాల ఉపాధ్యాయులతో ఎమ్మెల్సీ ఎన్నిక విధానం గురించి, ఓటు వేసే విధానం తదితర విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు యువత నిరుద్యోగుల సమస్యలపై శాసనమండలిలో వాణి వినిపించాలంటే వేపాడ చిరంజీవిరావుని విధిగా గెలిపించాలని కోరారు. మాడుగుల టౌన్ ప్రెసిడెంట్ రంజిత్ వర్మ, యూనిట్ ఇన్‌చార్జి లెక్కల కాశిబాబు, పేరీచర్ల సూర్యనారాయణ రాజు వర్మ, కే నానాజీ, మరువాడ ఈశ్వరరావు, మణికంఠ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆనందపురంలో జోరుగా వైసిపి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రచారం



ఆనందపురం మార్చి 1, ప్రభాతవార్త

ఆనందపురం మండలం పలు పంచాయితీలలో భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు ఆనందపురం వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఆనందపురం, బోని, ఎల్వి పాలెం, పాలవలస, గొట్టుపల్లి, బోయపాలెం, చందక, కుసులవాడ, పంచాయితీలో పట్టబద్రుల ఎలక్షన్ ప్రచారంలో భాగంగా పర్యటించారు. పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా విద్యావంతులకు, టీచర్స్‌కూ జననేత జగనన్న మూడున్నర సంవత్సరకాలంగా చేసిన సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం వివరించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సౌమ్యులు, విద్యావంతులైన సీతంరాజు సుధాకర్‌ని మొదటి ప్రాధాన్యత ఓటి వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వైస్ ఎంపీపీలు పాండ్రింకి శ్రీను, బోట్ట రామకృష్ణ, కోరాడ ముసలి నాయుడు, మణి శంకర్ నాయుడు, ఇల్లాపు జగన్, లెంక రాంబాబు, పాండ్రంకి అప్పారావు, చందక లక్ష్మి, షినగం పెద్ద రామారావు, చిన్న రామారావు, అప్పలస్వామి, లోడగల రమణ, రౌతు వెంకట్రావు, నాయకులు పాల్గొన్నారు.

## పెద్దిపాలెంలో తనిష్క జ్యూయలరీ ప్రారంభం

ఆనందపురం, మార్చి 1, ప్రభాతవార్త



మండలంలోని పెద్దిపాలెం పారడైజ్ హెూటల్ పక్కన తనిష్క జ్యూయలరీని శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు పాల్గొని ప్రారంభించారు. పెద్దిపాలెం గ్రామానికి చెందిన కూరాకుల మురళి కుమార్‌చే ఏర్పాటుచేసిన ఈ జ్యూయలరీలో అన్ని రకాల జ్యూయలరీ వస్తువులు, వెండి వస్తువులు సరసమైన ధరలకు అందుబాటులో ఉంటాయన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి బంగారు ఆభరణాలు కొనుక్కోవలసిన అవసరం లేదని దగ్గరలో ఉన్న తనిష్క జ్యూయలరీలో అన్ని రకాల బంగారం వస్తువులు అందుబాటులో పెట్టినట్లు జూలరీ యాజమాని మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోరాడ వెంకటరావు, ప్రభుత్వ న్యాయ సలహాదారి మరిపిల్లి చిన్నయ పాత్రుడు, నాయకులు బావ శెట్టి రాజు కూరాకుల వెంకటేశు, పోతిన వెంకట అప్పారావు గుండు నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## లేగ దూడల పెంపకం పట్ల శ్రద్ధ వహించండి



మాడుగుల మార్చి 1 ప్రభాతవార్త

లేగ దూడల పెంపకం పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉంటూ శ్రద్ధ వహించాలని, వాటికి ఇటువంటి వ్యాధులు సోకకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సూచించారు. బుధవారం చీడికాడ మండలం జైతవరం గ్రామంలో నిర్వహించిన లేగ దోడల ప్రదర్శన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని లేగ దూడల ప్రదర్శనను తిలకించి మాట్లాడారు. జిల్లా పశుసంవర్ధక శాఖ సంచాలకుల బి.ప్రసాద్‌రావు ఈ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పేయ్యిలో పుట్టిన వెంటనే వాటికి ముర్రుపాలు తాగించాలని, ప్రతి నెల పాముల మందు పట్టించాలన్నారు. ఆడ పెయ్యలు పుట్టాలంటే కొత్త పథకం ద్వారా రైతులు ఉపయోగించవచ్చు అన్నారు. పశుగణాభివృద్ధి సంస్థ సంచాలకులు రామ్మోహన్‌రావు మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణను రైతులందరూ వినియోగించుకోవాలని, తద్వారా పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకొని రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చు అన్నారు. పశుసంవర్ధక సహాయ సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు, డా.భాను, పశుసంవర్ధక శాఖ చీడికాడ మాడుగుల వైద్యులు, డా.జి.గాయత్రీ దేవి, డా.అనుపమ డా.ఏ గణేశ్వరరావు, డా.మణిలక్ష్మణ్, డా.అరుణ్ కిరణ్, వియల్ఓ, వెటర్నరీ అసిస్టెంట్ పశుసంవర్ధక శాఖ సహాయకులు, గ్రామంలో గల పాడి రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున లేగ దూడలు కూడా ప్రదర్శించారు.

## గోరక్షణ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు నేత్ర పరీక్షలు

మాడుగుల మార్చి 1 ప్రభాతవార్త



మాడుగులలో కొత్తగా ఏర్పాటు అయిన గో సంరక్షణ సమితి ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు మాడుగులలో పాఠశాల విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు విశాఖ నేత్ర వైద్యశాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం ఎం.గదబూరు, మాడుగుల ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ బాలికలు, బాలుర ఉన్నత పాఠశాలలోనూ విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కంటి అద్దాలు కూడా అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగపర్చుకోవాలని కోరారు. గో సంరక్షణ సమితి సభ్యులు, విశాఖ నేత్ర వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు. గురు శుక్రవారంలో కూడా వివిధ పాఠశాలల్లో నేత్ర తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపీపీ రామ ధర్మజా, గ్రామ సర్పంచ్ కళావతి, ఎంపీటీసీలు విజయలక్ష్మి మహేశ్వరి, పట్టణ వైసీపీ అధ్యక్షుడు శ్రీనివాసు తదితరులు సందర్శించి నిర్వాహకులను అభినందించారు.

## బాలికల పాఠశాల తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారి



చోడవరం మార్చి 1 ప్రభాతవార్త

చోడవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను బుధవారం అనకాపల్లి జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఈయనతో పాటు మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు వి.వి.శేగిరి రావు, శర్మ, క్రిష్ణారావు ఉన్నారు. ఉపాధ్యాయులతో పాఠశాలలో అమలు జరుగుతున్న అన్ని కార్యక్రమాలను పరిశీలించారు. ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికలు, బోధనా డైరీలు, గ్రేడింగ్ రిజిస్టర్‌లు, బైజూస్ రికార్డులు, మధ్యాహ్న భోజన పథకం రికార్డులు, లిప్, రికార్డులు అన్ని తరగతుల విద్యార్థుల జ్ఞానం, అవగాహన లను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను, కంప్లైంట్ బాక్స్‌లను పరిశీలించారు. సి.ఆర్.పి కె.వి.ఎం.నాయుడు పాల్గొన్నారు.

## సీతారాములను దర్శించుకున్న అనకాపల్లి ఎంపీ

మాడుగుల మార్చి 1 ప్రభాతవార్త



మాడుగుల గవర వీధిలో గల శ్రీ వైభవ సీతారాముల ఆలయంలో బుధవారం జరిగిన ఏకశిలా ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డా.భీశెట్టి సత్యవతి పాల్గొని సీతారాములను దర్శించుకుని ధ్వజస్తంభానికి పూజలు నిర్వహించారు. ముందుగా ఎంపీని ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి వారిచే పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శాలువుతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాటం నృత్యాన్ని ఎంపి తిలకించి కోలాట బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పి విజయలక్ష్మి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సత్యవరంలో తనిఖీలు నిర్వహించిన ఎంపీడీవో



మాడుగుల మార్చి 1 ప్రభాతవార్త

మాడుగుల మండలం సత్యవరం గ్రామంలో బుధవారం ఎంపీడీవో పీఎస్ఎల్వీ మీనాకుమారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి పనులు జరుగుతున్న తీరును పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే ప్రాథమిక ఉన్నత పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి అక్కడ జరుగుతున్న మధ్యాహ్న భోజనం తీరుని పరిశీలించి భోజన పదార్థాలను తనిఖీ చేశారు. అనంతరం సత్యవరం సచివాలయంలో ప్రభుత్వ పథకాలు అమలుపై సచివాలయం సిబ్బందితో సమీక్షించి తగు సూచనలు చేశారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

మాడుగుల మార్చి 1 ప్రభాతవార్త

కష్టంలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటామని మాడుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. ప్రమాదంలో గాయపడిన చీడికాడ మండలం దండి సురవరం గ్రామానికి చెందిన వేపాడ శ్రీనివాసరావును ఆయన బుధవారం పరామర్శించి ధైర్యం చెప్పి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. పైలతో పాటు పరామర్శించిన వారిలో పైలాతో పాటు దిబ్బపాలెం ఎంపీటీసీ దారపు పెద్దినాయుడు, మండల పార్టీ కార్యదర్శి బొబ్బాది తాతరావు, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ కోన అప్పారావు, మాజీ సర్పంచ్ వేపాడ నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ వేపాడ భూలోకం, గండిం సత్య రావు, పైలా యువసేన సభ్యుడు వేపాడ వరహాల నాయుడు, సయ్యపురెడ్డి గణేష్ వున్నారు.

## మృతుని కుటుంబానికి వాసవి క్లబ్ ఆర్థిక సాయం



మాడుగుల మార్చి 1 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ వాసవి క్లబ్ సభ్యుడైన చీడికాడ గ్రామస్తులు పుట్ట నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి చీడికాడ వాసవి క్లబ్ తరఫున బుధవారం రూ.12 వేలు ఆర్థిక సాయం అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు పుట్టా నానాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి పుట్ట మల్లికార్జునరావు, క్లబ్బు ప్రతినిధులు పాల్గొన్నారు. మృతుడు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# పాఠశాలల్లో ప్రచారాలు నిషేధం



**పార్వతీపురం, మార్చి 1 ప్రభాతవార్త :**
పాఠశాలల ప్రాంగణాల్లో ఎన్నిక ప్రచారాలు నిషేధమని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎం.కె.మీనా అన్నారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ఎన్నికల ప్రచారం, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనరాదని, కరపత్రాలు, పోస్టర్లు పంపిణీ వంటి చర్యలు చేపట్టినా ప్రచారంలో పాల్గొన్నట్లు భావించడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫి ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ జరుగుతుందని అన్నారు. జిల్లాలో 18,520 మంది పట్టభద్ర ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో 8 పోలింగ్ కేంద్రాలు సున్నితమైన కేంద్రాలుగా పరిగణిస్తున్నామన్నారు. అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు 4 ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో బూత్ స్థాయి అధికారులు ద్వారా ఓటరు స్లీప్ లను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. స్లీప్ లో పోలింగ్ కేంద్రం, పోలింగ్ తేదీ, సమయం నమోదు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఓటరు స్లీప్ లను సమాచార నిమిత్తం అందిస్తున్నామని, ఓటర్లు తమ ఓటరు గుర్తింపు కార్డు లేదా ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు కార్డుతో పోలింగ్ కేంద్రంకు వెళ్లి ఓటు వేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
గురువారం, 02 మార్చి 2023

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



**కోర్టు జడ్జి సబ్బవరపు వాణి**

**శృంగవరపుకోట, మార్చి 1 ప్రభాతవార్త :**
విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్.కోట జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సబ్బవరపు వాణి తెలిపారు. బుధవారం మండలంలోని భవానీనగర్ డీవీఎల్ స్కూల్‌లో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమంలో కోర్టు జడ్జి సబ్బవరపు వాణి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం సమాజంలో మానవాళి మనుగడకు సైన్స్ ఎంతో అవసరమని సైన్స్ పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జడ్జి వాణి తెలిపారు.శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధిలో నోబుల్ అవార్డు గ్రహీత సీవీ రామన్ ప్రభావం ఎంతగానో ఉందన్నారు.ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసిన వ్యక్తులలో సీవీ రామన్ అగ్రగామిగా నిలిచాడని ఆమె కొనియాడారు.భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి28న రామన్ ఎఫెక్ట్ ను కనుగోన్నందుకు గుర్తుగా ప్రతీయేటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని జడ్జి వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన మొత్తం60 ప్రాజెక్టు లను జడ్జి వాణి సందర్శించారు. ఈ మేరకు ఉత్తమ ప్రాజెక్టు లను తయారు చేసిన విధ్యార్థులకు డీవీఎల్ స్కూల్ యాజమాన్యం డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి అభినందిస్తూ అనంతరం బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో డీవీఎల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.రమేష్,ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ భార్గవరామ్,మండల విద్యా శాఖాధికారి పి.సత్యనారాయణ,నవోదయ స్కూల్ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ వెంకటరమణ, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా విజయానికి కృషి చేయాలి

**– యనమల కృష్ణుడు**



**కొత్తవలస, మార్చి 1 ప్రభాతవార్త :**
ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని సంతపాలెం, దెందేరు గ్రామాలలో ఎస్.కోట నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు యనమల కృష్ణుడు పర్యటించారు. ఈ సంధ్బంగా అయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రపై మంచి అవగాహన ఉన్న చిరంజీవిరావును గెలిపించడం ద్వారా ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందని, ఆ గ్రామ పట్టభద్రులకు వివరిస్తూ, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఓటు హక్కు సువినియోగించుకోవాలని చెప్పి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరు విడుదల చేస్తానని, ఉపాధి అవకాశాలు లేకుండా రాష్ట్ర ప్రజలను, నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న జగన్మోహన్‌రెడ్డిని చదువుకున్న, ఓటు విలువ తెలిసిన మీరే సరైన గుణపాఠం చెప్పి టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని అన్నారు. నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ మేధావుల తరపున చట్టసభలో చదువుకున్న ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన అనుభవం ఉన్న చిరంజీవిరావు వాణి వినిపించే అవకాశం శృంగవరపుకోట నియోజకవర్గము పట్టభద్రులకు న్యాయం చేసేలా మీ చదువుకున్న నిరుద్యోగ పట్టభద్రులే అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తుని మాజీ ఎంపీపీ శేషగిరిరావు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), కొత్తవలస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, టిడిపి విశాఖ పార్లమెంట్ బీసీ కమిటీ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు, రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, టీడీపీ విశాఖ పార్లమెంట్ తెలుగు యువత కార్యానిర్వాహక కార్యదర్శి విరోతి శివాజీ, చింతలపాలెం సర్పంచ్, 9వ క్లస్టర్ ఇంఛార్జ్ మాకిన సీతారామపాత్రుడు (నవీన్), కొత్తవలస మండల తెలుగు యువత అధ్యక్షులు కర్రీ చంద్ర శేఖర్ (చిన్నా), సంతపాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, లాలం భారతి, తుమ్మి తులసి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొట్టాన విజయ్ కుమార్, వియ్యంపేట సర్పంచ్ పులిబంటి రాము, విశాఖ టీడీపీ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి నక్కరాజు రాము, పె. వీరాపాత్రుడు, కాశీ విశ్వేశ్వరరావు, ఇమంది దేముడుబాబు, కొరుపోలు సూరిబాబు, బిగాది జగదీశ్వరరావు, పైడిరాజు, అమరపిల్లి శ్రీను, దన్నిన శ్రీను, బాదిరెడ్డి వెంకటరమణ, గవర ప్రకాష్, పత్రాన రాము, ముమ్మన అప్పారావు, జామి సూర్యనారాయణ, అప్పికొండ సీతారామరాజు, అనిమిరెడ్డి వెంకటరమణ, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అప్పలనర్సయ్య విస్తృత ప్రచారం



**గంట్యాడ, మార్చి 1 ప్రభాతవార్త :**
మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొన్నారు. కొటారుబిల్లి, నరవ, నందం, జగ్గపురం, నీలావతి, పెణశాం, గోడియాడ, కీర్తిబర్తి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతుందని రాష్ట్రంలో పేదరికం ఉండరాదని ఏ అక్కచెల్లమ్మ ఇబ్బంది పడకూడదని రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ప్రతి ఒక్క పేదవానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత మన వైఎస్సార్ పార్టీ నాయకుడు జగనన్నకే సాధ్యమైందని ఆయన బలపరిచిన ఎమ్మెల్సీ సీతంరాజు సుధాకర్‌కు ప్రతి ఒక్కరూ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు గృహ సారథులు, పార్టీకార్యకర్తలు, నాయకులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హైమావతి, జడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, ఎస్.సి.సెల్ అధ్యక్షుడు జైహింద్‌కుమార్, ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆదాయం రూ. 21.24 లక్షలు

**– గత ఏడాది కంటే రూ.4 లక్షలు తగ్గిన ఆదాయం**



**చీపురుపల్లి మార్చి1 (ప్రభాత వార్త) :**
ఉత్తరాంధ్ర కల్పవల్లి, చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మ వారి జాతర మహోత్సవంలో అమ్మ వారి మూడురోజుల ఆదాయం రూ. 21,24,878 సమకూరిందని ఆలయ కమిటీ తెలిపింది. జాతర సందర్భంగా మూడురోజుల ఆదాయం లెక్కింపును ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ, అధికారులు ఆధ్వర్యంలో బుధవారం లెక్కించారు. అయితే ఈ ఆదాయం గత ఏడాది జాతర ఆదాయం కంటే సుమారు రూ.4 లక్షలు పైచిలుకు తగ్గింది. గత ఏడాది ఆదాయం రూ.25,60,784 వచ్చింది. దీనికి కారణం పక్క మండలం రాజాంలో ఇదే తేదీల్లో పోలిపల్లి అమ్మవారి జాతర మహోత్సవం జరగడమే ఇక్కడి ఆదాయం తగ్గిపోవడానికి కారణమని ఆలయ వర్గాలు పేర్కొంటున్నాయి. మూడు రోజుల పాటు అమ్మవారి 25వ జాతర మహోత్సవం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది అందరికీ ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవింద, సభ్యులు, వైసీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

## రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన



**సాలూరు, మార్చి 1 ప్రభాతవార్త :**
సాలూరు పట్టణంలో ఉన్న శ్రీ సాయి సూర్యపబ్లిక్ స్కూల్‌లో రహదారి భద్రతలో భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె.వి.ఎస్.ఎస్.ఎస్ ప్రసాద్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. బుధవారం ఉదయం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత మనఅందరి బాధ్యతని పలు సూచనలు చేసారు. అదేవిధంగా స్కూల్ పిల్లలు రోడ్డుపై నడిచేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వాహనాలు వచ్చేటప్పుడు గమనించి రోడ్డు దాటాలని అవగాహన కల్పించారు. రోడ్ సేఫ్టీపై ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. టౌన్ ఎస్ఐ పాపారావు, ప్రిన్సిపల్ టి.డి.కిరణ్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చిన్నమ్మతల్లి పండుగ



**ఘటం మోసిన బేబినాయన**


**రామభద్రపురం, మార్చి 1 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో చిన్నమ్మవారి పండుగ ఘనంగా జరిగింది. ఉత్సవకమిటీ, సర్పంచ్ ఈశ్వరరావు, ఉప సర్పంచ్ ఉత్సవ కమిటీ చైర్మన్ చింతల రామకృష్ణ దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేసి పండుగను జయప్రదం చేశారు. బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అమ్మవారిని దర్శించుకున్నారు. టీడీపీ పార్టీ ఇన్‌ఛార్జి బేబినాయన తొలేళ్ల ఉత్సవంలో పాల్గొని అమ్మవారి ఘటాలను తలపై మోశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. పెద్దసంఖ్యలో ప్రజలు పండుగలో పాల్గొన్నారు. పోలీస్‌బందోబస్తు మధ్య ప్రశాంతంగా ఉత్సవాలు ముగిశాయి. భక్తులు అందరూ మునుపెన్నడూ లేని విధంగా చిన్నమ్మ తల్లి పండుగ మూడు రోజులు అంగరంగ వైభవంగా జరిగిందన్నారు.

## వైఎస్ఆర్‌సీపీ పట్టభద్రులు ఎమ్మెల్సీని గెలిపించండి



**పాచిపెంట, మార్చి 1 ప్రభాతవార్త :**
వైఎస్సార్ పార్టీకి చెందిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మీ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని ఆయన ఓటర్లను కోరారు. మండలంలో పాచిపెంట గ్రామంలో పట్టభద్రుల ఓటర్లను కలిసి తమ ఓటును తమ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట స్థానిక వైఎస్సార్ పార్టీ నాయకులు పి.వీరంనాయుడు, టి.గౌరీశ్వరరావు, మండల వైసీపీ నాయకులు ముత్యాలనాయుడు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు వైసీపీ అన్యాయం చేసింది : టీడీపీ



**చీపురుపల్లి, మార్చి 1 ప్రభాతవార్త :**
నిరుద్యోగ యువతకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. పెద్దలు సభకు విద్యావంతులను పంపించాలని పిలుపు నిచ్చారు. మండలంలోని అలజంగి, కర్లాం, మెట్టపల్లి, రావివలస గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రచారంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో నిరుద్యోగులు ఉపాది, ఉద్యోగాలకు పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్ళాల్సి వస్తుందన్నారు. ఆనపర్తి మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కనిమిల్లి రామకృష్ణరెడ్డి, దన్నాన రామచంద్రుడు, శనపతి శ్రీను, గవిడి నాగరాజు, పనస మణికంఠ, రేగిడి వాసు, గుషిడి రమణ, ఇడదాసు వెంకటరావు, రేగిడి అన్నంనాయుడు, చల్ల శ్రీరాం, పి.రవి తదితరులు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్ గెలుపునకు కృషిచేయండి



**బొబ్బిలి, మార్చి 1 ప్రభాతవార్త :**
వైఎస్ఆర్‌పార్టీ తరపున సీతంరాజు సుధాకర్ ఎమ్మెల్సీగా గెలుపొందే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా పార్టీ కన్వీనర్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ కన్వీనర్లతో ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అద్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ గెలుపు పార్టీ కార్యకర్తలదే కీలకపాత్ర అని, కన్వీనర్లు, గృహసారధులు, కౌన్సిలర్లు, నాలుగు మండలాలకు చెందిన వివిధ హోదాలో ఉన్న నాయకులు పార్టీ బలోపేతానికి మీ వంతు చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, ఇటీవల సచివాలయ కన్వీనర్లు ఈశ్వరరావు, దామోదరరావు, జెడ్పీటీసీ సంకిలి శాంతకుమారి, బుడా చైర్మన్ ప్రతినిధి ఇంటి గోపాలరావు, మండపార్టీ అద్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా డా.చిరంజీవిరావును గెలిపిద్దాం

**– విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత**



**విజయనగరంటౌన్, మార్చి1 (ప్రభాత వార్త) :**
ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన డాక్టర్ వేపాడ చిరంజీవిరావు గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం ఆమె తన కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్త లతో సమావేశం నిర్వహించారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గత ఎన్నికల్లోనూ అప్పటి అభ్యర్థిని గెలిపించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ చిరంజీవిరావును గెలిపించుకుందామన్నారు. ఇప్పటికే ఇంటింటి ప్రచారాన్ని కొనసాగిస్తున్న కార్యకర్తలను అభినందించారు. ఉత్తరాంధ్రలో పట్టభద్రులైన మన చుట్టాలు, బంధువులు, స్నేహితులను కలిసి, ఫోన్‌లు చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ తొలి ప్రాధాన్య ఓటును చిరంజీవిరావుకు వేయాల్సిందిగా అభ్యర్థించాలని కోరారు. నమూనా బ్యాలెట్ పత్రాన్ని చూపించి వేపాడ చిరంజీవిరావు పేరు పక్కన 1 నెంబరు వేయాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పద్మశాలి కన్వీనర్ మాడిమి దేవేంద్రనాథ్ (భాను), దాట్ల రవిరాజు, మాజీ కౌన్సిలర్ కిలాని మహేష్, మాజీ కౌన్సిలర్ పనస భీమరావు, కెల్ల సూరిబాబు, అంబళ్ల సూర్యప్రకాష్, సుంకరి సీతారాం, పడగల రామకృష్ణ, గేదెల సతీష్, సూరప్పడు, మీసాల సూరిబాబు, గుప్త, గోగుల రమేష్, ప్రణయి, గుంకలం శివ, నాయుడు, పొన్నగంటి శంకర్ రావు, బలరాం, నారాయణరావు, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్నార్తుల ఆకలి తీర్చడంలోనే ఆనందం ఉంటుంది

**జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణ**



**విజయనగరం, మార్చి1 (ప్రభాత వార్త) :**
అన్నార్తుల ఆకలి బాధను తీర్చడం లోనే నిజమైన ఆనందం ఉంటుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం ఆ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక తెరిసా క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా సర్వజన ఆస్పత్రి ఆవరణలో తమ చేతుల మీదుగా రోగుల కుటుంబ సభ్యులకు, పేదలకు ఆహార పదార్థాలను అందించి, తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ ప్రత్యేక దినాల్లో పేదలను ఆదుకోవడం వల్ల స్వాసంతృప్తి లభిస్తుందన్నారు. సమాజ హితం కోరి చేసే ఏ మంచిపనికైనా ఆదరణ ఉంటుందన్నారు. ఈ ఉద్దేశంతోనే డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చొరవతో నగరంలో నాలుగు చోట్ల ఫుడ్ బ్యాంకులు ఏర్పాటు చేశామన్నారు. తద్వారా అన్నార్తులకు ఆకలి బాధలను తీర్చే అవకాశం ఏర్పడిందన్నారు. ఏ అవకాశం వచ్చినా పేదలను ఆదుకోవడమే ధ్యేయంగా తాము ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. మదర్ తెరిసా ఆశయ సాధన కోసం తెరిసా క్లబ్ సభ్యులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెరిసా అధ్యక్షులు కురియకోష్, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కురుపాం కోర్టుకు నూతన న్యాయమూర్తిగా రోహిణీరావు



**కురుపాం, మార్చి 1 ప్రభాతవార్త :**
కురుపాం జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు నూతన న్యాయమూర్తిగా మద్ది రోహిణీరావు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకూ ఇన్‌చార్జి న్యాయమూర్తిగా ఉన్న పార్వతీపురం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ డి.సౌజన్య నుంచి చార్జ్ తీసుకున్నారు. కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయ సేవలు ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేయనున్నట్లు న్యాయమూర్తి రోహిణీరావు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల శ్రీనివాసరావు, న్యాయవాదుల బరాటం చంద్రమౌళి, వి.కుమారస్వామి, ఐ. వాసుదేవరావు, కె.సూర్యనారాయణ, సోమయాజులు, ఎల్విన్‌పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.సత్యనారాయణ, ఎల్విన్‌పేట, కురుపాం ఎస్.ఐలు షన్ముఖరావు, సి.హెచ్.ప్రసాద్, సెబ్ ఎస్.ఐలు బి.వి. నాగభూషణరావు, ఎం.రవిప్రసాద్, కోర్టు సిబ్బంది న్యాయమూర్తిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పలు ప్రాంతాల్లో చలివేంద్రాలు ప్రారంభం



**గజపతినగరం, మర్చి1 (ప్రభాత వార్త) :**
వేసవికాలం దృష్ట్యా గజపతి నగరం, పురిటిపెంట పంచాయతీల్లో చలివేంద్ర కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. గజపతినగరం జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన చలి వేంద్ర కేంద్రాన్ని సర్పంచ్ నరవ కొండమ్మ ప్రారంభించగా, పురిటిపెంట పంచాయతీ ఆధ్వర్యంలో మెంటాడ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని సర్పంచ్ ఎస్.విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జనార్ధన్‌రావు, మంత్రి రమణ, ఉప సర్పంచులు మండల సురేష్, కర్రి రామనాయుడు, సర్పంచ్ బెల్లాన త్రినాధ రావు, బూడి వెంకటరావు, కర్రి నానాజీ, కర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గాల్లో డిగ్రీ విద్య..!

**– పరీక్షలు ఎప్పుడు?**
**– ఆందోళనలో విద్యార్థులు!**



**విజనయగరం, మార్చి 1 ప్రభాతవార్త :**
డిగ్రీ విద్య గాల్లో దీపంలా తయారైంది. పరీక్షలు ఎప్పుడో తెలియని సందిగ్ధపరిస్థితి నెలకొంది. అదిగదిగో అనడమే గాని ఇంతవరకు డిగ్రీ పరీక్షల షెడ్యూల్ ఖరారు కాలేదు. విద్యార్థులకు తమ భవిష్యత్ అగమ్యగోచరంగా తయారైంది. వాస్తవానికి ఈ నెల 10వ తేదీ నుంచి మూడు,ఐదు సెమిష్టర్ల పరీక్షలు ప్రారంభం కావాలి. అనుహ్యంగా ఈ పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ పరీక్షలకు విద్యార్థినీ విద్యార్థులు సిద్ధమయ్యారు. ఈ పరీక్షలను దృష్టిలో పెట్టుకునే కళాశాలల నిర్వాహకులు సిలబస్‌లను కూడా త్వరితగతిన ముగించారు. పిల్లలచేత కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు పనిని కూడా వేగిరం పూర్తి చేయించారు. ఒక విధంగా చెప్పాలి అంటే పరీక్షలు పేరు చెప్పి కళాశాలల నిర్వాహకులు కత్తులు చేత్తో పట్టుకుని అధ్యాపకుల వెంట పరుగెత్తారు. దీంతో అధ్యాపకులు సైతం అదేపనిగా సిలబస్ పూర్తి చేశారు. తీరా చూస్తే పరీక్షలు వాయిదా పడ్డాయి. 3,5 సెమిష్టర్ పరీక్షలు పూర్తయితే మొదటి సెమిష్టర్ పరీక్షలు ప్రారంభం కావాలి. ఇప్పటికీ ఇంకా 3,5 సెమిష్టర్ పరీక్షల షెడ్యూల్ ఖరారు కాలేదు. ఇహ మొదటి సెమిష్టర్ ఎప్పుడు జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. నిజానికి 5వ సెమిష్టర్ పరీక్షలు పూర్తయి 6 సెమిష్టర్ తరగతులు ప్రారంభం కావాలి. ఎందుకంటే వారికి ఈ ఏడాది జూన్‌తో అకడమిక్ పూర్తవుతుంది. వారు డిగ్రీ పూర్తి చేసుకుని పై చదువులకు సిద్ధం కావాలి. కానీ ఇంకా 5 సెమిష్టర్ పరీక్షలే ప్రారంభం కాలేదు. అంటే వారి విద్యాసంవత్సరం పోయినట్లే.

**కళాశాలల ఆగచాట్లు!**

ఒకవైపు పరీక్షలు ఖరారు కాలేదు. అలా అని విద్యార్థినీవిద్యార్థులను కళాశాలల వారు వదులుకోలేరు.

కానీ ఏం చెప్పి కళాశాలలకు రప్పించాలో వారికి అర్థం కావడం లేదు. అప్పటికీ చాలా కళాశాలల వారు అదని, ఇదని పరీక్షలు పేరుచెప్పి విద్యార్థినీ విద్యార్థులను రప్పిస్తున్నారు. చివరికి డిగ్రీ విద్యార్థినీ విద్యార్థులకు కూడా పదోతరగతి విద్యార్థుల్లా పరీక్షలు పెడుతూ కాలక్షేపం చేస్తున్నారు. కొందరు విద్యార్థినీ విద్యార్థులైతే కళాశాలలకు రావడం లేదు. వారిని రప్పించేందుకు కళాశాలల నిర్వాహకులు విఫలయత్నం చేస్తూనే ఉన్నారు.

**పరీక్షలు ఈ నెల లేనేట్లే!**

కాగా, మార్చి నెలలో కూడా పరీక్షలు జరిగే జాడ కనిపించడం లేదు. ఎందుకంటే ఈ నెల 13వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నాయి. మరోవైపు ఈ నెల 15వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. దాదాపు అన్నీ కళాశాలలు ఇంటర్, డిగ్రీ కోర్సులను బోధిస్తున్నవే. ఇంటర్ పరీక్షలు ప్రారంభిస్తే డిగ్రీ పరీక్షల నిర్వహణకు కష్టమవుతోంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పరిస్థితి అనుమానమే. ఎందుకంటే ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ తీరు రాజకీయంగా విమర్శలకు గురికావడంతో దీని ప్రభావం పరీక్షల నిర్వహణపై ఉండగలదని భావిస్తున్నారు. ఇదంతా గమనిస్తే ఈ నెలాఖరుగాని, లేదంటే ఏప్రిల్ మొదటి వారంలో గాని డిగ్రీ పరీక్షలు జరిగే అవకాశం ఉంది. కాదు కూడదు అనుకుంటే ఈ నెల 20వ తేదీ నుంచి పరీక్షలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి.

# విశ్వ శాంతి నిలయం.. ఖాదర్ బాబా దివ్య క్షేత్రం..


## – నేటి నుంచి బాబా 64వ గంధ మహోత్సవాలు – ఏర్పాట్లు పూర్తి : దర్గా ధర్మకర్త ఖలీల్ బాబు

విజయనగరం టౌన్, మార్చి01 (ప్రభాత వార్త) :

విశ్వ శాంతి నిలయం సూఫీ సెహన్షా హజరత్ సయ్యద్ ఖాదర్ వలి ఔలియా ర.అ. వారి దివ్య పుణ్య క్షేత్రం. భారతదేశ లౌకిక నియమానికి, మత సామరస్యతకు ప్రతీకగా బాబామెట్ట ఖాదర్ బాబా పుణ్యక్షేత్రం నిలుస్తోంది. కుల, మత, పేద, ధనిక, చిన్నా, పెద్ద తేడాలు ఏవీ లేకుండా ఖాదర్ బాబా దర్గా, దర్బార్ షరీఫ్ విశ్వ శాంతికి చిహ్నంగా చాలా ఎత్తున నిలిచి ఉంది. ఒక్క భారత్ దేశంలోనే కాదు ప్రపంచంలోని అనేక దేశాల్లో సూఫీ షెహన్షా హజరత్ ఖాదర్ బాబా శిష్యులు, భక్తులు, ఆరాధికులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. అందుకే ప్రతీ ఏటా మూడు రోజుల పాటు అత్యంత ఘనంగా నిర్వహించే ఖాదర్ బాబా ఉరుసు (మహా సూఫీ గంధ మహోత్సవం)లో విభిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు, మత విశ్వాసాలు కలిగిన వారంతా ఒకే చోట చేరి బాబాను ఆరాధించడం దాదాపు ఆరున్నర దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉంది. అలా బాబామెట్ట దర్గా మత సామరస్యతను చాటుతూ, సువిశాల భారతదేశంలో ఒక చిరు భారత్ లా గోచరమౌతోంది. దీన్నే భక్తులు విశ్వశాంతికి నాంధిగా చెప్పుకుంటూ ఖాదర్ బాబా పట్ల తమ భక్తి భావనలను చాటుకుంటారు.

**ఖాదర్ బాబా జీవిత విశేషాలను ఒక్కసారి స్మరించుకుంటే..!**

అది 1900 శతాబ్దపు ఆరంభం. ఖాదర్ బాబా వారి వంశీయులు తిరుచునాపల్లి రాజ వంశానికి చెందిన వారు. విజయనగరంలో స్థిర నివాసం ఏర్పర్చుకున్నారు. ఖాదర్ బాబా వారు విజయనగరంలోనే భీష్మ ఏకాదశి రోజున జన్మించారు. బాల్యంలో సాధువులను, సత్పురుషులను, వారి చరిత్రలు గూరించి ఖాదర్ బాబా ఎక్కువగా అధ్యాయనం చేసే వారు. స్థానిక కస్పా హైస్కూల్ లో ప్రాపంచిక విద్యకై ప్రవేశం చేశారు. ఒక రోజు తన తండ్రి, ఖాదర్ బాబాకు తన ఆశయాన్ని తెలిపారు. మహా రాష్ట్రలోని నాగపూర్‌లో ఉన్న ఐదుగురు సాధువులకు ఐదు రాగి నాణేలు ఇస్తానని, తాను ఉన్నా లేకున్నా వాటిని వారికి అందించి తన మొక్కు తీర్చమని ఖాదర్ బాబాకు చెప్పారు. దీంతో బాబా నాగపూర్ పయనమయ్యారు. అదే రోజున ఆయన తండ్రి పరమపదించారు. తదుపరి నాగపూర్‌లో తాజుద్దీన్ బాబా దర్శనం చేసుకున్నారు. సర్వ మానవాళికి, లోక కళ్యాణానికి ఖాదర్ బాబాను తన వద్దకు పంపించారని, అది దైవం పెట్టిన సంతకం అని, అప్పటికే వేలాది శిష్యులున్న తాజుద్దీన్ బాబా భావించారు. కేవలం మూడు రోజుల్లో తాజ్ బాబా తన ఆశీస్సులను అందించి, ఖాదర్ అంటే తానేనని చెబుతూ ముఖ్య శిష్యునిగా ప్రకటించుకున్నారు. తర్వాత



విజయనగరం పంపించారు. నగరానికి తూర్పున ఉన్న మచ్చ కొండ అటవీ ప్రాంతంలో సుమారు పదిహేనేళ్ల పాటు నిద్రాహారాలు మాని కఠోర తపస్సు చేసి దైవ సాక్షాత్కారాన్ని పొందుకున్నారు. భక్తుల కోరిక మేరకు కొండ దిగువకు వచ్చారు. ఆ ప్రదేశమే ఇప్పుడు బాబామెట్టగా వాసి గాంచింది. ఖాదర్ బాబా తనను దర్శించుకున్న భక్తులకు, రోగులకు రెండు గులాబీ రేకులను, చిటికెడు విభూదిని ప్రసాదంగా అందించి వారి జీవితాల్లో ఎన్నో మహిమాన్వితమైన అద్భుత కార్యాలు చేశారు. దీంతో బాబా వారి ప్రాశస్త్యం విశ్వ వ్యాప్తమైంది. నాటికి భారత దేశంలో రాచరిక పాలనలో ఉన్న ఇరవై నాలుగు మంది మహారాజుల్లో 22 మంది మహారాజులు ఖాదర్ బాబాను దర్శించుకోవడం బాబా ఆధ్యాత్మిక విశ్వ రూపానికి నిదర్శనమని భక్తులు చెబుతుంటారు.

**అతావుల్లా బాబా వారి సేవా పరంపర :**

ఖాదర్ బాబా వారికి అత్యంత ప్రియ శిష్యులు కృష్ణా జిల్లా చీమలపాడుకి చెందిన హజరత్ ముహమ్మద్ అతావుల్లా తాజ్ ఖాదరీ బాబా, తన సద్గురువు ఖాదర్ బాబా పరంపరను కొనసాగిస్తూ వచ్చారు. దాదాపు 65 ఏళ్ల పాటు ఆధ్యాత్మిక, సామాజిక సేవలతో పాటు ఖాదర్ బాబా వారి నిత్యాన్నదాన సమారాధన అనే మహా క్రతువుని నిర్విరామంగా నిర్వహించుకుంటూ వచ్చారు.

అలా విజయనగరం ఖాదర్ బాబా దర్గా, దర్బార్ షరీఫ్‌కి ముతవల్లి (ధర్మకర్త)గా బాధ్యతలు చేపట్టిన ఆయన దర్గా, దర్బార్‌ను అత్యంత సుందరంగా ఆధునీకరించారు. భక్తుల ప్రోద్భలంతో రేకుల షెడ్‌లో ఉన్న దర్గా, దర్బార్‌ను సువిశాలంగా తీర్చిదిద్దారు. వేలాది మంది భక్తులు ఒకే చోట కూర్చొని భుజించేలా భారీ లంగర్ ఖానాను నిర్మించారు. భక్తులు సేద దీరేందుకు దర్బార్లో భారీ వసతిని నిర్మించారు. రాళ్లు దేలిన దర్గా, దర్బార్ పరిసరాల్లో సిమెంట్ దారులు వేశారు. విద్యుత్ దీప కాంతుల్లో దర్గా, దర్బార్ దేదీప్యమానంగా వెలుగొందేలా అహర్నిశలూ శ్రమించారు. తన ప్రియ గురువైన ఖాదర్ ఔలియా వారి దర్గా, దర్బార్‌ను దేశంలోనే మరో గొప్ప సూఫీ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దారు. అతావుల్లా బాబా తలపెట్టిన ఈ మహా క్రతువులో దశాబ్దాల పాటు ఆయన శిష్య బృందంతో పాటు ఆయన కుమారులు ముహమ్మద్ జాఫర్, ముహమ్మద్ ఖ్వాజా బాబు, ముహమ్మద్ ఖలీల్ బాబు, ముహమ్మద్ ఖాదర్ బాబు, సోదరి బోగ్దాదీ కూడా అహర్నిశలు శ్రమిస్తూ, తమ శక్తి సామర్థ్యాలను, సహాయ సహకారాలను అందిస్తూ వస్తున్నారు.

**నేటి నుంచి ఉరుసు మహోత్సవాలు ప్రారంభం :**

హజరత్ సూఫీ సెహన్షా సయ్యద్ ఖాదర్ వలి ఔలియా ర.అ. వారి గంధ మహోత్సవాలు గురువారం ప్రారంభమై మూడు రోజుల పాటు ఘనంగా జరుగుతాయని దర్గా, దర్బార్ షరీఫ్ ధర్మకర్త(ముతవల్లి) హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ ఔలియా ర.అ. వారి కుమారులు డాక్టర్ ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ(ఖలీల్ బాబు) తెలిపారు. తొలి రోజు ఉదయం దివ్య ఖురాన్ పారాయణం, జెండా మహోత్సవం, చాదర్ సమర్పణతో ఉరుసు ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రధాన ఘట్టంగా రెండో రోజు శుక్రవారం ఉదయం 6 గంటలకు ఖురాన్ పఠనం, పది గంటలకు దర్బార్ షరీఫ్ నుంచి నషాన్, చాదర్, సందల్ షరీఫ్‌లతో, ఫకీరు మేళా ఖవ్వాలీలతో ఖాదర్ బాబా మహా సూఫీ సుగంధ మహోత్సవం జరగనున్నట్టు చెప్పారు. నగర వీధుల్లో బాబా సందల్ ఊరేగింపు జరుగుతుందని, దర్బార్ షరీఫ్‌లో భక్తుల కోసం ఏర్పాటు చేసిన భారీ లంగర్ ఖానాలో దివ్యన్న సమారాధన జరగనున్నట్టు తెలిపారు. మూడో రోజు శనివారం ఖురాన్ షరీఫ్ పఠనం, చాదర్ సమర్పణ, భక్తులకు తబరుక్ ప్రసాదాల పంపిణీ, సలామ్ ఖుల్ షరీఫ్ జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చీమలపాడు హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా దర్గా, దర్బార్ పీఠాధిపతి సజ్జాదా నషీన్, పీర్ జాదా ముహమ్మద్ ఖాజా మోహియుద్దీన్ షా తాజ్ ఖాదరీ వారి ఆధ్యాత్మిక సందేశం ఉంటుందని తెలిపారు. వేలాదిగా తరలి వచ్చే భక్తుల కోసం తాగు నీరు, భోజన, వసతి సౌకర్యాలతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఖలీల్ బాబు తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా రమాదేవిని గెలిపించండి



సాలూరు, మార్చి 1 ప్రభాతవార్త :

ఉత్తరాంధ్ర పట్టపద్రుల శాసనమండలి స్థానానికి పోటీ చేస్తున్న కోరెడ్ల రమాదేవి పి.డి.జె.ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక, ఉద్యోగ సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ఆమెకి మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని సిఐటియు జిల్లా కమిటీ తరుపున ఎలక్షన్ క్యాంపెయిన్ నిర్వహించింది. బుధవారం ఉదయం సిఐ టియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.వై.నాయుడు ఆధ్వర్యంలో నాయకులు, సభ్యులు మండలంలో ఉన్న సచివాల యాలు, ప్రభుత్వ కార్యాలయాలు సందర్శించి కోరుడ్ల రమాదేవికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ ఎలక్షన్ క్యాంపెయిన్‌లో సిఐటియు మండల కార్యదర్శి నారాయనమ్మ, ఆర్.రాము, టి.రాజు, పుష్ప, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు దంత పరిరక్షణపై దృష్టి సారించాలి

### – నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు



నెల్లిమర్ల, మార్చి 1 ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరు దంత పరిరక్షణపై దృష్టి సారించాలని నగరపంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. విజయ నగరానికి చెందిన ఆపిల్ డెంటల్ స్పెషాలి టీస్ ఆధ్వర్యంలో జరజాపుపేటలో ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ దంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకోవడంతో పాటు దంత ఆరోగ్యంపై కూడా ఎప్పటికప్పుడు తనిఖీలు చేయించుకోవాలని అన్నారు. కొన్ని రకాల ఆహార పదార్థాలు తరచూ తినడం వల్ల దంతాలు పాడయ్యే అవకాశం ఉందని అన్నారు. అలాగే దంత పరిరక్షణను నిర్లక్ష్యం చేస్తే దంత కేన్సర్ వచ్చే ప్రమాదం కూడా లేకపోలేదని , ఈ విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని రామారావు సూచించారు. భోజనం చేసిన తర్వాత దంతాలను పరిశుభ్రం చేసుకోవాలని, రోజుకు రెండు సార్లు దంతాలను తోముకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, గ్రామ పెద్దలు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, పోలుబోతు నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, నగర పంచాయితీ టిఎల్‌ఎఫ్ అద్యక్షురాలు కనకల హైమావతి, సిపిఐ సీనియర్ నాయకుడు తాలాడ సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు. శిబిరానికి ఆపిల్ డెంటల్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ జగన్, సిబ్బంది కె.కిరణ్‌కుమార్, కె.రవిచంద్ర, ఎల్.సంతోషి, డి.ధన తదితరులు పాల్గొని వైద్య సేవలు అందించారు. సుమారు 97 మంది హాజరు కాగా వీరికి ఉచితంగా పలు రకాల పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## హైకోర్టు గ్రంథాలయ కార్యదర్శిగా మిత్తిరెడ్డి జ్ఞానేశ్వరరావు



రాజాం, మార్చి 1 ప్రభాతవార్త :

రాష్ట్ర గ్రంథాలయ న్యాయవాదల కార్యదర్శుల ఎన్నికలో గెలుపొందిన శారదగ్రామానికి చెందిన మిత్తిరెడ్డి జ్ఞానేశ్వరరావు. హైకోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి బాలు అనిల్‌కుమార్‌పై విజయం సాధించారు. ఎన్నికల అధికారిగా న్యాయవాది ఎం.అనిల్‌కుమార్ వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో 1438 మంది న్యాయవాదులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## హాస్టల్స్‌ను తనిఖీ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ



శృంగవరపుకోట, మార్చి 1 ప్రభాతవార్త :

ఎస్.కోటలోని బాలుర, బాలికల హాస్టల్స్‌ను ఎస్.కోట ఎన్‌ఫోర్స్‌మెంటు సిఐ ఎస్.దర్మారావు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హాస్టల్స్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో కూడా తనిఖీలు నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని బంగారు భవిష్యత్‌లను నాశనం చేసుకోవద్దని సి.ఐ దర్మారావు ఈ సందర్భంగా హాస్టల్స్ విద్యార్థులకు సూచించారు. అలాగే పుణ్యగిరి ప్రాంతంలో ఉన్న బాలికల హాస్టల్‌ను తనిఖీలు నిర్వహించి పరిసరాలను పరిశీలించారు. హాస్టల్ పరిసర ప్రాంతంలో మద్యం సేవించి ఎవరైనా అసంఘటిత కార్యక్రమాలు నిర్వహిస్తే వెంటనే సమాచారం అందించాలని హాస్టల్ వార్డెన్, బాలికలకు సి.ఐ దర్మారావు సూచించారు. నిర్వహించిన హాస్టల్స్ తనిఖీల్లోని పరిసర ప్రాంతాల్లో ఎటువంటి మద్యం బాలిల్స్ వంటి సంఘటనలు చోటుచేసుకోలేదని సిఐ దర్మారావు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ రమ్యశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావును గెలిపించండి



కొత్తవలస, మార్చి 1 ప్రభాతవార్త :

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని ఎస్.కోట టీడీపీ యువ నాయకులు గొంప కృష్ణ కోరారు. బుధవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎస్.కోట నియోజకవర్గం వసి గ్రామంలో తెలుగు దేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు కోరుకొండ శ్రీను ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి కరపత్రాలను పంచుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ కరపత్రాలు ఇచ్చి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, గ్రామపార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్‌లు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి పట్టభద్రులల ఇళ్లకు వెళ్ళి కలిసి, పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి కరపత్రాన్ని ఇచ్చి తమ అమూల్యమైన ఓటుహక్కు వినియోగించుకోవాలని చెప్పి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి టీడీపీ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే అత్యధిక మెజారిటీతో గెలుపొందేలా కృషి చేయాలని సూచించారు. మేధావుల తరపున చట్టసభలో చదువుతున్న ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన అనుభవం ఉన్న చిరంజీవిరావు వాణి వినిపించే అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట టీడీపీ సీనియర్ నాయకులు రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంటు ఉపాధ్యక్షుడు) జుత్తాడ రామసత్యం, (ఎస్.కోట పార్టీ కార్యదర్శి) కిలపర్తి హరి (ఐటిడిపి మండలాధ్యక్షుడు) తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్‌ను పకడ్బందీగా నిర్వహించాలి



### జిల్లా డిఐఓ జగన్మోహనరావు

వీరఘట్టం, మార్చి 1 ప్రభాతవార్త :

వ్యాక్సిన్‌ను పకడ్బందీగా నిర్వహించాలని, ఇందుకు వైద్యశాఖ సిబ్బంది ఆహర్నిశలు శ్రమించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ ట.జగన్మోహన్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని వీరఘట్టం, బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు మండలంలోని నడిమికెల్ల, విక్రమపురం గ్రామాల్లో జరుగుతున్న సార్వత్రిక టీకా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బుధవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ జగన్మోహనరావు సందర్శించారు. పిల్లల టీకా నిర్వహణను పర్యవేక్షణ చేసి టీకా సూచనలు ఏ మేరకు అనుసరిస్తున్నారు, సకాలంలో టీకా వేసింది, లేనిది అనే అంశాలతో పాటు రికార్డులను నిశితంగా పరిశీలించారు. ముఖ్యంగా వ్యాక్సిన్ వయల్స్ ఉపయోగించే సమయం, తేదీ, అత్యవసర మందుల కిట్, టీకా అర్హుల జాబితా, టీకా కార్డులో నమోదు తేదీలు తదితర అంశాలను టీకా కేంద్రంలో పరిశీలించి సిబ్బంది తగు సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం వీరఘట్టం, బిటివాడ పిహెచ్‌సిలను సందర్శించి ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి నివేదికలను పరిశీలించి పురోగతి సాధించే దిశగా కృషి చేయాలన్నారు. వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించారు. అక్కడకు చికిత్స కొరకు వచ్చిన గర్భిణీలతో మాట్లాడి వారికి తగు సలహాలు, సూచనలు అందజేశారు. హైరిస్క్ గర్భిణీలను ఎప్పటికప్పుడు గృహ సందర్శనలు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కె.ఉమామహేశ్వరి, ఎ.మనీషా, జిల్లా ఆఫీసు సిబ్బంది జయగౌడ్, వీరఘట్టం పిహెచ్‌సి హెల్త్ ఎడ్యుకేటర్ కె.ఆదిలక్ష్మి, పిహెచ్‌ఎన్‌లు పార్వతి, వి.నవోనమ్మ, సూపర్‌వైజర్ ఎం.విద్యానందరావు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

### సీతారామునిపేటలో


## ఘనంగా జగన్నాథస్వామి విగ్రహ ప్రతిష్ట



నెల్లిమర్ల, మార్చి 1 ప్రభాతవార్త :

మండలంలోని సీతారామునిపేట గ్రామంలో ఉన్న శ్రీకృష్ణ గోపికా బృందావనం ఆశ్రమంలో జగన్నాథ స్వామి వారి ప్రతిష్టా మహోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. బల భద్ర, సుభద్ర సుదర్శన సహిత శ్రీజగన్నాథస్వామి వారి మూలవిరాట్టులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విశ్వక్షేన ఆరాదన, పుణ్యాహవచనం, అజస్ర దీపారాధన, దీక్షాధారణ, వాస్తుపూజ, అగ్ని ప్రతిష్టాపన, వాస్తు హోమం, మండపారాధన, శ్రీరాదివాసం, జలాది వాసం, ధాన్యాదివాసం, పంచశయనాధివాసం, అధివాస హోమం, మంగళాశాసనం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే పుణ్యాహవచం, శేష హోమం, పూర్ణాహుతి బలబద్ర, సుబద్ర సుదర్శన సహిత జగన్నాథ స్వామి వారిని రత్నపీఠంపై ఆవిష్కరించారు. తర్వాత గోదర్శనం, విశేష అర్చన, స్వామివారి దివ్య దర్శనం, తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనం తదితర కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీతారామునిపేట, జగ్గరాజుపేట, రామతీర్థం తదితర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వేసలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు,డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్‌లు రాంబార్కి రామారావు, బూర్లె సత్యం,కొత్తపేట సర్పంచ్ అట్టాడ శ్రీనివాసరావు తదితరులు హాజరై జగన్నాథస్వామివారిని దర్శించుకున్నారు. టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, పార్టీ నాయకులు కోటపాటి తిరుపతిరావు, గురాన అసిరినాయుడు,గ్రామానికి చెందిన గొర్లె శ్రీనివాసరావు, నేతేటి సుగుణాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శిఖర కలశ పునఃప్రతిష్ట



రేగిడి, మార్చి 1 ప్రభాతవార్త :

మండలం ఖండ్యాం గ్రామంలో 400 సంవత్సరములు చరిత్ర గల శ్రీఉమాకాశీ విశ్వేశ్వర పంచాయతన క్షేత్రంలో శిఖర కలశ పునః ప్రతిష్ట మహోత్సవములు సహస్ర చండి మహా యజ్ఞ బిరుదాంకితులు, శ్రీవిద్యా పూర్ణ దీక్షాపరులు అంపోలు ఉమా రుద్రకోటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ శ్రీఉమా కాశీ విశ్వేశ్వర పంచాయతన క్షేత్రంలో శిఖర కలశ పునఃప్రతిష్ట మహోత్సవాలు బుధవారం విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్తు, రక్షా సూత్రధారణ, మండప ఆరాధనలు తదితర కార్యక్రమాలతో సుమారు 50 మంది రుత్వికులతో కార్యక్రమం ఘనంగా ప్రారంభమైందని తెలిపారు. దేవతా మూర్తులు విగ్రహాలతో రుత్వికుల వేద మంత్రాల నడుమ మహిళలు వందల సంఖ్యలో కలశలతో ఊరేగింపు కార్యక్రమం సాయంత్రం చేపట్టామని తెలిపారు. ఊరేగింపు అనంతరం జలాధివాసం కార్యక్రమం నిర్వహించారు. ఖండ్యాం గ్రామంలో వెలసిన 400 సంవత్సరాల చరిత్ర గల శ్రీఉమాకాశీ విశ్వేశ్వర పంచాయతన క్షేత్రంలో బుధవారం నుంచి ప్రారంభమైన శిఖర కలశ పునఃప్రతిష్ట మహోత్సవంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు, రుత్వికులు తదితరులు పాల్గొన్నారు.


## చిరంజీవిరావును గెలిపించాలని ముమ్మర ప్రచారం



గుర్ల, మార్చి 1 ప్రభాతవార్త :

టీడీపీ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును గెలిపించాలని రాష్ట్ర బి.సి సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వెన్నె సన్యాసి నాయుడు పిలుపునిచ్చారు. బుధవారం తెట్టంగి గ్రామంలో పట్టభద్రులను కలిసి మాట్లాడారు. మార్చి 13వ తేదీన జరిగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో టీడీపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును మొదటి ప్రాధాన్యతగా (2)పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. నిరాడంబరుడు, విద్యావేత్త అయిన చిరంజీవిరావు గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే ఫన్ ద్వారా లేదా మేసేజ్‌లు ద్వారా అభ్యర్థించాలని తెలిపారు. ఎన్నికలు అయ్యేవరకు కార్యకర్తలు అందుబాటులో ఉండాలని కోరారు. ఎన్నికలకు సంబంధించి ఏ రకమైన సమాచారం కావాలన్నా పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు. ఆయన వెంట చీపురుపల్లి నియోజకవర్గం ఐటిడిపి అధ్యక్షుడు నాగుల పల్లి నారాయణరావు తదితరులు ఉన్నారు.

## కోటసీతారాంపురంలో అగ్నిప్రమాదం



సీతానగరం, మార్చి1 (ప్రభాత వార్త) :

మండలంలోని కోట సీతారాంపురం గ్రామంలో బుధవారం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో గ్రామంలోని రెడ్డి కాశింనాయుడుకు చెందిన 60 ధాన్యం బస్తాలు, యామలపల్లి అప్పారావుకు చెందిన 45 బస్తాలు, యామాలపల్లి ప్రసాదుకు చెందిన ఆరుబస్తాల ధాన్యం పూర్తిగా కాలిపోయాయి. వీటి విలువ 90 వేల రూపాయల ఉంటుందని అధికారులు అంచనా వేశారు. దీంతో పాటు ఆరుగురు రైతులకు చెందిన 10గడ్డి కుప్పలు దగ్ధమయ్యాయి. ధాన్యం సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల నష్ట పోయామని రైతులు తెలిపారు. బొబ్బిలి నుండి అగ్నిమాపక సిబ్బంది విచ్చేసి మంటలను అదుపు చేశారు. సంఘటన జరిగిన సమాచారం అందుకున్న సీతానగరం ఎస్ఐ నీలకంఠం, సర్పంచ్ ఉడమల జయలక్ష్మి, ఎంపీటీసీ యాల్ల అరుణ కుమారి తదితరులతో పాటు రెవెన్యూ పర్యవేక్షకులు పొట్నూరు కరుణాకర్, గ్రామ రెవెన్యూ అధికారి చుక్క ఉదయ్, వ్యవసాయ సహాయకుడు వాసు తదితరులు సందర్శన చేశారు.

## ఎంవీజీఆర్‌లో ఘనంగా సైన్స్‌డే వేడుకలు



విజయనగరం, మార్చి1 (ప్రభాత వార్త) :

రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న సర్ సి.వి. రామన్ జ్ఞాపకార్థం, జాతీయ సైన్స్ డే సందర్భంగా ఎం.వీ.జీ.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఎ) ఎఫ్‌వైఎఫ్‌పీ యూనిట్ (యువత నుండి ప్రజల కోసం) 'ప్రాజెక్ట్ వికాస్'లో భాగంగా సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. రఘుమండ జెడ్పీ ఉన్నత పాఠశాల, మలిచెర్ల ఉన్నత పాఠశాల, సారిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు శాస్త్రీయ అభిరుచిని పెంపొందించడానికి, పాఠశాల విద్యార్థులను శాస్త్రీయ ఆవిష్కరణల వైపు ప్రేరేపించడానికి, ఎంవీజీఆర్ ఇంజనీరింగ్ విద్యార్థులు అభివృద్ధి చేసిన హార్డ్‌వేర్ వంటి ప్రాజెక్ట్‌లను (మట్టి తేమ గుర్తింపు, గ్యాస్ లీకేజీ గుర్తింపు, బ్లైండ్ స్టిక్, స్మార్ట్ పార్కింగ్, స్మార్ట్ బ్లైండ్ స్టిక్, తేమ గుర్తింపు2, వ్యర్థాలతో మరియు బ్లూటూత్ కార్తో విద్యుత్ ఉత్పత్తి) ప్రదర్శించారు. ఎఫ్.వై.ఎఫ్.పి వాలంటీర్లు, ఇంజినీరింగ్ విద్యార్థులు దైనందిన జీవితంలో సాంకేతికత ప్రాముఖ్యతను వివరిస్తూ వారు చేస్తున్న వివిధ ప్రాజెక్టులపై అవగాహన కల్పించారు. ఎఫ్.వై.ఎఫ్.పి.వాలంటీర్లు ఉన్నత పాఠశాల విద్యార్థులలో సైన్స్ ప్రాజెక్ట్‌లు, హార్డ్‌వేర్ ప్రాజెక్ట్‌ల పట్ల చాలా ఉత్సాహాన్ని ప్రదర్శించారు. సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించిన ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి స్టూడెంట్స్ డీన్ ఎస్.మోహన్ కుమార్, కె.ఎస్.ఎన్.రాజు, ఎఫ్‌వైఎఫ్‌పీ కన్వీనర్, ఎన్.షణ్ముఖరావు, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్, ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## భార్యను 11 ఏళ్ల బంధించిన న్యాయవాది



విజయనగరం (ప్రభాత వార్త) :

పవిత్రమైన న్యాయవాది వృత్తిలో ఉన్న ఓ న్యాయవాది ఆ వృత్తికే కళంకం తెచ్చాడు. తన తల్లి, సోదరుడు మాటలు విని ఏకంగా 11 సంవత్సరాల పాటు తాళి కట్టిన భార్యను ఇంట్లో బంధించి బయట ప్రపంచానికి దూరం చేశాడు. చీకటి గదిలో బక్క చిక్కిన శరీరంతో 11 ఏళ్ల పాటు కఠినాతి కఠినమైన జీవితాన్ని ఆమె అనుభవించింది. తన న్యాయవాద వత్తిని అడ్డం పెట్టుకొని బయట ప్రపంచానికి, తల్లిదండ్రులకు దూరం చేసిన ప్రబుద్ధుడు గోదావరి మధుసూదన్. వన్‌టౌన్ సిఐ బి. వెంకట్రావు తెలిపిన వివరాలు ప్రకారం.. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాకు చెందిన సాయి సుప్రియను విజయనగరంలోని కంటోన్మెంట్ బాలాజీ మార్కెట్ సమీపంలో ఉంటున్న గోదావరి మధుసూదన్ 2008లో వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు సంతానం కలిగిన అనంతరం న్యాయవాది మధుసూదన్ తన తల్లి గోదావరి ఉమామహేశ్వరితో పాటు తన తమ్ముడు మాటలు విని కట్టుకున్న భార్యను వేధించాడు. బయట ప్రపంచానికి దూరం చేస్తూ చీకటి గదిలో 11 సంవత్సరాలు పాటు బంధించాడు. బాధితురాలు కుటుంబ సభ్యులు ఎన్ని మార్లు అడిగినప్పటికీ న్యాయవాది తన వృత్తిని అడ్డం పెట్టుకొని బాధితురాలు కుటుంబ సభ్యులను బెదిరించేవాడు. దీంతో దిక్కుతోచని స్థితిలో తమ కుమార్తె ఏమైందో తెలియక వారు నరకయాతన అనుభవించారు. సహనం కోల్పోయిన బాధితురాలి తల్లిదండ్రులు ఇటీవల జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో ఒకటవ పట్టణ పోలీసులు గతనెల 28 మధుసూదన్ ఇంటికి వెళ్లి పరిశీలించారు. తమ ఇంటిని తనిఖీ చేసే అధికారం మీకు లేదని, తనిఖీ చేసేందుకు కోర్టు ఆదేశాలు ఏమైనా ఉన్నాయా అంటూ మధుసూదన్ పోలీసులను ప్రశ్నించడంతో పోలీసులు, బాధితురాలి తల్లిదండ్రులు న్యాయస్థానాన్ని ఆశ్రయించి సెర్చ్ వారెంట్ తీసుకువచ్చారు. దీంతో బుధవారం పోలీసులు న్యాయవాది మధుసూదన్ ఇంటిని తనిఖీ చేయగా సాయి ప్రియ బక్క చిక్కిన శరీరంతో చీకటి గదిలో దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తూ ఓ మూలన కనిపించింది. దీంతో పోలీసులు ఆమెను బయటకు తీసుకువచ్చి న్యాయస్థానంలో హాజరు పరిచారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు నిందితులపై చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

# అవ్వా-తాతల ముఖంలో చిరునవ్వులు

## ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజక వర్గం 14వ వార్డు బిఎస్ లే ఓట్‌లో 25వ వార్డు గణేష్ నగర్లో 46వ వార్డు శాంతినగర్, లక్ష్మీనారాయ ణపురంలో అర్హులైన అవ్వా-తాతలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు పాల్గొని డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్, 14వ వార్డ కార్పొరేటర్ కె అనిల్‌కుమార్ రాజుతో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను పట్టించుకోకుండా కేవలసం స్వలాభం కోసం అధికారాన్ని దుర్వినియోగం చేస్తుంటే అలాంటి క్లిష్టపరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలం దరితో మమేక మవ్వాలి ప్రజలు



కష్టాలు తెలుసుకోవాని ఉద్దేశంతో ఆ రోజు ప్రజాసంకల్పయా త్ర ద్వారా 14నెలల పాటు ఈ రాష్ట్రంలో పాదయాత్ర చేసినప్పుడు ప్రతి అడుగులోకూడా మహిళలుతో రైతులతో శ్రామికులతో వికాలాంగులతో అందిరితో మమేకమై వారి కష్టాలను విని నేను విన్నాను, నేను వున్నానను అని ధైర్యం చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పిన దానికంటే మిన్నగా చెప్పిన సమయం కంటే ముందుగా సంక్షేమ పధకాలు అమలుచేస్తు మంచి మనసున్న మా రాజుగా మనందరి మనసుల్లో నిలిచిపోయారని అన్నారు. అనాడు ప్రజా సంకల్పయాత్రలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అవ్వాతాతల కష్టాలను గుర్తించి వారి పెన్షన్ దఫా దఫాలుగా పెచ్చుతూ 3వేల ఇస్తానని అన్నారని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా ప్రమాణాప్వీకారం చేసిన వెంటనే మొదటి సంతకం పెన్షన్ పధకం మీద పెట్టారని అన్నారు. ఆనాడు ప్రజా సంకల్పయాత్రలో వైయస్ జగన్మోహన్‌రెడ్డి అవ్వాతాతల కష్టాలను గుర్తించి వారి పెన్షన్ దఫా దఫాలుగా పెచ్చుతూ 3వేల ఇస్తానని అన్నారని, ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మొదటి సంతకం పెన్షన్ పధకం మీద పెట్టారని అన్నారు. దీవెనలు, మీ అందరి మద్దతు ఎప్పుడు జగన్మోహన్‌రెడ్డి పై ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, డైరెక్టర్లు నూకరాజు రాయుడు, శ్రీను, బోగవల్లి గోవింద్ బల్లా శ్రీనివాస్, బి గోవింద్ కె చిన్నా సత్యనారాయణ, ప్రవీణ్ వర్మ సారిపిల్లి సంతోష్ సానబోయిన సురేష్, పోతిబంతి, హరి రామారావు, యన్ క్రిష్ణ, యన్ ఈశ్వరరావు కె ఈశ్వరరావు, లావణ్య ఎం వి రమణ, శ్రీను, తారకేశ్ బి శ్రీను, శ్రీను, వానపల్లిబాబు, జయ,గోవిందమ్మ, బొమ్మాలి, రవి, ఉప్పాడా సన్నీ బోర గోవింద్ సత్యనారాయణ సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు వాలంటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# మరణించిన జనసైనికుడు రమణ కుటుంబ సభ్యులను పరామర్శించిన పరుచూరి

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త



జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జి పరుచూరి భాస్కరరావు అనకాపల్లి మండలం దిబ్బలపాలెం



గ్రామంలో ఇటీవల ప్రమాదవసాత్తు మరణించిన క్రియాశీలక జనసైనికుడు నందారపు రమణ ఇంటికి వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన క్రియాశీలక జనసైనికుడు నందారపు రమణ ఇంటికి వెల్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మాటూరు గ్రామంలో కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన కరణం సాయి కుటుంబ సభ్యులను ఇంటికి వెల్లి పరామర్శించారు. అనంతరం కశింకోట మండలంలో విలేకరి వెంకట్ తల్లి స్వర్గస్తులైన సందర్భంగా వారి ఇంటికి వెల్లి కుటుంబ సభ్యులను పరమర్శించారు.

# కంటికాపల్లి గ్రామంలో దుర్గదేవి గుడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో రొంగలి జగన్నాధం



విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలంలో బుధవారం ఉదయం కంటికాపల్లి గ్రామంలో శ్రీ దుర్గదేవి గుడి ప్రారంభోత్స వ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటికాపల్లి సర్పంచ్ మదీనా అప్పలరామాణ, లక్ష్మి, మదీనా ప్రకాష్, తరుభిలి దేముడు, ఎస్ వెంకటరమణ, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర నియోజకవర్గంలో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

## నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం 24వవార్డు రేసపువానిపాలెం బుల్లయ్య కాలేజ్‌లో లెక్చరర్లు, స్టాఫ్, కాలేజీ యాజమాన్యంను ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధి సీతంరాజు సుధాకర్, 24వ వార్డు కార్పొరేటర్ సాడిపద్మారెడ్డితో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజుప్రచారం నిర్వహించారు. మార్చి 13న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, జిల్లా యాత్ ప్రెసిడెంట్ ఆళ్ల శివగణేష్, కర్రి మురళీకృష్ణరెడ్డి, సాడి కేశవ్, జగదీష్, లావణ్య, కుసుమ, కృష్ణరెడ్డి, కామేశ్వరరెడ్డి, అప్పలరెడ్డి శివ, శివరంజిని తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్ధి చిరంజీవిరావుకు ఓటు వేయాలని అభ్యర్థన


జగదాంబ, మార్చి 1, ప్రభాతవార్త



మాజీ మంత్రివర్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమె మ్మెల్యే గంటాశ్రీనివాసరావు సూచన మేరకు బుధవారం రాష్ట్ర మహిళఅధికార ప్రతినిధి డా. ఈతలపాక సుజాత 55వవార్డులో పట్టభద్రుల గృహాలకువెళ్ళి టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్ధి చిరంజీవిరావుకు ఓట్లువేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గంట్యాడ వీరుబాబబు, డి. వెంకటరావు, కె. కోటిలు ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాల్సిందిగా కోరారు.

# విజన్ ఆర్టీ ద్వారా క్యాన్సర్ రోగులకు ఒమేగాలో చికిత్సలు

ఆరిలోవ, మార్చి 1, ప్రభాతవార్త




ఆరిలోవ ఒమేగా క్యాన్సర్ ఆసుపత్రిలో విజన్ ఆర్టీని ఉపయోగించి 2వేల మంది క్యాన్సర్ రోగులకు చికిత్సను అందించినట్లు హాస్పటల్స్ మెడికల్ డైరెక్టర్ డా॥ రవిశంకర్ అన్నారు. ఈమేరకు బుధవారం ఒమేగా హాస్పటల్స్‌లో ఏర్పాటు చేసి విలేఖర్ల సమావేశంలో డా॥ రవిశంకర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి సదుపాయాలతో, అధునాతన టెక్నాలజీతో క్యాన్సర్ చికిత్సను అందించడంలో ఒమేగా హాస్పటల్స్ విశాఖలో అగ్రగామిగా నిలిచిందన్నారు. ఇప్పటివరకు విజన్ ఆర్టీ (సర్ఫేస్ గైడెడ్ సిస్టమ్ )తో 2వేల మందికిపైగా క్యాన్సర్ రోగులకు చికిత్స అందించనట్లు తెలిపారు. ఈ విధానంలో విశిష్టత వల్ల, 3డీ రియలిస్టిక్ ఫోటో క్యాప్చర ఫీచర్ వల్ల ఉపమిల్లీ మీటర్ కచ్చితత్వంతో రోగికి చికిత్స చేయవచ్చునన్నారు. రొమ్ము క్యాన్సర్ రోగుల్లో గుండెపై, పిల్లలు చికిత్సను సజావుగా సాగించేందుకు ఇది సహాయ పడుతుందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్లు కృష్ణరమేష్, లక్ష్మీ నరసింహా, జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, ఆనంద్ కృష్ణ పాల్గొన్నారు.

# పారిశ్రామిక సదస్సుకు ముఖ్యమంత్రి బ్రాండ్ అంబాసిడర్

## 25 దేశాల నుంచి రానున్న ప్రముఖులు - విశాఖ ఎయిర్పోర్టులో 18ప్రత్యేక విమానాలను పార్క్ చేసే అవకాశం -తుది దశకు చేరుకున్న ఏర్పాట్లు : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ వెల్లడి

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త



విశాఖలో మూడు నాలుగు తేదీలలో జరగనున్న పారిశ్రామిక సదస్సుకు 25దేశాల నుంచి ప్రముఖులు తరలి వస్తున్నారని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ వెల్లడించారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు సంబందించి ఆంధ్రయూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల గౌండ్లో జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 25ప్రత్యేక విమానాలు విశాఖకు రాబోతున్నాయన్న సమాచారం అందిందని 18విమానాలను విశాఖ ఎయిర్‌పోర్టులో పార్క్ చేసే అవకాశం ఉందని మిగిలిన విమానాలు రాజమం డ్రి విజయవాడ, ప్రాంతాలకు తరలించనున్నామని చెప్పారు. విశాఖకు తరలివస్తున్న ప్రముఖుల్లో అంబానీ, కరణ ఆదాని, కుమార్ మంగళం బిర్లా తదితరులు ఉన్నారని



తెలిపారు. అందరికి విశాఖ నగరంలోని వివిధ హోటల్స్‌లో బస ఏర్పాటు చేశామని చెప్పారు. నగరంలోని వివిధ హోటళ్లలో 600 గదుల వరకు సిద్ధంగా ఉన్నాయని ఆయన చెప్పారు. కాగా ఇప్పటివరకు సదస్సులో పాల్గొనేందుకు పదివేల మంది రిజిస్టర్ చేయించుకున్నారని మంత్రి చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్టర్ సదస్సులో రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో అత్యధిక పెట్టుబడులు వచ్చే విధంగా ఉన్నాయని ఇది రాష్ట్రంలో మేజర్ సెక్టార్ కాబోతోందని ఆయన అన్నారు. అలాగేపోర్టు ఆధారిత పరిశ్రమలు ఫార్మా రంగాలకు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆయన తెలిపారు దేశంలో మరి ఎక్కడా లేనివిధంగా 70శాతం మంది స్కిల్ ఫోర్స్ ఏపీలో ఉందని అన్నారు. విశాఖ నగరం రాష్ట్రానికి భవిష్యత్తుగా నిలుస్తుందని అన్నారు. నేడు ముఖ్యమంత్రి రాక ముఖ్యమం త్రి జగన్మోహన్‌రెడ్డి గురువారం రాత్రి 8గంలకు విశాఖకు చేరుకుంటారని అమర్నాధ్ తెలిపారు. మూడవ తేదీ ఉదయం ఆయన వేదిక వద్దకు వచ్చి ఎగ్జిబిషన్ ని తిలకిస్తారని అన్నారు. అనంతరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తారని ఆ తర్వాత తొలి రోజు కొన్ని ఎంవోయూలు జరుగుతాయని మంత్రి వివరించారు. నాలుగవ తేదీన కూడా ఎంఒయూలు చేస్తారని ఆయన చెప్పారు. జగన్మోహన్‌రెడ్డిపై విశ్వసనీయత, నమ్మకంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి అనేకమంది ముందుకు వస్తున్నారని అన్నారు. చేసుకున్న ఎంవోయులలో 90శాతం వరకు గ్రౌండ్ అయ్యే అవకాశం ఉందని ఆయన చెప్పారు పటిష్టమైన భద్రత ఇలా ఉండగా నగరానికి తరలివస్తున్న ప్రముఖులకు అత్యధిక భద్రత కల్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. 11సెక్టర్లలో నిఘా కెమెరాలను ఏర్పాటు చేశామని డ్రోన్ కెమెరా ద్వారా కూడా భద్రతను పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు సదస్సుకు హాజరయ్యే వారికోసం 25 ఎకరాలలో పార్కింగ్ సౌకర్యం కల్పించామని చెప్పారు. కాగా ప్రధాన వేదికపై సుమారు 50మంది అతిధులు కూర్చుంటారని ప్రధాన వేదికలో 4వేల మంది ప్రతినిధులు కూర్చునే విధంగా ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. సదస్సులో పాల్గొనేందుకు రిజిస్ట్రార్ చేసుకున్న వారు రెండవ తేదీ ఉదయం 10గంటల నుంచి సదస్సు జరిగే ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లలో పాసులు తీసుకోవాలని ఆయన చెప్పారు. సభా ప్రాంగణంలో ఏర్పాట్లు తుది దశకు చేరకున్నాయని రెండవ తేదీ సాయంత్రానికి అంతా సిద్ధంగా ఉంటుందని ఆయన వివరించారు. ప్రత్యేక అతిధుల కోసం వండి వడ్డించనున్న వంటాకాలను ఒక రోజు ముందుగానే అంటే రెండవ తేదీనే యంత్రాం గమంతా రుచి చూసే అవకాశం ఉంది ఇదిఇలు ఉండగా సదస్సుకు వచ్చే అతిధులకు స్ధానిక ఎంజీఎం పార్కులో రెండువ తేదీ రాత్రి రాష్ట్ర ప్రభుత్వం విందు ఇవ్వనుంది. ఈ సందర్భంగా ఇక్కడ లేజర్‌షో ప్రదర్శించనున్నారు. దీనికి సంబందించిన ఏర్పాట్లను ఆర్దిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మంత్రి అమర్నాధ్ బుధవారం సాయంత్రం పరిశీలించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేసిన ఆడారి

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్ఆర్సిపీ ఎమ్మెల్సీ అభ్యర్ధికి మద్దతుగా గడపగడపకు విస్తృతంగా ప్రచారం బుధవారం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త విశాఖడైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నందమూరి నగర్ కంపరపాలెం,



92వ వార్డు నందు ఉత్తరాంధ్ర పట్టభ ద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా బెహరా భాస్కర్‌రావు , జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు తో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలిసి మార్చి క13న జరగబోవు ఎన్నికలలో వైయస్సార్సీపీ బలపరిచిచన అభ్యర్ధి సీతంరాజు సుధాకర్ ని గెలిపించాలని వారికి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సచివాలయం కన్వీనర్లు ఆర్పీలు గృహసారధులు, మహిళలు నాయకులు, కార్యకర్తలు యువత పాల్గొన్నారు.

# రైల్వే సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు రైల్వే డిఆర్ఎంకు వినతిపత్రం అందజేత

## పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్









విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో గల రైల్వే సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు ఈస్ట్ కోస్ట్ రైల్వే డిఆర్ఎంకు విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అందజేశారు. ఈనేపధ్యంలో బుధవారం సాయంత్రం ఆడారి ఆనంద్‌కుమార్ అధ్యక్షతన నియోజకవర్గం పరిధిలోగల వార్డు కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులుతో కలిసి ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ , అసిస్టెంట్ డివిజనల్ రైల్వే మేనేజర్ వారికి రైల్వే శాఖ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రం అందజేశారు. ఈసమస్యలపై రైల్వే డివిజనల మేనేజర్ అప్పటికప్పుడు సంబంధిత శాఖాధికారులతో చర్చించి, ఈ సమస్యల పరిష్కారం కొరకు సానుకూలంగా స్పందించి పరిష్కారం కొరకు శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత శాఖాధిపతులతో కలిసి మార్చి 4వ తారీఖున క్షేత్రస్థాయిలో క్షుణంగా ప్రతి సమస్యను పరిశీలించి దానికి సంబందించిన రిపోర్టును, పరిష్కార మార్గాలను చూపించదవలసిందిగా అధికారులకు ఆదేశించడం జరిగింది. సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈకార్య క్రమంలో ఆయన వెంట బెహరా భాస్కరరావు జీవిఎంసీ కోఆప్షన్ సభ్యులు కార్పొరేటర్లు,ము ద్రువాణి నానాజీ,వార్డు అధ్యక్షులు, దొడ్డి కిరణ్, ఆడారి శ్రీనివాసరావు, నమ్మి శ్రీను, మల్ల శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి హయాంలో అభివృద్ధిపనులు వివరించి ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓట్లు అడగాలి

జగదాంబ, మార్చి 1, ప్రభాతవార్త

జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా తెలుగుదేశంపార్టీ సినీయర్‌నాయకులు పోలిట్‌బ్యూరో సభ్యులు మాజీ శాసనసభ్యులు బోండాఉమా మాట్లాడుతూ ఆనాటి తెలుగుదేశం పార్టీ గవర్నమెంట్‌లో నారాచంద్రబాబునాయుడు నాయకత్వంలోఉత్తరాంధ్రచాలా అభివృద్ధి చెందిందన్నారు. అనేకరకాల సాఫ్ట్‌వేర్స్ కంపెనీలను తీసుకురావడం అంతేకాకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధికోసమే అనేక ప్రాజెక్టులతోపాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మాజీ హోం మంత్రి చినరాజప్ప



ఆరిలోవ, మార్చి 1, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం పరిధిలోగల 9,10,11,12,13 వార్డులో బుధవారం టీడీపీ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ముఖ్యఅతిధులుగా మాజీ హోంమంత్రి, మాజీ ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. అనంతరం వార్డుల్లో ఉన్న సచివాలయాలకు వెళ్ళి పట్టభద్రులను కలిసి టీడీపీ అభ్యర్ధి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వానికి పోటీ చేసి నెగ్గే దమ్ము ఉండాలన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసి ఎన్నికల్లో నెగ్గిన జగన్ ప్రభుత్వం, మరల మోసం చేసే నెగ్గాలనే ఆలోచనలో జగన్ ఉన్నారన్నారు. దమ్ముంటే పరిపాలన సక్రమంగా చేయి.. అంతేగాని ప్రజలను ఇబ్బందులు పెట్టే పరిపాలన చెయ్యొద్దని తెలిపారు. వైసీపీని ఓడించాలనే ఆలోచనతో ప్రజలు ఉన్నారని, ప్రజలను బెదిరించి పరిపాలన చేస్తుండడం సరికాదని, రానున్న ఎన్నికల్లో తప్పక జగన్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, టీడీపీ నాయకులు ఒమ్మి సన్యాసిరావు, బుడుమూరి గోవింద్, ఒమ్మి అప్పలరాజు, ఏడువాక సన్యాసిరావు, తురకపూడి బాలస్వామి, గాడి సత్యం, ఒమ్మి పోలరావు, గాడు అప్పలనాయుడు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.









పుట్టినరోజు జరుపుకున్న ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి (కెవిఆర్) సోదరులు యువతరానికి ఆదర్శప్రాయులు అయిన కాయల సూరారెడ్డికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పులువురు నాయకులు, అభిమానులు (విశాఖపట్నం-ప్రభాతవార్త)

# ప్రముఖ వ్యాపారవేత్తలను ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావు గెలుపునకు కృషి చేయాలి

## ఉత్తర నియోజవకర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త



విశాఖపట్నంలో ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసంలో బుధవారం ఉత్తరాంధ్ర



పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలుపుకు కృషి చేయాని ఉత్తరాంధ్ర జిల్లాల్లో గల ప్రముఖ వ్యాపారవేత్తలను కోరుతూ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపధ్యంలో ప్రముఖ వ్యాపార వాణిజ్య సంస్థల యాజమానులు సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, కంకటాల మల్లిక్, లక్ష్మీ షాపింగ్‌మాల్ అధినేత స్వామి, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ అధినేత మేఘాలయ సురేష్, ఎమ్మెల్సీలు రఘువర్మ, దువ్వారపు రామారావు, ఎమ్మెల్సీ అభ్యర్ధి వేపాడు చిరంజీవిరావు, విశాక ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 17 నుంచి 19 వరకు మెడీకాల్ ఎక్స్‌పో

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

మెడ్ ఎక్స్పర్ట్ బిజినెస్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించే అతిపెద్ద బీ 2 బీ మెడికల్ ఉపకరణాల ట్రేడ్ ఫెయిర్ మెడీకాల్ మార్చి 17 నుంచి 19వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరగనుందని మెడీకాల్ వ్యవస్థాపకులు ఎస్ మణివణ్ణన్ అన్నారు. అధునాతన ఇమేజింగ్ పరికరాలు, శాస్త్రచికిత్సా ఉపకరణాల వరకు ఆసుపత్రిలోని అన్ని అవసరాలపై దృష్టి పెడుతుందన్నారు. మెడాకాల్ షోస్టాపర్ అయిన ఒక ఇంటరాక్టివ్ బ్రెయిన్ స్టార్మ్ కూడా నిర్వహిస్తున్నారన్నారు. హెల్త్‌కేర్ పరిశ్రమలో ఉపయోగించే కొత్త నైపుణ్యాలు సాంకేతికతలపై ప్రత్యేక అనుభవాన్ని ప్రేరేపిస్తుందని ద్వితీయ తృతీయ శ్రేణి నగరాలకు చెందిన చిన్న మధ్య తరహా ఆసుప్రతుల యాజమానులందరినీ కలవడానికి పరికరాల కంపెనీల వద్ద తగినంత సేల్ ఫోర్స్ అందించడానికి తయారీ దారులని ఒకే చోటుకి చేరుస్తుందని చెప్పారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సింహాచలం బ్రాంచ్, విశాఖపట్నం. 0891-2546801

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 20.03.2023 సోమవారం మ. 12.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింహాచలం బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరిత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 050830100103261 | గుమ్మిడి వరలక్ష్మి, డి.నెం. 1-16/ఎ, పాత అడివివరం, సింహాచలం, విశాఖపట్నం. | 17 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 20.03.2023 తేదీన ఉదయం 11.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "సింహాచలం బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది:01-03-2023 సం/- బ్రాంచ్ మేనేజర్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పద్మనాభం బ్రాంచ్, పద్మనాభం. 9324904061

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 15.03.2023 బుధవారం మ. 12.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పద్మనాభం బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరిత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 040616540002983 | జామి వరలక్ష్మి, భర్త: జామి రవిబాబు, మద్ది గ్రామం, పద్మనాభం మండలం, విశాఖపట్నం-531219 | 44.50 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 15.03.2023 తేదీన ఉదయం 11.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "పద్మనాభం బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది:01-03-2023 సం/- బ్రాంచ్ మేనేజర్

इंडियन बैंक
ఇండియన్ బ్యాంక్
అనకాపల్లి శాఖ
2-2, గోగులరాజు కాంప్లెక్స్, చోడవరం బస్టాప్ ఎదురుగా,
అనకాపల్లి - 531 001, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్:08924-222584.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

టు : ఋణగ్రహీత /తనఖాదారు(లు): 1. మెస్సర్స్ నవ్య ఫ్యాషన్స్ హబ్, ప్రొప్రయిటర్: శ్రీమతి కలిదిండి లక్ష్మీ సరస్వతి, భర్త : కలిదిండి సీతారామరాజు, డి.నెం. 1, అరుణాచల ఎన్‌క్లేవ్, ఫేజ్-7, వుడా కాలనీ, కూర్మన్నపాలెం, గాజువాక మండలం, విశాఖపట్నం - 530046. 2. శ్రీమతి కలిదిండి లక్ష్మీ సరస్వతి, భర్త : కలిదిండి సీతారామరాజు, డి.నెం. 1, అరుణాచల ఎన్‌క్లేవ్, ఫేజ్-7, వుడా కాలనీ, కూర్మన్నపాలెం, గాజువాక మండలం, విశాఖపట్నం - 530046. 3. శ్రీ కలిదిండి సీతారామరాజు, తండ్రి : లేటు వెంకటపతిరాజు, డోర్ నెం. 1, అరుణాచల ఎన్‌క్లేవ్, ఫేజ్-7, వుడా కాలనీ, కూర్మన్నపాలెం, గాజువాక మండలం, విశాఖపట్నం - 530046.

డియర్ సర్ / మేడమ్

విషయం : ఋణగ్రహీత: మెస్సర్స్ నవ్య ఫ్యాషన్స్ హబ్, ప్రొప్రయిటర్: శ్రీమతి కలిదిండి లక్ష్మీ సరస్వతి, SOD లోన్ అకౌంట్ నెం. 6906296440 మరియు FITL లోన్ అకౌంట్ నెం. 7092176385, ఇండియన్ బ్యాంక్, అనకాపల్లి బ్రాంచ్- గురించి.

| వ. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అక్కౌంట్ నెం | పరిమితి (రూ.లలో) | తేది:01-03-2023 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1 | SOD LOAN | 6906296440 | 15,00,000/- | రూ.17,82,320/- |
| 2 | FITL TERM LOAN | 7092176385 | 2,13,355/- | రూ.2,24,549/- |

మీలో చెల్లించవలసిన బకాయి తేది:14-12-2022 నాటికి రూ.17,82,320/- (అక్షరాల పదిహేడు లక్షల ఎనభై రెండు వేల మూడు వందల ఇరవై రూపాయలు మాత్రమే) మరియు సదరు సొమ్ము పై తేది:14-12-2022 నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా తేది:15-12-2022 నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం తేది:14-12-2022 నాటికి రూ.17,82,320/- (అక్షరాల పదిహేడు లక్షల ఎనభై రెండు వేల మూడు వందల ఇరవై రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు తేది.20.12.2022న రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపిననూ మాకు తిరిగి వచ్చినది. తేది:14.12.2022 నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో రూ.17,82,320/- (అక్షరాల పదిహేడు లక్షల ఎనభై రెండు వేల మూడు వందల ఇరవై రూపాయలు మాత్రమే) చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది.

ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయడమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

షెడ్యూలు-తనఖా ఆస్తులు: అనకాపల్లి, ఏటిఅవతలఖండం, సర్వే నెం.18/3, శారదా నగర్, ప్లాట్ నెం.14, వార్డు నెం.30 లోని 300 చ॥గ॥లు / 252.10 చ॥మీ॥ల విస్తీర్ణం మొత్తంలో 65 చ॥గ॥లు / 54.02 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో 1500 చ॥అ॥ల బిల్డప్ ఏరియాతో గల "రాయల్ హోమ్స్ అపార్ట్‌మెంట్" మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్2 యావత్తు ఆస్తి. ప్లాట్ నెం.14 యొక్క ఆస్తి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.21, పడమర : 30 అ॥ల లేఅవుట్ రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.15, దక్షిణం : బొగ్గారపు ఆనందరావు గారి ఆస్తి. ఫ్లాట్ నెం.ఎఫ్2 హద్దులు: తూర్పు: మెట్లు మరియు ఫ్లాట్ నెం.ఎఫ్1, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై.

తేది : 01-03-2023
ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

## సీతంరాజు సుధాకర్‌ని మొదటి ప్రాధాన్యత ఓటి వేసి గెలిపించాలి



భీమునిపట్నం, మార్చి, 1, ప్రభాతవార్త

మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు భీమిలీ జోన్ జీవిఎంసి 2వ వార్డ్ చిల్లపేట, జీరుపేట గ్రామంలో 2వ వార్డ్ అధ్యక్షుడు చిల్లా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా విద్యావంతులకు, టీచర్స్‌కు జననేత జగనన్న, అవంతి శ్రీనివాసరావు ఈ మూడున్నర సంవత్సర కాలంగా చేసిన సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం వివరించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సౌమ్యులు, విద్యావంతులైన సీతంరాజు సుధాకర్‌ని మొదటి ప్రాధాన్యత ఓటి వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బింగి హరికిరణ్ రెడ్డి, సరగడ శివ ఆంజనేయ రెడ్డి, మునకాల ఆది నారాయణ రెడ్డి, ధల్లి అప్పల రెడ్డి, బోసర రాంబాబు, చిల్లసూరి నరసయ్య, కొల్లు అప్పన, చిల్ల సూరిబాబు, డెక్కతి శ్రీను, జీరు రాము, చిల్ల రామాసూరి, చిల్ల అప్పలరాము పాల్గొన్నారు.

## మాస్టారికి ఒకటో నెంబర్ వేసి గెలిపించండి

### భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు

భీమునిపట్నం, మార్చి 1, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం పరిధి భీమిలి రూరల్ మండలం రాజులతాలవలసలో ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజులతాలవలస హైస్కూల్‌కి భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావు వెళ్లి ఉపాధ్యాయులని వారి మొదటి ప్రాధాన్యత ఓటుని తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ వ్యాపాడ చిరంజీవిరావుని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలియజేసి కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో భీమిలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు విశాఖ పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి డిఏన్ రాజు, విశాఖ పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ పాసర్ల ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి మూడో డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు, రెండో డివిజన్ అధ్యక్షులు బడిగింటి నీలకంఠం, రెండో వార్డు లీగల్ సెల్ అధ్యక్షులు సోడిపిల్లి జయశంకర్, సాయి సన్యాసిరావు పాల్గొన్నారు.

## వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని ప్రచారం



హుకుంపేట, మార్చి 1 ప్రభాతవార్త

అరకు నియోజకవర్గం హుకుంపేట మండల పరిధిలో హుకుంపేట, కొట్నపల్లి పరిధిలో గ్రామాలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును ఎమ్మెల్సీగా గెలిపించాలని అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అధ్వర్యంలో పలు పాఠశాలలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అరకు నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చి కనీసం పట్టించుకునే స్థితిలో లేదనీ పట్టభద్రులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను భద్రత కల్పిస్తామని ప్రతీ ఒక్క పట్టభద్రుడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చిరంజీవిరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట జీసీసీ మాజీ చైర్మన్ శెట్టి లక్ష్మణుడు, స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బా రావు ఎంపీటీసీ కొమ్మ రమా సర్పంచులు వెంకటరమణ రాజు సత్యనారాయణ పాండురంగ స్వామి మాజీ సర్పంచులు వాసుదేవ్ కామేశ్వరరావు రామలింగం మహిళ నాయకురాలు సత్యవతి వార్డు సభ్య లు నాగబాబు వెంకట్ లక్ష్మణ్ టీడీపీ నాయకులు నూకరాజు స్వామి రాంబాబు తదితరులున్నారు.

## వైఎస్ఆర్సిపికి ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌కు మద్దతు కోరుతూ...

### పాడేరు మండలంలో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఏపీ ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు బృంద ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

పాడేరు, మార్చి1,ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ మద్దతు ఇవ్వాలని కోరుతూ పాడేరు మండలం ఇరడాపల్లి పంచాయితీ ఈఇ. కొత్తూరు, రాయగెడ్డ, గొండెలి పంచాయితీ, లింగాపుట్టు గ్రామ సచివాలయంలో ప్రతి గ్రాడ్యుయేట్ ఓటర్‌నూ కలుస్తూ ఓట్లను అభ్యర్థించారు. శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ ఎన్నికల పాడేరు మండల బాధ్యులు, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు ఇతర వైఎస్ఆర్సిపి నేతలు కలిసి బుధవారం పట్టభద్రుల శాసనమండలి ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామాలలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి మేలుని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ భవిష్యత్తులో వైఎస్సార్సీపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే జరగబోయే లబ్ధిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, చైర్మన్ బుల్లిబాబు తెలిపారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ సారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల నకు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ఇరడాపల్లి సూపర్ సర్పంచ్ గల్లెలి లింగమూర్తి, ఎంపిటిసి సత్యనారాయణ, మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, మాజీ మండల అధ్యక్షులు కూడా సింహాచలం, పిఎస్‌సిఎస్ చైర్మన్ తమర్భ వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమర్భ బాబుల్ నాయుడు, పాలసీ రాంబాబు, మండల కన్వీనర్ పాలసీ కొట్టుబాబు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి డా.చిరంజీవిరావును ఓట్లు వేసి గెలిపించాలి

### ప్రచారంలో పట్టభద్రులను కోరిన మాజీ మంత్రి మణికుమారి, బొర్రా నాగరాజు

పాడేరు, మార్చి1,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పాడేరు మండలం ఈరడాపల్లి రాయిగడ్డ గ్రామాల్లో ఉన్న గ్రాడ్యుయేటర్ల ఓటర్లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి హాజరైన మాజీమంత్రి ఎం.మణికుమారి, రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు పట్టభద్రుల ఓటర్లతో మాట్లాడుతూ ఉపాధ్యాయులను, ఉద్యోగులను ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్న వైసిపి ప్రభుత్వానికి పట్టభద్రులు తమ ఓటును టిడిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి మణికుమారి, రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి, మర్ల మణి దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సై ప్రిలిమ్స్‌లో సత్తా చాటిన గిరిజన యువత

### 23 రాస్తే.. 23 మందీ మెయిన్స్‌కు అర్హత సాధించటం ప్రశంసనీయమన్న పీవో గోపాలకృష్ణ

పాడేరు, మార్చి1,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ పోలీసు సెలక్షన్ బోర్డు నిర్వహించిన ఎస్సై ప్రిలిమ్స్ పరీక్షల్లో గిరిజన యువత మరోసారి సత్తా చాటారు. ఇటీవల జరిగిన ఎస్సెస్సీ గ్రాడ్యుయేట్ లెవెల్‌లో 9 మంది, గ్రూప్-1 పరీక్షల్లో 12 మంది యువత అత్యు త్తమ ప్రతిభ కనబరిచిన విషయం విధితమే. తాజాగా మంగళవారం వెలువడిన ఎస్సై ప్రిలిమినరీ పరీక్షల్లో 23 మంది గిరిజన యువత శతశాతం ఉత్తీర్ణత సాధించి మరోసారి వారి ఘనతను చాటుకున్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 21వ సెంచరీ శిక్షణా సంస్థ ద్వారా వేపగుంట వైటీసీలో సివిల్స్ సర్వీసెస్ పరీక్షలు ప్రత్యేక తర్ఫీదు అందిస్తున్నారు. వారిలో 23 మంది యువత ఇటీవల జరిగిన ఎస్సై ప్రిలిమినరీ పరీక్షలకు హాజ రు కాగా 23 మంది కూడా మెయిన్స్‌కు అర్హత సాధించారు. దీనిపై స్పందించిన ఐటీడీఏ పీవో రోణంకి గోపాల కృష్ణ విజేతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవా లని ఆకాంక్షించారు. 21వ సెంచరీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ అందిస్తోన్న శిక్షణ గిరిజన యువతకు ఎన్నో విధాలుగా పోటీ పరీక్షలకు దోహదపడుతుందని సంస్థ నిర్వాహకురాలు ధరణి పేర్కొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందివ్వండి

### టిడిపి అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు

అరకులోయ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



అరకులోయ ఏరియా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందివ్వాలని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు సూచించారు. బుధవారం ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఆయన రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అలాగే రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యాధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి రోగులకు నాణ్యమైన చికిత్స అందించాలన్నారు. కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డుంబ్రిగూడ మండలం కితలంగి పంచాయితీ పరిశీల గ్రామానికి చెందిన బుర్ది రమేష్‌ని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డుంబ్రిగూడ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గొల్లోరి ప్రసాద్ యూత్ అధ్యక్షుడు కినుబుడ్డి సురేష్, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు సీదరి పవన్ కుమార్, ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర నాగరాజు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వేపాడ చిరంజీవిరావుకు ఓటు వేసి గెలిపించాలి



యలమంచిలి, మార్చి 1 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో జలాల్ వీధి, ధర్మవరంలో తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా పట్టభద్రులను యలమంచిలి పట్టణ తెలుగుదేశం పార్టీ రైతు అధ్యక్షులు సాంబశివరావు (సాంబ) పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ ప్రచారం నిర్వహించారు. పట్టణంలో పట్టభద్రులను అందర్నీ కలిసి వేపాడ చిరంజీవి మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ సెక్రెటరీ ఆడారి రమణబాబు, ఆదిమూర్తి క్లస్టర్ ఇన్‌చార్జ్ బోధపు శ్రీనివాసరావు, గుర్రాల రాము సాగర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపిద్దాం : ఎమ్మెల్యే గొల్ల బాబురావు



కోటవురట్ల, మార్చి 1 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైకాపా నుంచి పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిద్దామని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు పట్టభద్రులకు పిలుపునిచ్చారు. బుధవారం కోటఉరట్ల, నక్కపల్లి మండలాలకు చెందిన కైలాసపట్నం ఉద్ధండపురం గ్రామాల్లో పట్టభద్రులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్లను కలసి ఓట్లను అభ్యర్థించారు. మొదటి ప్రాధాన్యతా ఓటు వేయడం ద్వారా మంచి అభ్యర్థిని ఎన్నుకోవచ్చని, తద్వారా పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి మరింత మార్గం సుగమం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## వేపాడ చిరంజీవిని గెలిపించుకుందాం : టిడిపి

కోటవురట్ల, మార్చి 1 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి టిడిపి అభ్యర్థిగా బరిలో ఉన్న చిరంజీవి మాస్టారును మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించేటట్లు కృషి చేయాలని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు కోరారు. బుధవారం కోటవురట్ల మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పట్టభద్రులను కలసి చిరంజీవికి మొదటి ప్రాధాన్యత ఓటును వెయ్యాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో జానకి శ్రీను, గొట్టివాడ బాబ్జి, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా కృష్ణాలయం ప్రతిష్ట



నక్కపల్లి, మార్చి 1 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక శివారు మామిడివాని పాలెం గ్రామంలో కొత్తగా నిర్మించిన కృష్ణాలయ ప్రారంభోత్సవం బుధవారం ఉదయం ఘనంగా జరిగింది. వేదపండితులు సంతోశ్, శంకర్ హొమాలు, పూజా కార్యక్రమాలు, నిర్వహిం చారు. అనంతరం ఆలయ ప్రారంభోత్సవం చేశారు. ఈ ఆలయంలోనే గణపతి, సరస్వతీ దేవి విగ్రహాలను కూడా ప్రతిష్టిం చారు. మామిడివానిపాలెం యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇందుకోసం విస్తృత ఏర్పాట్లు చేపట్టా రు. ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదా చార్యులు, జడ్పీ-కో ఆప్షన్ మాజీ సభ్యుడు కొండబాబు, సిద్ధాంతి గోర్స అప్పలాచారి తదితరులు స్వామిని దర్శించుకున్నారు. దీనిలో భాగంగా గురువారం అన్నదానం వుంటుందని నిర్వాహకులు చెప్పారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నర్సీపట్నం మార్చి 1 ప్రభాతవార్త

ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఎల్ఐసి ఏజెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నర్సీపట్నం బిఆర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. నేటి సమాజంలో మహిళల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు, కరెంట్ ఎఫైర్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కమిటీ అధ్యక్షులు, 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ దేవాడ సత్యనారాయణ మాట్లాడుతూ మార్చి 8వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం సిటీ క్లబ్ ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నామని, మహిళలకు స్టార్ వనిత, పరిపూర్ణ మహిళ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విజేతలకు మార్చి 8వ తేదీన బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిని గెలిపించాలి : ఎమ్మెల్యే ఉమాశంకర్

నర్సీపట్నం మార్చి 1 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. బుధవారం నర్సీపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సీపట్నం మున్సిపాలిటీ, నర్సీపట్నం. రూరల్ మండలాల వైసిపి నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతీ ఓటరును నాయకులు నేరుగా కలవాలని చెప్పారు. ఒక్కో నాయకుడు కనీసం 100 మంది పట్టభద్రులను కలిసి పార్టీ అభ్యర్థికి ఓటు వేసేలా పని చేయాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయ సంఘాలు, యువజన సంఘాలు, నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకొని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎగురవేయాలని ఎమ్మెల్యే గణేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి, నర్సీపట్నం మున్సిపాలిటీ సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, మున్సిపల్ కౌన్సిలర్లు కొనేటి రామకృష్ణ, వీరమాచినేని జగదీశ్వరి, బోడపాటి సుబ్బలక్ష్మి, బయపురెడ్డి చినబాబు, వైసిపి టౌన్ అధ్యక్షులు ఏకా శివ, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు ఎండి, భాష, నర్సీపట్నం మండల అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, నాయకులు ఇన్నం రమణ, గుడివాడ లోని, మహిళా నేతలు దేవత అరుణ, ముస్లిం సంచార జాతుల డైరెక్టర్ చోటి, లోకవరపు శారదా ధర్మసాగరం సర్పంచ్ గొప కన్నయ్యనాయుడు, ఒఎల్పురం నాగేశ్వరరావు, గురం దొరపాలెం సర్పంచ్ సేనాపతి చినబాబు, వేములపూడి ఎంపిటీసీ బో వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో రోడ్డు విస్తరణ పనులు



నర్సీపట్నం మార్చి 1 ప్రభాతవార్త

కొత్త వీధి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం నర్సీపట్నం వెంకటేశ్వర స్వామి కోవెల రోడ్డు నుంచి కొత్త వీధి మీదుగా పెద్ద బొడ్డుపల్లి వెళ్లే రహదారి విస్తరణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. టౌన్ ప్లానింగ్ అధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది ఫీల్డ్ పాయింట్స్ నిర్ణయిస్తున్నారు. ప్రధాన రహదారి మీద ఏర్పాటుచేసిన గ్రౌండ్ కంట్రోల్ పాయింట్స్ ద్వారా 40 అడుగుల రోడ్డు విస్తరణ కొరకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. ఏప్రిల్ నాటికల్లా పనులు చేస్తామన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి ప్రతిష్ట మహోత్సవాలు

మాడుగుల మార్చి 1 ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎం.కోడూరు కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో నూతనంగా నిర్మించిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయంలో శ్రీ వల్లి దేవసేన సహిత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఇందుకు సంబంధించి గత 27 నుంచి ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభించారు. విశాఖ చెందిన చర్ల సత్యనారాయణ సత్యవతి అన్నపూర్ణ దంపతుల సహకారంతో ఆలయాన్ని నిర్మించారు. బుధవారం నూతన విగ్రహాలు ప్రతిష్ట చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు, వల్లి దేవసేన సహిత శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి శాంతి కళ్యాణం నిర్వహించారు. ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఉప ముఖ్యమంత్రి ఘనంగా సత్కరించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్న దాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్త జనులు స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ వి.రామధర్మజ, గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు, సహకార సంఘ అధ్యక్షుడు జి రాజేష్, మాడుగుల సర్పంచి ఎట్ల కళావతి, ఆలయం అధ్యక్షుడు చింత వెంకటనారాయణమూర్తి, సభ్యులు పడాల అప్పలరాజు, అప్పల నాయుడు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపించుకుందాం

### పట్టభద్రులకు ఎమ్మెల్యే బాబురావు పిలుపు



నక్కపల్లి, మార్చి 1 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో వైకాపా అభ్యర్థిగా బరిలో ఉన్న విద్యావంతుడు సీతంరాజు సుధాకర్‌ను గెలిపించుకుందామని మండలంలో ఉన్న పట్టభద్రులకు ఎమ్మెల్యే గొల్ల బాబురావు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఉద్ధండపురంతో పాటు ఆయా గ్రామాలకు చెందిన ముఖ్యులతో ఎమ్మెల్యే గొల్ల బాబురావు చర్చించారు. బాధ్యతగా ప్రతి ఒక్కరిని కలసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలను సచివాలయ వ్యవస్థ ద్వారా కల్పించిన ఉద్యోగ అవకాశాలను ఇలా ఎన్నో కార్యక్రమాలు వివరాలను వారికి తెలియజేసి ఓట్లు అడగదామని పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రామాల వారీగా ఓటర్ల జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా సమావేశం హాజరైన పట్టభద్రులకు సీతం రాజ్ సుధాకర్ గెలుపు వల్ల ఎంత ఉపయోగపడుతుందో వివరించారు. సమయం కొద్దిగా ఉండడంతో ప్రతి ఒక్కరిని రెండు మూడు సార్లు కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును సుధాకర్‌కు వేయాలని కోరారు. ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ఆలోచిస్తున్నారని, మరికొద్ది రోజుల్లో పరిపాలన కార్యక్రమాలను విశాఖ నుంచి శ్రీకారం చుట్టనున్నారని, ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్రకు ఎంతో మేలు జరుగుతుందని, ఇది ప్రతి ఒక్కరు ఆలోచించి దేశంలో ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయలేని, విధంగా ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాలను గమనించి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించుకుందామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆయనతోపాటు వైకాపా నాయకులు బొల్లం బాబ్జి, లొడగల చంద్రరావు, సీరం నరసింహమూర్తి, జనపరెడ్డి శేషారత్నం, యలమంచిలి తాతబాబు, బచ్చల రాజు, శ్రీపతి రాజు, సూరకాసులు గోవిందు, గొర్ల బాబురావు, నల్ల రామకృష్ణ, రెడ్డి వరహాలు, పోతంశెట్టి రాజేష్, అల్లు రమణ, కరణం ఈశ్వరరావు, చొప్ప శీను, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడను గెలిపించాలి

గొలుగొండ, మార్చి 1 ప్రభాతవార్త



గొలుగొండ గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. పార్టీ గెలుపు ఈ సమయంలో ఎంతో అవసరమని పట్టభద్రులు పార్టీకి మద్దతుగా నిలవాలని ఈ ఎన్నికలు తెలుగుదేశం పార్టీకి రాష్ట్ర భవిష్యత్తుకు ప్రతిజ్ఞ నిలిచాయని అన్నారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షుల రమేష్, మాజీ సర్పంచులు పారేపల్లి నాగేశ్వరరావు, చిట్టిబాబు, తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ జి రాము, తాతారావు, బి.చంటి పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట, శాంతి కళ్యాణం



మాడుగుల మార్చి 1 ప్రభాతవార్త

మాడుగుల గవరవీధిలో వేంచేసి యున్న శ్రీ సీతారామాంజనేయులు వారి ఆలయంలో బుధవారం ఏకశిల ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం ఏడున్నర గంటలకు వేద పండితుల వేదో చరణ మధ్య ఈ ధ్వజస్తంబం ప్రతిష్టాపన జరిగింది. అనంతరం ఆలయ ప్రాంగణంలో సామూహిక స్వామి వారి శాంతి కళ్యాణాన్ని నిర్వహించారు. గత నెల 25వ తేదీ నుంచి ఈ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారం భించారు బుధవారం ఏకశిలా ధ్వజస్తంభం ప్రతిష్టతో ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించు కుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ నిమిత్తం రూ.10 వేలను విరాళంగా కమిటీ అందజేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రిని కమిటీ వారు సత్కరించారు. ఎంపీపీ రామ ధర్మజా, సర్పంచి ఎడ్ల కళావతి, సహకార సంఘ అధ్యక్షుడు పి వెంక ట్రావు, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి కుక్కర్ మహేశ్వరి, హలో, మాజీ మంత్రి గవిరెడ్డి రామానాయుడు వార్డు సభ్యులు పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం

మాడుగుల,మార్చి 1 ప్రభాతవార్త



మాడుగుల మండలంలోని బుధవారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పాల్గొన్నారు. మండలంలో గల జమ్మాదేవి పేట, జాలంపల్లి, చింతలూరు గ్రామలలో అభనాంజనేయ, విగ్నేశ్వర, సాయినాథ, దత్తాత్రేయ కుమారస్వామి స్వామి వార్ల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు హాజరయ్యారు. సంప్రదాయల ప్రకారం ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమాలలో అయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు జాలంపల్లి పిట్టగడ్డ వద్ద ఉన్న పురాతన భ్రమలింగేశ్వర స్వామి వారి శివాలయం ప్రాముఖ్యతను ఉపముఖ్యమంత్రికి వివారించారు. ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. అనంతరం ఉపముఖ్యమంత్రిని ఆలయ కమిటీ సభ్యులు సత్కరించాగా, పండిత ఆశీర్వచనం అందజేశారు. ఎంపీపీవి రామధర్మజ, ఉపాధ్యక్షుడు టీవీ రాజారాం, జేడీపేట సర్పంచ్ కృష్ణమూర్తి, చింతలూరు సర్పంచ్ కళ్యాణ్ రాజు, మాడుగుల, ఎం కోడూరు సర్పంచులు కళావతి, సంజీవరావు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు గెలుపుకు విస్తృత ప్రచారం



పద్మనాభం మార్చి 1 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు ఆదేశాలు మేరకు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు గెలుపు కోసం పద్మనాభం తెలుగుదేశం పార్టీ నాయకులు మండలంలో ఉన్న ప్రతి హైస్కూల్‌కు వెళ్లి ప్రతి ఉపాధ్యాయుని కలిసి వేపాడ చిరంజీవిరావు గెలిపించవలసిందిగా కోరారు అదేవిధంగా పద్మనాభంలో ఉన్న గోస్తని విద్యాపీట్లో ఉపాధ్యాయులను కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులను పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న గ్రాడ్యుయేట్లను కలిసి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ వ్యవస్థ వద్దు.. రద్దు అన్నవారికి ఈ గెలుపుతో గుణపాఠం చెప్పాలని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుటలో అనుభవం ఉన్న నిజాయితీగల వ్యక్తి వేపాడ చిరంజీవి రావు అని ప్రచారంలో ప్రతి ఒక్కరికి తెలియపరిచారు. ఈ ప్రచారంలో పద్మనాభం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ మాజీ జడ్పిటిసి కేదాము మాజీ ఎంపీటీసీ ఆవాల గంగరాజు పద్మనాభ మాజీ సర్పంచ్ రామసింగ్ సన్యాసిరావు పద్మనాభ ఎంపీటీసీ కే లక్ష్మి టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కే సుమంత్ నాయుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సుధాకర్ గెలుపు కోసం జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర విస్తృత ప్రచారం

### పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లో ఓట్లను అభ్యర్థించిన చైర్‌పర్సన్

ముంచంగిపుట్టు, మార్చి 1 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపును కోరుతూ ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లపల్లి సుభద్ర బుధవారం పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ముందుగా పెదబయలు మండలంలోని గ్రాడ్యుయేట్ ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి జగనన్న పాలనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఓటర్ల ఇంటికి స్వయంగా వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మేలును వివరించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి గ్రాడ్యుయేట్స్ అంతా మద్దతుగా నిలిస్తే భవిష్యత్తులో జరగబోయే లబ్ధి గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్స్ అయిన టీచర్లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు, సాధారణ పట్టభద్రులను స్వయంగా కలిసి సంక్షేమ సారథికి మద్దతుగా నిలవాలని కోరారు. అనంతరం ముంచంగిపుట్టులోని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

**మద్దతునివ్వాలని టీచర్లను కోరిన సుభద్ర**

సీతంరాజు సుధాకర్‌కు ముంచంగిపుట్టు మండలంలో ఉపాధ్యాయుల మద్దతు కోరుతూ ఏర్పాటు చేసిన సమావేశంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలిస్తే భవిష్యత్తులో జరగబోయే కార్యక్రమాలను ప్రతి ఓటర్‌కూ వివరించడం జరుగుతుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిస్తే భవిష్యత్తులో ఉపాధ్యాయులందరికీ మంచి రోజులు ఉంటాయన్న విషయాన్ని స్పష్టం చేశారు. గిరిజనులకు అండగా ఉన్న జగన్మోహన్ రెడ్డికి ప్రభుత్వ ఉద్యోగులంతా మద్దతు ఇవ్వాలని కోరారు.



క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో 22 మంది అవంతి ఫార్మసీ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. ఎంబివి రాజు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం వారిని అభినందించారు. భీమునిపట్నం, ప్రభాతవార్త


# కిమ్ రాజ్యంలో మరో అరాచకం
# విదేశీ సినిమాలు చూస్తే అయిదేళ్ల జైలుశిక్ష!

**ప్యాంగాంగ్, మార్చి 1:** ఉత్తరకొరియా అధినేత పైత్యం రోజురోజుకు ముదిరిపోతోంది. విచిత్రమైన ఆంక్షలు, వింత నిర్ణయాలతో ప్రజలను బందీలుగా చేస్తూ వారి స్వేచ్ఛను హరిస్తున్నారు. బయట ప్రపంచంతో దాదాపు సంబంధాలు తెగిపోయి అక్కడి ప్రజలు జైలు పక్షుల్లుగా బతుకుతున్నారు. నియంత కిమ్ జోంగ్ ఉన్ విపరీత పోకడలతో జనం విసుగెత్తిపోతున్నారు. తాజాగా, కిమ్ దృష్టి హాలీవుడ్ సినిమాలపై పడింది. ఈ సినిమాల ప్రభావంతో ఎవరైనా తనపై తిరుగుబాటు చేస్తే పరిస్థితి చేజారుతుందనే అనుమానంతో ఏకంగా నిషేధం విధించారు. ఈ విషయంలో ఎవరైనా ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తమ పిల్లలు హాలీవుడ్ లేదా విదేశీ సినిమాలను చూస్తూ దొరికితే తల్లిదండ్రులను జైలుకు పంపుతామని ప్రకటించారు. మొదటి తప్పుగా తల్లిదండ్రులను కార్మిక శిబిరాలకు తరలించి, ఆరు నెలలపాటు అక్కడే ఉంచుతారు. పిల్లలకు సైతం అయిదేళ్ల శిక్ష విధించి శిబిరాలకు పంపుతామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు ఉత్తరకొరియా విశిష్టత గురించి తెలియజేయాలని, అలాకాకుంటే వారు కిమ్ అనుసరించే సామ్యవాద వ్యతిరేకులుగా మారే ప్రమాదం ఉందని అధికారులు వ్యాఖ్యానించారు. అయితే ఇంతకుముందు ఇటువంటి నేరాల్లో దోషులుగా తేలిన తల్లిదండ్రులు కఠినమైన హెచ్చరికతో సరిపెట్టుకునేవారు. గతంలో దక్షిణ కొరియా సినిమాల క్యాసెట్లతోదొరికిన ఇద్దరు బాలలకు మరణశిక్ష విధించినట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి. ఎవరైనా అశ్లీల వీడియోలు, పోర్న్ సినిమాలు చూస్తున్నట్లు సమాచారం వస్తే కాల్చి చంపాలని గత నెలలో ఆదేశాలు వెలువడ్డాయి. ఈ ఆంక్షలు కేవలం విదేశీ సినిమాలకే పరిమితం కాదు. డ్యాన్సులు చేయడం, పాటలు పాడటం కూడా నేరమే. దక్షిణ కొరియా వంటి దేశాలకు చెందిన డ్యాన్సులు చేస్తే ఆరునెలల జైల్లో వేస్తారు. కిమ్ సరికొత్త ఆంక్షలతో ఉత్తరకొరియా ప్రజలు తమకు ఇష్టమైన విదేశీ సినిమాలు చూడలేకపోతున్నామన్నారు.



# ఐక్యరాజ్యసమితిలో నిత్యానంద దేశం

## భారత్‌పై పలు ఆరోపణలు



**న్యూయార్క్, మార్చి 1:** తనను తాను ఆధ్యాత్మిక గురువుగా ప్రకటించుకున్న వివాదాస్పద నిత్యానంద మరోసారి వార్తల్లోకి వచ్చారు. భారత్ నుంచి పరారైన ఆయన నాలుగేళ్ల కిందట కైలాస్ పేరుతో ఏకంగా ప్రత్యేక దేశాన్ని సృష్టించుకున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ దేశం కోసం ప్రత్యేకంగా కరెన్సీని కూడా నిర్ణయించడం గమనార్హం. తాజాగా, తనదేశం తరఫున ఇద్దరు ప్రతినిధులను ఐక్యరాజ్యసమితి సమావేశాలకు నిత్యానంద పంపారు. కైలాస దేశ ప్రతినిధిగా హాజరైన ఓ మహిళ నిత్యానందను భారత ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తోందని ఆరోపించడం గమనార్హం. ఫిబ్రవరి జెనీవాలో జరిగిన ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆమె తనను తాను విజయప్రియ నిత్యానందగా పరిచయం చేసుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువుల కోసం తొలి సార్వ భౌమ దేశం కైలాస ఏర్పాటు చేసిన నిత్యానంద హిందూ సంప్రదాయాలను, నాగరికతను పునరుద్ధరిస్తున్నారు. ఆది శైవ దేశీయ వ్యవసాయ తెగలతో సహా హిందూమతంలో 10,000 సంప్రదాయాలు ఉన్నాయి. కైలాస తరఫున తాను ఐక్యరాజ్య సమితిలో శాశ్వత ప్రతినిధిగా నియమితులైనట్లు విజయప్రియ చెప్పడం గమనార్హం. కైలాస దేశంలో పద్ధతులు పురాతన హిందూ సంప్రదాయాలు, పరిష్కారాలతో పాటు ప్రస్తుత హిందూ సూత్రాలకు అనుగుణంగా ఉంటాయి. ఇది స్థిరమైన అభివృద్ధితో చాలా విజయవంతమైనది. హిందూ మత సంప్రదాయాలు, జీవనశైలిని పునరుద్ధరించినందుకు కైలాస అత్యున్నత పీఠాధిపతి వేధింపులను ఎదుర్కొంటున్నారు. మానవహక్కుల ఉల్లంఘనకు గురయ్యారు. అతను బోధనలపై నిషేధం కొనసాగుతోంది. మాతృదేశం నుంచి బహిష్కరింపబడ్డారు అని విజయప్రియ అన్నారు. కైలాసానికి చెందిన రెండు మిలియన్ల హిందువులపై జరుగుతోన్న హింసను నిరోధించడానికి జాతీయంగా, అంతర్జాతీయంగా అమలవుతున్న చర్యలను తీసుకోవాలని ఐక్యరాజ్యసమితిని కోరారు. అనంతరం కైలాస నుంచే వచ్చిన మరో ప్రతినిధి ఇఎన్‌కుమార్ సైతం మాట్లాడారు. తనను తాను చిన్న రైతుగా పరిచయం చేసుకున్నాడు. ఈ సందర్భంగా భారత్‌లోని చట్టాలు దేశీయ వ్యవసాయ పద్ధతులపై చాలా పరిమితులను ఎదుర్కొంటున్నాయని ధ్వజమెత్తారు. అయితే ఈ దేశాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించిందా? లేదా? అనేది ఇంకా స్పష్టత లేదు. అత్యాచారం, అపహరణ వంటి పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిత్యానందపై భారత్‌లో నాన్ బెయిలబుల్ వారెంట్ సైతం జారీ అయింది. 2019లో దేశం నుంచి పారిపోయిన నిత్యానంద 2020లో ఈక్వెడార్ తీరానికి దగ్గరలోని ఓ ద్వీపాన్ని తీసుకుని దానిని కైలాస దేశంగా ప్రకటించారు.

## జిఎస్టీ ఫిబ్రవరి రాబడులు 1.49 లక్షలకోట్లు



**న్యూఢిల్లీ, మార్చి 1:** వస్తుసేవలపన్ను రాబడులు ఫిబ్రవరి నెలలో 1.49 లక్షలకోట్లుగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. గత ఏడాది ఇదేనెలలో వచ్చిన 1.33 లక్షలకోట్లకంటే 12శాతంపెరిగినట్లు కేంద్ర పరోక్షపన్నులబోర్డువివరించింది. దీనితో జిఎస్‌టి నెలవారీ రాబడులు వరుసగా 12 నెలలనుంచి 1.4 లక్షలకోట్లుగా ఉన్నట్లు తేలింది. అయితే ఈ ఏడాదిజనవరి నెలలో వచ్చిన వసూళ్లకంటే ఫిబ్రవరి నెల జిఎస్టీ వసూళ్లు తక్కువగా ఉన్నాయి. జనవరిలో 1.56 లక్షలకోట్లుగా నమోదయింది. ఒకదశలో 1.68 లక్షలకోట్లు కడూఆ నమోదయింది. మొత్తం రాబడుల్లో సిజిఎస్‌టి 27,662 కోట్లుకాగా రాష్ట్రాల జిఎస్‌టి 34,915 కోట్లుగా ఉంది. ఐజిఎస్‌టి 75,609 కోట్లుగా ఉంది. ఆ మొత్తంలో దిగుమతి చేసుకున్న ఉత్పత్తులపై వసూలుచేసిన మొత్తం 35,689 కోట్లు కూడా ఉంది. ఇక సుంకాలపరంగాచూస్తే 11,931 కోట్లువరకూ వసూలయింది. వీటిలో దిగుమతి ఉత్పత్తులపైనే 792 కోట్లవరకూ ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈనెలలో దిగుమతి చేసుకున్న ఉత్పత్తుల రాబడులు దేశీయ లావాదేవీలకంటే ఆరుశాతం ఎక్కువ ఉన్నాయి. దేశీయ లావాదేవీలు 15శాతంవరకూ ఉన్నాయి. ఈనెలలోనే అత్యంత భారీ మొత్తం 11,931 కోట్లు సుంకం రూపంలో వసూలయినట్లు ఆర్థికశాఖ వెల్లడించింది.

# భార్య వేధింపులు తాళలేక విడాకులు భరణం కోసం కిడ్నీ అమ్మకానికి పెట్టిన బాధితుడు

**పాట్నా, మార్చి1:** భార్య వేధింపులతో విసిగి వేసారిపోయిన ఓ యువకుడు ఆమెకు విడాకులు ఇవ్వాలని నిశ్చయించుకున్నాడు. విడాకులు ఇవ్వాలంటే తనకు రూ.10లక్షలు భరణం ఇవ్వాలని సదరు భార్య డిమాండ్ చేస్తోంది. ఈ విషయంలో పోలీసులు, అధికారులను కలిసి తనకు సాయం చేయాలని వారిని వేడుకున్నాడు. అయినా సమస్యకు పరిష్కారం లభించలేదు. దీంతో చివరకు తన కిడ్నీని అమ్మేసి అయినా ఆమెను వదిలించుకోవాలని నిర్ణయానికి వచ్చాడు. ఈ నేపథ్యంలో కిడ్నీ అమ్ముతానంటూ బ్యానర్ పట్టుకుని పక్క రాష్ట్రంలో తిరుగుతున్నాడు. ఈ ఘటన హర్యానాలోని ఫరీదాబాద్‌లో చోటుచేసుకుంది. బాధితుడు బీహార్‌కు చెందిన వ్యక్తి. కిడ్నీ అమ్మకానికి సిద్ధంగా ఉంది. మార్చి 21న ఆత్మాహుతి కార్యక్రమం అంటూ బ్యానర్ రాసిపెట్టడం గమనార్హం. వివరాల్లోకి వెళితే బీహార్ రాజధాని పాట్నాకు చెందిన సంజీవ్



ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తుంటాడు. అతడికి ఆరేళ్ల కిందట వివాహం జరిగింది. పెళ్లయిన తర్వాత కొదినద రోజుల్లోనే సంజీవ్‌కు కష్టాలు మొదలయ్యాయి. భార్య తరచూ గొడవకు దిగుతూ సూటిపోటి మాటలతో వేధించేది. అంతేకాదు అతడిపైనే వరకట్న వేధింపులు కేసు పెట్టడంతో పోలీసులు అరెస్టు చేశారు. బెయిల్‌పై బయటకొచ్చిన అతడికి భార్య, బావమరిది, అత్తమామల నుంచి వేధింపులు రోజురోజుకు పెరిగిపోయాయి. సంజీవ్ మాట్లాడుతూ ఆరేళ్లకిందట నాకు వివాహం జరిగింది. పెళ్లయిన నాలుగు నెలల తర్వాత గర్భం దాల్చిన నా భార్యకు అత్తమామలు అబార్షన్ చేయించారు. దీనిపై నిలదీయడంతో గొడవపడ్డారు. అప్పట నుంచి నానా రకాలుగా వేధిస్తున్నారు. వరకట్న వేధింపుల కేసు కూడా పెట్టారు. ప్రస్తుతం బెయిల్ మీద ఉన్నారు. విడాకులు ఇవ్వాలంటే రూ.10 లక్షలు ఇవ్వాలని నా భార్య డిమాండ్ చేస్తోంది. సాయం కోసం పోలీసులు, అధికారులను అనేకమార్లు సంప్రదించినా ఫలితం లేకపోయింది. తర్వాతే విసిగిపోయి ఇలా బ్యానర్‌తో తిరుగుతున్నాను అని చెప్పాడు. మార్చి 21లోగా కిడ్నీ విక్రయిస్తే ఆ డబ్బులు ఆమెకు ఇచ్చేస్తానని, ఒకవేళ అలా జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటానని సంజీవ్ వాపోయాడు. తనకు విడాకులు తీసుకోవడం ఇష్టంలేకపోయినా నా భార్య ఒప్పుకోవడంలేదని ఆమె కోరినంత డబ్బు లేకపోవడంతో కిడ్నీ అమ్మాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. ఈ మేరకు మార్చి 21న పాట్నాలో తన ఆత్మాహుతి కార్యక్రమం ఉంటుందని పేర్కొంటూ బ్యానర్ ప్రదర్శిస్తున్నాడు. అంతేకాదు, ఆ కార్యక్రమానికి హాజరు కావాలంటూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ల పేర్లను సైతం దానిపై ఒకవైపు ముద్రించాడు. రెండోవైపు భార్య, బావమరిది, ఇతర బంధువుల ఫొటోలను సైతం వేయించాడు.

# 68 కోట్లకు చేరిన కరోనా బాధితులు
# 60 లక్షలకు పెరిగిన వైరస్ మృతులు

**జెనీవా, మార్చి 1:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో ఈపెరుగుదల మరింత ఆందోలన కలిగిస్తోంది. బుధవారం నాటికి ప్రపంచ దేశాల్లో 68 కోట్లమందికి కరోనాసోకి వారిలో 60 లక్షలమంది చనిపోయారు. చమరో 40,464 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో కరోనా కేసులు 24.63 కోట్లకుపైగా నమోదుకాగా 20.17 లక్షలమంది చనిపోయారు. మరో 6469 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.37 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.46 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 16.11 లక్షలు మరణాలు సంభవించాయి. మరో 7699 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.56 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడు తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.43 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 15.36 లక్షలమంది చనిపోయారు. మరో 15,492 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లకేసులు ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నాయి. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.80 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.50 లక్షలమందిచనిపోయారు. మరో 10,192 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6,23కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,84,952 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,582 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,60,454 మంది పరిస్థితి విషమించింది. ఇక 19 ద్వీప కల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 26,116 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,621 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.



# స్మార్ట్‌బాయ్‌గా రాహుల్ అప్పియరెన్స్

**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో 4వేల కిలోమీటర్లకుపైగా సాగిన భారత్‌జోడో యాత్రలో గడ్డం మీసాలు భారీగా పెంచేసిన రాహుల్‌గాంధీ తాజాగా స్మార్ట్‌బాయ్‌గా దర్శనమిచ్చారు. హెయిర్‌కటింగ్, గడ్డం ట్రిమ్‌చేయించుకని తొలిసారి స్టైలిష్ లుక్‌లో ఉన్న ఆయన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. తాను విద్యనభ్యసించిన కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ప్రసంగించేందుకువెళ్లిన రాహుల్ అక్కడ సూట్‌తో స్మార్ట్‌బాయ్‌లుక్‌లో కనిపించారు. మూడురోజులపాటు రాయ్‌పూర్‌లోజరిగిన కాంగ్రెస్ ప్లీనరి ముగిసిన తర్వాత రాహుల్ నేరుగా యుకెకు బయలుదేరి వెళ్లారు. వారం రోజులపాటు లండన్‌లోపర్యటించనున్నారు. 52 ఏళ్ల రాహుల్ కేంద్రబిడ్జి వర్సిటీలో లెర్నింగ్ టు లిజన్ ఇన్ ద ట్వటీ ఫస్ట్‌సెంచరీ అనే అంశంపై ప్రసంగించేందుకువెళ్లారు. రాహుల్‌ఋ ఆహ్వానిస్తూ కేంద్రబిడ్జ్ జెబిఎస్ ఈమేరకు ట్వీట్‌చేసింది. మా కేంబ్రిడ్జి ఎంబిఎ ప్రోగ్రామ్ కాంగ్రెస్ ఎంపి విపక్షనేత రాహుల్‌గాంధీని సాదరంగా స్వాగతిస్తోందని, ఆయన ఈరోజు విజిటింగ్‌ఫెలో ఆఫ్ కేంబ్రిడ్జి జెబిఎస్‌గా హాజరయి ప్రత్యేక అంవంపై ప్రసంగిస్తారని ట్వీట్‌చేసింది. మరోవైపు భారత సంతతికిచెందిన ఫెలో యూనివర్సిటీకి చెందిన కార్పస్ క్రిస్టీకళాశాల డైరెక్టర్, ట్యూటర్ గ్లోబల్ హ్యుమనిటీస్ ఇనిషియేటివ్ కో డైరెక్టర్ అయిన శృతి కపిలతో రాహుల్‌గాంధీ బిగ్‌డేటా అండ్ డెమొక్రసీ భారత్‌చైనా సంబంధాలు అనే అంశంపై ప్రత్యేక సెషన్లలో పాల్గొంటారు. బిజెపి పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని సమైక్యపరచాలన్న నినాదంతో కాంగ్రెస్ పార్టీచేపట్టిన భారత్‌ఝోడో యాత్రను గత ఏడాది సెప్టెంబరులోప్రారంభించిన రాహుల్ జనవరి 30న ముగించారు. ఈ యాత్రలోభాగంగా రాహుల్ 12 రాష్ట్రాలమీదుగా నాలుగువేల కిలోమీటర్లకుపైగా పాదయాత్రచేసాఉ. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ఇటీవల ఛత్తీస్‌ఘడ్‌లోజరిగిన కాంగ్రెస్ ప్లీనరీలోకూడా ప్రసంగించారు.

# ముంబై ఎయిర్‌పోర్టులో డ్రగ్స్ సబ్బుల్లో 25 కోట్ల విలువైన కొకైన్

**ముంబై, మార్చి 1:** భారతదేశంలో డ్రగ్స్ అక్రమ రవాణాపై డిఆర్ఐ, నార్కోటిక్స్ అధికారులు, ఎయిర్ పోర్టులలో కస్టమ్స్ అధికారులు ఎక్కడికక్కడ ఉక్కుపాదం మోపుతున్నా డ్రగ్స్ దందా చాపకింద నీరులాగా సాగుతూనే ఉంది. తాజాగా ముంబైలోని చత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ముంబై జోనల్



యూనిట్ అధికారులు ఒక ప్రయాణికుడు అక్రమంగా తరలిస్తున్న 2.58 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు 25 కోట్ల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. భారతదేశంలోని ముంబైకి మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగుతుందని ఇంటెలిజెన్స్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు, ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఇథియోపియో అడిస్ అబాబా నుంచి వచ్చిన వ్యక్తి ట్రాలీ బ్యాగ్‌లో 12 సబ్బులను అనుమానాస్పదంగా గుర్తించి తనిఖీ చేసిన డిఆర్ఐ అధికారులు అందులో డ్రగ్స్ ఉన్నట్లు గుర్తించారు. 25 కోట్ల విలువ చేసే కొకైన్ సోప్ బార్ల ద్వారా అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు గుర్తించి, ఆ వ్యక్తితో పాటు అతనికి సహాయకుడిగా ఉన్నమరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్‌ను సైతం స్వాధీనం చేసుకున్నారు. అయితే అతను ఎక్కడి నుంచి డ్రగ్స్‌ను ఎక్కడికి తీసుకువెళుతున్నాడు? ఎవరికి ఆ డ్రగ్స్‌ను చేరవేయబోతున్నాడు? అన్నది డిఆర్ఐ అధికారులు క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి నెల ప్రారంభంలో కూడా అడిస్ అబాబా నుంచి ముంబైకి వచ్చిన ఒక భారతీయ వ్యక్తి 3,360 గ్రాముల కొకైన్‌ను అక్రమ రవాణా చేసే ప్రయత్నంచేశారు. అప్పుడు కూడా డిఆర్ఐ అధికారులు ముంబై విమానాశ్రయంలో డ్రగ్స్ స్మగ్లర్లను అరెస్టు చేశారు. అప్పుడు కూడా ఇదే తరహాలో 33 కోట్ల 60 లక్షల విలువైన కొనఐన్‌ను గుర్తించారు. అధికారుల కళ్లు కప్పి, ఎవరికి పట్టు పడకుండా ముంబై కేంద్రంగా డ్రగ్స్ మాఫియా డ్రగ్స్ తరలిస్తున్నట్లుగా ఇటీవల పట్టుపడుతున్న అనేక కేసులను బట్టి తెలుస్తోంది.



# గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం
## 36 మంది మృతి, 85మందికిపైగా గాయాలు

**తెంపీ, మార్చి 1:** గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. మంగళవారం అర్ధరాత్రి ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో 36 మంది మరణించారు. 85 మంది గాయపడ్డారు. గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఏథెన్స్‌కు ఉత్తరాన 380కిలోమీటర్ల దూరంలో ఉన్న లారిస్సా నగరానికి సమీపంలో ఈ ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. అత్యంత వేగంతో రైళ్లు ఢీకొనడంతో బోగీలు పట్టాలు తప్పాయి. ముందున్న మూడు బోగీల్లో మంటలు చెలరేగాయి. మరిన్ని బోగీలు పట్టాలు తప్పి పక్కకు పడిపోయాయి. దీంతో 36 మంది సజీవదహనమయ్యారు. ప్రమాదం జరిగినప్పునడు భారీ శబ్దం వచ్చినట్లు స్థానిక నివాసి వాసిలిస్ పోలిజోస్ చెప్పారు. ప్రమాదం జరిగిన సమయంలో అతను ట్రాన్ పక్కన నడుచుకుంటూ వెళ్తున్నాడు. 85 మంది తీవ్రంగా గాయపడినట్లు సమీపంలోని లారిస్సాలోని ఆసుపత్రి అధికారులు తెలిపారు. మంగళవారం రాత్రి 7.30 గంటల ప్రాంతంలో రైలు ఏథెన్స్ నుంచి బయలుదేరినట్లు స్థానికంగా తెలిసింది. గూడ్స్ రైలు థెస్సలోని నుంచి లారిస్సాకు వెళుతోంది. 1972లో లారిస్సా వెలుపల రెండు రైళ్లు ఎదురెదురుగా ఢీకొనడంతో 19 మంది చనిపోయారు. అయితే గ్రీస్ ఉన్న పురాతన రైల్వే వ్యవస్థను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడ్డారు. రెండు రైళ్లు ఒకే ట్రాక్‌పై రావడంతో ఈ ప్రమాదం జరిగింది. సిగ్నలింగ్ తప్పిదంతోనే ఇది జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. 'ఇప్పుడు మా ప్రాధాన్యత గాయ పడిన వారికి చికిత్స చేయడం, శిథిలాలలో తప్పి పోయిన వ్యక్తులను కనుగొనడం' అని ప్రభుత్వ ప్రతినిధి జియానిస్ ఒయికోనోమో చెప్పారు. మొత్తం 350 మందిలో 200 మంది ప్రయాణికులను బస్సుల్లో థెస్సలోనికి తరలించారు.

## భారత్ నిరుద్యోగం 7.45% కి పెరుగుదల

**న్యూఢిల్లీ, మార్చి 1:** భారత్‌లో నిరుద్యోగం ఫిబ్రవరిలో 7.45శాతానికిపెరిగిందని కేంద్రం ప్రకటించింది. అంతకుముందునెల జనవరిలో 7.14 శాతంగా ఉందని భారత ఆర్థికవ్యవస్థ పర్యవేక్షణ కేంద్రం (సిఎంఐఇ) వెల్లడించింది. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం రేటు 7.93శాతంగా ఉంది. అంతకుముందునెలలో 8.55శాతంనుంచి తగ్గింది. ఇక గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు 6.48 శాతంనుంచి 7.23 శాతానికి పెరిగినట్లు సిఎంఐఇ వెల్లడించింది. తయారీ రంగం, ఉత్పత్తిరంగాలతోపాటు సేవల రంగంలో ఉన్న నియామకాలు మందిగించిందని తెలిసిందే. ఐటి కంపెనీల్లో భారీ ఎత్తున లేఆఫ్‌లు కొనసాగాయి. ట్విట్టర్, గూగుల్; మైక్రోసాఫ్ట్, ఇలా చెప్పుకుంటూ పోతే ఇంచుమించు అన్ని ఐటి సంస్థల్లోను వేలాదిగా లేఆఫ్‌లు ప్రకటించడంతో వారు మరొక కంపెనీలో చేరేందుకు అభ్యర్థులు ఎంతో కష్టపడాల్సి వచ్చింది.



## ఆప్ కొత్త మంత్రులు!

**న్యూఢిల్లీ, మార్చి 1:** ఇద్దరు కీలక మంత్రులు జైలుకెళ్లడం, రాజీనామా చేయడం ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంకు పెద్ద సవాలే. ఈ క్రమంలో కొత్త మంత్రులకు ఆప్ బాధ్యతలు అప్పగించింది. ఇద్దరు ఎమ్మెల్యేలు ఆతిషీ, సౌరభ్ భరద్వాజ. ఢిల్లీ కేబినెట్‌లో మంత్రి పదవులు చేపడతారని బుధవారం ప్రకటించింది. దీనికి సంబంధించిన పత్రాలను ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు పంపారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఉపముఖ్యమంత్రిగా వ్యవహరించిన మనీశ్ సిసోడియా 18 శాఖల బాధ్యతలను చూసుకునేవారు. మరోపక్క సత్యేందర్ ఆరోగ్య మంత్రిగా పనిచేశారు. ఆయన కొద్ది నెలలుగా జైల్లోనే ఉంటున్నారు. మంగళవారం సాయంత్రం వారిద్దరు రాజీనామా చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ జైళ్లకు వెళ్లిన వ్యక్తులు మంత్రులుగా ఉండడం ఏంటని విపక్షాలు విరుచుకుపడుతున్న నేపథ్యంలో ఈ రాజీనామాలు చోటుచేసుకోవడం విశేషం. ఇవి పరిపానాపరమైన నిర్ణయాలే తప్ప నేరాన్ని అంగీకరించినట్లు కానేకాదని ఆప్ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ఆప్ నేతల రాజీనామాలను లెఫ్టినెంట్ గవర్నర్, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. ఈ పరిణామాల మధ్య ఢిల్లీలోని ఆప్ కార్యాలయం వద్ద భారీగా పోలీసులను మోహరించారు.

# ఆస్ట్రేలియా పోలీసు కాల్పుల్లో భారతీయుడు మృతి

**ఆస్ట్రేలియా, మార్చి 1:** ఆస్ట్రేలియాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఆ దేశ పోలీసులు జరిపిన కాల్పుల్లో భారతీయ యువకుడు మృతి చెందాడు. కాగా మృతుడిని తమిళనాడుకు చెందిన మహ్మద్ రెహ్మాతుల్లా సయ్యద్ అహ్మద్‌గా గుర్తించారు. ఇక ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం కూడా స్పందించింది. వివరాల ప్రకారం సయ్యద్ అహ్మద్ (32) బ్రిడ్జింగ్ వీసాపై ఆస్ట్రేలియాలో నివసిస్తున్నాడు. అయితే సయ్యద్, సిడ్నీ రైల్వే స్టేషన్‌లో ఓ క్లీనర్‌ను కత్తితో పొడవడమే కాకుండా అతడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై అటాక్ చేయబోయాడు. దీంతో పోలీసులు అహ్మద్‌పై మూడు రౌండ్లఓ కాల్పులు జరిపారు. ఈ క్రమంలో రెండు బుల్లెట్స్ అతడి చాతిలోకి దూసుకెళ్లాయి. అనంతరం పోలీసులు అతడిని ఆసుపత్రికి తరలించగా, సయ్యద్ అహ్మద్ మృతి చెందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిడ్నీ ఎసిపి స్మిత్ మీడియాతో మాట్లాడుతూ, సయ్యద్ అహ్మద్‌పై ఎలాంటి క్రిమినల్ రికార్డు లేదన్నారు. దీన్ని తీవ్రవాద దాడిగా తాము పరిగణించడంలేదని క్లారిటీ ఇచ్చారు. మరోవైపు సయ్యద్ మృతిపై ఆస్ట్రేలియాలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. ఇది చాలా దురదృష్టకరమైన విషయమని ఆవేదక వ్యక్తపరిచింది. అలాగే విదేశీ వ్యవహారాలు, వాణిజ్య విభాగంతోపాటు పోలీసుల అధికారుల దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్తామని పేర్కొంది.

## మాస్కోకు సమీపంలో విధ్వంసం
# డ్రోన్ దాడులతో రష్యా ఉక్కిరిబిక్కిరి

**కీవ్, మార్చి 1:** డ్రోన్ దాడులతో రష్యా ఉక్కిరిబిక్కిరైంది. ఎడతెరిపిలేకుండా జరిగిన దాడుల్లో దేశంలో పలుచోట్ల మౌలిక సదుపాయాలకు స్వల్ప నష్టం వాటిల్లింది. ఇంతకాలం ఉక్రెయిన్ సరిహద్దుల సమీపానికే పరిమితమైన దాడులు ఏకంగా రాజధాని మాస్కో సమీపం దాకా చొచ్చుకొచ్చాయి. ఒక డ్రోన్ మాస్కోకు 100 కిలోమీటర్ల దూరంలో విధ్వంసం సృష్టించింది. పలుడ్రోన్లను రష్యా పేల్చేసింది. మరోవైపు హాకింగ్ దెబ్బకు, రష్యా టివి, రేడియో ప్రసారాలు చాలా సేపు అంతరాయం కలిగింది. డ్రోన్ల కలకలంతో సెయింట్ పీటర్స్ బర్గ్ విమానాశ్రయాన్ని గంటలపాటు మూసేయాల్సి వచ్చింది. ఈ దాడులన్నీ ఉక్రెయిన్ పనేనంటూ రష్యా మండిపడింది. తమపై రష్యా పూర్తిస్థాయి యుద్ధానికి దిగిన నేపథ్యంలో ఎలాంటి దాడులకైనా పాల్పడే హక్కు తమకుందంటూ ఉక్రెయిన్ నర్మగర్భ వ్యాఖ్యలతో సరిపెట్టింది.



రష్యా మిత్ర దేశమైన బెలారస్‌లో ఓ వైమానిక స్థావరంపై జరిగిన డ్రోన్ దాడుల్లో రూ.2,737 కోట్ల విలువైన రష్యా నిఘా విమానంతో పాటు మరో సైనిక రవాణా విమానం, పలు వాహనాలు దెబ్బతిన్నట్లు చెబుతున్నారు. ఇది స్థానిక ఉక్రెయిన్ మద్దతుదారుల పనేనని అనుమానిస్తున్నారు.



# ముఖేష్ అంబానీ కుటుంబానికి జెడ్ ప్లస్ భద్రత

**ముంబై, మార్చి 1:** రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ, అతని కుటుంబసభ్యులకు జెడ్ ప్లస్ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. ముఖేష్ అంబానీ, అతని కుటుంబం దేశంలోనే ఉన్న సమయంలో మహారాష్ట్ర ప్రభుత్వం, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారికి భద్రత కల్పిస్తుందని తెలిపింది. విదేశాలకు వెళ్లినప్పుడు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారికి భద్రతా ఏర్పాట్లు చేయాలని కోర్టు చెప్పింది. కోర్టు ఆదేశాలతో ముఖేష్ అంబానీ కుటుంబానికి భారత్‌తో పాటు ఇతర దేశాల్లో కూడా జెడ్ ప్లస్ సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహించే కమాండోలు వారికి రక్షణగా నిలవనున్నారు. అయితే అత్యంత ఖరీదైన జెడ్ ప్లస్ కేటగిరీకి అయ్యే ఖర్చు ముఖేష్ అంబానీయే భరించాలని సుప్రీంకోర్టు మురారి, జసిస్టస్ అహ్సనుద్దీన్ అమానుల్లా ధర్మాసనం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇటీవల కాలంలో ముఖేష్ అంబానీ ఫ్యామిలీకి బెదిరింపు కాల్స్ ఎక్కువయ్యాయి. దీంతో భద్రత దృష్ట్యా కేంద్రం అంబానీలకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించింది. అయితే వీరికి భద్రత కల్పించడంపై దేశంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ హైకోర్టుల్లో వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి భద్రతకు ముప్పు పొంచి ఉన్నప్పుడు, ఆయనకు కల్పించే భద్రతను ప్రాంతానికి లేదా నగరానికి పరమితం చేయకూడదని సుప్రీంకోర్టు తెలిపింది. ముఖేష్ అంబానీకి, ఆయన కుటుంబసభ్యులకు మన దేశంలోనూ, విదేశాల్లోనూ జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. దీని కోసం అయ్యే ఖర్చులను అంబానీలే భరించాలని స్పష్టం చేసింది.ఇదిలా ఉంటే గుర్తుతెలియనకు వ్యక్తి ఒకరు నాగ్‌పూర్‌లోని పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు ఫోన్‌చేసి ముంబయిలో ఉన్న ముకేష్ అంబాని, మెగాస్టార్లు అమితాబ్‌బచ్చన్; ధర్మేంద్రల బంగ్లాలను పేల్చివేస్తామని హెచ్చరిచడంతో నాగ్‌పూర్‌పోలీసులు అప్రమత్తం అయ్యారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 240, మృతి ఒకరు
## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,86,611

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

**హైదరాబాద్,మార్చ్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 240 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,86,611కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,53,504 మంది కోలుకోగా 2335మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,772కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,630కి చేరగా,79,89,016 మంది వరకు కోలుకున్నారు. 1,48, 421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,759కి చేరింది. అందులో 67,57,849మంది కోలుకున్నారు. 71,587మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,834కి చేరింది. అందులో 40,33,245 మంది కోలుకున్నారు. 40,311మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,887కి చేరింది. అందులో 35,56,742 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# 'రావణాసుర' టీజర్ రిలీజ్ డేట్

వరుస బ్లాక్‌బస్టర్స్‌తో ఫుల్‌స్వింగ్‌లో ఉన్న మాస్ మహారాజా రవితేజ క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ రావణాసుర లో కన్పించనున్నారు. సుశాంత్‌కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రాన్ని అభిషేక్ నామా, రవితేజ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో డైరెక్టర్ సుధీర్‌వర్మ షూటింగ్ పార్ట్ అనుకున్న సమయానికి పూర్తయ్యేలా చేశారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడోన్ పనులు జరుగుతున్నాయి. టీజర్‌నుమార్చి 6న ఉదయం 10.8 గంటలకు విడుదల చేయనున్నట్టు తెలిపారు. రవితేజ ట్రెండీగా, క్రూయల్ లుక్‌లో కన్పిస్తున్న పోస్టర్ ఆకట్టు



కుంటోంది.. భారీ నిర్మాణ విలువలతో రావణాసుర చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ , భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంనుంచి వచ్చిన పాటలకు మంచి స్పందన వచ్చింది. శ్రీకాంత్ విస్సా యూనిక్ కథ అందించారు. సమ్మర్‌లో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్స్‌లో ఒకటైన ఈసినిమా ఏప్రిల్ 9న విడుదల కానుంది.

# పూజా కార్యక్రమాలతో 'గాంగేయ' ప్రారంభం

ఎం.విజయశేఖర్‌రెడ్డి సమర్పణలో విజయ గౌతమి ఆర్ట్ మూవీస్ బ్యానర్‌పై టి.హేమ కుమార్‌రెడ్డి నిర్మిస్తున్న చిత్రం గాంగేయ.. ఈసినిమాకు కథ, మాటలు, స్క్రీన్‌ప్లే దర్శకత్వం బాధ్యతలను బి.రామంచంద్ర శ్రీనివాసకుమార్ నిర్వహిస్తున్నారు. ఈచిత్రంలో గగన్ విహారి, అవ్యక్త హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈమూవీని బుధవారం ప్రారంభించారు. ప్రముఖ దర్శకులు సముద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలిసన్నివేశానికి సముద్ర క్లాప్ ఇచ్చారు. సమర్పకులు ఎం.విజయశేఖర్‌రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశ్శారు. అనంతరం చిత్ర దర్శకుడు బి.రామచంద్ర శ్రీని



వాసకుమార్ మాట్లాడారు. రామానాయుడు గారిలా కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమాను నిర్మిస్తున్నా మన్నారు. దేశ జాతీయ సమగ్రతను చాటిచెప్పేలా కులమత బేధాలు లేకుండా మనిషి మనిషిని ప్రేమిస్తేనే శాంతి చేకూరుతుందనే పాయింట్‌మీద సినిమా ఉంటుందన్నారు. ఈచిత్రాన్ని జాతీయస్థాయిలో అయిదు భాషల్లో నిర్మిస్తున్నట్టు తెలిపారు. నిర్మాత టి.హేమ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, గాంగేయ సినిమాను నేడు ప్రారంభించామని, అందరి సహకారంతో త్వరగా సినిమాను పూర్తిచేయాలని అనుకుంటున్నామని అన్నారు. హీరో గగన్ విహారి, హీరోయిన్ అవ్యక్త తదితరులు ప్రసంగించారు.

# 'ఔను.. నేనింతే' మూవీ ప్రారంభం

యం.ఏ సత్తార్ సమర్పణలో శ్రీసత్య విదుర మూవీస్ పతాకపంఐ రామ్‌కార్తీక్, ప్రిష జంటగా నటిస్తున్న చిత్రం ఔను .నేనింతే.. డివి కె నాగేశ్వరరావు దర్శకత్వం వహిస్తున్నారు. జివి చౌదరి, నాగరాజు చిర్రా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలను హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభించారు. సీనియర్ నటుడు పృధ్వీ , అనీష్ కురువెళ్ల, రఘు కుంచె తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం హీరో,హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి పృధ్వీ క్లాప్ ఇచ్చారు. నటుడు అనీష్ కురువెళ్ల కెమెరా స్విచ్చాన్ చేశారు.



చిత్ర సమర్పకుడు ఎంఏ సత్తార్ గౌరవ దర్శకత్వం వహించారు. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. చిత్ర నిర్మాతలు జివి చౌదరి, నాగరాజు మాట్లాడుతూ దర్శకుడు శివనాగేశ్వరరావు చెప్పిన కథ నచ్చటంతో ఈసినిమాను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచింపజేసేలా తెరకెక్కుతున్న మా చిత్రానికి చక్కటి నటీనటులు టెక్నీషియన్లు కుదిరారని అన్నారు. ఈసినిమా ద్వారా హీరోయిన్ ప్రిషను తెలుగు తెరకు పరిచయం చేస్తున్నట్టు తెలిపారు సినిమా అందరికీ తప్పకుండా నచ్చుతుందన్నారు. చిత్ర దర్శకుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఇదొక యాంటీ లవ్‌స్టోరీ అన్నారు. రివర్స్‌స్క్రీన్‌ప్లేతో రాసుకున్న కథ, క్షణక్షణం అడ్వాన్స్ అయిపోతున్న ప్రస్తుత ట్రెండ్‌లో యూత్ కూడ ఇంకా అడ్వాన్స్‌గా చేసిన పనుల వల్ల వారజీవితాలను ఎలా నాశనం చేసుకుంటున్నారు అనే విషయాన్ని ప్రతిఒక్కరికీ అర్థమయ్యే విధంగా అండర్ కరెంట్ మెసేజ్ ఇస్తూ అవుట్ అండ్ అవుట్ కామెడీతో తెలియజేస్తున్నామన్నారు. ప్రతి పేరెంట్స్ పిల్లలతో కలిసి చూసేవిధంగా సినిమా ఉంటుందన్నారు. నటుడు పృధ్వీ, సంగీత దర్శకుడు రఘు కుంచె, చిత్ర హీరో రామ్ కార్తీక్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఆలవలపాటి శేఖర్, హీరోయిన్ ప్రిష తదితరులు మాట్లాడారు.




# మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో 'మీటర్'

వైవిధ్యమైన కథలు, విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ హీరోగా తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు కిరణ్ అబ్బవరం.. ఇపుడు పక్కా మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ 'మీటర్' చిత్రంలో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై చిరంజీవి , హేమలత పెదమల్లు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రమేష్ కాదూరి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని ఏప్రిల్ 7న వేసవిలో విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, కిరణ్‌అబ్బవరంతో నిర్మిస్తున్న ఈచిత్రంలో ఆయనఅద్భుతమైన పోలీసు పోలీస్



ఆఫీసర్‌గా నటిస్తున్నారని అన్నారు. ఆయన లుక్, పాత్ర కొత్తగా ఉంటాయన్నారు. ఆయన కెరీర్‌లో అత్యధిక బడ్జెట్‌తో నిర్మితమవుతున్నచిత్రమిదని అన్నారు. ఏప్రిల్ 7న విడుదల చేస్తున్నామని తెలిపారు. అతుత్య రవి హీరోయిన్‌గానటిస్తోంది.. ఈచిత్రానికి సాయికార్తీక్ సంగీతం అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ సమర్పణలో ఈచిత్రం రాబోతోంది.



# ఇన్‌స్పైర్ చేసే పాత్రలంటే ఇష్టం

బెంగాల్‌కు చెందిన ప్రియాంక త్రివేది 90వ చివరి దశకం నుంచి 2000 తొలి నాళ్ల వరకు అనేక బెంగాలీ, తెలుగు, తమిళ, కన్నడ చిత్రాల్లో నటించిన ప్రముఖ హీరోయిన్.. ప్రము ఖ కన్నడ స్టార్‌హీరో, దర్శకుడు ఉపేంద్రను వివాహమాడి ప్రియాంక ఉపేంద్రగా మారిన ఆవిడ . వివాహం తర్వాత కూడ ఎన్నో ఆఫర్లు వచ్చినా తనకు నచ్చిన క్యారెక్టర్లను ఎంచుకుంటూ సెలెక్టివ్‌గా సినిమాలు చేశారు. కానీ తను ఎపుడూ సినిమాలకు దూరం కాలేదు.. ఇన్ని సంవత్సరాలుగా ఆకట్టుకునే నటనతో విభిన్న పాత్రల్లో ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు.. ఇపుడు డిటెక్టివ్ తీక్షణగా తన 50వ చిత్రంతో మన ముందుఎకు రాబోతున్నారు. మేకర్స్ ఆకట్టుకునే ఫస్ట్‌లుక్ రిలీజ్ చేశా రు. ప్రియాంక ఉపేంద్ర గన్‌పట్టుకుని టిపికల్ యాక్షన్ ఫోజ్‌తో ఉన్న ఈ ఫస్ట్‌లుక్ టైటిల్ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈచిత్రానికి త్రివిక్రమ్ రఘు దర్శకత్వం వహిస్తున్నారు. పొలకల చిత్తూర్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గుత్తముని ప్రసన్న జి. ముని వెంకట్ చరణ్ పురుషోత్తం నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాటాడారు. ఆమె మాటల్లోనే. ఇంత సుదీర్ఘమైన కెరీర్ నాకు దక్కినందుకు నేను అదృష్టవంతురాలిని నేను పుట్టింది బెంగాల్‌లోనే అయినా పెరిగింది అంతా యుఎస్ సింగపూర్‌లో నా 16వ ఏట మిస్‌కలకత్తాగా ఎన్నికైన నేను బెంగాలీ చిత్రంతో నా సినీ ప్రయాణాన్ని ప్రారంభించారు.. చాలా పెద్ద స్టార్స్‌తో సినిమాలు చేశాను. విజయ్‌కాంత్ సార్‌తో, విక్రమ్‌సార్‌తో ,ప్రభుదేవా, ఉపేంద్రలతో కలిసి నటించాను.. నా మొదటి బెంగాలీ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత బసు చటర్జీ దర్శకత్వం వహించారు. ఈచిత్రం ఇటీవలే 25 సంవత్సరాలు పూర్తిచేసుకుంది.. వివాహం పిల్లలు, జీవితం ఇలా మలుపు తిరిగింది.. నేను నా ఫ్యామిలీ లైఫ్‌తో చాలా హ్యాపీగా ఉన్నాను. నేను మళ్లీ నటిస్తానని అనుకోలేదు. కానీ మెల్లగా ఆఫర్స్ రావటం మొదలయ్యాయి.. నాకంటూ ప్రత్యేకతను సంపాదించుకోగలిగాను.. ఫ్యాన్స్ అనే ఒక పెద్ద ఫ్లాట్‌ఫామ్ ఉంది..వాళ్ల అపరిమి తమైన ప్రేమ, అభిమానం ఉంది. వాళ్లను డిజప్పాయింట్ చేయకూడదనే ప్రెజర్ ఉంటుంది.. నాకు స్ట్రాంగ్ రోల్స్ ,మెసేజ్ ఓరియెంటెడ్ చేయాలంటే ఇష్టం.. ఆడవాళ్లను, పిల్లలను ఇన్‌స్పైర్ చేసే పాత్రలో నటించటానికి ఇష్టపడతాను.. సోషల్‌మీడియాలో ఎంతో మంది ఆడవాళ్లు నన్ను పవర్‌ఫుల్ రోల్‌లో చూసి తాము అది ఫీల్‌అయ్యామని చెబుతుంటారు. నాకు అది బాగా నచ్చుతుంది..

# 'రిచిగాడి పెళ్లి' ప్రీమియర్ షో

కేఎస్ ఫిల్మ్ వర్క్స్ పతాకంపై సత్య ఎస్‌కె నవీన్ నేని, ప్రణీత పట్నాయక్, చందన రాజ్, ప్రవీణ్‌రెడ్డి,నటీనటులుగా కెఎస్ హేమరాజ్ దర్శకత్వంలో కెఎస్ ఫిల్మ్ వర్క్స్ నిర్మించిన ఫీల్‌గుడ్ ఎమోషనల్ డ్రామా రిచిగాడి పెళ్లి.. ఈచిత్రం నుంచి విడుదలైన టైటిల్ ఫస్ట్‌లుక్‌కు టీజర్‌కు, పాటలకు మంచి ప్రేక్షకుల నుంచిమంచి స్పందన వస్తోంది. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి 3న గ్రాండ్‌గా విడుదల కానుంది.. దర్శక,నిర్మాత హేమరాజ్ మాట్లాడుతూ, మార్చి 3న విడుదల అవుతున్న మా చిత్రాన్ని బుధవారం ప్రీమియర్‌షో నిర్వహించటం జరిగిందన్నారు.. కొందరు సీనియర్స్‌కూడా సినిమాను చూసి అప్రీషియేట్ చేశారన్నారు. ఒక ఫోన్‌గేమ్ ను ఆధారంగా చేసుకుని తీసిన ఈసినిమాను ఊటీలో షూట్ చేయటం జరిగిందన్నారు. ఈచిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో నటుడు సత్య, కిశోర్ మారిశెట్టి,నటుడు ప్రవీణ్‌రెడ్డి, ప్రణీత పట్నాయక్, కియారా నాయుడు, తదితరులు మాట్లాడారు.



# 'మామా మశ్చీంద్ర' దుర్గా లుక్ రిలీజ్

నైట్రో స్టార్ సుధీర్‌బాబు హీరోగా నటుడు, దర్శకుడు హర్షవర్ధన్ దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్‌ఎల్‌ఎల్‌పి పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహనరావు నిర్మిస్తున్న చిత్రం మామా మశ్చీంద్ర... ఈచిత్రంలో హీరోని మూడు విభిన్న షేడ్స్ చూపించబోతున్నారు. సుధీర్‌బాబు దుర్గ పరశురామ్, డీజే మూడు పాత్రల్లో కన్పింస్తారు. మేకర్స్ తాజాగా దుర్గ లుక్‌ను విడుదలచేశారు. పొడవాటి జుట్టు, గడ్డంతో సుధీర్‌బాబు ఇక్కడ కొంచెం లావుగా కన్పిస్తున్నారు. ఈ పాత్ర



ఊబకాయంతో ఉండే వ్యక్తిగా ఉండబోతోందని తెలుస్తోంది. కారు బానెట్‌పై కూర్చున్న సుధీర్‌బాబు బంగారు గొలుసు వాచ్, ట్రెండీ అవుట్ ఫిట్ ధరించి విలనీ స్టైల్‌లో కన్పించారు. నైట్రోస్టార్ మేకోవర్ ఆశ్చర్యం కల్గించేలా ఉంది.. సుధీర్‌బాబు ఎపుడూ విభిన్నమై పాత్రలు చేయటానికి ప్రయత్నిస్తారు.. ఈ పాత్ర పూర్తిగా విలక్షణమైనదిగా కన్పిసోతనంది. మామా మశ్చీంద్ర అనే టైటిల్ నైట్రో స్టార్ మల్టీషేడ్ క్యారెక్టర్‌ని సూచిస్తోంది. పరశురామ్ లుక్‌ను ఈనెల 4న , డీజే లుక్‌ను ఈనెల 7న విడుదల చేయనున్నారు. సృష్టి సెల్యూలాయిడ్‌కు చెందిన సోనాలి నారంగ్ సృష్టి ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు. తెలుగు, హిందీ, భాషల్లో రూపొందుతోంది.. చైతన్ భరద్వాజ్ సైండ ట్రాక్‌లను అందిస్తున్నారు.

# 'దక్షిణ' చిత్రీకరణ కంప్లీట్

'కబాలి' ఫేమ్ సాయిధన్సిక ప్రధానపాత్రలో రూపొందుతున్న లేడీ ఓరియెంటెడ్ సస్పెన్స్ థ్రిల్లర్ దక్షిణ.. చార్మీకౌర్ ప్రదానపాత్రలో విజయవంతమైన మహిళా ప్రాధాన్య చిత్రాలు మంత్ర, మంగళ తీసిన ఓషో తులసీరామ్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని కల్ట్ కాన్సెప్ట్స్ పతాకంపై అశోక్ షిండే నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది.. చిత్ర నిర్మాత అశోక్ షిండే మాట్లాడారు.. ఇదొక సైకో థ్రిల్లర్ మూవీ అన్నారు. అంతా భావోద్వేగాలదే ప్రదానపాత్ర అన్నారు. సాయిధన్సిక ఐపిఎస్ అధికారిగా నటిస్తున్నారని అన్నారు. పవర్‌ఫుల్ రోల్‌లో ఆమె అద్భుతంగా నటించారన్నారు. దక్షిణ విడుదల తర్వాత ఆమెకు మరింత పేరు వస్తుందన్నారు. హైదరాబాద్, విశాఖ, గోవాల్లో చిత్రీకరణ జరిగిందని




తెలిపారు. మొత్తం 45 రోజుల్లో సినిమా కంప్లీట్ చేశా మన్నారు. మంత్ర, మంగళ సినిమాల తరహాలో దక్షిణ కూడ ట్రెండ్ సెట్ చేస్తుందన్నారు. సాయి ధన్సిక, రిషబ్ బసు, సుభాష్, ఆనంద భారతి తదితరలు నటిస్తున్నారు.

# 'కరాళ' మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్



హెహా ఎం మూవీ మేకర్స్ పతాకంపై రవిశంకర్, జెడి ఆకాష్, సయెద్ ఇర్ఫాన్ , సుమిత బజాజ్, సహర్ అప్సహ, వీరు ప్రధానపాత్రల్లో హెహా ఎం శ్రీనందన్ దర్శకత్వం వహించగా, బోదాసు నర్సింహారెడ్డి నిర్మించిన చిత్రం కరాళ.. ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈచిత్రం కన్నడలో బీగా పేరుతో విడుదల అవుతోంది.. కరాళ చిత్రానికి సంబంధించిన థియేట్రిలక్ ట్రైలర్‌ను మీడియా సమావేశంలో విడుదల చేశారు. ఈసమావేశానికి నిర్మాత ప్రసన్నకుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, రత్నావళి కొత్తపల్లి, శ్రీహరి ధనుంజయ్ , గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గజవెల్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు. అనంతరం తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడారు ఈచిత్రం శ్రీలక్ష్మీ పిక్చర్స్ అధినేత బాపిరాజుగారు విడుదల చేస్తున్నారని అన్నారు. ఆయన చాలా గ్రాండ్:గా చిత్రాన్నివిడుదల చేస్తారని అన్నారు. కన్నడ నుంచి వచ్చిన చిత్రాలు అవి విజయవంతం అయ్యా యని అన్నారు. ఈచిత్రం తెలుగు, కన్నడ భాషల్లో విడుదల అవుతుం దన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ప్రసన్నకుమార్, నటుడు నవీన్, నిర్మాత బోదాసు నర్సింహ, సహనిర్మాత పిట్ల భాస్కర్, సంగీత దర్శకుడు శ్రీగురు, నటుడు జెడి ఆకాష్,దర్శకుడు శ్రీనందన్ మాట్లాడారు.

# 'మంగళవారం' టైటిల్, కాన్సెప్ట్ పోస్టర్

ఆర్‌ఎక్స్ 100 మూవీతో తెలుగులో కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టిన దర్శకుడు అజయ్ భూపతి. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'మంగళవారం'.. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి గునుపాటి, సురేష్ వర్మ.ఎం. ఎ క్రియేటివ్ వర్క్స్ పతాకాలపై అజయ్ భూపతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నిర్మాతగా అజయ్ భూపతి తొలి చిత్రమిది.. దీంతో ఆయన ప్రొడక్షన్ హౌస్‌ను స్టార్ట్‌చేశారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రూపొందుతోంది.. బుధవారం టైటిల్ వెల్లడించటంతో పాటు కాన్సెప్ట్ పోస్టర్‌ను విడుదల చేశారు. .ఈసందర్భంగా దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడారు. కాన్సెప్ట్ బేస్డ్ మూవీ అన్నారు. ఇప్పటి వరకు ఇండియాలో ఎవరూ ప్రయత్నించనటువంటి కొత్త జానర్ మూవీ అన్నారు. మంగళవారం టైటిల్





ఎందుకు పెట్టామనేది సినిమాచూస్తే తెలుస్తుందన్నారు. సినిమాలో 30 పాత్రలుంటాయని అన్నారు. ప్రతి పాత్రకూ కథలో ప్రాముఖ్యం ఉంటుందన్నారు. ప్రతిదీ ఇంపార్టెంట్ క్యారెక్టరే అన్నారు. నిర్మాతలు స్వామతి గునుపాటి, సురేష్ వర్మ.ఎం మాట్లాడుతూ, మాది పాన్‌ఇండియా సినిమా కాదని, సౌత్‌ఇండియన్ సినిమా అన్నారు. కాన్సెప్ట్, కంటెంట్ అంత స్ట్రాంగ్‌గా ఉంటుందన్నారు. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారని చెప్పారు. చిత్రీకరణ ఇటీవల ప్రారంభించామని, నటీనటుల వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు.



## వైభవంగా కాళిమాత ఆలయ ప్రతిష్ట

ఇచ్ఛాపురం, మార్చి 1 ప్రభాతవార్త

స్థానిక డబ్బూరివీధిలో జీర్ణోద్దరణ చేసిన దక్షిణ కాళి మాత ఆలయం పునః ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరి గింది. అరసవెల్లి సూర్యనారాయణ దేవస్థానం ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో కాళికామాత ఆలయాన్ని, విగ్రహాన్ని ప్రతిష్టించారు. యంత్ర, శిఖర మూర్తి ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం అద్దంలో దర్పణ దర్శనం కల్పించారు. కుంభదర్శనం, మహా పూర్ణాహుతి, కంకణ విసర్జణ, మండప ఉద్వాసన కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. ముత్యాల శ్రీను ఆధ్వర్యంలో సాయి భజన బృందం గాన కచేరి నిర్వహించారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ జామిజాతర

ఇచ్ఛాపురం, మార్చి 1 ప్రభాతవార్త



స్థానిక బెల్లుపడ కోటేరుబంద రోడ్డులో కొలువుదీరిన రేణుక ఎల్లమ్మ జామిజాతర కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తులు పెద్దసంఖ్యలో పూజలు నిర్వహించారు. పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నును స్వీకరించారు. బోనెల వంశస్తులు పూజారులుగా వ్యవహరించి తిరువీధి కార్యక్ర మం నిర్వహించారు. పూజల్లో ఎమ్మెల్యే బెందాళం అశోక్, తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని బలపర్చండి



ఇచ్ఛాపురం, మార్చి 1 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్ర ఎమ్మెల్సీగా సిటింగ్ ఎమ్మెల్సీ పివిఎన్ మాదవ్‌ను బలపర్చాలని రాష్ట్ర బిజెపి కార్యనిర్వా హక సభ్యురాలు బుద్దాల నిర్మలారెడ్డి కోరారు. ఈ మేరకు మేదా సదస్సు నిర్వహించి పార్టీలకు అతీతంగా పట్ట భద్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. జనసేన పార్టీ కార్యాలయం ఆవరణ లో పార్టీ నాయకులు దాసరి రాజును కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి పివిఎన్ మాదవ్‌కు మద్ధతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను తక్షణ పరిష్కరించాలి : చింతూరు ఐటిడిఎ స్పందనలో జిల్లా కలెక్టర్

చింతూరు మార్చి 1 ప్రభాతవార్త



స్పందన కార్యక్రమములో వచ్చే ప్రజా సమస్యలను తక్షణ పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు.బుధవారం చింతూరు ఐటిడిఎలో జరిగిన స్పందన కార్యక్రమములో పాల్గోన్న ఆయన వివిధ సమస్యపై ఐటిడిఎకు వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఆయన ఆ అర్జీలపై చర్యలు తీస ఎకోని పరిష్కరించాలని సంబంధిత యూనిట్ అధికారులను ఆదేశించారు.పోలవరం నిర్వాశితులు, రెవె న్యూ సమస్యలపై 10 అర్జీలు,భూ సమస్య పరిష్కరించాలని 8 అర్జీలు,ఉద్యోగ అవకాశం కల్పించాలని 8 అర్జీలు,విద్యుత్ సదుపాయం కల్పించాలని 2 అర్జీలు,పోడు భూములకు పట్టాలు ఇప్పించాలని 2అర్జీలు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 13 అర్జీలు కలెక్టర్ స్వీకరించారు.ఈ స్పందనలో జిల్లా కలెక్టర్‌తో పాటు ఇన్‌చార్జ్ పివో సూరజ్‌గనోరియా,వివిశ శాఖల అధికారులు పాల్గోన్నారు.

## ఫేషియల్ హాజరు నుంచి మినహాఇంపు ఇవ్వాలి: సిఐటియు

చింతూరు మార్చి 1 ప్రభాతవార్త

ఆశ్రమ పాఠశాల్లో పనిచేస్తున్న కుక్,కామటి,వాచ్‌మెన్ వంటి వారు అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నారు.వారికి ప్రభుత్వం ఫేషియల్ హాజరు పెట్టడం వారికి ఇబ్బంది కరంగా మారిందని,దాని నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.ఉదయం ఆరుగంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు పనిచేస్తున్నామని,స్మార్ట్ ఫోన్లు కొనే స్థోమత లేదని,ఉన్నా వాటిని ఉపయోగించటం రావటం లేదని,కాబున మినాహింపు కల్పించాలని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసే వర్కర్లు కోరారు.విద్యార్దుల సంఖ్యను బట్టి వర్కర్ల సంఖ్యను పెంచాలని,రాష్ట్ర ప్రభుత్వం హామి మేరకు రెగ్యులర్ వర్కర్లలాగానే జీతాలు పెంచాలని,మృతిచెందిన వర్కర్లకు రూ॥2లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమములో సిఐటియూ జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్,మండల కార్యదర్శి పొడియం లక్ష్మయ్య ,సీసం సురేష్ తదితరులు పాల్గోన్నారు.

## స్మశానవాటికకు నీటి సదుపాయం



రణస్థలం, మార్చి 1 ప్రభాతవార్త

ఎన్నో ఏళ్లుగా రణస్థలం గ్రామం స్మశానవాటికకు నీటి సదుపాయం లేక గ్రామస్తులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాష్ట్ర సర్పంచుల సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకటభానోజీనాయుడు ప్రత్యేక చొరవ చూపడం వలన కేంద్రం ప్రభుత్వ సహకారంతో మంజూరైన మంచినీటి బోరును బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలోని ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధికి కృషి చేస్తున్నాను. స్మశానవాటికకు నీటి సదుపాయం కల్పించడంపై ఆపంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మజ్జి వెంకట రమణ, విశాలి ఎంజి, సూర్యనారాయణ, కెల్ల సత్యం, గుడిపాటి రామచంద్రుడు, కెలం వెంకట రమణ, కెల్ల లక్ష్మునాయుడు, పిన్నింటి పైడితల్లినాయుడు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మార్చి 17 నుంచి 19 వరకు మెడికాల్ ఎక్స్‌పో

బలగ, మార్చి 1 ప్రభాతవార్త

మెడ్ ఎక్స్‌పర్ట్ బిజినెస్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించే అతిపెద్ద బీ2బీ మెడికల్ ఉపకరణాల ట్రేడ్ ఫెయిర్ అయిన మెడికాల్ మార్చి 17 నుంచి 19 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుందని మెడికాల్ వ్యవస్థాపకులు ఎస్.మణివణ్ణన్ అన్నారు. ఈ మెడికాల్ 32వ ఎడిషన్ సర్జికల్ కాటన్ నుంచి అధునాతన ఇమేజింగ్ పరికరాలు, శస్త్రచికిత్స ఉపకరణాల వరకు ఆసుపత్రిలోని అన్ని అవసరాలపై దృష్టి పెడుతుందన్నారు. మెడికాల్‌వారు పోస్టాఫ్ అయిన ఒక ఇంటరాక్టివ్ బ్రెయిన్ స్టార్మ్స్ కూడా నిర్వహిస్తున్నారన్నారు. హెల్త్‌కేర్ పరిశ్రమలో ఉపయోగించే కొత్త నైపుణ్యాలు, సాంకేతికతలు ప్రత్యక్ష అనుభవాన్ని ప్రేరేపిస్తుందని, ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు చెందిన చిన్న, మధ్య తరహా ఆసుపత్రుల యజమానులందరికీ కలవడానికి పరికరాల కొనేసేల వద్ద తగినంత సేల్‌పోర్ట్ అందించడానికి మెడికాల్‌అన్ని పరికరాల తయారీదారులని ఒకే వోటుకి చేరుస్తుందని చెప్పారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్‌ను గెలిపించండి

బూర్జ, మార్చి 1 ప్రభాతవార్త



మండలంలోని కొల్లివలస జంక్షన్‌లో ముందుగా భారతీయ జనతాపార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు బుధవారం ప్రారంభించారు. అనంతరం కొల్లివలస, వీదివలస గ్రామాల్లో ఆయనతో పాటు బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్ పర్యటించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పివిఎన్ మాధవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో ఉన్న పట్టభద్రులను వారు కలిశారు. తాను ఎమ్మెల్సీగా గెలిపిస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ మంత్రులను కలిసి పట్టభద్రుల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్ వారికి హామీ ఇచ్చారు. అలాగే పట్టభద్రుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో సోము వీర్రాజు, రాష్ట్ర కార్యదర్శి ఉమా మహేశ్వర, పైడి వేణుగోపాలం, ఆమదాలవలస ఇన్‌చార్జ్ పేడాడ సూరపనాయుడు, జిల్లా అధ్యక్షుడు బిర్లాన ఉమామహేశ్వరరావు, బూర్జ మండల అధ్యక్షులు పిల్ల జగన్నాథం, బూర్జ ఇన్‌చార్జ్ బెండి రవికాంత్, కార్యకర్తలు ఆర్.రామకృష్ణ, బి.సంతోష్, టి.మణికంఠ, డి.దుర్గారావు, ఎస్.గోవిందరావు, ఎ.శ్రీనివాసరావు, పి.అసిరినాయుడుతదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల కోసం ఆటోమోటివ్ ఇంజిన్ ఆయిల్స్‌ను విడుదల చేసిన యునోమిండా

ఆరసవిల్లి, మార్చి 1 ప్రభాతవార్త

ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ (ఓఈఎం)లను ప్రొప్రైటరీ ఆటోమోటివ్ పరిష్కారాల టియర్ 1 సరఫరాదారు యునోమిండా, తమ బిఎస్ 6 ప్రమాణాలు కలిగిన ఆటోమోటివ్ ఇంజిన్ ఆయిల్స్‌ను ద్విచక్ర వాహనాల కోసం విడుదల చేసింది. ఆటోమొబైల్ పరిశ్రమలో ఇంధన సామర్థ్యం కలిగిన ఇంజిన్ ఆయిల్స్ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడం కోసం ఈ కంపెనీ లక్ష్యంగా పెట్టుకోవడంతో పాటు తమ వినియోగదారులకు మారుతున్న డిమాండ్‌ను సైతం తీర్చనుంది. మరీ ముఖ్యంగా తమ వాహనాల కోసం అత్యధిక పెర్ఫార్మెన్స్ లుబ్రికెంట్ల కోసం వెదుకుతున్న వినియోగదారుల అవసరాలను తీర్చనుంది. ఈ సందర్భంగా యునోమిండా లిమిటెడ్ సెగ్మెంట్ హెడ్ రాజీవ్ జునేజా మాట్లాడుతూ ప్రీమియం నాణ్యత ఎడిటివ్స్‌ను వినియోగించడం ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతో పాటుగా తమ వినియోగదారులకు అత్యుత్తమతను అందించడానికి యునోమిండా కట్టుబడి ఉంది. మా ఉత్పత్తులలో మరో ప్రధాన ఆకర్షణ ఏమిటంటే వీటిని 100 శాతం పర్యావరణ హితంగా లెడ్ రహిత కంటెయినర్లలో ప్యాక్ చేయబడ్డాయి. ఈ ఇంజిన్ ఆయిల్స్ సామర్థ్యంను 10వేల కిలోమీటర్ల వరకూ పరీక్షించడం జరిగింది. ఇవి ఆక్సీకరణ చర్యకు తోడ్పాటు నందించడంతో పాటుగా కమర్షియల్ డ్రైవర్లకు అనుకూలంగా ఉంటాయి. ఈ నూతన తరపు బిఎస్ 6 ప్రమాణాలు కలిగిన లూబ్రికెంట్లు ఇప్పటికే మీ దగ్గరలోని ఆటోమోటివ్ స్టోర్లలో లభ్యమవుతున్నాయని అన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



రణస్థలం, మార్చి 1 ప్రభాతవార్త

గ్రామీణా ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తు న్న సంక్షేమ ఫథకాలు, మొద లగు అంశాలపై బుధవారం నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగిం ది. రణస్థలం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పిన్నింటి రజని అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు, విద్యుత్, సాగు, తాగునీటి సమస్యలపై ప్రజలు అందిస్తున్న సంక్షేమ పథకాలు, మొదలగు అంశాలపై ప్రజాప్రతినిధులు మాట్లాడారు. ప్రభుత్వం పంచాయతీలకు 15,16వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయకుండా పంచాయతీలకు చెందిన బ్యాంక్ ఖాతాలో ఉన్న సొమ్మును పంచాయతీకి సంబంధించిన విద్యుత్ బిల్లులకు చెల్లింపులు చేయడమే కాకుండా కనీసం విద్యుత్ బిల్లు ఎంత వస్తుందో కూడా తెలియపర్చకపోవడంపై రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకటభానోజీనాయుడు అసహనం వ్యక్తం చేశారు. కమ్మసిగడాం పంచాయతీకి ఇప్పటివరకు నాడునేడు పనులు చేపట్టలేదని ప్రభుత్వం ఏర్పడి నేటి రెండు విడతల్లో నాడునేడు పనులు చేపట్టిన కమ్మసిగడాం పంచాయతీకి మాత్రం ఒక్క విడత కూడా పనులు చేపట్టలేదని ఆపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి సింక అప్పారావు ప్రశ్నించగా 3వ విడతలో పనులు చేపడతామని విద్యాశాఖాధికారి సమాధానమిచ్చారు. పైడిభీమవరం పంచాయతీలో సీనియర్ మెట్లను నియంచలేదని ఆపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి రౌతు శ్రీనివాసరావు ప్రస్తావించారు. సమస్యల పరిష్కారంపై అంతంత మాత్రంగానే చర్చలు సాగాయి. ప్రజాప్రతినిధులను సమన్వయ పరుచుకుంటూ అభివృద్ధి పనుల్లో ముందుకు సాగాలని, అందరూ అందుకు సహకారం అందించాలని ఎంపిపి పిన్నింటి రజని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటిసీ సభ్యులు టొంపల సీతారాం, ఎంపిడిఓ ఎ ధనుంజయరావు, ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, మండల ప్రత్యేకాధికారి దుర్గారావు, ఎంఇఓ త్రినాధరావు, వైస్ ఎంపిపిలు రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, సర్పంచ్, ఎంపిటిసీలు, అధికారులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కలమట సాగర్

మెళియాపుట్టి, మార్చి 1 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలం మెళియాపుట్టి, పెద్దపద్మాపురంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్. ఉత్తరాంధ్ర పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మెళియాపుట్టిలో ఉన్న పలు కళాశాలల్లో, విద్యాసంస్థల్లో ఉద్యోగులను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని కళాశాలల సిబ్బందితో మరియు ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లను కలుపుకుంటూ సుమారుగా మొత్తం 85 మందిని కలిసి వారందరికీ ఓటు వేసే విధానాన్ని తెలియపరుస్తూ అదే విధంగా మన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది. ప్రచార కార్యక్రమంలో మెళియాపుట్టి యూనిట్ మరియు క్లస్టర్ మరియు పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## కలమట క్యాంపు కార్యాలయంలో క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లతో సమావేశం



పాతపట్నం, మార్చి 1 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో గల కలమట క్యాంపు కార్యాలయంలో క్లస్టర్‌మరియు యూనిట్ ఇన్‌చార్జ్‌లతో సమావేశమైన పాత పట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి, ఎమ్మెల్సీ ఎన్ని కల పరిశీలకులు మునుకొండ శివ ప్రసాద్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించేందుకు నియోజకవర్గం నుంచి గ్రామస్థాయి వరకు ప్రతి ఒక్కరు కష్టపడి పట్టభద్రుల ఓటర్లను గుర్తించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించాలని తెలిపారు. గ్రామం నుంచి మండలం వరకు గల ప్రతి ప్రభుత్వ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ గల ఓటర్లను మన అభ్యర్థి కోసం ఓటు వేయు విధానం కోసం తెలియజేయాలన్నారు.

## శ్రీజడ్డమ్మ తల్లి ఆలయ ప్రతిష్టలో లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు

పాతపట్నం, మార్చి 1 ప్రభాతవార్త



పాతపట్నం మండలంలో బూరగాం గ్రామంలో శ్రీజడ్డమ్మతల్లి ఆలయం ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు అమ్మవారిని లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు దర్శించుకున్నారు. ఆయనతో పాటు రేగెటి కన్నయ్య స్వామి, కొయిలాపు సంజీవరావు, పెద్దింటి కృష్ణమూర్తి, పెదకోట ఆదినారాయణ, అగతముడి నాగేశ్వరరావు, టోంపల గోపి, వడమ శ్రీను, రవ్వల మన్మోహన్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున ప్రచారం



కోటబొమ్మాళి, మార్చి 1 ప్రభాతవార్త


తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావును తరపున కురుడు పంచాయతీకి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు బుధవారం ప్రచారం చేపట్టారు. గ్రామంలోని ఉన్నత పాఠశాల సచివాలయం పశువుల ఆసుపత్రి, ప్రాథమిక పాఠశాలలోని ఉద్యోగుల తో పాటు గ్రామంలోని పలువురు పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ప్రచారం చేశారు. మొదటి ప్రాధాన్యత ఓటు టీడీపీ అభ్యర్థికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వంలో ఉద్యోగులకు సకాలంలో జీతం అందడం లేదని, నిరుద్యోగ సమస్య పేరుకుపోయిందని తదితర విషయాలను తెలిపారు. సీనియర్ కార్యకర్త నాళ్ల ఆదినారాయణ (చిన్ని) ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, సుదర్శనరావు, బోర నాగభూషణరావు, బోర అప్పారావు, మెండ వీరాస్వామి తదితరులు ఉన్నారు.

## నిర్ణీత సమయంలో భూసర్వేలు ఎందుకు చేయడం లేదు

కోటబొమ్మాళి, మార్చి 1 ప్రభాతవార్త



గ్రామాల్లో నిర్వహిస్తున్న భూసర్వేలో జాప్యం ఎందుకు జరుగుతుందని టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి టెక్కలి సంతబొమ్మాళి, కోటబొమ్మాళి సర్వేయర్లు, విఆర్వోలను ప్రశ్నించారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయా మండలాలకు చెందిన విఆర్వోలు, సర్వేయర్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిర్ణీత సమయంలో భూసర్వే ఎందుకు చేయలేకపోతున్నారని వారిని ప్రశ్నించగా గ్రామాల్లో కొంత మంది భూయజమానులు వలసలు వెళ్లడం వలన జాప్యం జరుగుతుందని వారు సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అయితే వారికి సంబంధిచిన బంధువులతో వారికి సమాచారం ఇవ్వాలని అప్పటికీ రాకుంటే ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు నిలిపి వేస్తామని చెప్పి వారిని గ్రామాలకు వచ్చేటట్లు చేసి సర్వే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఇక నుంచి కుంటిసాకులు చెప్పకుండా అధికారులు చెప్పిన తేదీల్లోగా భూసర్వే పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి తహశీల్దార్లు జి.ఈశ్వరమ్మ, బి.కిషోర్, జె.చలమయ్య తదితరులుపాల్గొన్నారు.



## ప్రభుత్వ పెన్షన్లు పంపిణీ

మందస, మార్చి 1 ప్రభాతవార్త

ఎర్రని సూర్యుడు ఉదయించక ముందే బేతాళపురం గ్రామంలో వైఎస్సార్ సీపీ గృహసారధులు సమక్షంలో ప్రభుత్వ పెన్షన్లు పంపిణీ జరిగింది. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని సగర్వంగా కొన్ని వందల సభల్లో చెబుతున్న మన సిఎం జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ 2024లో సిఎంగా గెలిపించుకుని గ్రామాల్లో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలందరం కాలర్ ఎగరేసి మా సంక్షేమ పాలన బాగుందని గర్వంగా చెప్పుకుందాం. ఇదేసందర్భంగా మన ఉద్దానం పల్లెల్లో బలహీన వర్గాలకు చెందిన వారికి వెలుగులోకి రప్పిస్తున్న మన మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మళ్లీ 2024లో అత్యధిక మెజార్టీతో గెలిపించి సిఎం కానుకగా ఇద్దాం. అందరూ సమిష్టిగా కృషి చేయాలని వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ లక్ష్మణ్ తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న స్పీకర్

ఆమదాలవలస, మార్చి 1 ప్రభాతవార్త



కలియుగ వైకుంఠంలా అలారాతున్న ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బుధవారం ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం దంపతులు దర్శించుకున్నారు. స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందు రోజు మంగళవారం స్పీకర్ తమ్మినేని సతీ సమేతంగా తిరుమల చేరుకున్నారు. శ్రీవారి దర్శనం చేసుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం టీటీడీ అధికారులు స్వామివారి శేష వస్త్రం, శ్రీవారి తీర్థప్రసాదాలు తిరుమల, తిరుపతిడైరీ, క్యాలెండర్‌ను అందజేశారు.

## శ్రీనీలమణి దుర్గ అమ్మవారి తోటలో బోరుబావి వితరణ

పాతపట్నం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పాతపట్నం శ్రీనీలమణి దుర్గ అమ్మవారి ఆలయానికి దేవాది రామారావు మరియు వారి గ్రూప్ కలిసి బోరుబావి వితరణ చేశారు. అమ్మవారి గుడి తోటలో సోమవారం బోరుబావి తవ్వించారు. పాతపట్నం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, నీలమణి దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావుల సారధ్యంలో బోరుబావిలో తవ్వించారు. వీరితో పాటు ఆలయ కమిటీ సభ్యులు పడ్డ నేతాజీ, సవిరిగాన కృష్ణారావు, కనకల నీలకంఠ, కనకల బైరాగితో పాటు వైఎస్సార్ పార్టీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు

శ్రీకాకుళం వార్త



## గృహసారధులే వైసీపీ విజయానికి కారకులవ్వాలి

కోటబొమ్మాళి, మార్చి 1 ప్రభాతవార్త



గృహసారధులే రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయానికి కారకులవ్వాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని విశ్వనాథపురం, నీలంపేట సచివాలయం పరిధి నీలంపేట, పట్టుపురం పంచాయతీల్లో పర్యటిం చారు. ఈ సందర్భంగా అక్కడున్న వార్డు మెంబర్లు, ఉపసర్పంచ్‌లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గృహ సారధుల గృహాలకు వెళ్లి పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, జెఏసి కోఆర్డినేటర్ గడ్డవలస నాగభూషణరావు, అక్కయ్యవలస సర్పంచ్ ప్రతినిధి ఎస్.జనార్ధనరావు, సిమ్మన్న, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## రైల్వే పనులు పరిశీలించిన ఏడీఆర్‌ఎం

ఆమదాలవలస, మార్చి 1 ప్రభాతవార్త



శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్‌ను వాల్తేరు రైల్వే ఏడీఆర్ ఎం మనోజ్ సాహు రైల్వే అధికారులతో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించారు. రైల్వే అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా మనోజ్ సాహు, ఏడిఆర్‌ఎం వాల్లేరు డివిజన్‌పరిధిలోని శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్ పరిసరాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ లో జరుగుతున్న నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ టన్నల్ పనులపై ఆరా తీశారు. త్వరితగతిన పనులుపూర్తి చేసి ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఆయనతో పాటు రైల్వే అధికారులు శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్ మేనేజర్ ఎం.రవికుమార్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాక్షస పాలన పోవాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి

మందస, మార్చి 1 ప్రభాతవార్త



అంబుగాం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో వైసీపీ పాలన పోవాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను అసమర్థతను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందులు నిరుద్యోగ సమ్య, నిత్యావసర ధరలు, మద్యపానం, కుంటుపడిన అభివృద్ధి తదితర అంశాలపై మహిళలకు వివరించారు. వైసీపీ పాలనలో ఒరిగిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌతు శిరీష, అమ్మఒడి అని చెప్పి కుంటుసాకులు చెప్పి అమ్మఒడి ఇవ్వడం లేదని, ఇంటి కొలతలు వేసి పింఛను ఆపేస్తున్నారని గౌతు శిరీష అధికార పార్టీపై మండి పడ్డారు. రానున్న 2024 ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయాలని కంకణం కట్టుకోవాలని కోరారు. అంబుగాం పంచాయతీ ఎంపీటీసీ దున్న హేమావతి, పురుషోత్తం, అధ్య క్షులు మండల లచ్చయ్య, మాజీ ఎంపీటీసీ చౌదరి మురళి, రెల్ల శ్రీను, తారక్, జీవన్, మండల అధ్యక్షులు బి.దుర్యోధన, జికెనాయుడు, కార్యదర్శి లబ్బ రుద్రయ్య, క్రయ్య, దాసరి తాతారావు, ఎం.నవీన్ యాదవ్, ఎస్.వాసు, బి.కృష్ణ, పి.వీరాస్వామి, బి.గున్నయ్య, డి.తిరుపతి పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

సారవకోట, మార్చి 1 ప్రభాతవార్త

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని కిన్నెరవాడ, అలుదు, సారవకోట కెజిబివి, బద్రి పాఠశాలల్లో ఘనంగా జరిపారు. కిన్నెరవాడ, బద్రి కెజిబివి పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ కూడా విద్యార్థులు తయారు చేసి వివిధ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రాథమిక స్థాయిలో ఉన్న విద్యార్థులు ఇలాంటి ప్రాజెక్టులు తయారు చేయడం అభినందనీయం. రకరకాల పోటీలను కూడా నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు.



## ముగిసిన యల్లమ్మ జాతర

గార, మార్చి 1 ప్రభాతవార్త

ప్రతి ఏటా ఎంతో ఘనంగా జరిగిన ఎల్లమ్మ యాత్ర బుధవారంతో ముగిసింది. ఈ ఉత్సవాల్లో భాగంగా ఉత్తరా ంధ్ర జిల్లాలతో పాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు దర్శించుకుంటారు. ఈ యాత్రకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సర్పంచ్ సుగ్గు లక్ష్మిభాయి, గ్రామ పెద్ద సుగ్గు మధురెడ్డి ఏర్పాట్లు చేశారు. అలాగే ట్రాఫిక్ సమస్య లేకుండా గార ఎస్సై మధుసూధనరావు పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## ఆశాజనకంగా మిరప పంట

గార, మార్చి 1 ప్రభాతవార్త

మండలంలో కొర్ని, గార, ఆరంగిపేట తూలుగు పంచాయతీలలో వాణిజ్య పంట అయిన మిరప సాగు చేస్తున్నారు. గత ఏడాది కేజీ 40 రూపాయలు ఉన్న పచ్చి కాయ ఈ ఏడాది రూ.18కు ధర పడిపోవడం రైతులు ఆవేదన చెందుతున్నారు. పెట్టుబడి ఖర్చులు, కూలీల సమస్యతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

## అప్పయ్య చెరువు ఆక్రమణ

మందస, మార్చి 1 ప్రభాతవార్త

బాలిగాం గ్రామంలోని అప్పయ్య చెరువు వివిధ రకాలుగా అధికారుల అండతో కొంత మంది ఆక్రమణదారులు చెరువును ఆక్రమిస్తున్నారు. కావున ఉపాధిహామీ పనులు అప్పయ్య చెరువు గట్టు మరియు బట్టి తవ్వకం విషయమై కనీసం వ్యవసాయ అధికారులు పూర్తిగా పట్టించుకోవడం లేదు. చెరువుకు పారుపడి ఉన్న రైతులు ప్రతి సంవత్సరం పన్ను కడుతున్నారు. కానీ చెరువు నుంచి ఒక్క నీరు చుక్క కూడా బయటకు రావడం లేదు. దీని వల్ల రైతులు చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు రైతు సమస్యను అర్థం చేసుకుని ఉపాధిహామీ పనులను అప్పయ్య చెరువుకు వర్తింపజేయాలని రైతులు వెంకయ్య, దుర్యోధన, పిన్నింటి జోగారావు, సర్పంచ్ తలగాన శేఖర్ కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి

కొత్తూరు, మార్చి 1 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం పరిధిలోగల కొత్తూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలతో పాటు కర్లెమ్మ గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్, కళాశాల సిబ్బందితో మరియు ఓటర్ల జాబితాలో ఉన్న సుమారు 45 మంది ఓటర్లను కలిసి వారందరికీ ఓటు వేసే విధానాన్ని తెలియజేశారు. దీంతో పాటు తెదేపా అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మొదట ప్రధాన్యత ఇస్తూ ఓటు వేసి గెలిపించాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో నెల్లి అచ్యుతరావు, కన్నంనాయుడు, భగవాన్, రాజారావు, లోకేష్, శ్రీనివాస రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు యూనిట్ ఇన్‌చార్జ్ చింతాడ కోటేశ్వరరావు, వెంకటరమణ, మణికంఠ పాల్గొన్నారు.

## జనసంద్రంగా మారిన మర్రిపాడు వైభవంగా ఎల్లమ్మ జాతర



సంతబొమ్మాళి, మార్చి 1 ప్రభాతవార్త

మండలంలోని మర్రిపాడులో ఎల్లమ్మ జాతరకు భక్తులతో జనసంద్రంగా మారింది. సుదూర ప్రాంతాల నుంచి ఎల్లమ్మ తల్లిని దర్శించుకోవడానికి బుధవారం నాడు తండోపతండాలుగా భక్తజనం అమ్మవారును దర్శనం కోసం ఎల్లమ్మతల్లి దేవాలయం వద్ద బారులు తీరారు. సుదూర ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనం కోసం ఈ జాతరలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఉదయం నుంచి అమ్మవారికి పూజలు నిర్వహించి అమ్మవారి దేవర్ను గ్రామంలో ఊరేగించి తిరిగి ఆలయంలో మొక్కులు, ముడుపులు తీర్చి ఉంచారు వచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాహన ప్రమాదాలు జరగకుండా నౌపడ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు పలుసంస్థలు ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం మండలంకు చెందిన పలువురు వైసీపీ నాయకులు దర్శించి తరించారు.

## బాలికా విద్యకు కోరమండల్ వారి ప్రోత్సాహం

ఆమదాలవలస, మార్చి 1 ప్రభాతవార్త

మహిళా అక్షరాస్యత తక్కువగా ఉన్న జిల్లాల్లో బాలిక విద్యను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు ఆమదాలవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన బాలికలు హస్మితకు 5వేల రూపాయలు, ద్వితీయ స్థానం రాజ్యలక్ష్మికు 3500 రూపాయలు, మెరిట్ స్కాలర్‌షిప్‌తో పాటు సర్టిఫికేట్‌ను అందించినట్లు మండల విద్యా సంక్షేమశాఖ అధికారి, ఎపిఎం పైడి కూర్మారావు తెలిపారు. మెరిట్ స్కాలర్‌షిప్ పొందిన బాలికలు హస్మిత, రాజ్యలక్ష్మిలకు ప్రధానోపాధ్యాయులు దుప్పల రామారావుతో పాటు హిందీ పండిట్ ఈశ్వరరావు తదితర ఉపాధ్యాయులు ప్రశంసించారు.

2-3Pg10:Layout 1 3/2/23 12:38 AM Page 1



# 109 పరుగులకే టీమిండియా ఆలౌట్




## తొలిరోజు ముగిసిన మూడో టెస్ట్‌మ్యాచ్

ఇండోర్: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మూడో టెస్టు మ్యాచ్ ఇండోర్‌లో పోటాపోటీగా దిగిన ఆస్ట్రేలియా, భారత్ జట్లు మొదటిరోజు ఆటముగించాయి. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన టీమిండియా పేలవమైన రీతిలో 33.2 ఓవర్లలోనే 109 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఫస్ట్ ఇన్నింగ్స్ స్టార్ట్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్ ఈరోజు ఆటముగిసేసమయానికి 156/4తో నిలిచింది. క్రీజులో పీటర్ హ్యాండ్స్‌కబ్ ఏడు పరుగులుచేసాడు. కామెరూన్‌గ్రీన్ పది బంతుల్లో ఆరు పరుగులుచేస్తే ఆస్ట్రేఇయా ప్రస్తుతం 47 పరుగుల ఆధిక్యంలో ఉంది. భారత్ జట్టు 109 పరుగులకే ఆలౌట్ అయిన పిచ్‌పై ఆస్ట్రేలియా జట్టు నిలకడగా ఆడింది. జట్టు ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా 147 బంతుల్లో 60 పరుగులుచేసాడు. నాలుగు బౌండరీలు కూడా సాధించాడు. ట్రావిస్ హెడ్ ఆరుబంతుల్లో తొమ్మిదిపరుగులుచేస్తే మార్కస్ లబుషేన్ 91 బంతుల్లో 31 పరుగులుచేసాడు. కెప్టెన్ స్టీవ్‌స్మిత్ 38 బంతుల్లో నాలుగు ఫోర్లతోకలిసి 26 పరుగులుచేసాడు. తక్కువ స్కోరుకే ఔట్ అయ్యాడు. కానీ క్రీజులో నిలిచారు. నలుగురినీ రవీంద్ర జడేజా ఔట్‌చేసాడు. సెటిలైన్ బ్యాటర్ ఎవ్వరూ క్రీజులో లేకపోవడంమాత్రమే టీమిండియాకు కలిసొచ్చింది. అశ్విన్ 16 ఓవర్లువేసినా కనీసం ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అంతకుముందు భారత బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కి క్యూకట్టారు. తొలి సెషన్ ఆరంభంనుంచే రోహిత్‌శర్మ 12, శుభమన్‌గిల్ 21, పుజారా ఒకటి, విరాట్‌కోహ్లీ 22, రవీంద్రజడేజా నాలుగు, శ్రేయస్ అయ్యర్ నిల్, కెఎస్‌భరత్ 17, అశ్విన్ మూడు పరుగులు, ఉమేష్‌యాదవ్ 17 పరుగులుచేసారు. ఆస్ట్రేలియా స్పిన్నర్లముందు నిలవలేకపోయారు. చివరిలో సిరాజ్‌రనౌట్ అయ్యాడు. అక్షర్‌పటేల్ 12పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆసీస్ బౌలర్లలన కునెమన్ ఐదు వికెట్లుతీస్తే లయన్‌మూడు, మర్ఫీ ఒకటి వికెట్లు తీసారు.




## ఐసిసి ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ రవిచంద్రన్ అశ్విన్

ఇండోర్: అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మళ్లీ నంబర్‌వన్ స్థానంలోనిలిచాడు. ఐసిసి విడుదలచేసిన టెస్టు ర్యాంకింగ్ సజాబితాలో ఇంగ్లండ్ సీనియర్ పేసర్ జేమ్స్ ఆండర్సన్‌ఖు వెనక్కి నెట్టిన అశ్విన్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌స్థానం సాధించాడు. ఆసీస్‌తో ఢిల్లీ వేదికగా ఇటీవల జరిగిన రెండో టెస్టులో ఆరువికెట్లు తీయడంద్వారా అశ్విన్ టాప్‌లోకి వచ్చేసాడు. మరోవైపు న్యూజిలాండ్‌చేతిలో అనూహ్యంగా ఇంగ్లండ్ టీమ్ ఓడిపోగా జేమ్స్ ఆండర్సన్ రోజుల వ్యవధిలోనే తన అగ్రస్థానాన్ని చేజార్చుకున్నాడు. 2015లో నంబర్‌వన్ బౌలర్‌గా నిలిచిన అశ్విన్ ఆ తర్వాతకూడా కొన్ని సందర్భాల్లో టాప్‌లో నిలిచాడు. బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో ఆసీస్ ప్లేయర్ మార్కస్ లబుషేన్ 912 పాయింట్లతో టాప్‌లో నిలిచాడు.

భారత క్రికెటర్లలో రిషబ్‌పంత్ 781 పాయింట్లు, రోహిత్‌శర్మ 7877 పాయింట్లతో వరుసగా 8,9స్థానాల్లో ఉన్నారు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అశ్విన్ 864 పాయింట్లతో నంబర్‌వన్‌స్థానంలో ఉంటే జస్‌ప్రీత్‌బుమ్రా 795పాయింట్లతోనాలుగోస్థానం రవీంద్రజడేజా 763 పాయింట్లతో ఎనిమిదోస్థానంలో ఉన్నారు.

ఆల్‌రౌండర్ల జాబితాలో రవీం దజడేజా 460 పాయింట్లతో టాప్‌లో నిలిచాడు. ఇక అశ్విన్ 376 పాయింట్లతో రెండోస్థానం దక్కించుకోగా మరో ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్ 283 పాయింట్లతో ఐదోస్థానంలో ఉన్నాడు. ఓవరాల్‌గా మూడు కేటగిరీల్లో టాప్‌పదిలోనిలిచిన భారత క్రికెటర్లు వీరే. ఇండోర్‌వేదికగా మూడో టెస్టు జరుగుతోంది. మార్చి 9నుంచి అహ్మదాబాద్ వేదికగా నాలుగో టెస్టుమ్యాచ్‌జరగనుంది. ఈరెండు టెస్టుల్లో సత్తా చాటితే అశ్విన్; జడేజా ఆయా కేటగిరీల్లో టాప్‌లో కొన్నిరోజులుపాటు కొనసాగే అవకాశం ఉంది.



## ఇండోర్‌పిచ్‌పై కోహ్లీ స్టెప్పులు

ఇండోర్: భారత మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మైదానంలో ఎంత సీరియస్‌గా ఉంటాడో అంతే సరదాగా అప్పుడప్పుడూ కనిపిస్తాడు. కెప్టెన్‌గా ఉన్న సమయంలో ఎక్కువ ఎమోషన్ అవుతూ కనిపించిన కోహ్లీఇపుడు రిలాక్స్‌గా గ్రౌండ్‌లో కనిపిస్తున్నాడు. ప్రేక్షకుల్ని బ్యాట్‌తోనే కాకుండా తన డ్యాన్స్‌తోను అలరిస్తున్నాడు. నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలిటెస్టులో షారూఖ్‌ఖాన్ నటించిన పఠాన్ మూవీలోని సాంగ్‌కి డ్యాన్స్‌చేసిన కోహ్లీ ఇండోర్వ్యేదికగా మూడో టెస్టులోను స్టెప్పులు వేస్తూ కనిపించాడు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 109 పరుగులకే ఆలౌట్ అయింది. అదికూడా కేవలం 33.2 ఓవర్లలోనే టీమిండియా కుప్పకూలింది. 52 బంతులాడిని కోహ్లీ రెండుఫోర్లతో 22పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ఆడిన ఆసీస్‌జట్టు 12పరుగులవద్దే ట్రావిస్ హెడ్ వికెట్‌నష్టపోయింది. తర్వాత 108వరకూ రెండో వికెట్ ఇవ్వలేదు. దాదాపు 32 ఓవర్లు వికెట్‌పడకపోవడంతో కెప్టెన్ రోహిత్ బౌలర్లను పదేపదే మారుస్తూ ఫీల్డింగ్‌లోనూ మార్పులుచేసాడు. కానీ ఫలితం రాకపోవడంతో అసహనంతో ఉన్నాడు. అదేసమయంలో స్లిప్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న కోహ్లీ సరదాగా డ్యాన్స్‌చేస్తూ కనిపించాడు. అదికూడా పాటపాడుకుంటూ స్టెప్‌లు వేసాడు.




## మహిళాప్రీమియర్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్మన్‌ప్రీత్‌కౌర్

ముంబయి: మహిళా ప్రీమియర్‌లీగ్‌ప్రారంభం సీజన్ నేపథ్యంలోముంబయి ఇండియన్స్ తమ కెప్టెన్‌పేరును ప్రకటించింది. టీమిండియా సారథి హర్మన్‌ప్రీత్‌కౌర్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించినట్లు తెలిపింది. హర్మన్‌ప్రీత్ భారత మహిళాక్రికెట్‌జట్టులో కీలక సభ్యురాలిగా ఉండి మిథాలీరాజ్ తర్వాత కెప్టెన్సీ పగ్గాలు అందుకుంది. ఇటీవల ముగిసిన ఐసిసి మహిళా టి20 టోర్నీలో జట్టును సెమీస్‌వరకూ చేర్చింది. అదేవిధంగా అంతర్జాతీయ క్రికెట్‌లో 150 టి20లు ఆడిన తొలి మహిళాక్రికెటర్ కౌర్‌కావడం గమనార్హం. 20ఏళ్ల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన హాఖ్మన్‌ప్రీత్ సుమారు దశాబ్దకాలంగా అన్ని ఫార్మాట్లలోనూ జట్టుకు వెన్నెముకగా నిలిచింది. ఆమె అందించినసేవలకు గాను అర్జున అవార్డు లభించింది. ఇపుడు ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీలో అడుగుపెట్టిన హర్మన్ ప్రపంచ మహిళా లీగ్‌లో కెప్టెన్‌గా కొత్త ఇన్నింగ్స్‌లోకి వచ్చింది. ముంబయి ఇండియన్స్ వమిళా జట్టు హెడ్‌కోచ్‌గా ఉన్న చార్లెట్ ఎడ్వర్డ్‌తోపలు మ్యాచ్‌ల్లో తలపడిన హర్మన్ మెంటార్ ఝులన్‌గోస్వామి ఉన్న జట్టుకు సారథ్యం వహించడం విశేషం. ఇక ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ జైత్రయాత్రగురించి ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. రోహిత్‌కెప్టెన్సీలో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. ఇపుడు ముంబయి ఇండియన్స్ మహిలా కోచ్‌గా చార్లెట్ ఎడ్వర్డ్ అయితే బౌలింగ్‌కోచ్ మెంటార్‌గా ఝులన్‌గోస్వామి, బ్యాటింగ్‌కోచ్ దేవికా పల్షికార్, ఫీల్డింగ్‌కోచ్ లిడియా గ్రీన్‌వేలు ఉన్నారు. ముంబయి ఇండియన్స్ జట్టులో హర్మన్‌ప్రీత్‌తోపాటు నాట్ సీవర్‌బ్రంట్, అమేలియా కెర్, పూజావస్త్రాకర్, యాస్తికా భాటియా, హీథర్‌గ్రామం, ఇసాబెల్లె వాంగ్, ఆమంజోత్‌కౌర్ ధారా గుజ్జర్ సైకా ఇషాక్ హేలీ మాథ్యూస్, క్లోట్రియాన్, హుమైరా కాజీ, ప్రియాంక బాలా, సోనమ్ యాదవ్, నీలం బిస్త్, జింటిమణి కలితలున్నారు.

## మూడో టెస్టులో రాహుల్ ఔట్!




ఇండోర్: అందరూ ఊహించినట్లే జరిగింది. ఫామ్ లేమితో ఇబ్బందులు పడుతున్న టీమిండియా వైస్‌కెప్టెన్ రాహుల్‌ను మూడో టెస్ట్‌కు తప్పించారు. ఆతని స్థానంలో ఓపెనర్‌గా శుభ్‌మన్‌గిల్‌కు చోటిచ్చారు. దీనితోనెట్టింట మీమ్స్ సందడిపోరిగింది. హమ్మయ్య వెంకటేశ్‌ప్రసాద్ ఇక హ్యాపీ అంటూ నెటిజన్లు వ్యాఖ్యలుపోస్టుచేస్తున్నారు. ఆస్ట్రేలియాతో తొలి రెండు టెస్టులు ఆడిన రాహుల్ మూడు ఇన్నింగ్స్‌లో కేవలం 27,17,ఒక్కటి చొప్పున పరుగులుచేసాడు. దీనితో తుదిజట్టునుంచి తప్పించాలన్న డిమాండ్లు బలవంగా వచ్చాయి. ముఖ్యంగా మాజీ పేసర్ వెంకటేశ్ జట్టు యాజమాన్యంపై తీవ్రస్థాయిలోనే విమర్శలు చేసాడు. ఎందరో ఆటగాళ్లు జట్టులోస్తానంకోసం ఎదురుచూస్తుంటే కెఎల్‌రాహుల్‌కు పదేపదే అవకాశాలు ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. గణాంకాలను సైతం బయటపెట్టారు. ఆకాశ్‌చోప్రా వంటి మాజీ ఆటగాళ్లు మాత్రం రాహుల్‌కు అండగానిలిచారు. కెఎల్‌రాహుల్‌ఖు తప్పించారని తెలియగానే నెట్టింట మీమ్స్ వెల్లువెత్తాయి.

# వాణిజ్యం

## యాక్సిస్ బ్యాంకులో సిటీ బ్యాంకు విలీనం

ముంబై, మార్చి 1: భారత్‌లో ప్రముఖ బ్యాంకింగ్ దిగ్గజం సిటీ గ్రూప్ సేవలకు గుడ్‌బై చెప్పింది. తన బ్యాంకును యాక్సిస్ బ్యాంకులో విలీనం చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో 120 యేళ్లుగా బ్యాంకింగ్ సేవలందిస్తున్న సిటీ బ్యాంకు ఇక పాత జ్ఞాపకంగా మిగిలిపోనుంది.

తాజాగా నెలకొన్న ప్రపంచ పరిస్థితులతో పాటు ఇతర కారణాల వల్ల బ్యాంకు సేవల్ని నిలిపివేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రకటనతో సిటీ బ్యాంకు అకౌంట్ల కార్యకలాపాలు యాక్సిస్‌బ్యాంకులో కొనసాగనున్నాయి. భారత్‌లో నమ్మకం నుంచే మొదలయ్యే బ్యాంకింగ్ బిజినెస్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు అనేక దేశ, విదేశీ బ్యాంకులు పోటీపడ్డాయి. వాటిలో అమెరికాకు చెందిన ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం సిటీగ్రూప్‌కు చెందిన సిటీబ్యాంకు ఒకటి. సిటీబ్యాంకు సేవల్నిఅందించేందుకు 1902లో కోల్‌కతాలోని కనక్ బిల్డింగ్ ఆఫీస్‌లో తన మొదటి బ్యాంకును ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి నిర్విరామంగా కార్యకలాపాలు కొనసాగిస్తూనేఉంది. అలా 120యేళ్లుగా సేవలందిస్తున్న సిటీ బ్యాంకు గత యేడాది భారత్‌లోని బ్యాంకింగ్, నాన్ బ్యాంకింగ్ సేవల నుంచి వైదొలగినట్లు అధికారిక ప్రకటన చేసింది. సిటీబ్యాంకును యాక్సిస్‌బ్యాంకుకు అమ్ముతున్నట్లు తెలిపింది. బ్యాంకింగ్ వ్యవస్థలో వస్తున్న మార్పులు, అవసరమైన భారీ పెట్టుబడుల విషయంలో విలీనానికి సిద్ధపడినట్లు సమాచారం. తాజాగా యాక్సిస్‌బ్యాంకులో కుదిరిన ఒప్పందంలో భాగంగా భారత్‌లో తన కార్యకలాపాలను సిటీ బ్యాంకు పూర్తిగా ఆపేసింది. ఒక నివేదిక ప్రకారం రూ.11,603 కోట్లకు యాక్సిస్ బ్యాంకు కొనుగోలు చేసింది. మార్చి 1 నుంచి ఇండియాలో బ్యాంకు సేవల నుంచి తప్పు కుంది. సిటిబ్యాంకు అకౌంట్ నంబర్లు, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు నంబర్లు, చెక్ బుక్‌లు, ఐఎఫ్ఎస్‌సి కోడ్‌లలో ఎలాంటి మార్పూ ఉండదు. ఎప్పటిలాగే కొనసాగుతాయి. సిటీ బ్యాంకు మొబైల్ యాప్, సిటీ బ్యాంకు ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు ఎప్పటిలాగే పనిచేస్తాయి. క్రెడిట్, డెబిట్ కార్డు రివార్డు పాయింట్లు కూడా ఎప్పటిలానే ఉంటాయి. సిటీ ఇండియా ద్వారా ఎవరైనా ఇన్సూరెన్స్‌పాలసీ తీసుకుని ఉంటే ఆ సేవలను ఇకపై యాక్సిస్ అందిస్తుంది. సిటీ బ్యాంకు వినియోగదారులు ఇకపై యాక్సిస్ బ్యాంకు ఎటిఎంలను వినియోగించుకోవచ్చు. సిటీబ్యాంకు ఏటిఎంల్లో ఉన్న ఉచితలావాదేవీ పరిమితులు యాక్సిస్ బ్యాంకు ఎటిఎంల్లోనూ కొనసాగుతాయి. సిటీ బ్యాంకు ఎన్నారై డిపాజిట్లపై పాత వడ్డీ రేట్లే వర్తిస్తాయి. కొత్త డిపాజిట్లకు మాత్రం యాక్సిస్ బ్యాంకు వడ్డీ రేట్లు వర్తిస్తాయి.

## అదానీ షేర్ల ర్యాలీ

ముంబై, మార్చి 1: షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలతో అతలాకుతలమైన అదానీ గ్రూపునకు భారీ ఊరట లభించింది. బుధవారం నాటి మార్కెట్‌లో అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్ షేర్లు భారీగా పెరిగాయి. దీంతో అదానీ గ్రూప్ టర్నోవర్ ఏకంగా రూ.39వేల కోట్లు మేర పెరిగింది. అదానీకి చెందిన రెండో విలువైన స్టాక్ అదానీ పోర్ట్స్ అండ్ సెజ్. ఇప్పటి వరకు మార్కెట్ కేపిటలైజేషన్‌లో రూ.4,277 కోట్లు జోడించింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు 10శాతం పెరిగి రూ.1,500 స్థాయికి చేరుకున్నాయి. వీటితోపాటు అదానీ గ్రీన్ ఎనర్జీ బుధవారం నాటి ట్రేడ్‌లో అదానీ గ్రూప్ మార్కెట్



విలువను రూ.39వేల కోట్ల నుంచి రూ.7.50 లక్షల కోట్ల మార్కుకు పెంచిన స్టాక్‌లలో ఉన్నాయి. బుధవారం ఉదయం ట్రేడింగ్ సమయానికి అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరులన 10శాతం పెరిగింది. గత రెండు రోజుల్లో ఈ షేరు 29 శాతం పెరిగింది. అదానీ పోర్ట్స్ రూ.4,277 కోట్లు, అదానీ గ్రీన్ ఎనర్జీ రూ.3,841 కోట్లు, అదానీ పవర్, అదానీ విల్మార్, అంబుజా సిమెంట్స్ రూ.2-3 వేల కోట్లను గ్రూప్ మార్కెట్ విలువకు జోడించడం విశేషం. కాగా కంపెనీ అనుబంధ సంస్థ ముంద్రా అల్యూమినియం, ఒడిశాలోని కుట్రుమాలి బాక్సైట్ బ్లాక్ తవ్వకాలకు ప్రాధాన్య బిడ్డర్‌గా నిలిచింది. ఒడిషాలోని కలహండి, రాయగడ జిల్లాల్లో ఉన్న ఈ బ్లాక్‌లో మొత్తం 128 మిలియన్ టన్నుల భౌగోళిక వనరులు ఉన్నాయి. దీనికి సంబంధించిన ఒడిశా ప్రభుత్వం నుంచి లెటర్ ఆఫ్ ఇంటెంట్ పొందింది. మరోవైపు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచేందుకు అదానీ గ్రూప్ సింగపూర్, హాంకాంగ్‌లలో ఫిక్స్‌డ్ ఇన్‌కం రోడ్‌షోను నిర్వహిస్తోంది. దీనికి తోడు అదానీ గ్రీన్ ఎనర్జీకి సంబంధించి 800 మిలియన్ల డాలర్లు రుణ సదుపాయాన్ని పొందనుందన్న నివేదికలు పాజిటివ్‌గా మారాయి.

## మళ్లీ పసిడి పరుగులు


ముంబై, మార్చి 1: అమెరికాలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న కారణంగా మళ్లీ యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు పెరుగుతాయని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో గత రెండు వారాల్లో ఏకంగా 1400 రూపాయల మేర బంగారం ధర తగ్గింది. అయితే బుధవారం అంతర్జాతీయంగానూ, దేశీయంగానూ బంగారం ధర స్వల్పంగా పెరిగింది. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1825 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, దేశీయ మార్కెట్లో బంగారం విషయానికి వస్తే బుధవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.100, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.100 మేర పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా నమోదైంది. అదేవిధంగా దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,600లుగా ఉండ గా, 24 క్యారెట్లు రూ.56,270గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా ఉంది. విజయవాడలో 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్లు రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా ఉంది. బెంగళూరులో 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.51,500లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాము లకు రూ.56,170గా ఉంది.



ఇక వెండి ధరలు కూడా కాస్త పెరిగాయి. బుధవారం వెండి ధర కిలోకి రూ.200 మేర పెరిగింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.69,200లుగా ఉండగా, ఢిల్లీలో మాత్రం వెండి ధరల్లో ఎలాంటి మార్పు లేదు.

## ట్విట్టర్‌కు పోటీగా బ్లూ స్కై

వాషింగ్టన్, మార్చి 1: ట్విట్టర్ వ్యవస్థాపకుడు జాక్ డోర్సే దానికి పోటీగా మరో సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'బ్లూ స్కై'ని తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బ్లూ స్కై యాప్‌ను ఇప్పటికే ఆపిల్ ఐఒఎస్‌పై పరీక్షిస్తున్నారు. ఆపిల్ యాప్ స్టోర్‌లో బ్లూ స్కైని గుర్తించొచ్చు. గతేడాది ట్విట్టర్‌లో తన వాటాలను టెస్లా అధినేత ఎలాన్‌మస్క్‌కు విక్రయించేసిన జాక్ డోర్సే అప్పటి నుంచి బ్లూ స్కై అభివృద్ధిపై దృష్టిపెట్టారు. ట్విట్టర్ మాదిరే దీనికీ బ్లూ రంగు అద్దారు జాక్ డోర్సే జ. ఇది కూడా మైక్రో బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ కావడం గమనించాలి. యాప్ స్టోర్‌లో ఉన్నప్పటికీ, ఇన్విటేషన్ ఉన్నవారే దీన్ని ఇన్‌స్టాల్ చేసుకని వాడుకోవడానికి వీలుంటుంది. బీటా టెస్ట్ తర్వాత బ్లూ స్కై త్వరలోనే అందరికీ అందుబాటులోకి రానుంది. డీసెంట్రలైజ్డ్ సోషల్ మీడియా ప్రోటోకాల్‌గా దీన్ని డిజైన్ చేశారు. ఫిబ్రవరి 17న యాప్ స్టోర్‌లోకి వచ్చిన బ్లూ స్కై యాప్‌ను 2వేల మంది ఇన్ స్టాల్ చేసుకుని పరీక్షిస్తున్నట్లు తెలిసింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


ముంబై, మార్చి 1: ఎనిమిది రోజుల వరుస నష్టాల నుంచి స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ట్రేడింగ్‌ను ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. టిసిఎస్, రిలయన్స్, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ వంటి దిగ్గజ షేర్ల సూచీల లాభాలకు దోహదం చేశాయి. బ్యాంకింగ్, మెటల్ రంగాల షేర్లలో వచ్చిన కొనుగోళ్ల మద్దతు కూడా మార్కెట్లకు కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 448.96 పాయింట్లు లాభపడి 59,411.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 146.95 పాయింట్లు పెరిగి 17,450.90 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మాత్రమే నష్టపోయాయి. ఎస్‌బిఐ, యాక్సిస్‌బ్యాంకు, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, టాటా స్టీల్, టాటా మోటార్స్, భారతీ ఎయిర్ టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, విప్రో వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. తమ కంపెనీలో ఏడు రోజుల పాటు కొనసాగిన ఆదాయపన్ను విభాగ సోదాల్లో అధికారులు ఎలాంటి అవకతవకల్ని గుర్తించలేకపోయారని ప్యాకేజింగ్ సొల్యూషన్స్ ప్రొవైడర్ యుఫ్లెక్స్ ప్రకటించింది. దీంతో సంస్థషేర్లు బుధవారం 7.96శాతం పెరిగి రూ.408.80 వద్ద నిలిచింది. సిటీ బ్యాంకుతో కుదిరిన డీల్ ముగిసిన నేపథ్యంలో యాక్సిస్ బ్యాంకు షేరు 2.40శాతం పెరిగి రూ.864.40 వద్ద నిలిచింది.




## ఆర్‌బిఐ వడ్డీరేట్లు మరింత పెంపు

### ఇండియా రేటింగ్స్ అంచనా

న్యూఢిల్లీ, మార్చి 1: ఇప్పటికే ఆర్‌బిఐ రెపోరేటును విపరీతంగా పెంచింది. దీంతో మార్కెట్లో లిక్విడిటీ తగ్గింది. అయితే ఇక రేట్ల తగ్గింపు చివరి అంకానికి చేరుకుంటుందని అందరూ అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ ఆశలను అడియాశలు చేసే వార్త మార్కెట్లో చక్కర్లు కొడుతోంది. ఈ యేడాది ఫిబ్రవరిలో రికార్డు స్థాయికి వేడి చేరుకుంది. ఎండాకాలం ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు, వేడి గాలులు భారీగా పెరగడం కారణంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరిన్ని రేట్లపెంపుకు వెళ్ల వచ్చని తెలుస్తోంది. ఈ విషయంపై దేశీయ రేటింగ్ ఏజెన్సీ హెచ్చరికలు జారీచేసింది. గడచిన 122 సంవత్సరాల్లో ఈ వేసవి అత్యంత వేడిగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అధిక ఉష్ణోగ్రతలు గోధుమ ఉత్పత్తిపై ప్రభావం చూపుతాయని రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. గోధుమ ధరల పెరుగుదల డిసెంబర్, జనవరిలలో రిటైల్ ద్రవ్యోల్బణంలో పదవ వంతుకుపైగా కారణంగా నిలిచింది. ద్రవ్యోల్బణం లెక్కించే బాస్కెట్లో ఈ ధరల భారం పెరగడం కారణంగా రెపో రేటును ఆర్‌బిఐ పెంచవచ్చని రేటింగ్ సంస్థ హెచ్చరించింది. 2023లో తొలి ఎంపిసి సమావేశంలో రిజర్వ్ బ్యాంకు రేట్ల దూకుడు తగ్గించి కేవలం 0.25 శాతం రెపో రేటును పెంచింది. దీంతో రెపో రేటు 6.50 శాతానికి చేరుకుంది. ఇప్పుడు రేటింగ్ సంస్థ అందించిన వివరాలను చూస్తుంటే రానున్న సమావేశంలో పెంపు కొనసాగవచ్చని ఇండియా రేటింగ్ సంస్థ తెలిపింది. గోధుమలు, కూరగాయలు, పాల ధరలు పెరగడం ద్రవ్యోల్బణం పెరుగుదలకు దోహదపడనున్నట్లు అంచనా వేసింది.




## నాలుగు నెలల కనిష్టానికి ఉత్పత్తి రంగం

న్యూఢిల్లీ, మార్చి 1: భారత తయారీ రంగ కార్యకలాపాలు ఈ యేడాది ఫిబ్రవరిలో నాలుగు నెలల కనిష్టానికి పడిపోయాయి. ముఖ్యంగా పెరుగుతున్న రుణ వ్యయం, తయారీలో ఇన్‌పుట్ ఖర్చులు మరింత పెరగడం, విదేశాల నుంచి కొత్త ఆర్డర్‌లు ఓ మోస్తరుగా మాత్రమే పెరగడంతో గత నెలలో ఐహెచ్‌ఎస్ మార్కెట్ ఇండియా మ్యాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) స్వల్పంగా 55.3 పాయింట్లుగా నమోదైంది. అంతకుముందు జనవరిలో పిఎంఐ సూచీ 55.4 పాయింట్లుగా నమోదైంది. ఇది వరుసగా 20వ నెలలో 50 మార్కు కంటే ఎక్కువగా నమోదైంది. సాధారణంగా పిఎంఐ సూచీ 50 పాయింట్ల కంటే ఎగువన ఉంటే వృద్ధిగానూ, దిగువన ఉంటే క్షీణతగానూ పరిగణిస్తారు. అయితే అధిక ద్రవ్యోల్బణం, దేశీయ డిమాండ్ మద్దతుతో తయారీ రంగం ఇంకా పటిష్టంగానే ఉంది. అంతకుముందు రోజు మంగళవారం భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి గణాంకాలను ప్రభుత్వం విడుదల చేసింది. అందులో జిడిపి వృద్ధి రేటు 4.4 శాతానికి పరిమితమైంది. సమీక్షించిన కాలానికి తయారీ రంగం ఎగుమతుల్లో బలహీనత కారణంగా 1.1 శాతం క్షీణించింది. కంపెనీలు డిమాండ్ పెరుగుదలపై సానుకూలంగా ఉన్నాఇయు. ముఖ్యంగా విదేశీ కొత్త ఆర్డర్లు పాక్షికంగా మాత్రమే పెరుగుతున్న నేపథ్యంలో దేశీయ మార్కెట్ కొత్త వ్యాపార వృద్ధి కీలకం కానుందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియన డి లిమా పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.